www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

ఆదివారం | 5-1-2025 | పేజీలు: 20 + 2025 క్యాలెండర్ | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 261 | విజయవాడ సిటీ**

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, శుక్లపక్షం; తిథి: షష్ఠి రా. 8.16 తదుపరి సప్తమి; నక్షత్రం: పూర్వాభాద్ర రా. 8.18 తదుపరి ఉత్తరాభాద్ర; వర్జ్యం: తె. 5.25 మొదలు; దుర్ముహూర్తం: సా. 4.22-5.06; అమృతఘడియలు: మ.12.39-2.11; రాహుకాలం: సా.4.30-6.00; సూర్యోదయం: 6.50; సూర్యాస్తమయం: 5.50

సిడ్నీ సమరం
రసవత్తరం!

ఉత్కంఠగా ఐదో టెస్ట్

పంత్ దూకుడు
బొలాండ్ నిప్పులు

- భారత్ రెండో ఇన్నింగ్స్ 141/6
- ప్రస్తుత ఆధిక్యం 145
- ఆసీస్ తొలి ఇన్నింగ్స్181 ఆలౌట్


సిరాజ్ (3/51)


ప్రసిద్ధ్ (3/42)


బొలాండ్ (4/42)


రిషభ్ పంత్ (33 బంతుల్లో 61)


నితీశ్ (2/32)

సిడ్నీ: ఒకవైపు డాషింగ్ బ్యాటర్ రిషభ్ పంత్ (33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సలతో 61) ధనాధన్ అర్ధ శతకంతో సత్తా చాటితే.. మరోవైపు బొలాండ్ (4/42) నిప్పులు చెరిగే బౌలింగ్‌తో టాపార్డర్‌ను దెబ్బ కొట్టాడు. ఫలితంగా ఆఖరిదైన ఐదో టెస్ట్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. నాలుగు పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ శనివారం ఆట ముగిసేసరికి 141/6 స్కోరు చేసింది. జడేజా (8), వాషింగ్టన్ సుందర్ (6) క్రీజులో ఉన్నారు. యశస్వి జైస్వాల్ (22), రాహుల్ (13), గిల్ (13), కోహ్లీ (6) పెవిలియన్ చేరారు. మొత్తంగా టీమిండియా 145 పరుగుల ఆధిక్యంలో ఉంది. కెప్టెన్ బుమ్రా ఫిట్‌నెస్‌పై ఆందోళన నెలకొన్న నేపథ్యంలో.. భారత్ వీలైనన్ని ఎక్కువ పరుగులు సాధిస్తేనే విజయావకాశాలు మెరుగుపడతాయి. ఇక జట్టుకు గెలవగలిగే స్కోరును అందించే బాధ్యత జడ్డూ-సుందర్ జోడీపైనే. ఇక, ఆటకు రెండోరోజు ఓవర్‌నైట్ స్కోరు 9/1తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఆస్ట్రేలియా 181 పరుగుల ఆలౌటైంది. వెబ్‌స్టర్ (57), స్మిత్ (33) రాణించారు. ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్ చెరో 3 వికెట్లు పడగొట్టగా.. బుమ్రా, నితీశ్ రెండేసి వికెట్లు తీశారు. కాగా, వెన్నునొప్పితో బుమ్రా మైదానం వీడడంతో కోహ్లీ తాత్కాలికంగా సారథ్య బాధ్యతలు చేపట్టాడు. ఈ సమయంలో కృష్ణ, నితీశ్.. బుమ్రా లేని లోటు కనిపించకుండా చేయడంతోపాటు 4 పరుగుల ఆధిక్యాన్ని అందించి జట్టు నైతిక స్థైర్యాన్ని పెంచారు. మొత్తంగా రెండో రోజు ఆటలో 314 పరుగులు నమోదవగా.. 15 వికెట్లు నేలకూలాయి. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 185 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

బుమ్రా లేకపోయినా..: తొలి రెండు సెషన్లపాటు బ్యాటింగ్ చేసిన ఆసీస్‌కు ఆధిక్యం దక్కకుండా భారత బౌలర్లు సమర్థంగానే నిలువరించారు. ఆరంభంలోనే లబుషేన్ (2)ను క్యాచవుట్ చేసిన బుమ్రా ఆసీస్ పతకానికి నాంది పలికాడు. మరోవైపు పిచ్ నుంచి స్వింగ్ లభించడంతో సిరాజ్ ఒక్కసారిగా ఆసీస్ బ్యాటర్లను భయపెట్టాడు. 12వ ఓవర్‌లో ఓపెనర్ కాన్‌స్టాస్ (23), హెడ్ (4)ను అవుట్ చేసి షాకిచ్చాడు. 39/4తో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు స్మిత్, వెబ్‌స్టర్ ఐదో వికెట్ 57 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశారు. అయితే, లంచ్‌కు ముందు స్మిత్‌ను కృష్ణ క్యాచవుట్ చేయడంతో ఆసీస్ 101/5తో నిలిచింది. అలెక్స్ క్యారీ (21), వెబ్‌స్టర్ వేగంగా ఆడే ప్రయత్నం చేశారు. కానీ, వీరిద్దరినీ కూడా వెనక్కుపంపిన కృష్ణ ఆసీస్‌కు పగ్గాలేశాడు. కమిన్స్ (10), స్టార్క్ (1)ను నితీశ్ పెవిలియన్ చేర్చగా.. బొలాండ్ (9)ను బౌల్డ్ చేసిన సిరాజ్ కంగారూల ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

టాప్ తడబాటు..: చివరి సెషన్‌లో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత జట్టుకు పంత్ ఆటే హైలైట్. ఓపెనర్లు జైస్వాల్, రాహుల్ తొలి వికెట్‌కు 42 పరుగుల భాగస్వామ్యంతో దూకుడైన ఆరంభాన్నిచ్చారు. అయితే, 5 పరుగుల తేడాతో వీరిద్దరినీ బొలాండ్ బౌల్డ్ చేయడంతో టీమిండియా తడబడింది. బొలాండ్ బౌలింగ్‌లో కోహ్లీ ఆఫ్‌స్టంప్‌పై పడిన బంతిని ఆడి స్లిప్‌లో స్మిత్‌కు క్యాచ్ ఇచ్చాడు. విరాట్ ఇలా అవుటవడం వరుసగా ఎనిమిదోసారి. క్రీజులో కుదురుకొంటున్న గిల్‌ను వెబ్‌స్టర్ వెనక్కిపంపాడు. 78/4తో టాపార్డర్‌ను కోల్పోయి ఇబ్బందుల్లోపడ్డ సమయంలో క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ టీ20 తరహా ఆటతో స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్‌గా మలచి వావ్ అనిపించాడు. తన సహజ శైలిలో విరుచుకుపడ్డ రిషభ్.. ఆసీస్ బౌలర్లను ఆత్మరక్షణలోకి నెట్టాడు. వెబ్‌స్టర్ బౌలింగ్‌లో మూడు వరుస బౌండ్రీలతో జోష్ నింపిన పంత్.. స్టార్క్ బౌలింగ్‌లో సిక్స్‌తో అర్ధ శతకం పూర్తి చేసుకొన్నాడు. ఆ వెంటనే మరో సిక్స్ బాదాడు. అయితే, కమిన్స్ బౌలింగ్‌లో దూరంగా వెళ్లే బంతిని వెంటాడి అవుటయ్యాడు. నితీశ్ (4) మరోసారి నిరాశపర్చాడు.

148 ఏళ్లలో ఒకే ఒక్కడు

ఆసీస్ గడ్డపై వేగవంతమైన అర్ధ శతకం చేసిన విదేశీ బ్యాటర్‌గా రిషభ్ పంత్ చరిత్ర సృష్టించాడు. దూకుడుగా ఆడిన పంత్ 29 బంతుల్లోనే ఫిఫ్టీ మార్క్ చేరుకొన్నాడు. ఈ క్రమంలో 148 ఏళ్ల ఆసీస్ టెస్ట్ చరిత్రలో ఇక్కడ 30 బంతుల్లోపే హాఫ్ సెంచరీ చేసిన పర్యాటక జట్టు ఆటగాడిగా నిలిచాడు. గతంలో ఇంగ్లండ్ మాజీ ఆటగాడు జాన్ బ్రౌన్ (1895), విండీస్ మాజీ క్రికెటర్ రాయ్ ఫ్రెడెరిక్ (1975) 33 బంతుల్లోనే చేసిన అర్ధ సెంచరీ రికార్డులను పంత్ బద్దలుకొట్టాడు. టెస్టుల్లో వేగవంతమైన ఫిఫ్టీ చేసిన రెండో భారత బ్యాటర్‌గానూ నిలిచాడు.

బుమ్రాకు వెన్నునొప్పి



బుమ్రా వెన్నునొప్పితో బాధపడుతున్నాడు. లంచ్ తర్వాత ఒక్క ఓవర్ మాత్రమే వేసిన అతడు అర్ధంతరంగా మైదానం వీడాడు. వెంటనే ఆసుపత్రికి వెళ్లి స్కానింగ్ చేయించుకొన్నాడు. మూడో సెషన్ ఆఖర్లో మళ్లీ తిరిగి వచ్చాడు. అయితే, అతడి గాయం తీవ్రతపై స్పష్టమైన సమాచారం లేదు. కానీ, ఆటముగిసిన తర్వాత నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బుమ్రా వెన్నునొప్పితో బాధపడుతున్నట్టు ప్రసిద్ధ్ కృష్ణ తెలిపాడు. బుమ్రా బౌలింగ్ చేసే విషయమై వైద్యులు ఆదివారం స్పష్టత నివ్వనున్నారు. బ్యాటింగ్ చేయడంలో అతడికి ఎలాంటి ఇబ్బందులూ లేవని తెలుస్తోంది. గతంలో బుమ్రా వెన్నెముకకు శస్త్రచికిత్స చేయించుకొన్న సంగతి తెలిసిందే.

తొలి భారత బౌలర్‌గా..

విదేశీగడ్డపై ఓ సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన భారత బౌలర్‌గా బుమ్రా రికార్డు నెలకొల్పాడు. లబుషేన్‌ను అవుట్ చేసిన బుమ్రా.. 32వ వికెట్‌ను తన ఖాతాలో వేసుకొన్నాడు. ఈ క్రమంలో 1977-78 పర్యటనలో బిషన్ సింగ్ బేదీ (31 వికెట్లు), భగవత్ చంద్రశేఖర్ (28 వికెట్లు)ను బుమ్రా అధిగమించాడు. కాగా, భారత్-ఆసీస్ మధ్య జరిగిన సిరీస్‌లో అత్యధికంగా 32 వికెట్లు పడగొట్టిన హర్భజన్ రికార్డును బుమ్రా సమం చేశాడు. 2001 భారత పర్యటనలో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో భజ్జీ ఈ ఫీట్ సాధించాడు.

స్కోరుబోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: 185 ఆలౌట్.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: కాన్‌స్టాస్ (సి) జైస్వాల్ (బి) సిరాజ్ 23, ఖవాజా (సి) రాహుల్ (బి) బుమ్రా 2, లబుషేన్ (సి) పంత్ (బి) బుమ్రా 2, స్మిత్ (సి) రాహుల్ (బి) ప్రసిద్ధ్ 33, హెడ్ (సి) రాహుల్ (బి) సిరాజ్ 4, వెబ్‌స్టర్ (సి) జైస్వాల్ (బి) ప్రసిద్ధ్ 57, క్యారీ (బి) ప్రసిద్ధ్ 21, కమిన్స్ (సి) కోహ్లీ (బి) నితీశ్ 10, స్టార్క్ (సి) రాహుల్ (బి) నితీశ్ 1, లియోన్ (నాటౌట్) 7, బొలాండ్ (బి) సిరాజ్ 9; **ఎక్స్‌ట్రాలు: 12; మొత్తం: 51 ఓవర్లలో 181 ఆలౌట్; వికెట్ల పతనం:** 1-9, 2-15, 3-35, 4-39, 5-96, 6-137, 7-162, 8-164, 9-166, 10-181; **బౌలింగ్:** బుమ్రా 10-1-33-2, సిరాజ్ 16-2-51-3, ప్రసిద్ధ్ కృష్ణ 15-3-42-3, నితీశ్ కుమార్ 7-0-32-2, జడేజా 3-0-12-0.

భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (బి) బొలాండ్ 22, రాహుల్ (బి) బొలాండ్ 13, గిల్ (సి) క్యారీ (బి) వెబ్‌స్టర్ 13, కోహ్లీ (సి) స్మిత్ (బి) బొలాండ్ 6, పంత్ (సి) క్యారీ (బి) కమిన్స్ 61, జడేజా (బ్యాటింగ్) 8, నితీశ్ (సి) కమిన్స్ (బి) బొలాండ్ 4, సుందర్ (బ్యాటింగ్) 6; **ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 32 ఓవర్లలో 141/6; వికెట్లపతనం:** 1-42, 2-47, 3-59, 4-78, 5-124, 6-129; **బౌలింగ్:** స్టార్క్ 4-0-36-0, కమిన్స్ 11-4-31-1, బొలాండ్ 13-3-42-4, వెబ్‌స్టర్ 4-1-24-1.



రిటైర్మెంట్ కాదు

- ఫామ్‌లో లేను
- అందుకే వైదొలిగా
- రోహిత్ స్పష్టీకరణ

సిడ్నీ: కెప్టెన్ రోహిత్ శర్మ నిశ్శబ్ధాన్ని వీడాడు. తన రిటైర్మెంట్‌పై పెద్ద ఎత్తున వస్తున్న ఊహాగానాలకు చెక్ పెట్టాడు. పేలవ ఫామ్ వల్లే సిడ్నీ టెస్ట్ నుంచి వైదొలిగానని స్పష్టం జేశాడు. 'నేను రిటైర్ కాలేదు. ఐదో టెస్ట్ నుంచి పక్కకు తప్పుకొన్నానంతే. కోచ్, సెలెక్టర్లతో నేను పెద్దగా చర్చించింది ఏమీ లేదు. నేను ఆశించిన స్థాయిలో పరుగులు చేయడంలేదు. సిడ్నీ మ్యాచ్ మాకు ఎంతో ముఖ్యమైనది. అందువల్ల ఫామ్‌లో ఉన్న ఆటగాడిని ఆడించాల్సి వచ్చింది' అని శనివారం ఇక్కడ ఓ క్రీడా చానెల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో రోహిత్ వెల్లడించాడు. 'నా రిటైర్మెంట్‌పై పుంఖానుపుంఖాలుగా వార్తలొస్తున్నాయి. కానీ నేను వీడ్కోలు నిర్ణయం తీసుకోలేదు. ఐదు నెలలుగా పరిస్థితులు అనుకూలించడంలేదు. క్రికెట్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చవిచూశా. జీవితం రోజురోజుకు.. నిమిషానికి మారుతుంటుంది. అయితే పరిస్థితులు కూడా మారతాయని బాగా నమ్ముతా. అదే సమయంలో మనం వాస్తవికంగా కూడా ఆలోచించాలి' అని రోహిత్ వ్యాఖ్యానించాడు. 'ఫామ్‌లో లేని ఆటగాళ్లు జట్టులో ఎక్కువమంది ఉండకూడదని ఆలోచించా. అంతేతప్ప జట్టును వీడి నేను ఎక్కడికీ వెళ్లడంలేదు' అని ప్రకటించాడు. తన స్థానంలో సారథిగా వ్యవహరిస్తున్న బుమ్రాపై రోహిత్ ప్రశంసలు కురిపించాడు. 'బంతితో అతడు అద్భుతంగా రాణిస్తున్నాడు. 2013లో బుమ్రాను మొదటిసారి చూసినప్పటికీ ఇప్పటికీ అతడు ఎంతో ఎత్తుకు ఎదిగాడు' అని కొనియాడాడు.



చాహల్ దంపతులు విడిపోతున్నారా?

న్యూఢిల్లీ: టీమిండియా క్రికెటర్ యజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ దంపతులు తమ వివాహ బంధానికి ముగింపు పలుకనున్నారా? అంటే.. తాజా పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో తమ ఖాతాలను అన్‌ఫాలో చేసుకున్న ఈ జంట.. ఇప్పుడు పెళ్లికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను కూడా తొలగించారు. దీంతో ఇద్దరూ విడిపోతున్నారన్న చర్చ ఊపందుకుంది. అంతేకాదు..కొద్ది నెలలుగా వీరు విడివిడిగా ఉంటున్నారని సమాచారం. ప్రముఖ యూట్యూబర్, కొరియోగ్రాఫర్ అయిన ధనశ్రీని చాహల్ 2020లో పెళ్లి చేసుకున్నాడు.

రహమత్ శతకం

అఫ్ఘానిస్థాన్ 291/7

బులవాయో: రహమత్ షా శతకం (139)తో కదం తొక్కడంతో జింబాబ్వేతో రెండో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో శనివారం ఆట నిలిపివేసే సరికి అఫ్ఘానిస్థాన్ 291/7 స్కోరు చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 46/3తో మూడో రోజు ఆట కొనసాగించిన అఫ్ఘాన్ ఓ దశలో 136/6తో నిలిచింది. కానీ ఇస్మాత్ ఆలం (64 బ్యాటింగ్)తో కలిసి షా ఏడో వికెట్‌కు 132 పరుగులు జోడించడంతో కోలుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో అఫ్ఘాన్ 157 రన్స్ చేయగా, జింబాబ్వే 243 పరుగులకు ఆలౌటైంది.

నేటినుంచి నెల్లూరులో జాతీయ క్యారమ్స్ పోటీలు

నెల్లూరు (ఆంధ్రజ్యోతి): 29వ జాతీయస్థాయి క్యారమ్స్ చాంపియన్‌షిప్ ఆదివారం నుంచి జరగనుంది. నగరంలోని నెల్లూరు క్లబ్‌లో ఈనెల 8 వరకు జరిగే ఈ టోర్నీని భారత క్యారమ్ సమాఖ్య సహకారంతో రాష్ట్ర సంఘం నిర్వహిస్తోంది. పురుషులు, మహిళల విభాగాల్లో సింగిల్స్, డబుల్స్ కేటగిరిల్లో జరిగే ఈ టోర్నమెంట్‌లో ఓవరాల్‌గా 400 మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు.

రికెల్టన్ 'డబుల్'

దక్షిణాఫ్రికా 615 ఆలౌట్



కేప్‌టౌన్: ఓపెనర్ రికెల్టన్ (259) ద్విశతకం, వెరీనే (100) సెంచరీతో చెలరేగడంతో పాకిస్థాన్‌తో రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 615 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 316/4తో శనివారం మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన సఫారీ జట్టులో రికెల్టన్, వెరీనేతో పాటు యాన్సెన్ (62), కేశవ్ మహరాజ్ (40) కూడా సత్తా చాటడంతో వరుసగా రెండో రోజూ 300కు పైగా పరుగులు చేయగలిగింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ చేపట్టిన పాకిస్థాన్ వర్షంతో రెండోరోజు ఆట నిలిపి వేసే సరికి 64/3తో కష్టాల్లో పడింది.

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ కొత్త ప్లాంట్


నాగేశ్వర రావు

- హైదరాబాద్ సమీపంలో ఏర్పాటు
- తొలి దశలో రూ.130 కోట్ల పెట్టుబడి
- 6న పబ్లిక్ ఇష్యూ ప్రారంభం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న స్పెషలైజ్డ్ ఇంజనీరింగ్ ఎక్విప్‌మెంట్ తయారీ కంపెనీ.. స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్.. తెలంగాణలో కొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ సమీపంలోని బొంతపల్లి వద్ద 36 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్లాంట్‌ను నెలకొల్పనున్నట్లు శనివారం నాడిక్కడ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ నాగేశ్వర రావు కందుల వెల్లడించారు. రూ.300 కోట్ల పెట్టుబడితో మొత్తం తొమ్మిది లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. తొలి దశలో రూ.130 కోట్ల పెట్టుబడితో 3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నెలకొల్పనున్న ఈ ప్లాంట్‌ను 15 నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు రావు చెప్పారు. ఈ ప్లాంట్‌లో ఆయిల్ అండ్ గ్యాస్, ఎడిబల్ ఆయిల్స్, ఫుడ్ అండ్ బెవరేజెస్ రంగాలకు అవసరమైన స్పెషలైజ్డ్ ఎక్విప్‌మెంట్స్‌ను తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కాగా కంపెనీ ఇప్పటికే హైదరాబాద్‌లో మొత్తం 9 ప్లాంట్లను నిర్వహిస్తోందన్నారు. ఫార్మాస్యూటికల్, కెమికల్ రంగాలకు అవసరమైన ఉత్పత్తులను ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ ఏడాది రూ.700 కోట్ల రెవెన్యూ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో కంపెనీ రెవెన్యూ రూ.700 కోట్ల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు నాగేశ్వర రావు తెలిపారు. 2023-24లో కంపెనీ రెవెన్యూ రూ.549.68 కోట్లుగా ఉంది. కంపెనీ ఏటా 20 శాతం వృద్ధిని నమోదు చేస్తూ వస్తోందని, రానున్న సంవత్సరాల్లో ఇదే వృద్ధిని కొనసాగించ వచ్చని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కంపెనీ ఆర్డర్ బుక్ రూ.450 కోట్లుగా ఉందన్నారు. కాగా కంపెనీలో జపాన్‌కు చెందిన ఏజీఐ గ్లాస్ రూ.132 కోట్లు పెట్టుబడిగా పెట్టిందన్నారు.

ఐపీఓ షేరు ధర రూ.133-140

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్.. పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) జనవరి 6న ప్రారంభమైన 8న ముగియనుంది. ఇష్యూలో భాగంగా రూ.10 ముఖ విలువతో కూడిన ఒక్కో షేరు ధరను రూ.133-140గా ఖరారు చేసింది. ఈ ఐపీఓ ద్వారా కంపెనీ రూ.210 కోట్ల మొత్తానికి కొత్తగా ఈక్విటీ షేర్లను జారీ చేయనుండగా ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్, ఇతర వాటాదారులు.. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎ్‌ఫఎస్) ద్వారా రూ.200.05 కోట్ల మొత్తానికి సమానమైన 1,42,89,367 షేర్లను విక్రయించనున్నారు.

రూ.14 లక్షల కోట్లు

పదేళ్ల గరిష్ఠానికి ప్రవాసుల డిపాజిట్లు

అధిక వడ్డీ రేట్లు, బలహీన రూపాయి నేపథ్యంలో దేశీయ బ్యాంకుల్లో జోరుగా సొమ్ము జమ



న్యూఢిల్లీ: ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) మన బ్యాంక్‌ల్లో భారీగా సొమ్ము జమ చేసుకుంటున్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) తాజా డేటా ప్రకారం.. 2024 అక్టోబరు నాటికి భారత బ్యాంకుల్లో జమైన ఎన్ఆర్ఐల డిపాజిట్లు వార్షిక ప్రాతిపదికన 13.4 శాతం వృద్ధితో పదేళ్ల గరిష్ఠ స్థాయి 16,270 కోట్ల డాలర్లకు (దాదాపు రూ.13.83 లక్షల కోట్లు) పెరిగాయి. గత తొమ్మిదేళ్లలో ఇదే అత్యధిక వార్షిక వృద్ధి రేటు. అంతర్జాతీయంగా మిగతా బ్యాంకులతో పోలిస్తే భారత్‌లోని బ్యాంకులు అధిక వడ్డీ రేటు ఆఫర్ చేస్తుండటంతో పాటు ఈమధ్య కాలంలో రూపాయి మారకం విలువ గణనీయంగా తగ్గడంతో ఎన్ఆర్ఐలు స్వదేశీ బ్యాంక్‌ల్లో సొమ్ము జమ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో అక్టోబరుతో ముగిసిన 7 నెలల్లో ఎన్ఆర్ఐలు మన బ్యాంకుల్లో నికరంగా 1,190 కోట్ల డాలర్లు (రూ.1.01 లక్షల కోట్లు) డిపాజిట్ చేశారు. కాగా, గత ఆర్థిక సంవత్సరం (2023-24) మొత్తానికి 1,470 కోట్ల డాలర్ల ఎన్ఆర్ఐ డిపాజిట్లు దేశీయ బ్యాంకుల్లోకి వచ్చాయి.

ప్రస్తుతం దేశీయ బ్యాంకులు డిపాజిట్ల వేటలో ఉన్నాయి. రుణ డిమాండ్ తగ్గ నిధులు లేక డిపాజిట్లను పెంచుకునేందుకు వీలైనన్ని మార్గాలను అన్వేషిస్తున్నాయి. అందులో భాగంగానే బ్యాంకులు ఎన్ఆర్ఐల నుంచి భారీగా డిపాజిట్ల సమీకరణపై దృష్టిసారించాయి. రూపాయి బలహీనపడుతుండటంతో ప్రవాసులు దేశీయ బ్యాంకుల్లో దాచుకోవడమే కాకుండా స్వదేశంలోని సంబంధీకులకు భారీ మొత్తాల్లో డబ్బు పంపిస్తున్నారు. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం.. గత ఏడాది ఎన్ఆర్ఐలు రెమిటెన్స్‌ల రూపంలో 12,900 కోట్ల డాలర్ల (రూ.10.96 లక్షల కోట్లు) భారత్‌కు పంపారు. గత ఏడాదికి అత్యధిక రెమిటెన్స్‌లు అందుకున్న దేశాల్లో భారత్ తన అగ్రస్థానాన్ని మరోసారి నిలబెట్టుకుంది.

3 రకాల ఖాతాలు అందుబాటులో..

విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు దేశీయ బ్యాంకుల్లో సొమ్ము దాచుకునేందుకు ప్రధానంగా మూడు రకాల ఖాతాలు అందుబాటులో ఉన్నాయి. అందులో మొదటిది.. ఫారిన్ కరెన్సీ నాన్ రెసిడెంట్ బ్యాంక్ (ఎఫ్‌సీఎన్ఆర్-బీ) అకౌంట్. రెండోది.. నాన్ రెసిడెంట్ ఎక్స్‌టర్నల్ (ఎన్ఆర్ఈ) అకౌంట్. మూడోది నాన్ రెసిడెంట్ ఆర్డినరీ (ఎన్ఆర్ఓ) అకౌంట్. కాగా, ఎఫ్‌సీఎన్ఆర్ (బీ) డిపాజిట్లను విదేశీ కరెన్సీలోనే జమ చేయాల్సి ఉంటుంది. ఆ సొమ్మును రూపాయల్లోకి మార్చుకునే వీలుండదు. ఎన్ఆర్ఈ అకౌంట్ మాత్రం విదేశాల్లో ఆర్జించిన సొమ్మును భారత కరెన్సీలో జమ చేసేందుకు వీలు కల్పిస్తుంది. ఎన్ఆర్ఓ అకౌంట్ ద్వారా ప్రవాసులు స్వదేశంలో ఆర్జించిన సొమ్మును రూపాయల్లోనే ఆదా చేసుకునేందుకు వీలుంటుంది.

ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్లలో 50 శాతం వృద్ధి

2024 అక్టోబరుతో ముగిసిన ఏడాది కాలంలో ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్లు ఏకంగా 50 శాతం వృద్ధి చెందాయి. ప్రవాసుల మొత్తం డిపాజిట్లలో ఎఫ్‌సీఎన్ఆర్(బీ) ఖాతాల్లోని సొమ్ము వాటా 8 ఏళ్ల గరిష్ఠ స్థాయి దాదాపు 20 శాతానికి చేరుకుంది. భారత బ్యాంకులు అధిక వడ్డీ ఆఫర్ చేస్తుండటం ఇందుకు ప్రధాన కారణమని విశ్లేషకులు పేర్కొన్నారు. ఈ ఖాతాల్లోని సొమ్ము ఎక్స్ఛేంజీ రేటు హెచ్చుతగ్గుల నుంచి రక్షణ కల్పిస్తాయి. అంతేకాదు, ఈ డిపాజిట్లలోని అసలు, వడ్డీపై భారత్‌లో పన్ను కట్టాల్సిన పనిలేదు. పైగా, పూర్తిగా వెనక్కి తీసుకునే సౌలభ్యమూ ఉంటుంది. కాగా, రూపాయి క్షీణత కారణంగా ఎన్ఆర్ఈ ఖాతాల్లో డిపాజిట్లు గణనీయంగా పెరిగాయని బ్యాంకులంటున్నాయి.

బిజినెస్

ఆర్‌బీఐ పసిడితంత్ర!

భారీగా బంగారం పోగేస్తున్న రిజర్వ్ బ్యాంక్

ముంబై: సగటు భారతీయులకే కాదు.. మన దేశ సెంట్రల్ బ్యాంకైన భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ)కూ పసిడిపై మక్కువే. ఈ మధ్య కాలంలో ఆర్‌బీఐ బంగారం కొనుగోళ్లను గణనీయంగా పెంచింది. గత అక్టోబరు, నవంబరులో మరో 20 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో మొదటి 8 నెలల్లో (ఏప్రిల్-నవంబరు) ఆర్‌బీఐ 50 టన్నుల బంగారం పోగేసింది. దీంతో రిజర్వ్ బ్యాంక్ వద్దనున్న మొత్తం బంగారం నిల్వలు 876.18 టన్నులకు పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో పసిడి ధరలు 19 శాతం మేర పెరిగినప్పటికీ, అక్టోబరు-నవంబరు కాలంలో కాస్త నిలకడగానే కొనసాగాయి. దాంతో ఆర్‌బీఐ కొనుగోళ్లను పెంచింది.

విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వల వివిధీకరణ వ్యూహంలో భాగంగానే ఆర్‌బీఐ పసిడి నిల్వలను పెంచుకుంటోంది. ఎందుకంటే, విదేశీ కరెన్సీలు ప్రధానంగా డాలర్ విలువలో హెచ్చుతగ్గులు మన ఫారెక్స్ నిల్వలపై చూపే ప్రభావాన్ని తగ్గించుకునేందుకు బంగారం నిల్వలు దోహదపడనున్నాయి. గత నెల 27తో ముగిసిన వారంలో భారత్ వద్ద విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు 411 కోట్ల డాలర్ల మేర తగ్గి 64,027 కోట్ల డాలర్లకు పరిమితమైనట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. అంతక్రితం వారంలోనూ నిల్వలు 847 కోట్ల డాలర్ల మేర తగ్గాయి. 2024 సెప్టెంబరు చివర్లో ఆల్‌టైం రికార్డు స్థాయి 70,488 కోట్ల డాలర్లకు పెరిగిన ఫారెక్స్ నిల్వలు.. గత కొన్ని వారాలుగా నిల్వలు క్షీణిస్తూ వస్తున్నాయి.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



5వ తేదీ			
హైదరాబాద్	500	విజయవాడ	525
వరంగల్	502	గోదావరి	525
చిత్తూరు	543	విశాఖపట్నం	545
		డజను గుడ్లు రూ. 84	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	108	విజయవాడ	113
వరంగల్	108	గుంటూరు	110
కరీంనగర్	108	ఒంగోలు	110
మహబూబ్‌నగర్	108	చిత్తూరు	84
కర్నూలు	108	నెల్లూరు	88
విశాఖపట్నం	102	అనంతపురం	88
గోదావరి	113		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	78,710 ▼	72,150 ▼	99,000 ▼
విజయవాడ	79,500 ▼	75,000 ▼	90,000 ▼
విశాఖపట్నం	77,540 ▼	71,080 ▼	89,330 ▼
రాజమండ్రి	78,710 ▼	72,150 ▼	90,300 ▼
ప్రొద్దుటూరు	78,950 ▲	73,110 ▼	90,500 ▲
ముంబై	77,504 ▲	70,994 ▲	88,221 ▲

రెస్టారెంట్ సేవలు- జీఎస్‌టీ మార్పులు



రాంబాబు గొండాల

ఇటీవల జరిగిన జీఎస్‌టీ కౌన్సిల్ 55వ సమావేశంలో రెస్టారెంట్ సర్వీసులకు సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవటం జరడింది. ఆ వివరాలు..

సాధారణంగా హోటల్‌లో రెండు రకాల సర్వీస్‌లు లభిస్తాయి. మొదటిది అకామిడేషన్ సర్వీస్.. అంటే రూమ్ అద్దెకి ఇవ్వటం, రెండోది రెస్టారెంట్ సర్వీస్. అంటే భోజన ఫలహారాలు అందించటం. కొన్ని చోట్ల రెండు సర్వీస్‌లు కలిపి ఉండవచ్చు లేదా విడివిడిగా ఉండవచ్చు. రూములతో సంబంధం లేకుండా కేవలం భోజన ఫలహారాలు అందించే హోటల్ లేదా రెస్టారెంట్స్‌ను 'స్టాండ్‌అలోన్' రెస్టారెంట్ అంటారు. అంటే ఇందులో అకామిడేషన్ సర్వీస్ ఉండదు. కేవలం రెస్టారెంట్ సర్వీస్ మాత్రమే ఉంటుంది. ఇటువంటి రెస్టారెంట్లలో జీఎస్‌టీ 5 శాతం వర్తిస్తుంది. వీళ్లు క్యాటరింగ్ సర్వీస్ చేసినా 5 శాతం జీఎ్‌సటీ చెల్లిస్తే సరిపోతుంది. ఇది చాలా సులభం. ఇందులో ఎలాంటి సమస్యా లేదు. వచ్చిన చిక్కల్లా హోటల్‌లో భాగంగా ఉండే రెస్టారెంట్‌లోనే. అంటే పైన చెప్పినట్లు రెండు సర్వీస్‌లు కలిసి ఉన్నప్పుడే. ఇక్కడ రెస్టారెంట్‌లో జీఎస్‌టీ అనేది ఆ హోటల్‌లోని రూమ్ అద్దె ధర మీద ఆధారపడి ఉంటుంది.

ఒక హోటల్‌లో రకరకాల రూములు ఉంటాయనే సంగతి తెలిసిందే. స్టాండర్డ్, ఎగ్జిక్యూటివ్, డీలక్స్, సూట్ రూమ్ ఇలా. వీటిలో ఏదేనీ రూమ్ డిక్లేర్డ్ టారిఫ్ రోజుకు రూ.7,500 మించి ఉంటే ఇలాంటి హోటల్‌ను స్పెసిఫైడ్ ప్రెమిసెస్ అంటారు. ఇలా స్పెసిఫైడ్ ప్రెమిసెస్ కిందకు వచ్చే హోటల్‌లోని రెస్టారెంట్లకు 18 శాతం జీఎస్‌టీ వర్తిస్తుంది. ఒకవేళ ఆ హోటల్ స్పెసిఫైడ్ ప్రెమిసెస్ కిందకు రాకుంటే అప్పుడు మామూలు జీఎస్‌టీ 5 శాతమే వర్తిస్తుంది. ఉదాహరణకు ఒక హోటల్‌లో 20 రూములు ఉన్నాయి. అందులో ఒకటి సూట్ రూమ్ కాగా, మిగతావి సాధారణ రూములు అనుకుందాం. సూట్ రూమ్ అద్దె రోజుకు రూ.8,000 అనుకుంటే ఆ హోటల్ స్పెసిఫైడ్ ప్రెమిసెస్ అవుతుంది. అంటే రూ.7,500 కంటే ఎక్కువ అద్దె తీసుకునే రూమ్ ఒక్కటే ఉన్నా, దాని బుకింగ్స్ తక్కువ ఉన్నా ఆ రెస్టారెంట్‌లోని సర్వీస్ మీద 18 శాతం జీఎస్‌టీ వర్తిస్తుంది.

అలాగే అద్దె కూడా వాస్తవంగా తీసుకునే అద్దె కాకుండా 'డిక్లేర్డ్ టారిఫ్' ప్రకారం లెక్కించాలి. 'డిక్లేర్డ్ టారిఫ్' అంటే లిస్ట్‌లో లేదా టారిఫ్ కార్డులో లేదా ఇతర ప్రదేశాల్లో ప్రకటించే ధర. ఉదాహరణకు ఒక హోటల్ వెబ్ సైట్‌లో లేదా టారిఫ్ కార్డులో రూము ధర రూ.7,500 కంటే ఎక్కువ ఉండవచ్చు. డిస్కౌంట్ పోనూ రూము వాస్తవ ధర రూ.7,500 కంటే తక్కువ ఉండొచ్చు. అయినా ఆ హోటల్ స్పెసిఫైడ్ ప్రెమిసెస్ కిందకే వస్తుంది. కేవలం టారిఫ్ కార్డులోని ధరను బట్టి (అంటే డిక్లేర్డ్ టారిఫ్) ఆ హోటల్‌ను స్పెసిఫైడ్ ప్రెమిసెస్‌గా గుర్తించటం వల్ల జీఎస్‌టీ 18 శాతం కట్టాల్సి ఉంటుంది.

ఈ ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని 55వ జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశంలో దీనికి సంబంధించి సవరణ చేయటం జరిగింది. దీని ప్రకారం ఒక హోటల్ స్పెసిఫైడ్ ప్రెమిసెస్ కిందకు వస్తుందా లేదా అనేది డిక్లేర్డ్ టారిఫ్‌ను బట్టి కాకుండా వాస్తవంగా వసూలు చేసే అద్దెను బట్టి నిర్ణయించటం జరుగుతుంది. అది కూడా క్రితం ఆర్థిక సంవత్సరంలోని అద్దెను బట్టి ఉంటుంది. దీనివల్ల టారిఫ్ కార్డు ప్రకారం రూము అద్దె రూ.7,500 పై ఉన్నప్పటికీ.. వాస్తవ అద్దె రూ.7,500 కంటే తక్కువ ఉంటే అది స్పెసిఫైడ్ ప్రెమిసెస్ కిందకు రాదు. అప్పుడు రెస్టారెంట్ సర్వీస్‌కు 5 శాతం జీఎస్‌టీ కడితే సరిపోతుంది.

ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే, ఇప్పటి వరకు ఉన్న నిబంధన ప్రకారం రెస్టారెంట్ సర్వీస్ మీద 5 శాతం జీఎస్‌టీ కట్టినప్పుడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) తీసుకునే అవకాశం ఉండేది కాదు. ఇప్పుడు కొత్త సవరణ ప్రకారం 5 శాతానికి బదులుగా 18 శాతం జీఎస్‌టీని ఎంచుకొని ఐటీసీ తీసుకునే అవకాశం ఉంది. అయితే దీనికి ఆర్థిక సంవత్సరం మొదట్లో లేదా రిజిస్ట్రేషన్ తీసుకునే సమయంలో ఒక డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది.

గమనిక: కేవలం అవగాహన కల్పించటం కోసం మాత్రమే ఇందులో కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించటం జరిగింది. పూర్తి వివరాలకు సంబంధిత చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

www.andhrajyothy.com
విజయవాడ సిటీ
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
ఆదివారం | 5-1-2025
Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

మారకపోతే ముప్పే..
బాబూ!



..అభివృద్ధి అజెండాను జపిస్తున్న చంద్రబాబు రాజకీయ అజెండాను మళ్లీ పక్కన పడేశారు. తన రాజకీయ ప్రత్యర్థి జగన్ రెడ్డిని కట్టడి చేసే విషయమై శక్తియుక్తులు అన్నింటినీ ఉపయోగించవలసిన ఆయన ప్రభుత్వ కార్యక్రమాల సమీక్షలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఆరు నెలలు గడచినా రాజకీయ ప్రత్యర్థిపై కేసులకు అతీగతీ కనపడటంలేదు.

{ ..జగన్ రెడ్డి అనే రాజకీయ భూతాన్ని సీసాలో బంధించనంత వరకు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్న వారిలో కూడా ఆందోళన ఉంటుంది.

..జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సమీకృతం కావడంతో పాటు జనసేన, బీజేపీ కూడా చేతులు కలపడంతో.. చంద్రబాబు మాత్రమే కాదు, రాష్ట్రం కూడా గండం నుంచి బయటపడింది. ఇప్పుడు 2029 నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆందోళన పార్టీ వర్గాలనే కాదు - రాష్ట్ర హితవు కోరే వారిని కూడా కలవరపరుస్తోంది.

{ ..చంద్రబాబు ఫిజికల్‌గా ఎంత ఫిట్‌గా ఉన్నప్పటికీ 2029 నాటికి ఆయన ఎనిమిది పదుల వయసుకు చేరువవుతారు. అంటే ఈ లోపుగానే చంద్రబాబుకు ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీని నడిపించగల సత్తా లోకేశ్‌లో ఉందని అటు ప్రజలతోపాటు ఇటు శ్రేణుల్లోనూ నమ్మకం కలిగించాలి.

..ఎన్నికలు జరిగి ఏడు నెలలైనా, తెలుగుదేశం పార్టీ మద్దతుతో కేంద్రంలో నరేంద్ర మోదీ మూడో పర్యాయం అధికారంలోకి రాగలిగినా జగన్ రెడ్డి కేసులలో కదలిక మాత్రం ఉండటం లేదు. పవన్ కల్యాణ్ విషయానికి వస్తే ఆయన ఎప్పుడైనా కేంద్రంలో మంత్రి పదవి చేపట్టే అవకాశం ఉందని అంటున్నారు.

{ ..కడప జిల్లాలో విమానాశ్రయానికి సంబంధించిన పనులను తమకే ఇవ్వాలంటూ స్థానిక ఎమ్మెల్యే అండతో ఎయిర్ పోర్టు మేనేజర్‌ను కిడ్నాప్ చేయడాన్ని ఎలా చూడాలి? ఇలాంటి పనులు చేయడానికే అయితే ప్రభుత్వం మారడం ఎందుకు?

కొత్త పలుకు -ఆర్కే విశ్లేషణ 2లో..





నేవీ విన్యాసాలు తిలకిస్తూ మనవడు దేవాన్ష్‌కు వాటి గురించి వివరిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో తూర్పు నౌకాదళం ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్ ఉన్నారు

మేటి నగరంగా విశాఖపట్నం

- నేవీ విన్యాసాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- మనవడితో కలిసి హాజరు 18
- హైకోర్టు సీజే ధీరజ్‌సింగ్ ఠాకూర్ కూడా..
- ఆకట్టుకున్న తూర్పు నౌకాదళ విన్యాసాలు



రాజమహేంద్రవరంలో జరిగిన గేమ్‌చేంజర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో రామ్‌చరణ్, పవన్ కల్యాణ్ ఆత్మీయ ఆలింగనం

వైసీపీ మాదిరి హీరోలను
రప్పించం!

- వారితో నమస్కారాలు పెట్టించుకోం
- సినీ పరిశ్రమంటే చంద్రబాబుకు గౌరవం
- 'బ్లాక్' నిరోధానికే టికెట్ల ధరల పెంపు
- నిర్మాతలకే కాదు.. వీటితో ప్రభుత్వానికీ 18 శాతం జీఎస్టీ రూపంలో ఆదాయం
- 'మెగా' కుటుంబానికి అహంకారం లేదు
- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలు
- రాజమహేంద్రిలో 'గేమ్ చేంజర్' ఈవెంట్

రాజమహేంద్రవరం, జనవరి 4(ఆంధ్రజ్యోతి): సినిమా టికెట్ల ధరల పెంపుతో కేవలం నిర్మాతలకు మాత్రమే కాకుండా ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రతి టికెట్‌పై ప్రభుత్వానికి 18శాతం జీఎస్టీ రూపంలో ఆదాయం సమకూరుతుందన్నారు. టికెట్ల ధర పెంపు డిమాండ్, సప్లయ్ ఆధారంగా జరుగుతుందని తెలిపారు. బ్లాక్ టికెట్ల విక్రయాలను

మిగతా 17వ పేజీలో...

గేమ్ చేంజర్, డాకు మహారాజ్
టికెట్ల ధర పెంపు


రోజుకు ఐదు షోలకు ప్రభుత్వ అనుమతి

హైదరాబాద్‌లో మంత్రిగారి
మంత్రాంగం!

ఆయన సంగతి కాస్త చూసుకోండి
ఏపీ ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసిన టీ-సర్కారు

- ఆయన తొలిసారి మంత్రి.. బాగా కీలక పదవి
- వారంలో మూడురోజులు హైదరాబాద్‌లోనే..
- స్టార్ హోటళ్లలో మకాం..అక్కడే సెటిల్‌మెంట్లు
- ఒక రోజంతా పంచాయతీలు, పరిష్కారాలు
- మిగిలిన రెండు రోజులూ జోరుగా గానాభజానా
- ఎమ్మెల్యేగా ఉన్నప్పటినుంచీ ఇదే వరస
- మంత్రి అయిన తర్వాత మరింత జోరు
- ఏపీలో పని ఉన్నవారంతా అక్కడే బారులు
- తెలంగాణ భూవ్యవహారాల్లోనూ జోక్యం
- ఆ మంత్రి తీరుపై తెలంగాణ సర్కారు నిఘా
- శ్రుతి మించుతోందంటూ బాబుకు సమాచారం

"ఆయన మా దగ్గర ఏం చేస్తున్నారో, ఎక్కెడెక్కడ తిరుగుతున్నారో మీకు తెలుస్తోందా? ఆయన వ్యవహారాలు శ్రుతి మించిపోతున్నాయి. అవేవో అక్కడే చేసుకోమనండి. ఆయనను జర చూసుకోండి!".. ఓ మంత్రి గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలంగాణ ప్రభుత్వం చేసిన సూచన ఇది! ఆ మంత్రి వ్యవహార శైలిపై కీలక వివరాలు ఉన్న నోట్‌ను కూడా పొరుగు రాష్ట్రం పంపించింది. దీంతో ప్రభుత్వంలో ఇప్పుడీ అంశం పెను సంచలనంగా మారింది. ఇంతకీ ఆ మంత్రి ఎవరు? తెలంగాణలో, ప్రత్యేకించి హైదరాబాద్ మహానగరం కేంద్రంగా ఆయన ఏం పనులు చేస్తున్నారన్నది ఏపీ మంత్రివర్గంలో చర్చనీయాంశంగా మారింది.



(అమరావతి - ఆంధ్రజ్యోతి)

ఆయన తొలిసారి మంత్రి.. బాగా కీలకమైన పదవి. ఈ పదవిని ఆయనకు కట్టబెట్టినప్పుడే పొరుగురాష్ట్రం తెలంగాణతోపాటు, ఏపీలోనూ చర్చోపచర్చలు సాగాయి. "ఈయనకు ఆ పోర్టుఫోలియో (శాఖ) ఇచ్చారా? చంద్రబాబుకు అన్నీ తెలిసే నిర్ణయం తీసుకున్నారా? ఆయన ఇక్కడ ఏం పనులు చేస్తారో తెలిసే ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకున్నారా?" అని తెలంగాణలోని

మిగతా 17వ పేజీలో...

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

- కేజీ నుంచి పీజీ వరకు పాఠ్య ప్రణాళిక పునరుద్ధరణ.. ప్రైవేటుకు దీటుగా సర్కారీ విద్యా సంస్థలు
- ర్యాంకులు కార్పొరేట్ కాలేజీలకే పరిమితం కాదు.. ఇకపై ప్రభుత్వ విద్యార్థులు కూడా సాధిస్తారు
- రాజకీయాలకు దూరంగా విద్యావ్యవస్థ.. విద్యార్థులు ఉద్యోగాలు ఇచ్చేస్థాయికి ఎదగాలి
- త్వరలో 'డ్రగ్స్ వద్దు బ్రో' ప్రత్యేక కార్యక్రమం.. టీచర్లపై యాప్‌ల భారం తగ్గిస్తాం: మంత్రి లోకేశ్
- జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం 10



విజయవాడలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి వారితో కలిసి భోంచేస్తున్న మంత్రి లోకేశ్



బెజవాడలో హైందవ శంఖారావం నేడే

- దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించడమే అజెండా
- సాధువులు, మఠాధిపతులు, హిందూ ప్రముఖుల హాజరు
- గన్నవరంలో భారీ సభ.. 3,300 మంది పోలీసులతో బందోబస్తు
- ఐదు లక్షల మంది వస్తారని నిర్వాహకుల అంచనా
- విశాఖ-చెన్నై, విశాఖ-హైదరాబాద్ హైవేలలో ట్రాఫిక్ మళ్లింపు 18

ఆంధ్రజ్యోతి
పాఠకులకు గమనిక



నేటి సంచికతో పాటు ఆదివారం అనుబంధానికి బదులుగా 2025 పంచాంగం క్యాలెండర్ ఉచితంగా అందుకోండి

- మేనేజింగ్ డైరెక్టర్

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

▪ ఆర్కే RK



కొత్తపలుకు

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

ముప్పే... బాబూ!

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ మొదటికే వచ్చారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నడూ ఎదుర్కోనన్ని ఆటుపోట్లను, అవమానాలను, కష్టాలను 2019–2024 మధ్య ఎదుర్కొని నిలబడ్డ ఆయన మారతారనీ, అభివృద్ధి – సంక్షేమంతోపాటు రాజకీయం అజెండాగా పెట్టుకొని పనిచేస్తారని అందరూ ఆశించారు. ఆయన కూడా నేను మారాననీ, తనలో 1995 నాటి చంద్రబాబును 2.0 రూపంలో చూస్తారని అధికారంలోకి రాగానే నమ్మబలికారు. ఆరు నెలలు గడిచే సరికి ఆయనలో 1999–2004 నాటి చంద్రబాబు తన్నుకు వచ్చారు. పద్నాలుగేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు 2019లో ఓడిపోయిన తర్వాత పలకరించేవారు కూడా కరువై అల్లాడిపోయారు. పార్టీ నిర్వహణ కూడా పెనుభారంగా మారింది. 2020లో వచ్చి పడిన కొవిడ్ పుణ్యమా అని మనుషులు కనపడకపోయినా ఆయన నెట్టుకొచ్చారు. 2022 నాటికి జగన్‌రెడ్డి అరాచక పాలన పుణ్యమా అని తెలుగుదేశం

> తనకు ఏం కావాలో స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికీ మీనమేషాలు లెక్కిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం కలుషితమైందని అందరికీ తెలుసు. చంద్రబాబు సహా రాజకీయ ప్రత్యర్థులను కట్టడి చేయడానికి జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డజను మంది అధికారులను ఎంచుకొని వారికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. అధికార పార్టీ రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందన్న భావన ముఖ్యమంత్రి పేషీ అధికారుల్లో కనిపించడం లేదు. అంతా మొక్కుబడిగా సాగిపోతోంది. ఇందుకు కారణం లేకపోలేదు. జగన్‌రెడ్డిని నమ్ముకుంటే ఆయనే తమను కష్టాల్లో కూడా చూసుకుంటారన్న నమ్మకం ఆయన కోసం పనిచేసిన అధికారుల్లో ఉండేది. ఇప్పుడు అలాంటి భరోసాను చంద్రబాబు ఇవ్వలేకపోతున్నారు. రాజకీయ ప్రత్యర్థుల విషయంలోనే కాదు– హద్దు మీరి ప్రవర్తిస్తున్న సొంత పార్టీ శాసనసభ్యులను కూడా చంద్రబాబు కట్టడి చేయలేకపోతున్నారు.

పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం పురుడు పోసుకుంది. జన సేనాని పవన్ కల్యాణ్ కూడా చంద్రబాబుతో చేతులు కలపాల్సిన పరిస్థితిని జగన్‌రెడ్డి కల్పించారు. దీంతో చంద్రబాబు రాజకీయంగా నిలదొక్కుకున్నారు. రాజకీయమే ప్రశ్నార్థకంగా మారిన దశ నుంచి నాలుగో పర్యాయం అధికార పగ్గాలు చేపట్టగలిగారు. అయితే, తాను మారానని చెప్పుకొన్న ఆయన ఈ ఆరు నెలల్లో నిజంగా మారారా లేదా అన్న ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ పనితీరును పక్కన పెడితే తెలుగుదేశం పార్టీ అధినేతగా ఆయన పోకడలు పార్టీ శ్రేణుల్లో నైరాశ్యాన్ని నింపుతున్నాయి. రాజకీయంగా తనకు ఏమి కావాలన్న దానిపై ఆయనలో స్పష్టత కొరవడినట్టు ఈ ఆరు నెలల్లో చోటుచేసుకున్న పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. 2029 తర్వాత చంద్రబాబు రాజకీయ జీవితం గురించి ఇప్పుడే చెప్పలేం. అయితే, 2029 తర్వాత తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఏమిటనేది ప్రశ్నార్థకం కాకూడదని పార్టీ నాయకులు, శ్రేణులు బలంగా అభిప్రాయపడుతున్నారు.

భవిష్యత్తుపై భరోసా కోసం...

జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సమీకృతం కావడంతో పాటు జనసేన, బీజేపీ కూడా చేతులు కలపడంతో... చంద్రబాబు మాత్రమే కాదు, రాష్ట్రం కూడా గండం నుంచి బయటపడింది. ఇప్పుడు 2029 నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆందోళన పార్టీ వర్గాలనే కాదు – రాష్ట్ర హితవు కోరే వారిని కూడా కలవరపరుస్తోంది. వయసు రీత్యా 2029 నాటికి చంద్రబాబు క్రియాశీలంగా ఉండగలరో లేదో తెలియదు. రాష్ట్రంలో భవిష్యత్ రాజకీయాలు జగన్‌రెడ్డి, పవన్ కల్యాణ్, లోకేశ్ చుట్టూ కేంద్రీకృతమై ఉంటాయి. జగన్‌రెడ్డి ఇప్పటికే తాను ఏమిటో రుజువు చేసుకున్నారు. అతనికి కొన్ని వర్గాలు బలంగా మద్దతు ఇస్తున్నాయి. పవన్ కల్యాణ్‌కు కాపు సామాజిక వర్గం పూర్తి అండగా ఉంది. మిగతా వర్గాలకు చేరువ కావడానికి ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టారు. మరి లోకేశ్ పరిస్థితి ఏమిటి? మర్రిచెట్టు కింద మరో మొక్క బతికి బట్టకట్టదు అన్నట్టుగా అతడి పరిస్థితి ఉంది. చంద్రబాబు నీడలోనే ఆయన ఉన్నారు. చంద్రబాబు క్రియాశీలంగా ఉన్నంత వరకు లోకేశ్ ఎదగడం కష్టం. 'యువగళం' పేరిట పాదయాత్ర చేసినంత మాత్రాన అతడు ప్రజా నాయకుడిగా ఎదిగాడని భావించలేం. లోకేశ్‌కు మంత్రిత్వశాఖ కేటాయింపులో కూడా చంద్రబాబు తప్పు చేశారు. ఇప్పుడు లోకేశ్ ఎంతగా శ్రమించి పెట్టుబడులు, కంపెనీలు తీసుకువచ్చినా ఆ ఖ్యాతి చంద్రబాబు ఖాతాలోకే పోతుంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు ఐటీతో పాటు ఇతర రంగాల్లోకి పెట్టుబడులను ఆకర్షించే ఓపిక, నైపుణ్యం ఆయనలో ఉండేవి కావు. ఆ కారణంగా ఆ సబ్జెక్టులను కుమారుడు కేటీఆర్‌కు అప్పగించి తాను రాజకీయాలపై దృష్టిని కేంద్రీకరించారు. చంద్రబాబు, లోకేశ్ పరిస్థితి వేరు. అభివృద్ధికి చిరునామాగా చంద్రబాబుకు ఇప్పటికే పేరుంది. అధికారంలో ఉన్నంత సేపు చంద్రబాబు అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరించేవారు. రాజకీయాన్ని గాలికి వదిలేసేవారు. ఈ కారణంగానే 2004, 2019లో ఆయన ఓడిపోయారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమంతోపాటు రాజకీయానికి కూడా సమ ప్రాధాన్యత ఇచ్చేవారు. ఈ కారణంగానే ఆయన అత్తెసరు మెజారిటీతోనైనా 2009లో తిరిగి అధికారంలోకి రాగలిగారు.

లోకేశ్ భవిష్యత్తు...

తెలుగుదేశం పార్టీని ఎన్టీ రామారావు ఏర్పాటు చేసినప్పటికీ 1995 తర్వాత నుంచి పార్టీని నిలబెట్టుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. ఎన్టీఆర్ వేసిన బలమైన పునాది, చంద్రబాబు చాణక్యం కారణంగా నాలుగు దశాబ్దాలు దాటినా తెలుగుదేశం పార్టీ మనుగడ సాగిస్తోంది. ఇప్పుడు చంద్రబాబుకు వయోభారం కమ్ముకొస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు తర్వాత ఎవరు? అనే ప్రశ్న సహజంగానే ఉత్పన్నం అవుతుంది. చంద్రబాబు వారసుడిగా లోకేశ్ తెర మీద కనిపిస్తున్నప్పటికీ... చంద్రబాబు నీడ మీద పడుతున్నంత వరకు ప్రత్యామ్నాయ నాయకుడిగా అతడికి ప్రజామోదం లభిస్తుందా? అన్నది ప్రశ్నార్థకమే. 2029 నాటికి రాష్ట్ర రాజకీయాలు జగన్‌రెడ్డి, పవన్ కల్యాణ్, లోకేశ్ మధ్యనే కేంద్రీకృతం అవుతాయి. జగన్‌రెడ్డి, పవన్ కల్యాణ్ సొంత పార్టీలకు సారథ్యం వహిస్తున్నారు. లోకేశ్ పరిస్థితి అది కాదు. చంద్రబాబు ఉన్నంత వరకు అతను పార్టీ అధ్యక్షుడు కాగలరా? చంద్రబాబు ఫిజికల్‌గా ఎంత ఫిట్‌గా ఉన్నప్పటికీ 2029 నాటికి ఆయన ఎనిమిది పదుల వయసుకు చేరువవుతారు. అంటే ఈ లోపుగానే చంద్రబాబుకు ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీని నడిపించగల సత్తా లోకేశ్‌లో ఉందని అటు ప్రజలతోపాటు ఇటు శ్రేణుల్లోనూ నమ్మకం కలిగించాలి. ప్రస్తుతానికి జనసేనాని పవన్ కల్యాణ్ భారతీయ జనతా పార్టీకి ఆప్తుడుగా ఉంటున్నారు. బీజేపీ అగ్ర నాయకత్వం రాష్ట్రంలో చంద్రబాబును పూర్తిగా నమ్ముతుందని భావించలేం. పవన్ కల్యాణ్‌ను ప్రోత్సహించడం ద్వారా తెలుగుదేశం పార్టీకి ప్రత్యామ్నాయంగా ఎదగాలని బీజేపీ అగ్రనాయత్వం తలపోస్తోందని చెబుతున్నారు. అవినీతి కేసుల కారణంగా జగన్‌రెడ్డి బలహీనపడితే ఆ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ఆక్రమించే అవకాశం ఉంది. ఎన్నికలు జరిగి ఏడు నెలలైనా, తెలుగుదేశం పార్టీ మద్దతుతో కేంద్రంలో నరేంద్ర మోదీ మూడో పర్యాయం అధికారంలోకి రాగలిగినా జగన్‌రెడ్డి కేసులలో కదలిక మాత్రం ఉండటం లేదు. పవన్ కల్యాణ్ విషయానికి వస్తే ఆయన ఎప్పుడైనా కేంద్రంలో మంత్రి పదవి చేపట్టే అవకాశం ఉందని అంటున్నారు. అందుకే రాష్ట్రంలో తన స్థానంలో తన సోదరుడు నాగబాబును మంత్రిని చేయాలని ఆయన కోరినట్టుగా ప్రచారం జరుగుతోంది. పవన్ కల్యాణ్ ఇటీవల రాష్ట్రంలో హిందూ ధర్మాన్ని నెత్తికెత్తుకున్నారు. అంటే, బీజేపీతో ఆయనకు బలమైన అనుబంధం ఏర్పడిందని భావించాలి. రాజకీయాలు నిశ్చలంగా ఉండవు. ఎప్పుడైనా ఏదైనా జరగవచ్చు. తెలుగుదేశం–జనసేన మధ్య ప్రస్తుతం ఉన్న సఖ్యత 2029 వరకు కూడా కొనసాగుతుందని చెప్పలేం. ఈ రెండు పార్టీల మధ్య చిచ్చు పెట్టడానికి వైసీపీ తన ప్రయత్నాలను ఇదివరకే మొదలుపెట్టింది. వయోభారం కారణంగా చంద్రబాబు పనైపోతుందని, జాతీయ స్థాయిలో అత్యధిక పాపులారిటీ కలిగి ఉన్న పవన్ కల్యాణ్ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తే బాగుంటుందని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి వంటి వారు ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. 2029 నాటికి తెలుగుదేశం పార్టీ ముందు ఉండబోయే సవాళ్లు ఇవే. ఈ నేపథ్యంలో చంద్రబాబు, లోకేశ్‌ల ఆలోచనలు ఏమిటో తెలియదు. ఇరువురూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు.

చంద్రబాబు మారారా...

తనలో 1995 నాటి వెర్షన్ చూస్తారని చంద్రబాబు చెప్పినప్పటికీ ఆయనలో 1999–2004 మధ్య పుట్టుకొచ్చిన చంద్రబాబే కనిపిస్తున్నారని అంటున్నారు. అధికారిక కార్యక్రమాలతో బిజీ బిజీగా ఉంటూ మంత్రులు, పార్టీ నాయకులకు కూడా సమయం ఇవ్వడం లేదని అంటున్నారు. ప్రభుత్వపరంగా వెలువడుతున్న అధికారిక ప్రకటనలు కూడా తెలుగుదేశం పార్టీకి మేలు చేసేవిగా కనిపించడం లేదు. 1999 తర్వాత తనను తాను సీఈవోగా పిలిపించుకోవడానికి ముచ్చటపడిన చంద్రబాబు జీఎంఆర్ ఎయిర్‌పోర్టుకు, ఔటర్ రింగురోడ్డుకు, సైబరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. హైదరాబాద్ నగరంపై అధికంగా ఫోకస్ చేశారు. దీంతో అభివృద్ధి అంతా హైదరాబాద్‌లోనే కేంద్రీకృతం అవుతోందని ఉమ్మడి రాష్ట్రంలోని మిగతా 22 జిల్లాల ప్రజలు అభిప్రాయపడ్డారు. సంపద సృష్టి గురించి అప్పుడు కూడా పదే పదే మాట్లాడేవారు. గిరిజన తండాలకు వెళ్లినప్పుడు వారి మౌలిక సమస్యలు అడిగి తెలుసుకోకుండా సత్యం కంప్యూటర్స్ రామలింగరాజువలె అందరూ అభివృద్ధిలోకి రావాలని చెప్పేవారు. తాగడానికి గుక్కెడు నీటి కోసం ఎదురు చూసే గిరిజనుల వద్ద సత్యం రామలింగరాజు గురించి చెబితే వికటించదా? అదే జరిగింది. తాను ఫోకస్ పెట్టిన హైదరాబాద్ నగరంలో కూడా 2004 ఎన్నికల్లో చంద్రబాబుకు పరాభవమే మిగిలింది. ఐఎస్‌బీ వంటి సంస్థలు హైదరాబాద్‌లో ఏర్పడటానికి చంద్రబాబే కారణమని ఇప్పటికీ పలువురు ప్రశంసిస్తారు. అంత మాత్రాన ఆ ప్రశంసలు ఓట్లు తెచ్చిపెట్టవని రుజువైంది. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలను అమలు చేశారు. అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని ఐదేళ్లలో చేయగలిగే వాటి గురించి మాత్రమే ఆయన చెప్పేవారు. ఫలితంగానే ఆయన మరణించే వరకు ప్రధానిగానే ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి పరిస్థితులతో ఇప్పటి పరిస్థితులను పోల్చలేం. ఆర్థిక సంస్థల వద్ద నిధులు మూలుగుతున్నాయి. ఎంతటి భారీ ప్రాజెక్టుకైనా నిధుల కొరత అడ్డంకి కావడంలేదు. లక్ష కోట్లతో తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారంటే నిధుల లభ్యత ఉన్నందునే కదా! ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి–పెన్నా నదుల అనుసంధానానికి పూనుకుంది. పదేళ్లు దాటినా పోలవరం ప్రాజెక్టు పూర్తి కానందున ఇలాంటి భారీ ప్రాజెక్టులపై ప్రజలకు సహజంగానే అనుమానాలు ఉంటాయి. సంకల్ప బలం ఉండి సరైన ప్రణాళికతో వ్యవహరించి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తయ్యేది. 2014–2019 మధ్య కాలంలో వలె ఇప్పుడు చంద్రబాబు మళ్లీ పోలవరం–రాజధాని అమరావతి జపం చేస్తున్నారు. అమరావతి నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్న అపోహలు ఇతర ప్రాంతాల ప్రజల్లో ఏర్పడటానికి కారణం అవుతున్నారు. అమరావతిపై గతంలో విషం కక్కిన శక్తులే మళ్లీ విషం చిమ్మడానికి సిద్ధమవుతున్నాయి.

జగన్ అరాచకాలు మరిచిపోతే ఎలా?

ఇప్పుడు మళ్లీ అసలు విషయానికి వద్దాం! అభివృద్ధి అజెండాను జపిస్తున్న చంద్రబాబు రాజకీయ అజెండాను మళ్లీ పక్కన పడేశారు. తన రాజకీయ ప్రత్యర్థి జగన్‌రెడ్డిని కట్టడి చేసే విషయమై శక్తియుక్తులు అన్నింటినీ ఉపయోగించవలసిన

> 2029 నాటికి రాష్ట్ర రాజకీయాలు జగన్‌రెడ్డి, పవన్ కల్యాణ్, లోకేశ్ మధ్యనే కేంద్రీకృతం అవుతాయి. జగన్‌రెడ్డి, పవన్ కల్యాణ్ సొంత పార్టీలకు సారథ్యం వహిస్తున్నారు. లోకేశ్ పరిస్థితి అది కాదు. చంద్రబాబు ఉన్నంత వరకు అతను పార్టీ అధ్యక్షుడు కాగలరా?



ఆయన ప్రభుత్వ కార్యక్రమాల సమీక్షలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఆరు నెలలు గడచినా రాజకీయ ప్రత్యర్థిపై కేసులకు అతీగతీ కనపడటంలేదు. దీంతో పార్టీ శ్రేణులే కాదు– గత ఐదేళ్ల చీకటి పాలనను గుర్తుచేసుకుంటున్న ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారు. జగన్‌రెడ్డి అనే రాజకీయ భూతాన్ని సీసాలో బంధించనంత వరకు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్న వారిలో కూడా ఆందోళన ఉంటుంది. జగన్మోహన్‌రెడ్డి విషయం అటుంచితే, ఆయన చుట్టూ ఉన్న వారి అరాచకాలను గుర్తించి కేసులు పెట్టి కట్టడి చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమవుతోంది. కోడి కెలికినట్టుగా ఆయా కేసులను కెలికి వదిలేస్తున్నారు. దీంతో మనకు ఏమీ కాదులే అన్న ధీమా వైసీపీ నాయకుల్లో ఏర్పడుతోంది. ఈ పరిస్థితిని తెలుగుదేశం శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. తనకు ఏం కావాలో స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికీ మీనమేషాలు లెక్కిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం కలుషితమైందని అందరికీ తెలుసు. చంద్రబాబు సహా రాజకీయ ప్రత్యర్థులను కట్టడి చేయడానికి జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డజను మంది అధికారులను ఎంచుకొని వారికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. చంద్రబాబు కోసం అలా చొక్కాలు చించుకొనే అధికారులు ఇప్పుడు కనిపించడం లేదు. ముఖ్యమంత్రి పేషీ కూడా బలహీనంగా ఉంది. అధికార పార్టీ రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందన్న భావన ముఖ్యమంత్రి పేషీ అధికారుల్లో కనిపించడం లేదు. అంతా మొక్కుబడిగా సాగిపోతోంది. ఇందుకు కారణం లేకపోలేదు. జగన్‌రెడ్డిని నమ్ముకుంటే ఆయనే తమను కష్టాల్లో కూడా చూసుకుంటారన్న నమ్మకం ఆయన కోసం పనిచేసిన అధికారుల్లో ఉండేది. ఇప్పుడు అలాంటి భరోసాను చంద్రబాబు ఇవ్వలేకపోతున్నారు. రాజకీయ ప్రత్యర్థుల విషయంలోనే కాదు– హద్దు మీరి ప్రవర్తిస్తున్న సొంత పార్టీ శాసనసభ్యులను కూడా చంద్రబాబు కట్టడి చేయలేకపోతున్నారు. అరాచకంగా వ్యవహరించడంలో కొందరు తెలుగుదేశం శాసనసభ్యులు జగన్ హయాంను ఆదర్శంగా తీసుకుంటున్నారు. అప్పుడు శాసనసభ్యులకు జగన్‌రెడ్డి అంటే భయం ఉండేది. ఇప్పుడు అలాంటి భయం కూడా లేదు. కొంత మంది శాసనసభ్యుల దుశ్చర్యల గురించి వింటూ ఉంటే రోతగా ఉంటోంది. శాసనసభ్యుడు అనే పదానికి నిర్వచనం మారిపోయింది. రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత శాసనసభ్యులు లాభపడ్డారన్న భావన రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించింది. అది జగన్‌రెడ్డి హయాంలో మరింత వికృతంగా విస్తరించింది. తెలంగాణలో కేసీఆర్ అధికారం కోల్పోవడానికి బీఆర్ఎస్ శాసనసభ్యుల దందాలు కూడా ఒక కారణం. జగన్‌రెడ్డి కేవలం 11 సీట్లకే పరిమితం కావడానికి ఆయన పోకడలు, ప్రాధాన్యతల లోపాలతో పాటు శాసనసభ్యుల అరాచకాలు కూడా కారణం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో క్షేత్ర స్థాయిలో పలువురు ఎమ్మెల్యేలపై వ్యతిరేకత బలపడుతోంది. జనసేన, బీజేపీ బలంతో నిమిత్తం లేకుండానే తెలుగుదేశం పార్టీకి సొంతంగానే కావాల్సినంత మెజారిటీ ఉంది. ఈ పరిస్థితుల్లో కూడా చంద్రబాబు సొంత పార్టీ వారిని కట్టడి చేయలేకపోతే అది చేతగానితనమే అవుతుంది. కడప జిల్లాలో విమానాశ్రయానికి సంబంధించిన పనులను తమకే ఇవ్వాలంటూ స్థానిక ఎమ్మెల్యే అండతో ఎయిర్‌పోర్టు మేనేజర్‌ను కిడ్నాప్ చేయడాన్ని ఎలా చూడాలి? ఇలాంటి పనులు చేయడానికే అయితే ప్రభుత్వం మారడం ఎందుకు? జగన్‌రెడ్డి పాలనలో ఇంతకంటే దౌర్జన్యాలను పకడ్బందీగా చేశారు కదా? హద్దు మీరుతున్న శాసనసభ్యులను కట్టడి చేయడానికి పూనుకోని పక్షంలో ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా ఉంటుందా? అదే జరిగితే ప్రభుత్వం నుంచి పవన్ కల్యాణ్ వైదొలగినా ఆశ్చర్యపోవాల్సింది ఏమీ ఉండదు. ఇలాంటి అంశాలపై ఫోకస్ పెట్టవలసింది పోయి రాష్ట్రంలో మరో ఏడు ఎయిర్‌పోర్టుల నిర్మాణం చేపడతామని ప్రకటించడంలో ఔచిత్యం ఏమైనా ఉందా? ఎయిర్‌పోర్టుల వల్ల అభివృద్ధి జరుగుతుందా? ప్రజల కడుపు నిండుతుందా? ప్రభుత్వపరంగా ప్రాధాన్యతలు ఎలా ఉండాలి? పార్టీ పరంగా ప్రాధాన్యతలు ఏమిటి? అనే విషయాలపై ముఖ్యమంత్రికి స్పష్టత ఉండాలి. ఈ రెండింటినీ సమతుల్యం చేసుకుంటూ పోతేనే ప్రజల్లోనూ, కేడర్‌లోనూ ఫీల్ గుడ్ భావన ఏర్పడుతుంది.

మోదీని చూసైనా...

రాజకీయ కక్ష సాధింపులకు తాము దూరమని చంద్రబాబు చెప్పడాన్ని స్వాగతించాల్సిందే! అయితే, తప్పు చేసిన వారిని వదిలిపెడితే అది చేతగానితనమే అవుతుంది. గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోమని ముఖ్యమంత్రి కూడా చెబుతున్నారు. అయితే అది ఎప్పుడు? అని పార్టీ శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. 'తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు ఢోకా లేదు– జగన్‌రెడ్డిని మళ్లీ అధికారంలోకి రానివ్వబోం' అన్న భరోసా పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ఇవ్వనంత వరకు తెలుగుదేశం పార్టీలో సణుగుళ్లు, గొణుగుళ్లు ఉంటూనే ఉంటాయి. పార్టీ భవిష్యత్తుకు ఢోకా లేదని రుజువు చేసినప్పుడే పార్టీలో క్రమశిక్షణ ఉంటుంది. లేకపోతే ఎవరికి వారు పక్కచూపులు చూస్తుంటారు. అధికారం ఉన్నంత వరకు పబ్బం గడుపుకొని ఆ తర్వాత నువ్వు కాకపోతే మరొకరు అని గెంతుతారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు నమ్మాలంటే ఏం చేయకూడదో అవన్నీ జగన్‌రెడ్డి హయాంలో చేశారు. రాజకీయ ప్రత్యర్థులను కట్టడి చేయించడానికి ఏం చేయవచ్చునో కూడా అతనే చేసి చూపించాడు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఈ దిశగా కొత్తగా మేధోమథనం చేయాల్సిన అవసరం లేదు. కట్టుతప్పుతున్న ఎమ్మెల్యేలను, ఇతరులను వెంటనే అదుపులో పెట్టాలి. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం వాళ్లను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టిన తర్వాత మాత్రమే వారిపై ఏమి కేసు పెట్టారో తెలిసేది. ఇప్పుడు అలా కాకుండా అరెస్టుల విషయం మరచిపోయి ఎఫ్ఐఆర్‌లోని వివరాలను పోలీసులు ముందుగానే చెప్పేస్తున్నారు. దీంతో ఆయా కేసులు మోపబడిన వారు న్యాయస్థానాల నుంచి ఉపశమనం పొందుతున్నారు. తెలుగుదేశం కేడర్‌లో అసంతృప్తి రగలడానికి ఇది ప్రధాన కారణం. రాజధాని నిర్మించి, నాలుగు ప్రాంతాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయించినంత మాత్రాన ఓట్ల వర్షం కురవదు. 2019కి ముందే కియా పరిశ్రమ ఏర్పాటై, అనంతపురం జిల్లాలో ఆ పరిశ్రమ వల్ల లాభపడిన నియోజకవర్గాలలో కూడా తెలుగుదేశం పార్టీ గెలవలేదే? నెహ్రూ, ఇందిరాగాంధీ తర్వాత దీర్ఘకాలంపాటు దేశాన్ని పాలించిన ఘనత నరేంద్ర మోదీకి దక్కింది అంటే అందుకు ఆయన అనుసరించిన రాజకీయ వ్యూహాలే కారణం. ఆయన తనను తాను పెంచుకుంటూ భారతీయ జనతా పార్టీని కూడా పెంచారు. రాజకీయ ప్రత్యర్థులను ఎలా కట్టడి చేయాలో, ఎవరిని ఎలా దారికి తెచ్చుకోవాలో ఆయనను చూసైనా నేర్చుకోవాలి. చంద్రబాబు నాయుడు కొత్తగా శోధించి కనిపెట్టాల్సింది ఏమీ లేదు. ప్రధాని మోదీని గమనిస్తే చాలు. 2029 ఎన్నికల నాటికి తెలుగుదేశం పార్టీకి, తన కుమారుడైన లోకేశ్‌కు ఇబ్బంది లేకుండా భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలంటే జగన్‌రెడ్డిని రాజకీయంగా దెబ్బ తీయడమే ఏకైక మార్గం. జగన్‌రెడ్డిని అష్టదిగ్బంధనం చేయగలిగితే 2029 ఎన్నికల గురించి ఆలోచించాల్సిన అవసరం కూడా ఉండదు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు నల్లేరు మీద నడకలా ఉంటుంది. తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని కూడా లోకేశ్‌కు బదలాయించడానికి ఆటంకాలు ఎదురు కావు. ఈ దిశగా చర్యలు తీసుకోకుండా ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయే వరకు బిజీబిజీగా గడిపితే పార్టీ కేడర్‌తో పాటు ప్రజలకు కూడా చంద్రబాబు దూరం అవుతారు. 2019–2024 మధ్య కాలం నాటి చేదు అనుభవాలను చంద్రబాబు అనుక్షణం గుర్తు చేసుకోవాలి. ఇకపైనైనా చంద్రబాబు అడుగులు సరైన మార్గంలో పడనిపక్షంలో 2019–2024 మధ్య కాలంలో ఆయనకు అండగా నిలిచిన వర్గాలు, వ్యక్తులు కూడా ఆయనకు దూరం అవుతారు. 2029 నాటికి తనకు ఉండబోయే ప్రతికూలతలను దృష్టిలో పెట్టుకొని మెలిగితే చంద్రబాబుకే మంచిది!

> 'తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు ఢోకా లేదు– జగన్‌రెడ్డిని మళ్లీ అధికారంలోకి రానివ్వబోం' అన్న భరోసా పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ఇవ్వనంత వరకు తెలుగుదేశం పార్టీలో సణుగుళ్లు, గొణుగుళ్లు ఉంటూనే ఉంటాయి. పార్టీ భవిష్యత్తుకు ఢోకా లేదని రుజువు చేసినప్పుడే పార్టీలో క్రమశిక్షణ ఉంటుంది. లేకపోతే ఎవరికి వారు పక్కచూపులు చూస్తుంటారు. అధికారం ఉన్నంత వరకు పబ్బం గడుపుకొని ఆ తర్వాత నువ్వు కాకపోతే మరొకరు అని గెంతుతారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు నమ్మాలంటే ఏం చేయకూడదో అవన్నీ జగన్‌రెడ్డి హయాంలో చేశారు. రాజకీయ ప్రత్యర్థులను కట్టడి చేయించడానికి ఏం చేయవచ్చునో కూడా అతనే చేసి చూపించాడు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఈ దిశగా కొత్తగా మేధోమథనం చేయాల్సిన అవసరం లేదు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం వాళ్లను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టిన తర్వాత మాత్రమే వారిపై ఏమి కేసు పెట్టారో తెలిసేది. ఇప్పుడు అలా కాకుండా అరెస్టుల విషయం మరచిపోయి ఎఫ్ఐఆర్‌లోని వివరాలను పోలీసులు ముందుగానే చెప్పేస్తున్నారు. దీంతో ఆయా కేసులు మోపబడినవారు న్యాయ స్థానాల నుంచి ఉపశమనం పొందుతున్నారు. తెలుగుదేశం కేడర్‌లో అసంతృప్తి రగలడానికి ఇది ప్రధాన కారణం.

> చంద్రబాబు నీడలోనే లోకేశ్ ఉన్నారు. చంద్రబాబు క్రియాశీలంగా ఉన్నంత వరకు ఆయన ఎదగడం కష్టం. 'యువగళం' పేరిట పాదయాత్ర చేసినంత మాత్రాన అతడు ప్రజా నాయకుడిగా ఎదిగాడని భావించలేం. లోకేశ్‌కు మంత్రిత్వశాఖ కేటాయింపులో కూడా చంద్రబాబు తప్పు చేశారు. ఇప్పుడు లోకేశ్ ఎంతగా శ్రమించి పెట్టుబడులు, కంపెనీలు తీసుకువచ్చినా ఆ ఖ్యాతి చంద్రబాబు ఖాతాలోకే పోతుంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు ఐటీతో పాటు ఇతర రంగాల్లోకి పెట్టుబడులను ఆకర్షించే ఓపిక, నైపుణ్యం ఆయనలో ఉండేవి కావు. ఆ కారణంగా ఆ సబ్జెక్టులను కుమారుడు కేటీఆర్‌కు అప్పగించి తాను రాజకీయాలపై దృష్టిని కేంద్రీకరించారు. చంద్రబాబు, లోకేశ్ పరిస్థితి వేరు. అభివృద్ధికి చిరునామాగా చంద్రబాబుకు ఇప్పటికే పేరుంది. అధికారంలో ఉన్నంత సేపు చంద్రబాబు అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరించేవారు. రాజకీయాన్ని గాలికి వదిలేసేవారు. ఈ కారణంగానే 2004, 2019లో ఆయన ఓడిపోయారు.

ప్రగతిశీల భావోద్యమకారుడు

తెలుగునాట సాంస్కృతిక భావజాల రంగాన్ని సుసంపన్నం చేసిన తొలితరం బుద్ధిజీవి గద్దె లింగయ్య (1911–63). విశిష్ట ప్రచురణకర్తగా, స్వాతంత్ర సమరశీలిగా, సోషలిస్టు నేతగా, కమ్యూనిస్టు విప్లవకారుడిగా, అచంచల మానవతావాదిగా జీవించిన లింగయ్య కృషిని, భారత కమ్యూనిస్టు పార్టీ శత సంవత్సరాల సందర్భంగా ప్రత్యేకంగా గుర్తుచేసుకోవల్సిన అవసరమున్నది.



భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవం సందర్భంగా తెలుగునాట స్మరించుకోవల్సిన తొలితరం భావోద్యమకారులలో గద్దె లింగయ్య ఒకరు. సహాయనిరాకరణోద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని కారాగార వాసం చేసిన లింగయ్య తొలినాటి సామ్యవాదులలో ఒకరు. తెలుగులో మొట్టమొదటిసారిగా కమ్యూనిస్టు ప్రణాళికను ప్రచురించిన అభ్యుదయవాది. తొలి సామ్యవాద పత్రిక 'ప్రభ', ప్రగతిశీల 'నవయుగ' పత్రికల వ్యవస్థాపకుడు. ఫ్రెంచ్ సామ్యవాద రచయిత యూజన్ పాటియార్ రాసిన అంతర్జాతీయ శ్రామిక గీతాన్ని బాలాంత్రపు నళినీ కాంతరావు తెనిగించగా 1935లో లింగయ్య తన 'ప్రభ' పత్రికలో ప్రచురించినట్టు తెలుస్తోంది. ఉద్యమ ప్రచారోద్యమంలో భాగంగా ఆదర్శ గ్రంథ మండలి స్థాపించి క్రొవ్విడి లింగరాజు తర్జుమా చేసిన మాక్సిం గోర్కీ అద్వితీయ నవల 'అమ్మ' మొదలుకుని పదుల సంఖ్యలో స్ఫూర్తిదాయక పుస్తకాలను ప్రచురించిన ప్రగతిశీలి లింగయ్య. శరత్ మొదలు రాహుల్ సాంకృత్యాయన్ వరకూ ఎందరో మహారచయితల నవలలను లింగయ్య స్వయంగా అనువదించి తెలుగువారికి పరిచయం చేశారు. ఉద్యమానికి భావజాల ప్రచారం ఎంత అవసరమో గుర్తించి బ్రిటిష్ వారి కంటపడకుండా ఏకంగా పడవల్లో అచ్చు యంత్రాలు అమర్చి కరపత్రాలు, పుస్తకాలు ముద్రించిన యోధుడు లింగయ్య.


కృష్ణా జిల్లా ఎలమర్రులో రైతు కుటుంబంలో పుట్టిన లింగయ్య జీవితం ఒక నిరంతర చైతన్య ప్రవాహం. 'ప్రభ'ను మొదట ఎలమర్రులోనే స్థాపించి తర్వాత బందరు నుంచి ప్రచురించారు. ఆయన రాసిన 'విప్లవ వీరులు' 'విప్లవ యుగం' తదితర పుస్తకాలను ప్రభుత్వం నిషేధించింది. తొలి సామ్యవాద నాటకాల్లో ఒకటైన మునిమాణిక్యం నరసింహారావు రాసిన 'తిరుగుబాటు'ను ప్రచురించారు. మొదటి విప్లవ పాటల సంకలనం కూడా ఆయనే 'క్రాంతిగీతాలు' పేరిట ప్రచురించగా ప్రభుత్వం నిషేధించింది. నాలుగేళ్లపాటు లింగయ్యను డిటెన్యూగా చేసి వేధించారు. అయినా ఆయన ఎక్కడా వెనకడుగువేయలేదు. నిత్యం జన సమూహాల మధ్యనే ఉంటూ నిర్మాణాత్మకంగా పనిచేశారు. కృష్ణాజిల్లా సోషలిస్టు పార్టీకి ప్రథమ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సమాజంలోని అట్టడుగు వర్గాల ఉన్నతి కోసం క్రియాశీలకంగా కృషి చేసిన ఉదాత్తుడు లింగయ్య.

ఆదర్శ గ్రంథ మండలిని స్థాపించి లింగయ్య చేసిన సాహిత్య సేవ మహత్తరమైనది. తెలుగునాట ఏకైక గదర్ వీరుడు దరిసి చెంచయ్య ఆత్మకథ 'నేనూ–నా దేశం', అయ్యదేవర కాళేశ్వరరావు స్వీయ చరిత్ర 'నా జీవిత కథ'ను తొలుత లింగయ్యే ప్రచురించారు. పుస్తకప్రచురణని కాలక్షేప వ్యవహారంగానో లాభార్జన వ్యాపారంగానో లింగయ్య చూడలేదు. అసమానతల సమాజంలో ఆధిపత్యానికి వ్యతిరేకంగా చేసే బహుముఖ పోరాటంలో ఆయుధాలుగా అక్షరాలని ఆయన చూశారు. ఆ సాహిత్యాన్ని ప్రజల దగ్గరకు ఎలా తీసుకెళ్లాలో కూడా యోచించారు. విజయవాడ పుస్తకప్రచురణల సంఘానికి ఉపాధ్యక్షులుగా ఎన్నో నిర్మాణాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. 1963, జనవరి 7న నెల్లూరు వెళ్లిన లింగయ్య అక్కడే గుండెపోటుతో మరణించారు. అప్పుడు ఆయన వయస్సు 52 ఏళ్లు మాత్రమే. లింగయ్య తదనంతరం ఆయన పేరు మీద వారి సంతానం లింగయ్య గ్రూప్ వ్యాపార సంస్థలతో పాటు హర్యానాలోని ఫరిదాబాద్ దగ్గర 'లింగయాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ & టెక్నాలజీ' అనే విద్యాసంస్థను స్థాపించారు. అది ఇప్పుడు విశ్వవిద్యాలయంగా ప్రభుత్వ గుర్తింపును పొందింది. ఒక తెలుగు వ్యక్తి, అభ్యుదయ భావోద్యమకారుడి పేరుతో ఉత్తరాదిన అటువంటి విద్యాసంస్థ ఉండడం అరుదైన విశేషం. దురదృష్టవశాత్తూ గద్దె లింగయ్య జీవితాన్ని గురించిన సమాచారం కానీ, ఆయన పాల్గొన్న ఉద్యమాలు, చేసిన రచనలు, మొత్తం అనువాదాలు, ప్రచురించిన గ్రంథాలు, ఏర్పాటుచేసిన పత్రికలు, సంస్థల వివరాలేవీ ఒక్కచోట సమగ్రంగా నమోదు చేయబడలేదు. కారణాలు తెలీదు కానీ వారి వారసత్వ సంస్థలు కూడా అటువంటి ప్రయత్నం చేసినట్టు లేదు. అంతకంటే బాధాకరమైన విషయం లింగయ్య భావోద్యమానికి వారసులుగా ఉన్నవారు సైతం భావజాల రంగంలో ఆయన చేసిన క్రియాశీల కృషిని కొనసాగించినట్టు లేదు.

లింగయ్య 1911లో జన్మించారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ స్థాపించి వంద సంవత్సరాలు అవుతోంది. ఆ సందర్భంగా వివిధ కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. తెలుగు ప్రాంతాల్లో రమారమి తొంభై ఏళ్ళ క్రితం మొదట సామ్యవాద సంఘం ఏర్పడినట్లు తెలుస్తోంది. అందులో మొదటిసారిగా కమ్యూనిస్టు ప్రణాళిక నుంచి పదుల సంఖ్యలో ప్రగతిశీల సాహిత్యాన్ని విరివిగా ప్రచురించడం జరిగింది. అలా తెలుగు నేల మీద సాంస్కృతిక భావజాల రంగాన్ని సుసంపన్నం చేసిన తొలితరం బుద్ధిజీవి గద్దె లింగయ్య కృషిని ఈ సందర్భంలో గుర్తించి గౌరవించుకోవడం అభ్యుదయ భావజాల స్రవంతికి అవసరం.

నేడు విభిన్న కమ్యూనిస్టు పార్టీలు, ప్రగతిశీల సంఘాలు విలక్షణమైన ప్రయోగాలు చేస్తూ అనేక ప్రచురణలు తీసుకువస్తున్నాయి. ఎన్నో కొత్త తరహా కార్యక్రమాలు చేపడుతున్నాయి. వాటన్నిటిలో అంతర్లీనంగా ఒకనాడు ఏటికి ఎదురీదిన గద్దె లింగయ్య వంటి తొలితరం చింతనాశీలుర చిరస్మరణీయ కృషి ఉన్నది. నిత్య విద్యార్థిగా, నిరంతర ప్రవాహశీలిగా, ప్రజాపక్ష పత్రికా సంపాదకునిగా, అవిశ్రాంత రచయితగా, చారిత్రక అనువాదకునిగా, విశిష్టమైన ప్రచురణకర్తగా, స్వాతంత్ర సమరశీలిగా, సోషలిస్టు నేతగా, కమ్యూనిస్టు విప్లవకారుడిగా, అన్నింటినీ మించి అచంచల మానవతావాదిగా జీవించిన లింగయ్య స్ఫూర్తిని భావితరాలకు పరిచయం చేయాల్సిన గురుతర బాధ్యత ఇప్పుడు మరింత ఎక్కువగా ఉంది.

▪ గౌరవ్
సామాజిక కార్యకర్త





ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు.. గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) ఆదివారం జరగనున్నాయి. నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. ఎన్టీఆర్ జిల్లాస్థాయిలో జరిగే ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.6 వేలు, రెండో బహుమతిగా రూ.4 వేలు, మూడో బహుమతిగా రూ.3 వేలు ఇవ్వనున్నారు.

- విజయవాడ, ఆంధ్రజ్యోతి

కేసరపల్లిలో సిద్ధమైన సభా వేదిక





హైందవ శంఖారావానికి సిద్ధం

- నేటి మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం
- కేసరపల్లిలో సిద్ధమైన భారీ సభావేదిక
- లక్షమందికి సరిపడా కుర్చీల ఏర్పాటు
- తరలిరానున్న స్వామీజీలు, సాధువులు, హిందువులు
- భారీ పోలీసు బందోబస్తు.. ట్రాఫిక్ మళ్లింపు

6

ఆ ముగ్గురే ఆదర్శం

లీ క్వాన్ యూ, వాజ్‌పేయి, చంద్రబాబు మార్గంలోనే వెళ్తా

- వారిలోని దూరదృష్టి, ప్రజాసేవ అంటే ఇష్టం
- ఫిట్‌నెస్ కన్నా సంకల్పం చాలా గొప్పది
- విద్యార్థులతో మాటామంతిలో మంత్రి లోకేశ్
- పాయకాపురంలోని జూనియర్ కాలేజీలో పర్యటన
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

'జీవితంలో నేను ముగ్గురిని ఆదర్శంగా తీసుకుంటాను. వారి దూరదృష్టి, ప్రజాసేవ చేయాలన్న చిత్తశుద్ధి నన్ను ఎంతో ఆకర్షిస్తాయి. ఆ ముగ్గురూ.. సింగ్‌పూర్ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ, భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, మరొకరు మన సీఎం చంద్రబాబు' అంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేశాయి. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవానికి పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చిన ఆయన విద్యార్థులకు భవిష్యత్తు గురించి దిశానిర్దేశం చేశారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేశ్

దటీజ్ లోకేశ్

రమ్య అనే విద్యార్థిని మాట్లాడుతూ కాలేజీ బయట సీసీ కెమెరాలు లేకపోవడంతో ఇబ్బందిగా ఉందని తెలిపింది. గంటల వ్యవధిలోనే స్పందించిన మంత్రి లోకేశ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయేమో పర్యవేక్షించాలని సీపీ రాజశేఖరబాబుకు సూచించారు. చెప్పిన వెంటనే సమస్య పరిష్కరించిన నారా లోకేశ్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ చిన్ని, ఎమ్మెల్యేలు యార్లగడ్డ, బొండా ఉమా, సీపీ రాజశేఖరబాబు

అజిత్‌సింగ్‌నగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : 'నడవడానికి ఫిట్‌నెస్ కంటే సంకల్పం కావాలి. సంకల్పం అనేది అన్నిటికన్నా గొప్పది.' అని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. నగరంలోని పాయకాపురంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి మాట్లాడుతూ.. 'మేము ఒకటి, రెండు రోజులు ఆటలు ఆడితే తీవ్రమైన అలసటకు గురవుతున్నాం. మీరు అన్ని రోజుల పాటు అన్ని వేల కిలోమీటర్లు యువగళం పాదయాత్రలో ఎలా నడవగలిగారు.' అని ప్రశ్నించగా లోకేశ్ పైవిధంగా సమాధానమిచ్చారు.

విద్యావ్యవస్థలో మార్పులు : మంత్రి సత్యకుమార్ యాదవ్

జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యపై కొందరిలో చిన్నచూపు ఉందని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు చదువు అబ్బదనే అపనమ్మకం ఉందని, విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపేందుకు లోకేశ్ అద్భుతంగా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని 34 లక్షల మంది విద్యార్థుల ఆరోగ్య సంరక్షణపై కూడా ఆయన దృష్టి పెట్టారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలతో పాటు వారికి ఆరోగ్యవంతమైన భోజనం అందించి, తద్వారా చక్కటి ఆరోగ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని చెప్పారు.

20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా సీఎం : ఎంపీ కేశినేని చిన్ని

ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో చదువుకున్న యువతకు మిగతా 4లో..

భయపెట్టి భూములు లాగేశారు!



ఇబ్రహీంపట్నం మాజీ సబ్ రిజిస్ట్రార్ లాలా బాలనాగధర్మ సింగ్

వైసీపీ హయాంలో అక్రమంగా రిజిస్ట్రేషన్లు

ఎనీవేర్ రిజిస్ట్రేషన్ల మాటున జిల్లాలో జగన్ ముఠా దందా

- ఆ భూముల విలువ వందల కోట్లలో
- సీఎం చంద్రబాబు, లోకేశ్‌ను ఉద్దేశించి మాజీ సబ్ రిజిస్ట్రార్ సింగ్ లేఖ
- జగన్ పీఏ, వైఎస్ సునీల్ పేర్ల ప్రస్తావన
- గతంలో ఏసీబీకి చిక్కిన సింగ్
- వివరాలు సేకరిస్తున్న అధికారులు

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు బయటపడుతూనే ఉన్నాయి. జగన్ ముఠా రూ.వందల కోట్ల విలువైన భూములను అక్రమంగా తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు తాజాగా వెలుగుచూసింది. ఇబ్రహీంపట్నంలో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసి ఏసీబీకి చిక్కిన లాలా బాలనాగధర్మ సింగ్ తాజాగా రాసిన లేఖలో ఈ బాగోతం బయటపడింది. ఈ లేఖలో జగన్ పీఏ కేఎస్ఆర్, జగన్‌కు సోదరుడి వరుసయ్యే వైఎస్ సునీల్ పేర్లను ప్రస్తావించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను ఉద్దేశించి సింగ్ రాసిన లేఖలో మాజీ సీఎం జగన్ సన్నిహితుల పేర్లు ప్రస్తావించడం సంచలనం రేకెత్తిస్తోంది.

ఎవరీ సింగ్..?

సింగ్.. 1992 నుంచి 2023 వరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖలో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేశారు. విజయవాడలోనే సుమారు పదేళ్లు పనిచేశారు. 2023లో ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ అధికారులు సింగ్ ఇళ్లపై దాడులు చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న సమాచారంతో ఏకకాలంలో ఇబ్రహీంపట్నం, గొల్లపూడిలోని నివాసాల్లో, గుంటూరు జిల్లా కొల్లూరులోని భవానీమాత ట్రస్ట్, విజయవాడ దుర్గాపురంలోని లలిత పరమేశ్వరి పీఠంలో దాడులు నిర్వహించారు. అదే సమయంలో హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, రంగారెడ్డి జిల్లా నార్సింగ్‌లోనూ దాడులు జరిగాయి. ఏసీబీ అధికారులు దాడులకు వస్తున్నారనే సమాచారం ముందే పసిగట్టిన సింగ్ తన ఇంటి గోడ దూకి పరారయ్యారు. ఆయన పరారవడానికి అప్పట్లో ఓ వైసీపీ ఎమ్మెల్సీనే సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి.

2023లో సింగ్ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన సమయంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు ఆయన ఇళ్లు, ఇతర ఆస్తులపై తనిఖీలు చేశారు. ఆ సమయంలో సింగ్ తప్పించుకుని పారిపోయారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న సింగ్‌ను గత ఏడాది డిసెంబరు 31న పోలీసులు మిగతా 4లో..



కోడిపందేలకు భారీగా బరులు

పందెపురాయుళ్లను ఆకర్షించేందుకు విశ్వప్రయత్నాలు

- ఎన్‌ఫీల్డ్ బైకులు, యాంకర్లు సిద్ధం
- స్టాళ్ల ఏర్పాటుకు వ్యాపారుల పోటీ
- పండుగ మూడు రోజులూ సందడే

6లో

విజ్ఞాన నిధి

పుస్తక మహోత్సవానికి పెరుగుతున్న సందర్శకుల తాకిడి



విజయవాడ పుస్తక మహోత్సవానికి సందర్శకుల తాకిడి రోజురోజుకూ పెరుగుతోంది. మహిళలు, వృద్ధులు, యువత, చిన్నపిల్లలు.. ఇలా అన్ని వర్గాల వారూ పుస్తక మహోత్సవానికి తరలివస్తున్నారు. శనివారం వీకెండ్ కావడంతో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం సందర్శకులతో కిటకిటలాడింది. 4లో

ఆపరేషన్ ఇండస్ట్రీస్

- పరిశ్రమల్లో మాక్‌డ్రిల్స్ తప్పనిసరి
- యాజమాన్యాలు, అధికారుల కృషి అవసరం
- ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం
- పరిశ్రమల భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ

4లో

ఘనంగా నవదిన ప్రార్థనలు ప్రారంభం

13, 14, 15 తేదీల్లో జోసఫ్ తంబి తిరునాళ్లు 4లో



మూడోరోజు పుస్తక ప్రదర్శనకు పోటెత్తిన పుస్తకప్రియులు



'మన సినిమా ఫస్ట్ రీల్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సినీ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ, రచయిత రెంటాల జయదేవ్ తదితరులు



మానవాళికి మహోదయం-అంతం కాదిది ఆరంభం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్.వెంకట్రావు, సాంబశివరావు, పాపారావు

సినిమా రంగానికీ సామాజిక బాధ్యత ఉండాలి

అది మర్చిపోయి, ధనార్జనే ధ్యేయంగా మారడం దురదృష్టకరం ● 'మన సినిమా ఫస్ట్ రీల్' పుస్తకావిష్కరణలో దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ

విజయవాడ కల్చరల్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఎవరు అంగీకరించినా అంగీకరించకపోయినా సినిమా రంగానికీ సామాజిక బాధ్యత ఉందని ప్రముఖ సినిమా దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. 35వ విజయవాడ పుస్తక మహోత్సవంలో మూడో రోజు శనివారం రామోజీరావు సాహిత్య వేదికపై నిర్వహించిన రెండో కార్యక్రమంలో ఎమ్మెస్కో పబ్లిషర్స్ వారి 'మన సినిమా ఫస్ట్ రీల్' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడారు. చరిత్రను, బాధ్యతను మర్చిపోయిన తెలుగు సినిమా రంగం కేవలం ధనార్జనే ధ్యేయంగా మారిపోవడం దురదృష్టకరమన్నారు. సామాజిక సమస్యలపై నాటి సినిమాల్లో పాటలు ప్రజలను ఆలోచింపజేశాయన్నారు.

ఊ అంటావా మావా..ఊహూ అంటావా లాంటి పాటలొస్తున్నాయి

ఇప్పటి సినిమాల్లో ఊ అంటావా మామా ఊహూ అంటావా లాంటి పాటలు వస్తున్నాయని తెలుగు సినిమా పాట ఎటు వెళ్లిపోతుందోనని తమ్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్ల సినీ రంగంలో ఉన్నా తనకే తెలియని విశేషాలు ఈ పుస్తకంలో రచయిత రెంటాల జయదేవ్ పొందుపరిచారన్నారు. మనందరి మనసులకూ దగ్గరైన కళారూపం సినిమా అని జస్టిస్ కృష్ణమోహన్ అన్నారు. ఎమ్మెస్కో ప్రచురణకర్త విజయకుమార్, పూర్ణపిక్చర్స్ అధినేత విశ్వనాథమ్ నవరంగ్ థియేటర్ అధినేత భూపాల్‌ప్రసాద్ పాల్గొన్నారు.

అమెరికా ప్రపంచాధిపత్యానికి రోజులు చెల్లాయ్

అమెరికా ప్రపంచాధిపత్యానికి రోజులు చెల్లిపోయాయని, ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రపంచానికి అగ్రరాజ్యంగా ఉండే రోజులు అంతమయ్యాయని బండ్ల సాంబశివరావు అన్నారు. రామోజీరావు సాహిత్యవేదికపై సాహితీమిత్రులు ప్రచురించిన డి.పాపారావు రచించిన మానవాళికి మహోదయం-అంతం కాదిది ఆరంభం పుస్తకాన్ని ఆయన పరిచయం చేశారు. పాత్రికేయుడు ఎస్.వెంకట్రావు ఆవిష్కరించారు.

మహాప్రస్థానం బతికే ఉంటుంది

సమాజంలో అసమానతలు, సంఘర్షణ ఉన్నంతకాలం శ్రీశ్రీ రచించిన మహాకావ్యం మహాప్రస్థానం జీవించి ఉంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు. మహాప్రస్థానం ప్రచురితమై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పుస్తక మహోత్సవంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు మాట్లాడారు. సమాజంలో శోషణ, వివక్షను ప్రశ్నిస్తూ, సమానత్వం కోసం శ్రీశ్రీ రాసిన ప్రతి పంక్తి యుగాలను దాటిపోతుందన్నారు. ఆయన కవిత్వంలో నిరీక్షణకు నిదర్శనంగా నిలిచే సందేశం ఎప్పటికీ యువతరాన్ని ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు . రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మీదేవి మాట్లాడుతూ ఆధునిక కవులెవరూ శ్రీశ్రీలా పదసంపదను సాధించలేకపోయారన్నారు. మంచి మనసుకి కాలం చెడ్డది కాదు వంటి పంక్తులు చదివినప్పుడల్లా మనస్సుకు కొత్త ప్రేరణ ఇస్తాయని ప్రశంసించారు. వీబీఎఫ్ఎస్ అధ్యక్షుడు లక్ష్మయ్య మాట్లాడుతూ మహాప్రస్థానం సమాజ మార్పు కోసం చేసిన పిలుపన్నారు. కేవలం కవిత్వంగా కాకుండా ప్రతి పాఠకుడి ఆత్మలో మార్పు నింపుతుందన్నారు.

కార్టూనిస్టు భువన్ మృతికి సంతాపం



భువన్ మృతికి సంతాపం తెలుపుతున్న కార్టూనిస్టులు

సుప్రసిద్ధ రచయిత, కార్టూనిస్టు భువన్(ఎం.వి.జె.భువనేశ్వరరావు) మరణవార్త విని కార్టూనిస్టు మిత్రులు ధీవీవ పుస్తక మహోత్సవం బాలల వేదికపై సంతాపాన్ని తెలిపారు. రచయితగా, కార్టూనిస్టుగా, కాలమిస్టుగా సాహిత్యరంగంలో కృషి చేస్తున్న భువన్ వృత్తిరీత్యా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో మేనేజర్ హోదాలో సేవలందిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. భువన్ కథలు, కార్టూన్లు అన్ని తెలుగు పత్రికల్లో అచ్చయ్యాయి. ఆయన కథల పుస్తకం ఇటీవలే కన్నడంలోకి అనువదించారు. తండ్రి పేరుతో కథలు, కార్టూన్లపోటీ ప్రతిఏటా నిర్వహిస్తూ ఎంతోమందిని ప్రోత్సహిస్తున్నారు. కార్టూనిస్టులు కలిమిశ్రీ, బాచి, రావెళ్ల, కళాసాగర్, నాగిశెట్టి, పద్మదాసు, వేణుగోపాల్ తదితరులు భువన్ సేవల్ని, జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుని సంతాపాన్ని తెలిపారు.



ప్రవేశ పరీక్షల పుస్తకాల కోసం పియర్సన్

విజయవాడ సిటీలైఫ్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): వైద్య కళాశాలలో సీటు దక్కాలంటే నీట్ రాయాలి. ఇంజనీరింగ్, సైన్స్‌లో పీజీ కోసం గేట్(గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్) ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. ఇంజనీరింగ్ కళాశాలల్లో సీటు కోసం జేఈఈ(జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్) రాయాలి. ఈ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతోపాటు ఐఐటీ ఫౌండేషన్ కోర్సుల పుస్తకాలు పియర్సన్ పబ్లిషర్స్‌లో ఉన్నాయి. పుస్తక మహోత్సవంలో ప్రధాన వేదికకు ఎదురుగా ఈ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ పుస్తకాలను కొనుగోలు చేయడానికి ఇంజనీరింగ్ ప్రొఫెసర్లు, ఇంజనీరింగ్ విద్యార్థులు మక్కువ చూపుతున్నారు.

స్టాల్ 168లో సకల భాషల సాహిత్యం

భారతీయ భాషా కథలు, నెత్తురు నది, శవాలను మోసేవారి కథ, గాలిబ్ నాటకాలు, పర్వ.. ఇవన్నీ కేంద్ర సాహిత్య అకాడమీ గుర్తింపు పొందిన కథలు, నవలలు. దేశంలో ఉన్న భాషలు 24. ఇలా అన్ని భాషల్లో ఉన్న సాహిత్యం పుస్తక ప్రదర్శనలో ఉంది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు అందుకున్న రచయితలు రాసిన కథలు, నవలలు, కవితలు ఇక్కడి ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయి. పుస్తక మహోత్సవంలో కేంద్ర సాహిత్య అకాడమీ స్టాల్ 168లో ఉంది. ఇక్కడ తెలుగు, హిందీ, ఇంగ్లీష్, కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో ఉన్న సాహిత్యం కేంద్ర సాహిత్య అకాడమీలో కొలువుదీరింది.

రచయితలకు ప్రత్యేకం '43'

ఒక్కో రచయిత రీతి ఒక్కోలా ఉంటుంది. ఒక్కొక్కరి శైలి ఒక్కోలా ఉంటుంది. ఒక్కొక్కరి దృక్కోణం ఒక్కోలా ఉంటుంది. రచయిత ఎవరైనా వారి కలం నుంచి వచ్చింది మాత్రం సాహిత్యం. ఇలాంటి సాహిత్యమంతా ఒకేచోట పుస్తక మహోత్సవంలో కొలువుదీరింది. ఇందుకోసం రచయితలంతా కలిసి రైటర్స్ స్టాల్ పేరుతో ఒక ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. పుస్తక మహోత్సవంలో స్టాల్ నంబరు 43లో రచయితలు చేసిన రచనలు ఉన్నాయి.

ఏటా రూ.10 వేలు విలువైన పుస్తకాలు కొనుగోలు చేస్తా



నా చిన్నతనం నుంచి పుస్తక మహోత్సవానికి వస్తున్నా. విజయవాడలోనే పుట్టి పెరిగా. బాల్యం నుంచి అన్ని పుస్తక మహోత్సవాలు చూశాను. ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశాను. ఏటా రూ.10వేలు విలువైన పుస్తకాలు కొనుగోలు చేస్తాను. ఇదివరకు పుస్తక మహోత్సవం జరిగిన అన్ని రోజులు వచ్చేవాడిని. ఇప్పుడు వయస్సు రీత్యా రాలేకపోతున్నా. మూడేళ్లుగా ఒక రోజు వచ్చి అన్ని స్టాల్స్ తిరిగి నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేస్తున్నా. మనవరాళ్లకు అవసరమైన తెలుగు, చిత్రలేఖనం పుస్తకాలను కొనుగోలు చేస్తాను. నా ఇంట్లో చిన్న గ్రంథాలయం ఉంది. అనేక పుస్తకాలు ఉన్నాయి. అవి పాతబడిపోయాయి. ఆస్మా ఉండడంతో వాటిని చదువుతున్నప్పుడు ఎలర్జీ వస్తోంది. అందుకే కొత్త పుస్తకాలను కొంటున్నా - **విశ్రాంత ఉపాధ్యాయుడు మురళీ**



కలెక్టర్ డీకే బాలాజీని సత్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, పునీత్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ

పట్టుదల, కృషితో ఉన్నత స్థానాలకు చేరండి

▸▸ యువకెరటాలులో యువతకు మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు

మచిలీపట్నం టౌన్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): పట్టుదల, కృషి ఉంటే రుషులవుతారని, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని, కష్టపడి లక్ష్యాలను సాధించాలని యువతకు మంత్రి కొల్లు రవీంద్ర ఉద్బోధించారు. హిందూ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన యువకెరటాలు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డీకే బాలాజీ, విశ్రాంత న్యాయమూర్తి సత్యనారాయణ పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మారుమూల ప్రాంతంలో పుట్టి, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఐఏఎస్ సాధించిన కలెక్టర్ డీకే బాలాజీ అందరికీ ఆదర్శమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, కొల్లు ఫౌండేషన్ చైర్మన్ కొల్లు నీలిమ పాల్గొన్నారు.

ప్రొస్టేట్ సమస్యకు వాటర్ వేపర్ థెరపీ


▸▸ రాష్ట్రంలో తొలిగా అందుబాటులోకి తెచ్చిన ప్రశాంత్ హాస్పిటల్



వాటర్ వేపర్ థెరపీ యంత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రశాంత్ హాస్పిటల్ వైద్య బృందం

ఆటోనగర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రొస్టేట్ సమస్యలకు రెజ్యూమ్ వాటర్ వేపర్ థెరపీని రాష్ట్రంలో ప్రపథమంగా ప్రశాంత్ హాస్పిటల్లో అందుబాలోకి తెచ్చామని హాస్పిటల్ చైర్మన్, యూరాలజిస్ట్ డాక్టర్ కె.ప్రశాంత్ కుమార్ తెలిపారు. అంగస్తంభన సమస్యలున్న వారికి ఈ థెరపీ వరమన్నారు. శనివారం లబ్బీపేటలోని ప్రశాంత్ హాస్పిటల్లో చికిత్సకు వినియోగించే యంత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రొస్టేట్ సమస్య ఉన్నవారికి మందులు వాడడం ద్వారా కొన్నాళ్లపాటు శస్త్రచికిత్సను వాయిదా వేయగలమన్నారు. కానీ, తర్వాత ఐదేళ్లకో, పదేళ్లకో శస్త్రచికిత్స చేసినప్పుడు ఫలితాలు అంత ప్రభావవంతంగా ఉండట్లేదన్నారు. అంగస్తభన సమస్యకు మందులు, శస్త్రచికిత్సలు చేసినా వీర్యస్కలనం సరిగా ఉండకపోవడం కొనసాగుతుందన్నారు. సమస్యలన్నింటికీ పరిష్కారం చూపుతూ రెజ్యూమ్ వాటర్‌థెరపీ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ చికిత్స వల్ల 15 రోజుల నుంచి నెలలోపే పూర్తి ఫలితాలు కనిపిస్తాయన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ కె.ధీరజ్, యూరో అంకాలజిస్ట్ డాక్టర్ కె.ప్రీతం, యూరో గైనకాలజిస్ట్ అండ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ పి.హరిత, సీవోవో బి.రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా నవదిన ప్రార్థనలు ప్రారంభం



తంబి సమాధివద్ద ప్రార్థనలు చేస్తున్న ఫాదర్లు

ఉంగుటూరు, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఈనెల 13, 14, 15తేదీల్లో పెద అవుటపల్లిలో నిర్వహించే బ్రదర్ జోసఫ్ తంబి 80వ వర్ధంతి తిరునాళ్లను పురస్కరించుకుని శనివారం తంబి పుణ్యక్షేత్రంలో నవదిన ప్రార్థనలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం 5.30 గంటలకు వికార్ ఫోరిన్ గన్నవరం ఆర్సీఎం చర్చి గురువు రెవరెండ్ ఫాదర్ పసల థామస్ నేతృత్వంలో ఫాదర్లు, విశ్వాసులు ముందుగా తంబి చిత్రపటం, పతాకాన్ని పుణ్యక్షేత్ర ప్రాంగణంలో ఊరేగించారు. తంబి సమాధి వద్ద పతాకావిష్కరణ చేసి, నవదినప్రార్థనలకు అంకురార్పణ చేశారు. జపమాల, దివ్యబలిపూజలను ఫాదర్ థామస్ సమర్పించారు. మొదటి రోజు ప్రార్థనలను లూర్ధునగర్ వాసులు చేశారు. ప్రత్యేకమైన కానుకలను సమర్పించారు. తంబి పుణ్యక్షేత్రం రెక్టర్ రెవరెండ్ ఫాదర్ పాలడుగు జోసఫ్ విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ అభిలాష్, సహాయక గురువులు పాల్గొన్నారు.



పరిశ్రమల భద్రతా కమిటీ ఎన్టీఆర్ జిల్లా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ఆపరేషన్ ఇండస్ట్రీస్

అమరావతి రాజధాని ప్రాంత పరిధిలో అంతర్భాగంగా ఉన్న ఎన్టీఆర్ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవాంతరాలు రాకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఇండస్ట్రీ సేఫ్టీ దిశగా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం కదిలింది. పారిశ్రామిక ప్రమాదాలను నివారించడం ప్రధానమని గ్రహించి, ఆపరేషన్ ఇండస్ట్రీస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లావ్యాప్తంగా ఉన్న పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలను మరింత పటిష్టం చేసేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. అధికార యంత్రాంగాలను తట్టి లేపడంతో పాటు పరిశ్రమల యాజమాన్యాలు వీటిపై దృష్టి సారించేలా అప్రమత్తం చేయాలని నిర్ణయించింది.

▸▸ పరిశ్రమల్లో మాక్‌డ్రిల్ తప్పనిసరి

▸▸ యాజమాన్యాలు, జిల్లా యంత్రాంగం సమష్టి కృషితో ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

▸▸ పరిశ్రమల భద్రతా కమిటీ ఎన్టీఆర్ జిల్లా సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ /వన్‌టౌన్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని కలెక్టరేట్‌లో శనివారం జిల్లా పరిశ్రమల భద్రతా కమిటీ సమావేశం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో 47 రిజిస్టర్డ్ ఫ్యాక్టరీలు ఉన్నాయని, వీటిలో 44,096 మంది కార్మికులు పనిచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. కార్మికుల రక్షణకు యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు, కార్మిక శాఖ, ఫ్యాక్టరీలు, కాలుష్యనియంత్రణ మండలి, అగ్నిమాపక అధికారులు సమన్వయంతో ప్రమాద నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా క్రైసిస్ కమిటీకి భద్రతా చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. కొండపల్లి, కట్టుబడివారిపాలెంలో గెయిల్ ఇండియా, హెచ్‌బీసీఎల్, బీపీసీఎల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఎన్టీటీపీఎస్, ల్యాంకో కొండపల్లి పవర్ ప్రాజెక్టు పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు అనుసరించాల్సిన ప్రామాణిక విధానాలను కచ్చితంగా పాటించాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే కాకుండా ముందుగానే రక్షణ చర్యలు తీసుకున్నట్లయితే కార్మికుల విలువైన ప్రాణాలను కాపాడగలుగుతామన్నారు. పరిశ్రమల్లో ఉన్న చిన్న లోపాలను గుర్తించి తెలియజేసిన కార్మికులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. కర్మాగారాల్లోనే కాకుండా నగరంలోని ప్రధాన వాణిజ్య కూడళ్లు, అపార్టుమెంట్లు, ప్రధాన కాలువలు, రిజర్వాయర్లు ఉండటం వల్ల ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే ప్రాణాలు రక్షించుకునేలా అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖలు తప్పనిసరిగా మాక్‌డ్రిల్లు నిర్వహించాలన్నారు. ఏ చిన్నపాటి నిర్లక్ష్యం కూడా తగదని సూచించారు. క్రైసిస్ గ్రూప్ సభ్యులు కర్మాగారాలలో భద్రతా చర్యలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఫ్యాక్టరీల్లో ప్రమాదాల నివారణకు, ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన అత్యవసర చర్యలకు అటు కార్మికుల్లోనే కాకుండా, ప్రజల్లోనూ అవగాహన కల్పించాలన్నారు. ఐటీఐ కళాశాల విద్యార్థులకు కర్మాగారాల్లో అనుసరించాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదం ఎక్కువగా జరిగే అవకాశం ఉన్న పరిశ్రమల్లో తనిఖీలు చేయాలన్నారు. ఏఏ భద్రతా చర్యలు తీసుకున్నది యాజమాన్యాలు, యంత్రాంగానికి తెలియజేయాలన్నారు.

కార్మికుల రక్షణ ముఖ్యం

పారిశ్రామిక అభివృద్ధి ఎంత అవసరమో, కార్మికుల రక్షణ కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. పొరపాట్లకు తావులేకుండా భద్రతలో, ప్రమాద నివారణలో నిబంధనలను పాటిస్తూ ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దుదామని పేర్కొన్నారు. ఒక చిన్న మానవ తప్పిదం వల్ల కార్మికులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం రాకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో క్రైసిస్ గ్రూప్ కమిటీ కన్వీనర్ పరిశ్రమల ఉప ముఖ్య తనిఖీ అధికారి ఎం.వి.శివ కుమార్ రెడ్డి, ఫ్యాక్టరీల ఇన్స్‌పెక్టర్ పి.రాజు, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎ.వి.శంకర్‌రావులతో పాటు ఆయా ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, పరిశ్రమల యాజమాన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

భయపెట్టి భూములు లాగేశారు!

(3వ పేజీ తరువాయి)

అరెస్టు చేశారు. పరారీలో ఉన్న సమయంలోనే గత ఏడాది జూన్‌లో సింగ్ పదవీ విరమణ చేశారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలపై సింగ్ తాజాగా లేఖ రాశారు.

ఆడిట్ రిజిస్ట్రార్ పాత్ర కూడా...

2019లో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పీఏ కేఎన్ఆర్, జగన్‌కు సోదరుడి వరుసయ్యే వైఎస్ సునీల్‌రెడ్డి, చీమకుర్తి శ్రీకాంత్, అతని రెండో భార్య రీతూ చౌదరి(వనం దివ్య) తనను సంప్రదించారని సింగ్ లేఖలో పేర్కొన్నారు. విశాఖ, విజయవాడ, రాజమండ్రిలోని వందల కోట్ల విలువైన భూములను వారి పేర్లపై రిజిస్ట్రేషన్ చేయాలని తనపై ఒత్తిడి తెచ్చారని తెలిపారు. అవన్నీ నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో తాను చేయనని చెప్పానని పేర్కొన్నారు. దీంతో వారు తనను బెదిరించడం ప్రారంభించారని, తనపై ఏసీబీ దాడులు చేయిస్తామని, కుటుంబ సభ్యులను వేధించి డాక్టర్ సుధాకర్‌లా చనిపోయేలా చేస్తామని బెదిరించారని వాపోయారు. వారి బెదిరింపులకు భయపడిన తాను కొన్ని వందల కోట్ల విలువైన భూములను వారి పేరిట రిజిస్ట్రేషన్ చేశానని తెలిపారు. ఈ బెదిరింపుల్లో తన పైఅధికారి అయిన అప్పటి ఆడిట్ రిజిస్ట్రార్ పాత్ర కూడా ఉందని, ఆయన తన నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారని సింగ్ ఆరోపించారు. ఇలా తనతో చేయించుకున్న రిజిస్ట్రేషన్లు అన్నీ అమాయకులైన సామాన్య ప్రజలవేనని, వీటికి సంబంధించిన పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని సింగ్ లేఖలో పేర్కొన్నారు. చీమకుర్తి శ్రీకాంత్ అనే వ్యక్తి తనను ఏసీబీ కేసు నుంచి బయటపడేస్తానని చెప్పి రూ.కోటి తీసుకున్నారని ఆరోపించారు.

అక్రమాలపై విచారణ

ఏసీబీకి పట్టుబడిన సింగ్‌ను అధికారులు విచారిస్తున్నారు. విచారణలో సైతం సింగ్ లేఖలో పేర్కొన్న అంశాలనే వివరించినట్లు సమాచారం. సింగ్ తెలిపిన వివరాలను అధికారులు రికార్డు చేసి పూర్తి నివేదికను రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులకు అందించారు. దీనిపై దర్యాప్తు చేయాలని ఏసీబీ అధికారులు కోరారు. రెండు రోజుల క్రితం వచ్చిన ఈ నివేదిక ఆధారంగా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి సింగ్ హయాంలో ఎనీవేర్ రిజిస్ట్రేషన్ సదుపాయంతో చేసిన రిజిస్ట్రేషన్ల వివరాలను బయటకు తీస్తున్నారు. సింగ్ చెప్పినట్లుగా ఆ రిజిస్ట్రేషన్లలో ఉన్న భూములు ఎవరివి? ఎవరు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు? వంటి వివరాలను సేకరిస్తున్నారు. మొత్తం వాటి రిజిస్ట్రేషన్ల మార్కెట్ విలువ సుమారు ఐదు నుంచి ఏడు వందల కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేశారు. రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారి ఒకరు 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ కాకినాడ, విశాఖపట్నం, విజయవాడలో బినామీ పేర్లతో జరిగిన రిజిస్ట్రేషన్ల డాక్యుమెంట్లను నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. ఈ డాక్యుమెంట్లు తమ వద్దకు వచ్చిన తర్వాత బెదిరించి చేశారా లేక న్యాయబద్ధంగా కొనుగోలు చేశారా అనేది తేలాల్సి ఉందన్నారు. మరో నాలుగైదు రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడవుతాయని, ఈ మొత్తం వ్యవహారం వెనుక ఎవరు ఉన్నారో కూడా తెలుస్తుందని స్పష్టం చేశారు. మొత్తం వివరాలపై ఆరా తీస్తున్నామని, అన్యాయంగా రిజిస్ట్రేషన్ జరిగినట్లయితే, బాధితులు ఎవరైనా తమ వద్దకు వచ్చి ఫిర్యాదు చేస్తేనే ఆ రిజిస్ట్రేషన్ రద్దుకు వీలుంటుందని తెలిపారు.

ఆ ముగ్గురే ఆదర్శం

(3వ పేజీ తరువాయి)

20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో చాలావరకు పేద, బడుగు, బలహీన వర్గాల వారు ఉన్నారని, అటువంటి విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతులమీదుగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారని, ఇప్పుడు మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం అభినందనీయమన్నారు.

విద్యావ్యవస్థకు స్వర్ణయుగం : ఎమ్మెల్యే బొండా ఉమా

సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా రాష్ట్రంలో విద్యావ్యవస్థకు ఓ స్వర్ణయుగమన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్డీయే ప్రభుత్వం అనేక ప్రణాళికలు రూపొందిస్తోందని, తల్లిదండ్రుల కలలు, ఉపాధ్యాయుల కష్టానికి తగ్గట్టుగా విద్యార్థులు ఉత్తీర్ణులై ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. మంత్రి లోకేశ్ చేతులమీదుగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభంకావడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా అజిత్‌సింగ్‌నగర్‌లో రెండో ఫ్లై ఓవర్ నిర్మాణ ప్రస్తావనను బొండా ఉమా.. మంత్రి లోకేశ్ ముందుంచారు. ఇందుకు లోకేశ్ స్పందిస్తూ.. ఇది సమయం కాదని, మరోసారి ఈ విషయంపై చర్చిద్దామని చెప్పారు.

బ్రెయిన్ డ్రెయిన్ కాకుండా ఏ చర్యలు తీసుకుంటున్నారు

విద్యార్థులతో మాటామంతిలో లోకేశ్‌ను ప్రశ్నించిన విద్యార్థి

జక్రిరెడ్డి (సీఈసీ మొదటి సంవత్సరం) : రాష్ట్రంలోని యువత ఉద్యోగాల కోసం వేరే రాష్ట్రాలకు, దేశాలకు వెళ్లాల్సి వస్తోందని, ఈ బ్రెయిన్ డ్రెయిన్‌ను నివారించడానికి మన రాష్ట్రంలోనే ఉద్యోగాల కల్పనకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

లోకేశ్ : 1994లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత కట్టుబట్టలతో బయటకు వచ్చాం. కొత్త రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి అన్ని కంపెనీలు తీసుకొచ్చి యువతకు మన రాష్ట్రంలోనే ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. 2014-19 మధ్యలో కియాను అనంతపురం తీసుకొచ్చాం. కియా వల్ల అనంతపురం తలసరి ఆదాయంలో రాష్ట్రంలోనే మూడో స్థానానికి చేరింది. చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు తెచ్చాం. ప్రస్తుతం ప్రకాశంలో బయోఫ్యూయల్ రంగంలో పెట్టుబడులకు రిలయన్స్ ముందుకొచ్చింది. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రాజధాని ప్రాంతం అభివృద్ధి చెందుతోంది. ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా, డిఫెన్స్, పెట్రో కెమికల్స్, ఉత్తరాంధ్రలో కెమికల్, ఫార్మా, ఐటీ రంగాలు అభివృద్ధి చెందుతున్నాయి. రాష్ట్రంలో విద్యార్థులకు పుష్కలంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

వైష్ణవి (సీఈసీ రెండో సంవత్సరం) : చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ నైతిక విలువల సలహాదారుడిగా నియమించారు. యువతకు ఆయన ఎలాంటి విలువలు నేర్పుతారు.

లోకేశ్ : చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు ప్రత్యేకంగా పుస్తకాలు రూపొందిస్తున్నారు. ఏప్రిల్ వరకు ఆయన కొంచెం బిజీగా ఉన్నారు. ఆ తర్వాత నుంచి విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకు కృషి చేస్తారు.

మయూరి (ఎంపీసీ రెండో సంవత్సరం) : ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రైవేట్‌కు దీటుగా ఉంచటానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

లోకేశ్ : ప్రధానంగా సబ్జెక్టులవారీగా మెటీరియల్, గైడ్స్, క్వశ్చన్ బ్యాంకులు.. తదితరాలు అందించి ఇంటి వద్ద కూడా చదువుకునేలా ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాయి. అలాగే, ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు కూడా శిక్షణ ఇచ్చి, మంచి మెటీరియల్ అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. మౌలిక వసతులు, మెరుగైన విద్యాబోధన వంటి వాటిపైనా దృష్టి పెడుతున్నాం.

వృత్తినైపుణ్య కోర్సుల్లో ఉచిత శిక్షణ

ఉంగుటూరు, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): చేతివృత్తుల్లో నైపుణ్యాలను మెరుగుపరిచి, గ్రామీణ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ(యూబీఆర్ఎస్ఈటీఐ) కృషి చేస్తోందని సంస్థ డైరెక్టర్ పి.మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రాంగణంలోని యూబీఆర్ఎస్ఈటీఐలో ఈనెల 20, 27 తేదీల్లో ప్రారంభించనున్న వృత్తినైపుణ్య కోర్సుల వివరాలను ఆయన వెల్లడించారు. ఈనెల 20 నుంచి యువతులకు టైలరింగ్(30 రోజులు), పుట్టగొడుగుల పెంపకం(10 రోజులు), 27 నుంచి జ్యూట్‌బ్యాగ్‌ల తయారీ(13 రోజులు), బ్యూటీపార్లర్ మేనేజ్‌మెంట్ (30 రోజులు), యువకులకు సెల్‌ఫోన్ రిపేరింగ్(30 రోజులు) కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సు, తెలుగులో చదవటం, రాయడం వచ్చి ఉండాలన్నారు. ఆధార్, రేషన్‌కార్డు కలిగిన కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని గ్రామీణులు అర్హులన్నారు. శిక్షణ కాలంలో శిక్షణ, వసతి, భోజనం ఉచితమన్నారు. శిక్షణానంతరం సర్టిఫికెట్లు, కోర్సులకు మెటీరియల్, టూల్‌కిట్లు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. సొంతంగా వ్యాపారం చేసుకునే అభ్యర్థులకు బ్యాంకులనుంచి రుణసౌకర్యం పొందేందుకు సహకారాలు అందిస్తామన్నారు. నాలుగు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యార్హతల ధ్రువీకరణపత్రాల జిరాక్స్ కాపీలతో జనవరి 20వతేదీ లోపు నేరుగా శిక్షణ కేంద్రానికి వచ్చి పేర్లను నమోదుచేసుకోవాలని, 63042 54730, 94900 11081, 63021 71225లో సంప్రదించాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	118,126, 137
చికెన్ విత్ స్కిన్	224
చికెన్ స్కిన్‌లెస్	234



నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 525

షెడ్యూల్ కులాల డ్రాఫ్ట్‌లిస్టులో అభ్యంతరాలు తెలపండి

కమిషనర్ ధ్యానచంద్ర

చిట్టినగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్ కులాల సర్వేపై సామాజిక తనిఖీ జరుగుతుందని, డ్రాఫ్ట్ లిస్టును డిసెంబరు 26న నగర పరిధిలోని అన్ని సచివాలయాల్లో ప్రచురించినట్లు నగర కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షెడ్యూల్ కులాల సర్వేకు సంబంధించి అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 7లోగా సంబంధిత సచివాలయాలలో రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు. అభ్యంతరాలు అన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత విచారణ చేయించి తుది జాబితాను జనవరి 17న ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.

సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత టీడీపీదే

కృష్ణలంక, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని పేదల సంక్షేమం కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను రూపొందించి సమర్థవంతంగా అమలు చేసిన ఘనత ఒక్క టీడీపీ ప్రభుత్వానిదేనని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. శనివారం కృష్ణలంక పొట్టి శ్రీరాములు జూనియర్ కళాశాల ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు టీడీపీ స్థాపించిన నాటి నుంచి ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రి అయిన వెంటనే పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారని, తర్వాత దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఈ పథకాన్ని అమలు చేశారని తెలిపారు. పిల్లలు చక్కగా చదువుకోవాలని తల్లిదండ్రులకు ప్రోత్సాహకంగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. ఏరోజు ఏ పదార్థాలు ఇవ్వాలనే దానిపై టైం టేబుల్‌ను రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దాత దమ్మాలపాటి రంగారావు, టీడీపీ నాయకులు గొరిపర్తి నామేశ్వరరావు, ముమ్మానేని ప్రసాద్, వేముల దుర్గారావు, కేశనం భావన్నారాయణ, కొర్రా అప్పన్న, వెన్నా శంకర్, ఆర్.రమాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ వి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కృష్ణలంక పొట్టి శ్రీరాములు కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె



కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

మొగల్రాజపురం: స్థానిక 8వ డివిజన్ జవిమ్మిచెట్టు సెంటర్‌లో కెనరాబ్యాంకు రోడ్డుతో పాటు సమీపంలో ఉన్న మరో మూడు రోడ్లకు రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన నిర్మాణం పనులకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి శనివారం శంకస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలు అవుతోందని అప్పటి నుంచి నగరంలో నిరంతరం ఏదో ఒక డివిజన్‌లో అభివృద్ధి పనులు జరుగుతూనే ఉన్నాయన్నారు. నగరంలో డ్రెయినేజీ, రోడ్లు, తాగునీటి అంశాలపై వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడి నిధులు మంజూరు చేయించి పనులు చేస్తామని చెప్పారు. గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ప్రతి రోజు 70 లక్షల నుంచి కోటి రూపాయల మేర అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, నాయకులు సుంకర మురళీ కృష్ణ, గద్దె సురేష్ బాబు, నున్న కృష్ణయ్య, మల్లెల రామకృష్ణ, వీఎంసీ ఈఈ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన లయోలా వాకర్స్ నిరసన

భారతీనగర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఆంధ్రా లయోలా కళాశాల గ్రౌండ్‌లో వాకింగ్‌కు అనుమతిని కోరుతూ లయోలా వాకర్స్ చేస్తున్న నిరసన కార్యక్రమం ఫలించింది. శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారుల నుంచి స్పష్టమైన హామీ రావడంతో వాకర్స్ అందరూ ఆదివారం లయోలా కళాశాల గ్రౌండ్‌లో వాకింగ్‌కు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా వాకర్స్ సంఘం ప్రతినిధులు గూడపాటి లక్ష్మీనారాయణ, తులసీ మోహన్, రావిరమేష్ మాట్లాడుతూ వాకర్స్ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి, అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేసిన ఎంపీ కేశినేని శివనాథ్‌కు, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వాకర్స్ సమస్యను సానుభూతితో అర్థం చేసుకొని కళాశాల యాజమాన్య నిర్ణయాన్ని ప్రభావితం చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజుకు వాకర్లు కృతజ్ఞతలు తెలిపారు. వాకింగ్‌కు అనుమతి ఇచ్చిన కళాశాల యాజమాన్యానికి తమ తరపు నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని వాకర్లు హామీ ఇచ్చారు.

మీ కోసం

మీ సమీపంలోని స్థానిక సమస్యలను పరిష్కరించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా?
అయితే ఆ సమస్యను ఒక ఫొటో తీసి చిన్న క్యాప్షన్‌తో మాకు పంపండి. దానిని పరిష్కరించేలా ఆంధ్రజ్యోతి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుంది.
మీరు పంపే సమస్య వ్యక్తిగతమైనది కాకూడదు.
పది మందికి, మీ ప్రాంత వాసులందరి సమస్య అయి ఉండాలి.
మీరు పంపాల్సిన వాట్సప్ నెంబరు
9985411602
సమయం: ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు పంపాలి

జీవోలు తెలుగులో ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయం

మొగల్రాజపురం, జనవరి 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వెలువడే ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) ఆంగ్లంతో పాటు తెలుగులో ఇవ్వాలని, విమానాశ్రయాలకు తెలుగు సంస్కృతి చిహ్నాలతో డిజైన్‌లు సిద్ధం చేయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం ఈ మేరకు పరిపాలన శాఖ ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయం అని తొలి తెలుగు దివ్వె తెలుగు మూలాల అధ్యయన కేంద్రం అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మితులసీ ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు. కోర్టులో వాద ప్రతివాదనలు కూడా తెలుగులో జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబుకు ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

● పీబీ సిద్ధార్థ కళాశాల తెలుగు శాఖ హర్షం

అన్ని ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలు, ఉత్తర్వులు ఇక నుంచి తెలుగులో ఇవ్వాలని నిర్ణయిస్తూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోవడమే కాకుండా వెంటనే ఆదేశాలను ఇవ్వడం పట్ల పీబీ సిద్ధార్థ కళాశాల తెలుగుశాఖ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎస్.శివకుమార్, సహఆచార్యులు డాక్టర్ నీరజ, డాక్టర్ ఎస్. సత్యశ్రీనివాస్, జి. శేషారత్నంలు ఉమ్మడిగా ఇచ్చిన ఈ ప్రకటనలో ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభ విజ్ఞప్తి చేసిన మూడు రోజుల్లోనే ప్రభుత్వ సానుకూలంగా స్పందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

నాయకుడికి 50 సంవత్సరాల ముందు చూపుండాలి

● చినజీయర్ స్వామి



మాట్లాడుతున్న చినజీయర్ స్వామి

పటమట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : నాయకులకు 50 సంవత్సరాల ముందు చూపుంటే భారతదేశం కూడా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో ఉండేదని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామి చెప్పారు. పటమటలో టీడీపీ అధికార ప్రతినిధి గొట్టిపాటి వెంకట రామకృష్ణప్రసాద్ నూతన గృహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామి పాల్గొన్నారు. గొట్టిపాటి కుటుంబ సభ్యులు ఆయనకు పాద సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు



మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

విజయవాడ లీగల్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శనివారం బెజవాడ బార్ న్యాయవాదులు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి బార్ అధ్యక్ష కార్యదర్శులు కొత్త చంద్రమౌళి, అరిగెల శివరాంప్రసాద్, బార్ మాజీ అధ్యక్షుడు వి.గురునాథంలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక మంత్రిగా దేశ స్థితిగతులను మార్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. భారతదేశంలో గ్లోబల్ పెట్టుబడులకు ద్వారాలు తెరిచి దేశాన్ని శిఖరాగ్రంలో నిలిపిన వ్యక్తి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బైపూడి నాగేశ్వరరావు, కండెల వరప్రసాద్, వేముల శ్రీనివాస్, ఎన్.నర్సింహారావు, రత్నాకర్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు

భారతీనగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శైలజా మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాటం చేశారని తెలిపారు. డబ్ల్యూఈసీ కోర్డినేటర్ కొప్పూరి అరుణ, డాక్టర్ ఎన్. లక్ష్మీజానకి, ఎ. ఉమా తరంగిణి, టి. వకులప్రియా, ఎ. శాంతకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

25 మంది ఎంపిక

ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్‌నాలెడ్జ్ సెంటర్, కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో దివీస్ లాబొరేటరీస్ ఆధ్వర్యంలో శనివారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాలో 25 మంది ఎంపిక అయ్యారని వారికి నియామకపత్రాలను ఇచ్చారని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేకేసీ కోఆర్డినేటర్ జి.విజయ్ దీప్, ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.ఆశీర్వాదం, డాక్టర్ సీహెచ్ అప్పారావు, కెమిస్ట్రీ డిపార్టుమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ మాల్యాద్రి, డాక్టర్ షేక్ బీబీ, జేకేసీ ఎఫ్‌టీఎం సురేష్, దివీస్ లాబొరేటరీస్ హెచ్ఆర్ రామకృష్ణ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నసమారాధన



కృష్ణలంక, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : కృష్ణలంక పెద్ది వారి వీధిలో ఎస్‌డీ సేవా భక్త బృందం, ఎస్ఎస్ ఫ్రెండ్స్ సర్కిల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వాములకు 50 రోజుల అన్నసమారాధన కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఎస్‌డీ భక్త బృందం సభ్యులు మండల దీక్ష ముగించుకొని శనివారం ఇరుముడి, 1500 మందికి అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.దుర్గాప్రసాద్, పి.సతీష్, పి.రాము, వై.సతీష్, వి.సురేంద్ర, ఎ.వెంకట్ పాల్గొన్నారు.

వాలీబాల్ జట్లకు కిట్లు పంపిణీ



వాలీబాల్ టీమ్‌తో శాప్ చైర్మన్ రవినాయుడు

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో ఈ నెల 7 నుంచి 13 వరకు జరిగే సీనియర్ నేషనల్స్ వాలీబాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే ఏపీ పురుషుల, మహిళా జట్లకు కిట్ల పంపిణీని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, వీసీఎండీ పీఎస్ గిరిషాలు పంపిణీ చేశారు. నాలుగేళ్ల తర్వాత బరిలో దిగుతున్న టీమ్‌లు తమదైన శైలిలో రాణించి పతకాలను సాధించి పెట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో ఎస్‌ఏ అజీజ్, వాలీబాల్ కోచ్ కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

వరల్డ్ రికార్డు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులకు సత్కారం

పటమట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డు సాధించిన శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థుల అభినందన సభ శనివారం పటమట శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ స్కూల్ ఆవరణలో నిర్వహించారు. పాఠశాల రీజనల్ ఇన్‌చార్జి పద్మ మాట్లాడుతూ వరల్డ్ రికార్డు సృష్టించడంలో భాగస్వామ్యులైన 55 మందికి అభినందన సత్కార సభ నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్య అతిథి వీఆర్ సిద్ధార్థ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. వెంకట్రావ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాలను వెలికితీసి ప్రపంచ రికార్డు సృష్టించడం అందరూ అభినందించదగిన విషయమేనన్నారు. ఈ సభలో పాఠశాల డైరెక్టర్ టి నాగేంద్ర, ఈజీఎం ఎం. మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ కొల్లు సునీత, అకడమిక్ డీన్ వెంకటేశ్వర్లు, స్టేట్ జోనల్ ఇన్‌ఛార్జి సౌజన్య, ప్రైమరీ జోనల్ ఇన్‌చార్జి రోజారాణి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ



వృద్ధాశ్రమంలో నిత్యావసరాలు అందిస్తున్న విద్యార్థులు

మొగల్రాజపురం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు అనాథ శరణాలయాలకు, వృద్ధాశ్రమాలకు మొగల్రాజపురం సిద్ధార్థనగర్‌లో ఉన్న లిటిల్ బ్రెయిన్స్ పాఠశాల విద్యార్థులు మూడున్నర లక్షల విలువైన నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి, ప్రిన్సిపాల్ శనివారం పాఠశాలలో మీడియాతో మాట్లాడుతూ ఇటీవల పాఠశాలలో విద్యార్థులకు గివింగ్ గాలా కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సేకరించిన నగదుతో నగరంలోని అనాథ శరణాలయాలకు, వృద్ధాశ్రమాలకు నిత్యావసరాలు, పండ్లు, దుప్పట్లు, డైపర్‌లు, కూరగాయలు, చలికోట్లు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అకడమిక్ డీన్ డి.గిరిశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా లయోలా వ్యవస్థాపక దినోత్సవం

భారతీనగర్: ఆంధ్రా లయోలా కళాశాల ఈఐఎస్‌సీ(ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్, స్టార్టప్,కెరీర్ హబ్) ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో వ్యవస్థాపక దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. కళాశాల పూర్వ విద్యార్థి, ప్రదీప్ ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ జీఏపీ కిశోర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రభుదాస్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈఐఎస్‌సీ కో-ఆర్డినేటర్ కుమార్, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

హైందవ శంఖారావానికి సిద్ధం

● తరలిరానున్న స్వామీజీలు, సాధువులు, హిందూ కుటుంబీకులు





పోలీసులకు సూచనలిస్తున్న ఐజీ అశోక్ కుమార్, ఏర్పాట్లను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

గన్నవరం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభ ప్రాంగణం సిద్ధమైంది. గన్నవరం మండలం కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ వద్ద ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆదివారం 12 గంటలకు శంఖారావం సభ ప్రారంభం కానుంది. భారీ స్టేజీ నిర్మించారు. పక్కనే స్ర్కీన్‌లు పెట్టారు. లక్ష మంది కూర్చునేలా కుర్చీలు వేశారు. స్టేజీ ముందు హైందవ శంఖారావం అంటూ రంగులు దిద్దారు. 30 ఎకరాల్లో జరిగే బహిరంగ సభకు 3 లక్షలకు పైగా రాష్ట్ర నలుమూలల నుంచి హిందూ కుటుంబీకులు రానున్నారు. వీరికోసం అన్ని ఏర్పాట్లు చేశారు. పీఠాధిపతులు, సాధువులు, వీహెచ్‌పీ జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ అఖిల భారత సంఘటన ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే, సంయుక్త కార్యదర్శి కోటేశ్వరశర్మ, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర కోశాధికారి గోవిందదేవ్ గిరి మహరాజ్ తదితర ప్రముఖులు హాజరై ప్రసంగించనున్నారు. 150 ఎకరాలకు పైగా పార్కింగ్ ప్రాంతాలను సిద్ధం చేశారు. పార్కింగ్ ప్రాంతాల వద్ద పోలీసులు ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తారు. వాహనంలోనే డ్రైవర్ ఉండేలా చర్యలు తీసుకున్నారు. 5 ప్రాంతాల్లో భోజన ఏర్పాట్లు చేశారు. ఒక్కోచోట 50 వేల మందికి పైగా భోజనాలు చేసేలా ఏర్పాట్లు చేశారు. వీఐపీలకు ముందు గ్యాలరీలో కుర్చీలు వేశారు.

అప్రమత్తంగా ఉండాలి: ఐజీ, ఎస్పీ

హైందవ శంకారావానికి బందోబస్తు నిర్వహించే క్రమంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని ఐజీ అశోక్ కుమార్ హెచ్చరించారు. మండలంలోని కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ ప్రాంగణంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారావం బహిరంగ సభకు బందోబస్తు చేసే పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐజీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ హైందవ శంఖారావం సభ మతపరమైనదని జాగ్రత్తగా ఉండాలన్నారు. సభకు వచ్చేవారంతా క్రమశిక్షణతో ఉంటారన్నారు. రైళ్లల్లో, బస్సుల్లో, కార్లలో, బైకుల్లో వస్తున్నారని ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించాలన్నారు. రిపోర్టు చేయని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ సభ ముగిసిన వెంటనే ఎవరు వెళ్లవద్దని, చివరి వాహనం వెళ్లేవరకూ ట్రాఫిక్ సిబ్బంది ఉండాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడితే సమాచారం చెప్పగానే అక్కడికి మరింత మంది సిబ్బందిని పంపించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు పై అధికారి ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ 3వేల మందికి పైగా పోలీసు సిబ్బందితో పాటు 3500 మంది వలంటీర్ సేవలందిస్తారన్నారు. ఉప్పులూరు రైల్వే స్టేషన్ నుంచి వచ్చేవారికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారని, వారిని వరస క్రమంలో సభకు వచ్చేలా చూడాలన్నారు. ఎయిర్‌పోర్టుకు వెళ్లే వారికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అందరూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. డీఎస్పీ సీహెచ్ శ్రీనివాసరావు, బీవీ శివప్రసాద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి

మండలంలోని కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ ప్రాంగణంలో ఆదివారం జరగనున్న హైందవ శంఖారావం సభ ఏర్పాట్లను కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలు తెలుసుకున్నారు.



హెల్త్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు

ఎంటీ కృష్ణబాబుకు ఆర్టీసీ నేతల శుభాకాంక్షలు

బస్టేషన్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హెల్త్) ఎంటీ కృష్ణబాబును సెక్రటేరియట్‌లో శనివారం ప్రజా రవాణా సంస్థ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల మెడికల బిల్లుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ బిల్లుల పరిష్కారంలో తన వంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. నేతలు పుట్టపర్తి వెంకటరమణారెడ్డి, వై.శ్రీనివాసరావు, శ్రీనివాసరాజు, విశ్వమోహన్, అనంతరాములు, పి.ఎస్.రెడ్డి, కళ్యాణ్, వాసు పాల్గొన్నారు.

నిరుద్యోగ మైనార్టీ యువతకు ఉచిత శిక్షణ

కృష్ణలంక, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్‌లో భాగంగా (సీడ్ యాప్) ముస్లిం, క్రిస్టియన్, బుద్ధిష్ట్, పార్సీ, జైన్ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆసక్తి గల రంగంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు జిల్లా మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎస్.కె.ఫర్జానా బేగం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలంలో వసతి, భోజనం, యూనిఫాం, స్టడీ మెటీరియల్‌తో పాటు శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. 3 నెలల పాటు శిక్షణ ఉంటుందన్నారు. అర్హులైన మైనార్టీ యువత బయోడేటా, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్, అర్హత కలిగిన సర్టిఫికెట్స్, చిరునామా, ఫోన్ నెంబరుతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, ఎన్టీఆర్ సర్కిల్ బ్రాంచ్, పటమట, విజయవాడ వారికి అందచేయాలన్నారు. వివరాలకు 8008879191, 0866-2571125, 0866-2491148 నెంబర్లను సంప్రదించవచ్చని ఫర్జానా బేగం తెలిపారు.

కోడిపందేలకు బరులు సిద్ధం

పందెపురాయుళ్లను ఆకర్షించేందుకు ఎన్ ఫీల్డ్ బైకులు, యాంకర్లు సిద్ధం



పెదపూడిలో బరి కోసం సిద్ధం చేస్తున్న పొలం

కూచిపూడి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతికి కోడిపందేల బరులు సిద్ధమవుతున్నాయి. పొలాలను ట్రాక్టర్లతో దున్ని చదును చేసి స్తంభాలు పాతి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. పెదపూడి, కోసూరు గ్రామాల్లో నిర్వాహకులు కోడిపందేలకు సంబంధించి బరుల పనులు ముమ్మరం చేశారు. ఎక్కువ మంది పందెం రాయుళ్లు తమ బరుల్లో పందాలు వేసుకునేలా వారిని ఆకర్షించేందుకు విలువైన ఎన్ ఫీల్డ్ బైకులు, యాంకర్లతో సిద్ధంగా ఉన్నారు. ఎక్కువ పందాలు గెలిచిన వారికి బైక్‌లు బహుమతిగా ఇవ్వనున్నారు. యాంకర్లను దింపి పందాల రాయుళ్లను ఆకర్షించే సరికొత్త ఆలోచనకు శ్రీకాకుళం చుడుతున్నారు. 3 రకాల బరులు ఏర్పాటు చేస్తున్నారు. రూ.లక్ష ఆపై పందాలు కాసేవారికి పెద్ద బరి, రూ.50వేలు, రూ.25వేలకు రెండు బరులు సిద్ధం చేస్తున్నారు.

స్టాల్స్‌కు పెరిగిన డిమాండ్

కోడిపందేల బరుల్లో స్టాల్స్ ఏర్పాటు చేసుకునేందుకు వ్యాపారస్థులు, నిర్వాహకులతో ఒప్పందాలు కుదుర్చుకుని అడ్వాన్స్‌లు ఇస్తున్నారు. బరుల్లో వ్యాపారాలకు డిమాండ్ ఎక్కువగా ఉండటంతో నిర్వాహకుల చుట్టూ వ్యాపారస్థులు క్యూ కడుతున్నారు. బరుల్లో వ్యాపారులు బిర్యానీ, కూల్ డ్రింక్స్, టిఫిన్ దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. కోడిపందేలతోపాటు ఇతర జూద క్రీడలైన పేకాట, మూడు ముక్కలాట, గుండాట, చిత్తులాటలు కూడా ఏర్పాట్లయ్యే అవకాశాలున్నాయి. భోగి, పండుగ, కనుమ 3 రోజులపాటు రాత్రి వేళల్లోనూ, ఫ్లడ్ లైట్ల వెలుగుల్లో పందాలు వేసుకునేలా నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

అంబేడ్కర్ వర్సిటీ ఏర్పాటుకు కృషి

● జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్



వన్‌టౌన్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వర్సిటీ నెలకొల్పేందుకు కృషి చేస్తామని జనసేన ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పి.హరిప్రసాద్ తెలిపారు. దీనికోసం సిద్ధం చేసిన ప్రతిపాదనలను ఎమ్మెల్సీ హరిప్రసాద్‌ను కలిసి వర్సిటీ ఓఎస్డీ డాక్టర్ వెలగా జోషి అందించారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ గత 10 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లోనూ సేవలందించింది. విభజన చట్టంలోని 10వ షెడ్యూల్లో 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో వర్సిటీ అడ్మిషన్లు క్లోజ్ అయ్యాయి. దీంతో విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, ఏడాదికి 30 వేల మందికి పైగా విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందని జోషి ఎమ్మెల్సీ హరిప్రసాద్‌కు తెలిపారు. సంబంధిత డీపీఆర్‌లను జోషి సిద్ధం చేశారు. దీనిపై ప్రభుత్వంలో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. ఆర్థికపరమైన అనుమతులు, న్యాయ సంబంధమైన అనుమతులు పూర్తయ్యాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం వర్సిటీ నెలకొల్పే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై జోషి ఎమ్మెల్సీ హరిప్రసాద్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ నెలకొల్పడానికి సహకరిస్తామని హరిప్రసాద్ హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లి వర్సిటీ ఏర్పాటు అయ్యేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

తెలుగులో ఉత్తర్వుల నిర్ణయంపై హర్షం

విజయవాడ కల్చరల్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): అన్ని ప్రభుత్వ ఉత్త ర ప్రత్యుత్తరాలు, ఉత్తర్వులు ఇకనుంచి తెలుగులో ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయిస్తూ ఆదేశాలివ్వడంపై ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జీవీ పూర్ణచందు హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలు చేసిన విజ్ఞాపనను మన్నిస్తూ మహాసభలు జరిగిన మూడు రోజులకే ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం గర్వకారణంగానూ, మొక్క నాటగానే ఫలించినంత సంతోషంగానూ ఉందన్నారు. నిన్నటి మహాసభలు మొ త్తం 18 తీర్మానాలు చేసింది. వాటిలో పాలనాపరంగా చేపట్టాల్సిన అంశాల ను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరిస్తామని రాష్ట్రమంత్రులు కం దుల దుర్గేష్, సత్యప్రకాష్ యాదవ్ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

నేడు దూండీ రాకేష్ ప్రమాణ స్వీకారం

వన్‌టౌన్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా దూండీ రాకేష్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు వన్‌టౌన్‌లోని గాంధీజీ ము నిసిపల్ హైస్కూల్ ప్రాంగణంలో జరగనుంది. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఆర్యవైశ్య నేతలు, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నేతలు, శ్రే ణులతో పాటు టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రానున్నారు.

'సిద్ధార్థ' వార్షికోత్సవానికి రండి..!

● మంత్రి నారా లోకేష్‌కు ఆహ్వానం



ప్రసాదంపాడు, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించే సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల వార్షిక దినోత్సవం, కాలేజ్ ఫెస్ట్‌కు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ సెక్రటరీ సూరెడ్డి విష్ణు, సిద్ధార్థ అకాడమీ వైస్ చాన్స్‌లర్ పరుచూరి వెంకటేశ్వరరావు కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. సిద్ధార్థ సంస్థల్లో పాఠ్యాంశాల నాణ్యత ప్రమాణాలను, కంప్యూటర్ విద్యలో విద్యార్థులు చూపే ప్రతిభలను మంత్రికి వివరించారు. కళాశాలలో రూ.20 కోట్ల నిధులతో క్రీడా స్టేడియాన్ని నిర్మించినట్టు వెల్లడించారు. అనంతరం మంత్రి లోకేష్ కళాశాల వార్షికోత్సవానికి వచ్చేందుకు అంగీకరించినట్టు వారు తెలిపినట్టు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.



పురందేశ్వరిని ఆశీర్వదిస్తున్న గణపతి సచ్చిదానంద స్వామీజీ

స్వామీజీ దీక్ష విజయవంతం కావాలి

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

పటమట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గణపతి సచ్చిదానంద స్వామి తలపెట్టిన 52 రోజుల ఆధ్యాత్మిక దత్తక్షేత్రయాత్ర విజయవంతం కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆకాంక్షించారు. శనివారం ఆమె విజయవాడ పటమట దత్తపీఠంలో గణపతి సచ్చిదానంద స్వామిజీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు స్వామిజీ తలపెట్టిన యాత్ర నిరాటంకంగా కొనసాగాలని కోరుకున్నట్టు తెలిపారు. పాతూరి నాగభూషణం పాల్గొన్నారు.

దేవాలయాల ఆధునికీకరణకు ప్రాధాన్యం

● దుర్గమ్మను దర్శించుకున్న దేవదాయ శాఖ మంత్రి ఆనం



మంత్రి రామనారాయణ రెడ్డికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో రామచంద్ర మోహన్, డిప్యూటీ ఈవో రత్నరాజు, అర్చకులు.

వన్‌టౌన్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని దేవాలయాల ఆధునీకరణకు ప్రాధాన్యత ఇస్తామని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభమైన తరువాత తొలిసారిగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు అధికారులు, సిబ్బంది, అర్చకులు సంప్రదాయ మర్యాదలు అందజేశారు. దుర్గమ్మకు మంత్రి పేరిట ప్రత్యేక అర్చనలు జరిగాయి. అనంతరం ఆయనకు వేద పండితులు ఆశీస్సులు అందజేశారు. ఈవో రామచంద్ర మోహన్, డిప్యూటీ ఈవో రత్నరాజు, అర్చకులు మంత్రికి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులతో సమావేశమై ఆలయాభివృద్ధి గురించి చర్చించారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. క్యూలైన్లలో ఉన్న భక్తులకు ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనం సులభంగా అయ్యేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కోరుతూ దేవాలయాల ఆధునీకరణకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గుణదల, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.8లక్షలకు టోకరా వేయడంతో మనస్తాపానికి గురైన మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గుణదల మురళీనగర్లో శనివారం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన బండి ఆశ (35) తన పిల్లలతో గుణదల మురళీనగర్లో నివాసం ఉంటుంది. ఆర్మీలో పనిచేసే గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన ఆళ్ల రామకృష్ణ ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యాడు. ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఆమెను పశ్చిమబెంగాల్ వచ్చేలా చేశాడు. అక్కడ రూ.8లక్షలు ఖర్చవుతుందని తీసుకున్నాడు. అనంతరం ఉద్యోగం గురించి అడిగితే తన భార్య పేరుతో విజయవాడకు రైలు టికెట్ తీసి ఆశను బలవంతంగా పంపేశాడు. తర్వాత ఎన్నిమార్లు ఫోన్‌చేసినా ప్రయోజనం లేదు. మోసపోయానని గ్రహించి నవంబరు 25న స్పందనలో ఫిర్యాదు చేసింది. డిసెంబరు 5న కేసును పరిశీలించి దరఖాస్తును గుణదల పోలీస్‌స్టేషన్‌కు పంపడంతో అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయినా ప్రయోజనం లేకపోవడంతో తాను పూర్తిగా మోసపోయానని గ్రహించి మనస్తాపానికి గురై శనివారం ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. స్థానికులు గమనించి రక్షించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ప్రమాదవశాత్తూ కాలువలో పడి వృద్ధుడి మృతి

వన్‌టౌన్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కృష్ణలంకకు చెందిన ఓ వృద్ధుడు ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. మృతుడి కుమార్తె ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. కృష్ణలంక, ఆనందభవన్ రోడ్డులో తమ్మినీడి లక్ష్మీనారాయణ (85) భార్యతో కలిసి ఉంటున్నాడు. వీరికి కుమారుడు, కుమార్తె. పదేళ్ల క్రితం కుమారుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రస్తుతం లక్ష్మీనారాయణ దంపతులు వయస్సు రీత్యా అదేరోడ్డులో ఉంటున్న అతడి కుమార్తె కేతినేడి అనంతలక్ష్మి వద్ద ఉంటున్నారు. ఇతడికి పక్షవాతం, బైపాస్ సర్జరీ జరిగింది. కొన్ని రోజుల నుంచి మతిస్థిమితం లేకపోవటం, జ్ఞాపకశక్తి తగ్గటంతో అప్పుడప్పుడు ఇంటి నుంచి బయటకు వెళుతుంటాడు. కుమార్తె, బంధువులు అయన్ను వెతికి ఇంటికి తీసుకొస్తుంటారు. ఈక్రమంలో శనివారం ఉదయం అనంతలక్ష్మి, ఆమె భర్త విజయవాడ రైల్వే ఆసుపత్రికి వెళ్లారు. మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో లక్ష్మీనారాయణ ఇంటిలో నుంచి బయటకు వెళ్లి అమెరికన్ ఆసుపత్రి సమీపంలోని దోబీఘాట్ అరుగుపై కూర్చొన్నాడు. ప్రమాదవశాత్తు అతడు కాలువలో పడి కొట్టుకెళ్తుండగా స్థానికులు అతడిని కాపాడి ఒడ్డుకు తెచ్చారు. అతడిని గుర్తు పట్టిన కొందరు లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. వారు వెంటనే ఘటనా ప్రాంతానికి వెళ్లి లక్ష్మీనారాయణను పరిశీలించగా, అప్పటికే చనిపోయినట్టు తెలిసింది. మృతుడి కుమార్తె అనంతలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



డిప్యూటీ మేయర్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సమావేశం నుంచి వాకౌట్ చేస్తున్న కమిషనర్ శ్రీనివాసులు, అధికారులు

"ఏం తమాషాగా ఉందా.."

- గుంటూరు కమిషనర్‌ను ఉద్దేశించి వైసీపీ డిప్యూటీ మేయర్ వ్యాఖ్యలు
- కౌన్సిల్ సమావేశాన్ని బాయ్‌కాట్ చేసి ఉద్యోగుల నిరసన

గుంటూరు కార్పొరేషన్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థ సాధారణ సమావేశం (కౌన్సిల్ మీటింగ్)లో కమిషనర్ పులి శ్రీనివాసులకు అవమానం జరిగింది. మేయర్ మనోహర్‌నాయుడు అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా కమిషనర్, ఉద్యోగులపై వైసీపీకి చెందిన డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు(డైమండ్ బాబు) అనుచిత వ్యాఖ్యలు చేశారు. "ఏం తమాషా చేస్తున్నారా.. ఏమనుకుంటున్నారు.. బాధ్యత లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు" అంటూ కమిషనర్, ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అజెండాలోని అంశాలపై చర్చిస్తున్న క్రమంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ల డ్రా విషయంపై కమిషనర్ సమాధానం చెప్తుండగా డైమండ్‌బాబు జోక్యం చేసుకున్నారు. "ఎవరు.. ఈ సమాధానం రాసింది" అని ఏక వచనంతో సంబోధించగా కమిషనర్ తీవ్రంగా స్పందించారు. "సభకు అందజేసిన ప్రతి కాపీ విభాగాధిపతుల నుంచి తెప్పించుకుని సిద్ధం చేశాను.. ఏదైనా ఉంటే నాతో మాట్లాడండి" అని కమిషనర్ తెలిపారు. ఈ సమాధానం ముందే చెప్పి ఉండాలని డైమండ్‌బాబు అనడంతో.. "అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం, మీరు నోటి దురుసుగా మాట్లాడొద్దు, ఇష్టారాజ్యంగా వ్యవహరించొద్దని కమిషనర్" అన్నారు. దీనిపై స్పందించిన డైమండ్‌బాబు "ఏం తమాషాగా ఉందా.. అధికారులు తమాషాలు చేస్తున్నారు" అంటూ మండిపడ్డారు. దీంతో తాము సమావేశంలో ఉండలేమని, ఈ విధంగా మాట్లాడితే సమాధానం చెప్పలేమంటూ కమిషనర్.. మేయర్‌కు విన్నవించి బయటకు వచ్చేశారు. కమిషనర్‌ను అవమానించడంతో ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలు ధరించి కమిషనర్ చాంబర్ నుంచి కౌన్సిల్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. టీడీపీ కార్పొరేటర్ బాలాజీ మాట్లాడుతూ వైసీపీ నాయకులు కౌన్సిల్ సమావేశంలో వ్యవహరించిన తీరును తప్పుబట్టారు. టీడీపీ, జనసేన కార్పొరేటర్లు బాయ్ కాట్ చేసి సభ నుంచి వెళ్లిపోయారు. దీంతో మేయర్ సమావేశాన్ని వాయిదా వేస్తూ తీర్మానం చేశారు.



సభలో మాట్లాడుతున్న కుమరేశన్, వేదికపై కేశినేని శివనాథ్, గద్దె రామ్మోహన్

సమ సమాజానికి దిక్సూచిగా
ప్రపంచ నాస్తిక మహాసభలు

- ద్రవిడార్ కజగం ట్రెజరర్ కుమరేశన్

విజయవాడ(పటమట), జనవరి 4 (ఆంధ్రజ్యోతి): మతోన్మాద శక్తులు మనుషుల మధ్య ద్వేషాలను, అసమానతలను కలిగిస్తున్న తరుణంలో నాస్తిక కేంద్రం నిర్వహిస్తున్న ప్రపంచ నాస్తిక మహాసభలు, ప్రపంచ శాంతికి, సమ సమాజానికి దిక్సూచిగా నిలుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదని తమిళనాడుకు చెందిన ద్రవిడార్ కజగం ట్రెజరర్ కుమరేశన్ తెలిపారు. విజయవాడలో శనివారం ప్రారంభమైన ప్రపంచ నాస్తిక మహాసభల్లో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో శాస్త్రీయ విజ్ఞానం, శాస్త్రీయ దృక్పథం పెంపొందడం ఎంతో అవసరమన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)మాట్లాడుతూ నాస్తిక కేంద్రం కార్యక్రమాలను తన చిన్నతనం నుంచి చూస్తున్నాని, అవి సామాజిక చైతన్యానికి, సమసమాజ నిర్మాణానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ యువత ఆలోచన ధోరణిలో మార్పు రావాలని, బూజుపట్టిన ఛాందస భావాలు వదిలిపెట్టి మానవులంతా ఒకేటన్న భావన పెంపొందించుకోవాలన్నారు. గోరా నాస్తిక కేంద్రం ద్వారా చేపట్టిన కార్యక్రమాలు అందరికీ మార్గదర్శకం కావాలని అన్నారు.

ఖతార్‌లో చిక్కుకున్న కదిరి మహిళ

- రక్షించాలని మంత్రి లోకేశ్‌కు వినతి



సెల్ఫీ వీడియోలో రషీదా

కదిరి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): పొట్టకూటి కోసం ఖతార్ వెళ్లిన ఓ మహిళ ఇళ్లలో పనులకు కుదిరింది. అయితే ఆ యజమానులు ఆమెను తీవ్రంగా హింసిస్తున్నారు. తట్టుకోలేని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. తన బాధలను చెపుతూ సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో పోస్టు చేశారు. శనివారం వైరల్ అయిన ఆ వీడియోలో తనను రక్షించాలంటూ ఆమె మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. రషీదా... శ్రీసత్యసాయి జిల్లా కదిరి వాసి. కడప జిల్లా రాజంపేటకు చెందిన ఏజెంటు ద్వారా ఆమె ఖతార్ వెళ్లారు. అక్కడ ఇళ్లలో పనులు చేసేందుకు కుదిరారు. అక్కడి యజమానులు ఆమెను తీవ్రంగా వేధిస్తున్నారు. స్వదేశానికి వచ్చేందుకు విమానం టికెట్ కొనుగోలు చేసినా, వారు రద్దు చేయించారు. దీంతో వారికి తెలియకుండా బాత్ రూంలో సెల్ఫీ వీడియో తీసుకుంటున్నానని, కదిరిలో తన పిల్లలు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆమె కంటతడి పెట్టారు. విషయం తెలుసుకున్న మంత్రి నారా లోకేశ్, ఎక్స్ ద్వారా స్పందించారు. రషీదాను ఖతార్ నుంచి స్వదేశానికి రప్పిస్తామని హామీ ఇచ్చారు.

దంపతులను మింగేసిన పొగమంచు

- ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు ఓవర్ టేక్ చేస్తుండగా ప్రమాదం
- నెల్లూరు జిల్లా సంగం వద్ద ఘటన



వెంకటశేషయ్య, వెంకటవరలక్ష్మి

సంగం, జనవరి 4(ఆంధ్రజ్యోతి): దట్టంగా కురుస్తున్న పొగమంచులో ఆర్టీసీ బస్సు మరో వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొనడంతో దంపతులు దుర్మరణం చెందారు. నెల్లూరు జిల్లా సంగం మండలం వెంగారెడ్డిపాలెం వద్ద నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిందీ ప్రమాదం. సంగం మండలం అనసూయనగర్ గ్రామానికి చెందిన నెల్లూరు వెంకటశేషయ్య(35), వెంకట వరలక్ష్మి(30) దంపతులు ఆటోలో కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు. శనివారం ఉదయం 6.30 గంటలకు దంపతులిద్దరూ ఇంటి నుంచి ఆటోలో సంగం బయలుదేరారు. పొగమంచు దట్టంగా ఉండటంతో రహదారిపై వాహనాలు సరిగా కనిపించడం లేదు. దీంతో నెమ్మదిగా వెంగారెడ్డిపాళెం రోడ్డు దాటి కొంత దూరం వచ్చారు. అక్కడ ఆత్మకూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేస్తూ వీరి ఆటోను ఎదురుగా ఢీకొట్టింది. ఆటో నడుపుతున్న వెంకటశేషయ్య తీవ్రగాయాలతో అక్కడికక్కడే మరణించారు. ఆటో వెనుక సీట్లో కూర్చున్న వరలక్ష్మికి తీవ్రగాయాలవడంతో నెల్లూరులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా, అక్కడ మరణించారు.

బాణసంచా కర్మాగారంలో పేలుడు... ఆరుగురి దుర్మరణం

- తమిళనాడు విరుదునగర్ జిల్లాలో ఘోరం

చెన్నై, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని విరుదునగర్ జిల్లా కోడయూరులో ఉన్న బాణసంచా కర్మాగారంలో పేలుడు సంభవించి ఆరుగురు దుర్మరణం చెందారు. శనివారం ఉదయం 9.40 గంటల ప్రాంతంలో కార్మికులు ఓ గదిలో బాణసంచా తయారీ కోసం రసాయనాలు కలుపుతుండగా, హఠాత్తుగా భారీ శబ్దంతో బాణసంచా పేలుడు సంభవించింది. దీంతో మొత్తం 4గదులు నేలమట్టమయ్యాయి. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను అదుపుచేసి, శిథిలాలను తొలగించారు. శిథిలాల కింద ఏడుగురు తీవ్ర గాయాలతో, అపస్మారక స్థితిలో ఉండగా.. వారిలో అప్పటికే ఆరుగురు మరణించినట్టు పోలీసులు గుర్తించారు. ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేసిన సీఎం స్టాలిన్.. మృతుల కుటుంబాలకు తలా రూ.4 లక్షల సాయం ప్రకటించారు.





హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్న సుబుదేంద్రతీర్థులు, విద్యారణ్య భారతి మహాస్వామి తదితరులు

హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

20 వేల మందితో హనుమాన్ చాలీసా పారాయణం

- అనంతపురంలో సామూహిక పఠనం

అనంతపురం కల్చరల్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): హనుమాన్ చాలీసా పారాయణ ప్రచార సమితి ఆధ్వర్యంలో అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో శనివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. రాజమహేంద్రవరం జోన్ కమాండెంట్ ఎస్పీ డాక్టర్ కొండా నరసింహారావు దంపతులు శంఖారావంతో చాలీసా పారాయణను ప్రారంభించారు. ఉభయ తెలుగురాష్ట్రాల నుంచి ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలతో పాటు దాదాపు 20 వేల మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఏకకాలంలో చాలీసాను పఠించారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు, హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి మహాస్వామి, భగవద్గీత ఫౌండేషన్ చైర్మన్ బ్రహ్మశ్రీ గంగాధరశాస్త్రి హాజరై.. హనుమాన్ చాలీసా సారాంశాన్ని వివరించారు. హనుమాన్ చాలీసా పఠనం వల్ల బుద్ధి వికసిస్తుందని, ధైర్యం వస్తుందని, మనోవికాసం పొందుతామని ఉపదేశించారు. అనంతరం సామూహిక హనుమాన్ చాలీసా పఠనంలో పాల్గొన్న విద్యార్థులందరికీ జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.





మీడియాకు తాను నేసిన చీరను చూపిస్తున్న నల్ల విజయ్

అగ్గిపెట్టెలో.. ఐదున్నరడుగుల చీర

- తిరుమల శ్రీవారికి తెలంగాణ వాసి కానుక!

తిరుమల, జనవరి 4(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిపై ఉన్న అచంచలమైన భక్తిని తన కళ ద్వారా చూపాడో చేనేత కార్మికుడు. అగ్గిపెట్టెలో ఇమిడిపోయేలా.. ఐదున్నర అడుగుల పొడవు, 48 ఇంచుల వెడల్పుతో ఈ చీరను తెలంగాణలోని సిరిసిల్లకు చెందిన నల్లా విజయ్ తన స్వహస్తాలతో రూపొందించారు. శనివారం ఉదయం శ్రీవారి ఆలయం వద్ద మీడియా ముందు ఈ చీరను ప్రదర్శించి, అనంతరం టీటీడీ ఈవో శ్యామలరావుకు, అదనపు ఈవో వెంకయ్య చౌదరికి చూపించారు. ఈ చీర తయారీకి 15రోజులు పట్టిందని, రూ.15 వేల వరకు ఖర్చయిందని విజయ్ తెలిపారు. రాత్రి దర్శనానికి వెళ్లి స్వామివారికి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.

ఐదేళ్ల విద్యుత్ ప్రణాళికలో
ఐసీఈకి చోటు

- ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీతో రాష్ట్రానికి 10,800 మెగావాట్ల అదనపు విద్యుత్తు
- పెండింగ్ సబ్‌స్టేషన్లు, లైన్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి
- 5వ రాష్ట్ర విద్యుత్ సమన్వయ కమిటీ సమావేశంలో ఠాకూర్ రామ్‌సింగ్

కర్నూలు, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల విద్యుత్ ప్రణాళికలో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ(ఐసీఈ) పాలసీకి చోటు లభించింది. 2024, అక్టోబరు 21న జరిగిన ఏపీఈఆర్సీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఐసీఈపై విస్తృత స్థాయి చర్చ జరిగింది. అవసరమైన మార్పులు, చేర్పులతో రాష్ట్ర సమన్వయ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ పాలసీ దేశంలో రాష్ట్రాన్ని పునరుత్పాదక పంప్డ్ హైడ్రో స్టోరేజీ హబ్‌గా మారుస్తుందన్న ఆశాభావాన్ని కమిషన్ వ్యక్తం చేసింది. శనివారం కర్నూలు జిల్లా కేంద్రంలోని ఏపీఈఆర్సీ భవన్‌లో ఇన్‌చార్జి చైర్మన్ ఠాకూర్ రామ్‌సింగ్ అధ్యక్షతన ఏపీ ట్రాన్స్‌కో 5వ రాష్ట్ర విద్యుత్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ట్రాన్స్‌కో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ విజయానంద్, ఏపీసీపీడీసీఎల్ సీఎండీ రవి పట్టంశెట్టి, ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి హాజరయ్యారు. 2024-2025 నుంచి 2028-29... ఐదేళ్ల రాష్ట్ర విద్యుత్ ప్రణాళికను చర్చించి, ఆమోదం తెలిపారు. సమావేశంలో ఆమోదం పొందిన ఐఈసీ పాలసీ ద్వారా ఏపీట్రాన్స్‌కోకు అదనంగా 10,800 మెగావాట్ల విద్యుత్ సమకూరుతుందని భావిస్తున్నారు. ఏపీ ట్రాన్స్‌కో రూపొందించిన స్టేట్ ఎలక్ట్రిసిటీ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించి దానిని ప్రచురించడానికి ఫోరం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఏపీఈఆర్సీ ఇన్‌చార్జ్ చైర్మన్ ఠాకూర్ రామ్‌సింగ్ మాట్లాడుతూ రాబోయే వేసవిలో నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేయాల్సిన నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రబీ పంటలకు కరెంట్ కోతలు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీఈఆర్సీ సభ్యుడు పీవీఆర్ రెడ్డి, ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీలు పృథ్వితేజ్, సంతోషరావు, జెన్‌కో ఛీఫ్ ఇంజనీర్ అశోక్‌కుమార్, ఎన్‌టీపీసీ జనరల్ మేనేజర్ రోహిత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.



కర్నూలులో జరిగిన స్టేట్ కో ఆర్డినేషన్ ఫోరం సమావేశంలో పాల్గొన్న ఇన్‌చార్జ్ చైర్మన్ ఠాకూర్ రామ్‌సింగ్, సీఎస్ విజయానంద్

వైసీపీ నేతల భూకబ్జాలపై 2 లక్షల ఫిర్యాదులు

- రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల వెల్లువ: టీడీపీ

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు ఐదో తేదీ నుంచి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో వైసీపీ నేతల భూకబ్జాలపై ఏకంగా 2 లక్షల ఫిర్యాదులు అందాయని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం తెలిపారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బ్రహ్మం మాట్లాడారు. "వైసీపీ హయాంలో పేదలకు చెందిన భూములతోపాటు ప్రభుత్వ, దేవదాయ భూములను కూడా ఆ పార్టీ నేతలు కబ్జా చేశారు. ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల కుటుంబం కడప నగర శివార్లలో 52 ఎకరాల అటవీ భూమిని కొట్టేసింది. మరికొందరు నాయకులు జిల్లాల్లో చెలరేగిపోయారు. తప్పుల తడకగా 'రీ సర్వే' చేయించి రైతులను నానా క్షోభ పెట్టారు. లాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చి రైతుల భూములు కొట్టేయాలని చూశారు. అందుకే టీడీపీ ప్రభుత్వం రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసింది. ఇప్పుడు '22ఏ' నిషేధ జాబితా నుంచి రైతుల వ్యవసాయ భూములు, ఇళ్ల స్థలాలు తొలగించాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని రైతులు అభినందిస్తున్నారు" అని అన్నారు.

వ్యవసాయ రంగంలో యువతకు ప్రోత్సాహం

- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- విజ్ఞాన్ వర్సిటీలో అభ్యుదయ రైతులకు పురస్కారాలు



రైతు దంపతులను సత్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, డాక్టర్ లావు రత్తయ్య, ఎంపీ కృష్ణదేవరాయలు

గుంటూరు(విద్య), జనవరి 4 (ఆంధ్రజ్యోతి): యువత వ్యవసాయరంగంపై మొగ్గు చూపేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందేలా చూస్తామని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ, రైతు నేస్తం ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో అభ్యుదయ రైతులకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి 250 మంది అభ్యుదయ రైతు దంపతులను సన్మానించి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా రైతులను ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు. డ్రోన్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం వలన వ్యవసాయం బాగా అభివృద్ధి చెందిందని, చీడపీడలకు డ్రోన్ టెక్నాలజీతో మందులు పిచికారి చేయవచ్చన్నారు. వ్యవసాయ రంగంలో సరికొత్త టెక్నాలజీ రావాల్సిన అవసరం ఉందని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని దేశంలోని అందరూ ఒకేసారి కాకుండా, మెల్లమెల్లగా విస్తీర్ణాన్ని పెంచుకుంటూ పోవాలని హితవు పలికారు. విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఆదర్శ రైతులను సన్మానించడంతో పాటు వారి ఆలోచనల గురించి తెలుసుకునేందుకు ఇది మంచి కార్యక్రమం అన్నారు. రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలు రావాలని అన్నారు. వ్యవసాయానికి సంబంధించిన సమస్యలను గుర్తించి, ప్రభుత్వం లేదా సంబంధిత అధికారులతో చర్చించి రైతులకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో వీసీ ఆచార్య నాగభూషణం, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీయుత జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం నెం. 6(ఎ)

2013వ సంవత్సరం 30వ చట్టం భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2018 రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి

ప్రాథమిక ప్రకటన

ఆర్సీ.జి2.311/2024 తేది:03-01-2025

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా, కావలి మండలము, చెన్నాయపాలెం గ్రామము నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్, కాకినాడ వారు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట కొరకు భూములు అవసరమై వున్నవని , కోరినందున మరియు శ్రీయుత జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు అవసరమని భావించినందున భూసేకరణ, పునరావాసము, పునఃస్థాపనలో పునరుపాధి కల్పన చట్టం-2013 నందలి 11 వ వభాగపు 1 వ ఉ.న విభాగములోని నిభంధనలనుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంభందించిన యావన్మందికి ఎరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు జారీ చేయడమైనది.

2018 భూసేకరణ, పునరావాసము, పున: స్థాపననలోనిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, , పునరావాసము, పున: స్థాపననలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013లో30 వ చట్టం) సెక్షన్ 10 (ఎ) ప్రకారము "కావలి మండలము, చెన్నాయపాలెంనందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట"సామజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియూలేవు. శ్రీయుత జిల్లా కలెక్టరు , శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు వారు చట్టంలోని విభాగము 12 కింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుకునేందుకు శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (యల్.ఎ. యూనిట్) ఆంధ్రప్రదేశ్మారిటైమ్ బోర్డ్ , కావలి వారికి, వారి సిబ్బంది, పని వార్లకు ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టం లోని సెక్షన్ 11 (4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి శ్రీయుత జిల్లా కలెక్టరు , శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మరియు శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (యల్.ఎ. యూనిట్) ఆంధ్రప్రదేశ్మారిటైమ్ బోర్డ్, కావలి వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకము మరియు కొనుగోలు (క్రయ విక్రయాలు) ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టం లోని సెక్షన్ -15 ననుసరించి భూ సేకరణ పై ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల సంభందించిన వ్యక్తి / వ్యక్తులు ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములోగా శ్రీయుత జిల్లా కలెక్టరు , శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మరియు శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (యల్.ఎ. యూనిట్) ఆంధ్రప్రదేశ్మారిటైమ్ బోర్డ్ , కావలి వారి ఎదుట అభ్యంతరాలు దాఖలుచేసుకొనవచ్చును.

పై అవసర నిమిత్తమై కావలి మండలము, చెన్నాయపాలెం గ్రామము నందు గల ఈ క్రింద పొందుపరచిన విధముగా య.625.29సెంట్ల భూమినిభూసేకరణ కొరకు నోటిఫికేషన్ జారీ చేయడమైనది

షెడ్యూల్


జిల్లా :: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా   మండలము:కావలి   గ్రామము:చెన్నయపాలెం

క్రమ సంఖ్య	సర్వే నెం.& సబ్ డివిజన్ నెం.	పూర్తివిస్తీర్ణం	భూమిరకం	సేకరించనవి స్తీర్ణం ఎకరాలు	సంబంధితఆసామిపేరు మరియు పట్టాదారునిపేరు నామాపట్టాదారు /అనుభావదారు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు,కట్టడములు, మరియు ఇతరముల వివరాలు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	7	7.970	అసైన్మెంట్	7.97	నంబూరుసుబ్బయ్య (వెంకయ్య)	3	ఆనిమడుగు	8	2	
2					నంబూరుచెన్నయ్య (వెంకయ్య)	3	ఆనిమడుగు	8	2	
3					ఉప్పాలచెన్నయ్య (రామయ్య)	3	ఆనిమడుగు	8	2	
4					నంబూరుచెన్నయ్య (వెంకయ్య)	3	ఆనిమడుగు	8	2	
5					ప్రళయకావేరిసీతారామయ్య (యానాది)	3	ఆనిమడుగు	8	2	
6					నంబూరుచెన్నయ్య (వెంకయ్య)	3	ఆనిమడుగు	8	2	
7					ఉప్పాలచెన్నయ్య (రామయ్య)	3	ఆనిమడుగు	8	2	
8					తుల్లూరువెంకయ్య (చెన్నయ్య)	3	ఆనిమడుగు	8	2	
9					వాయిలఒరుగల్లు (రామస్వామి)	3	ఆనిమడుగు	8	2	
10					తుల్లూరివెంకయ్య (చెన్నయ్య)	3	ఆనిమడుగు	8	2	
11					ప్రళయకావేరిరోశయ్య (తాతయ్య)	3	ఆనిమడుగు	8	2	
12					నంబూరుపోలయ్య (సుబ్బయ్య)	3	ఆనిమడుగు	8	2	
13					జమ్మనసుబ్బయ్య (కొండయ్య)	3	ఆనిమడుగు	8	2	
14					చిలుకాపెద్దవెంకయ్య (ముసలయ్య)	3	ఆనిమడుగు	8	2	
15					చిలుకాపెద్దవెంకయ్య (ముసలయ్య)	3	ఆనిమడుగు	8	2	
16					వాయిలతాతయ్య (యానాదయ్య)	3	ఆనిమడుగు	8	2	
17					జమ్మనసుబ్బయ్య (కొండయ్య)	3	ఆనిమడుగు	8	2	
18					తుల్లురిగంగిరెడ్డి (శ్రీ)	3	ఆనిమడుగు	8	2	
19					ఉప్పలవెంకయ్య (రామయ్య	3	ఆనిమడుగు	8	2	
20					ఉప్పలవెంకయ్య (రామయ్య	3	ఆనిమడుగు	8	2	
21					నంబూరువెంకటకృష్ణయ్య (సుబ్బయ్య)	3	ఆనిమడుగు	8	2	
22					నంబూరుపెద అంజయ్య (సుబ్బయ్య)	3	ఆనిమడుగు	8	2	
23					నంబూరుచిన్న అంజయ్య (సుబ్బయ్య)	3	ఆనిమడుగు	8	2	
24					కోరాకొండయ్య (కొండయ్య)	3	ఆనిమడుగు	8	2	
25					రాతంటిసుబ్బయ్యా (శ్రీ)	3	ఆనిమడుగు	8	2	
26					తుపాకులకళ్లయ్య (జాలయ్య)	3	ఆనిమడుగు	8	2	
27					తుపాకులఅంకయ్య (జాలయ్య)	3	ఆనిమడుగు	8	2	
28					తుపాకులఅంకయ్య (జాలయ్య)	3	ఆనిమడుగు	8	2	
29	17/3	9.760	అసైన్మెంట్	8.76	వాయిలపోలమ్మ (వెంకటేశ్వర్లు)	18	17-1	20-2	523	
30					వాయిలబుజ్జమ్మ (తిరుపాలు)	18	17-1	20-2	523	
31					వాయిలబుజ్జమ్మ (తిరుపాలు)	18	17-1	20-2	523	
32					వాయిలబుజ్జమ్మ (తిరుపాలు)	18	17-1	20-2	523	
33					ప్రళయకావేరిమంగమ్మ (సోమయ్య)	18	17-1	20-2	523	
34					ప్రళయకావేరిపుల్లమ్మ (వెంకటేశ్వర్లు)	18	17-1	20-2	523	
35					వాయిలనరసమ్మ (బాబు)	18	17-1	20-2	523	
36					పాముంజిగోవిందమ్మ (గోవిందు)	18	17-1	20-2	523	
37					పాముంజిగోవిందమ్మ (గోవిందు)	18	17-1	20-2	523	
38					ప్రళయకావేరితిరుపతమ్మ (వెంకటేశ్వర్లు)	18	17-1	20-2	523	
39					ప్రళయకావేరిపుల్లమ్మ (వెంకటేశ్వర్లు)	18	17-1	20-2	523	
40					ప్రళయకావేరిలక్ష్మి (భాస్కర్	18	17-1	20-2	523	
41					ప్రళయకావేరితిరుపతమ్మ (వెంకటేశ్వర్లు)	18	17-1	20-2	523	
42					యల్లంగారికావమ్మ (నాగూర్)	18	17-1	20-2	523	
43					యల్లంగారిపోలమ్మ (కోటేశ్వరరావు)	18	17-1	20-2	523	
44					యల్లంగారితిరుపతమ్మ (యల్లంగారి సుబ్బారావు)	18	17-1	20-2	523	
45					యల్లంగారికాంతమ్మ (మహేశ్వరరావు)	18	17-1	20-2	523	
46					యల్లంగారిఆదెయ్య (యల్లంగారి పార్వతయ్య)	18	17-1	20-2	523	
47					యల్లంగారితిరుపతమ్మ (యానాదయ్య)	18	17-1	20-2	523	
48					యల్లంగారిసుల్తానమ్మ (చిన్న శెట్టి)	18	17-1	20-2	523	
49					గంగాన్నగారిగోవిందమ్మ (యాదగిరి)	18	17-1	20-2	523	
50					వాయిలపాపమ్మ (నాగరాజు)	18	17-1	20-2	523	
51					ప్రళయకావేరిపద్మ (వెంకయ్య)	18	17-1	20-2	523	
52					ప్రళయకావేరిగోవిందమ్మ (పిచ్చయ్య)	18	17-1	20-2	523	
53					కుర్రురమణమ్మ (పొట్టియ్య)	18	17-1	20-2	523	
54					పోలయ్య	18	17-1	20-2	523	
55					ప్రళయకావేరిఅమరావతి (తాతయ్య)	18	17-1	20-2	523	
56					ప్రళయకావేరిజ్యోతి కుమారి (హరిప్రసాద్)	18	17-1	20-2	523	
57					పాముంజిగోవిందమ్మ (గోవిందు)	18	17-1	20-2	523	
58	18	10.170	అసైన్మెంట్	10.17	వాయిలవిజయమ్మ (తిరుపతి)	51	17-3	19-1	522	
59					వాయిలవిమలమ్మ (పోలయ్య)	51	17-3	19-1	522	
60					ఇతరులు	51	17-3	19-1	522	
61					ఇతరులు	51	17-3	19-1	522	
62					ఇతరులు	51	17-3	19-1	522	
63					ప్రళయకావేరిప్రసాదు (యానాది)	51	17-3	19-1	522	
64					ప్రళయకావేరిప్రసాదు (యానాది)	51	17-3	19-1	522	
65					వాయిలనరసమ్మ (చిన పోలయ్య)	51	17-3	19-1	522	
66					నాగన్నగారిరాములమ్మ (చిన యాదగిరి)	51	17-3	19-1	522	
67					నాగన్నగారిరాములమ్మ (చిన యాదగిరి)	51	17-3	19-1	522	
68					నాగన్నగారిరాములమ్మ (చిన యాదగిరి)	51	17-3	19-1	522	
69					బుచ్చంగారిపద్మ (పోలయ్య)	51	17-3	19-1	522	
70					వాయిలమంగమ్మ (చిన పోలయ్య)	51	17-3	19-1	522	
71					వాయిలమంగమ్మ (చిన పోలయ్య)	51	17-3	19-1	522	
72					వాయిలవిమలమ్మ (పోలయ్య)	51	17-3	19-1	522	
73					ప్రళయకావేరిగోవిందమ్మ (బాబు)	51	17-3	19-1	522	
74					కాటంగారిగోవిందమ్మ (శ్రీనివాసులు)	51	17-3	19-1	522	
75					ప్రళయకావేరిలక్ష్మమ్మ (వెంకటేశ్వర్లు)	51	17-3	19-1	522	
76					చిన్నింగారితిరుపతమ్మ (వెంకటేశ్వర్లు)	51	17-3	19-1	522	
77					చిన్నింగారితిరుపతమ్మ (వెంకటేశ్వర్లు)	51	17-3	19-1	522	
78					ప్రళయకావేరిజ్యోతి కుమారి (హరిప్రసాద్)	51	17-3	19-1	522	
79					వాయిలభూలక్ష్మమ్మ (పోలయ్య)	51	17-3	19-1	522	
80					వాయిలనరసమ్మ (చిన పోలయ్య)	51	17-3	19-1	522	
81					ఇతరులు	51	17-3	19-1	522	
82					వాయిలకళ్యాణి (గోవర్ధన్)	51	17-3	19-1	522	
83					ఆవులపోలమ్మ (యాదగిరి	51	17-3	19-1	522	
84					ఆవులపోలమ్మ (యాదగిరి	51	17-3	19-1	522	
85					ఆవులపోలమ్మ (యాదగిరి	51	17-3	19-1	522	
86					ఇతరులు	51	17-3	19-1	522	
87					ఇతరులు	51	17-3	19-1	522	
88					ప్రళయకావేరితిరుపతమ్మ (తిరుపాలు)	51	17-3	19-1	522	
89					ప్రళయకావేరిమంగమ్మ (యానాది)	51	17-3	19-1	522	
90					ప్రళయకావేరివెంకమ్మ (శ్రీనివాసులు)	51	17-3	19-1	522	
91					ప్రళయకావేరివెంకమ్మ (శ్రీనివాసులు)	51	17-3	19-1	522	
92	19/2-2	4.670	అసైన్మెంట్	0.50	ఏలూరువెంకట సుబ్బయ్య (పేరయ్య)	51	19-3	25-2	19-1	
93				0.50	ఏలూరువెంకట సుబ్బయ్య (పేరయ్య)	51	19-3	25-2	19-1	
94				0.19	ఏలూరువెంకట సుబ్బయ్య (పేరయ్య)	51	19-3	25-2	19-1	
95				0.50	ఇతరులు	51	19-3	25-2	19-1	
96				0.47	ప్రళయకావేరిబూసి మ్మ (నరసింహం)	51	19-3	25-2	19-1	

(మిగతా 9వ పేజీలో)

పదేళ్ల ప్రణాళికతో 'ఆర్గానిక్ కుప్పం'

- అన్ని గ్రామాల రైతులను ప్రకృతి
- వ్యవసాయ పరిధిలోకి తేవడమే లక్ష్యం
- బీడు భూములూ ఉత్పాదక క్షేత్రాలుగా..
- సవాళ్ల నేపథ్యంలో ఒక మోడల్‌గా అమలు
- రేపు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు



అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులను ప్రకృతి వ్యవసాయం పరిధిలోకి తెచ్చే లక్ష్యంతో ఏపీ రైతు సాధికార సంస్థ 'ఆర్గానిక్ కుప్పం' పేరుతో పదేళ్ల ప్రణాళికను అమలు చేయనున్నది. సీఎం చంద్రబాబు ఈనెల 6న నియోజకవర్గంలోని శీగలపల్లెలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. వంద శాతం మంది రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను ఆచరించేలా పదేళ్ల ప్రణాళికను ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా సీఎంతో పలు ఆర్గానిక్ సంస్థల ప్రతినిధులు భేటీ కానున్నారు. ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న రైతు సాధికార సంస్థ ఈ ప్రణాళికను అమలు చేయనున్నది. నియోజకవర్గంలోని పూర్తి భూ విస్తీర్ణంలో ప్రకృతి సేద్యం జరిగేలా చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యంగా బీడు భూముల్ని కూడా ఉత్పాదక క్షేత్రాలుగా తీర్చిదిద్దేలా ప్రణాళిక రూపొందించారు. దేశవ్యాప్తంగా రైతులు పర్యావరణ, వాతావరణ, ఆర్థిక, ఆరోగ్య సంబంధిత సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆ అవరోధాలను అధిగమించి.. ప్రజల, భూమి ఆరోగ్యం మెరుగుపడేలా ఈ ప్రణాళికను ఒక నమూనాగా అమలు చేయనున్నారు. కుప్పం నియోజకవర్గంలోని 95 పంచాయతీల పరిధిలో 1,15,055 ఎకరాల భూమి ఉండగా, 62,888 ఎకరాల్లోనే ప్రస్తుతం పంటల సాగు జరుగుతోంది. 52,167 ఎకరాలు బీడుగా ఉంది. 60,031 కుటుంబాలకు భూమి ఉంది. ఇందులో 95 శాతం సన్న, చిన్నకారు రైతు కుటుంబాలున్నాయి. 17,328 వ్యవసాయ కార్మిక కుటుంబాలున్నాయి. వీరు జీవనోపాధికి వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు.

విత్తనం నాటే నుంచి పంట చేతికొచ్చే వరకు..

2028-29 నాటికి కనీసం 70% మంది రైతులు ప్రకృతి సేద్యంతో రసాయన రహిత వ్యవసాయం చేసేలా, 20% బీడు భూముల్ని సాగులోకి తెచ్చేలా వ్యవసాయశాఖ, రైతుసాధికార సంస్థ ప్రణాళికలు అమలు చేయనున్నాయి. గ్రామైక్య సంఘాలను భాగస్వామ్యం చేసి, 2025-26 నాటికి అన్ని గ్రామాల రైతులను ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సహించనున్నారు. ప్రీ-మాన్సూన్, డ్రై సోయింగ్ పద్ధతులను ముమ్మరం చేయనున్నారు. 365 రోజులూ నేలను పంటలతో ఉంచడం ద్వారా భూమికి మేలు చేసే సూక్ష్మపోషకాలు వృద్ధి కావడానికి వీలౌవుతుంది. ఇందులో భాగంగా ఏప్రిల్, మే నెలల్లోనూ అనువైన పంటలు సాగు చేయనున్నారు. తద్వారా వాతావరణం, భూమి ఆరోగ్యం మెరుగవుతుందని వ్యవసాయ అధికారులు చెప్తున్నారు. విత్తనం నాటిన దగ్గర నుంచి పంట చేతికొచ్చే వరకు ప్రకృతి వ్యవసాయ విధానాన్ని రైతులు పాటించేలా చూడనున్నారు. రైతులు పండించే సహజ సేద్య ఉత్పత్తులకు ఫుడ్ బాస్కెట్ ద్వారా పౌష్టికాహారానికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం, ప్రభుత్వ నిర్వహణలోని సంస్థలకు సరఫరా చేయడంపైనా రైతు సాధికార సంస్థ దృష్టి సారించనున్నది.

8న విశాఖకు ప్రధాని మోదీ

- సాయంత్రం 4.15కు రాక.. రోడ్ షో
- పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- నగరంలో 3 గంటలు ఉండనున్న మోదీ



విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఈ నెల ఎనిమిదో తేదీన విశాఖకు రానున్న ప్రధాని నరేంద్ర మోదీ మూడు గంటలపాటు వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆ రోజు ఆయన ఢిల్లీ నుంచి బయలుదేరి సాయంత్రం 4.15 గంటలకు విశాఖపట్నంలోని ఐఎన్‌ఎస్ డేగా (నేవల్ ఎయిర్‌స్టేషన్)లో దిగుతారు. ఈ సందర్భంగా ప్రధానికి గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు స్వాగతం పలుకుతారు. అనంతరం నేవీ నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి రోడ్డు మార్గాన 4.45 గంటలకు బయలుదేరి జాతీయ రహదారిలో తాటిచెట్లపాలెం జంక్షన్, సంపత్ వినాయక్ గుడి, దత్తా ఐలాండ్ మీదుగా ఏయూ ఎకనామిక్స్ విభాగం ఎదురుగా ఉన్న వెంకటాద్రి వంటిల్లు వరకూ కాన్వాయ్‌లో వస్తారు. అక్కడి నుంచి ఓపెన్‌టాప్ వాహనంపైకి ఎక్కి త్రీటౌన్ జంక్షన్ మీదుగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభా వేదిక వద్దకు చేరుకుంటారు. ఓపెన్‌టాప్ వాహనంపై ప్రధానితోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు ఉంటారు. సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల వరకు ప్రధాని సభా ప్రాంగణంలో ఉంటారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. బహిరంగ సభలో తొలుత గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రసంగాల తర్వాత ప్రధాని ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. సాయంత్రం 6.30 గంటలకు సభ ముగిసిన తర్వాత తిరిగి రోడ్డు మార్గాన ఎయిర్‌పోర్టుకు చేరుకుని ఏడు గంటలకు ఢిల్లీ బయలుదేరి వెళతారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

స్పెషల్ సీఎస్‌లుగా జయలక్ష్మి, వాణీ ప్రసాద్

- పదోన్నతి ఉత్తర్వులు జారీ

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ జి.జయలక్ష్మి, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎ.వాణీ ప్రసాద్‌లకు పదోన్నతులు లభించాయి. ప్రస్తుతం ముఖ్య కార్యదర్శులుగా ఉన్న వీరిద్దరికీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 1995 బ్యాచ్ ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులైన వీరికి పదోన్నతి అనంతరం, మళ్లీ అదే పోస్టుల్లో కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు.

డీజీలుగా విశ్వజీత్, రవిశంకర్

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులకు పదోన్నతి లభించింది. 1994 బ్యాచ్‌కు చెందిన కుమార్ విశ్వజీత్(హోంశాఖ ముఖ్య కార్యదర్శి), రవిశంకర్ అయ్యన్నార్(సీఐడీ, ఏడీజీ)కు అడిషనల్ డీజీ నుంచి డైరెక్టర్ జనరల్‌గా రాష్ట్ర ప్రభుత్వం ప్రమోషన్ ఇచ్చింది. కాగా, ఇటీవలే ఒక ఐజీ, మరో డీఐజీ, నలుగురు ఎస్పీలకు పదోన్నతులు లభించిన విషయం తెలిసిందే.

ముగ్గురికి ప్రాణం పోసిన రైతు!

- బ్రెయిన్ డెడ్‌తో అవయవదానం
- గ్రీన్ చానల్ ద్వారా ఆస్పత్రులకు తరలింపు



పెద్దయ్య (ఫైల్)

కర్నూలు హాస్పిటల్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): బ్రెయిన్ డెడ్‌కు గురైన రైతు ముగ్గురికి ప్రాణం పోశారు. కుటుంబ సభ్యులు ఆయన కాలేయాన్ని (లివర్), కిడ్నీలను దానం చేశారు. వ్యవసాయంతో కుటుంబాన్ని పోషిస్తున్న ఇంటి పెద్ద మరణంతో.. పుట్టెడు దుఖంలో ఉన్నప్పటికీ వారి కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. వివరాలివీ.. కర్నూలు జిల్లా కల్లూరు మండలం దొడ్డిపాడు గ్రామానికి చెందిన రైతు పెద్దయ్య (59)కు ఈ నెల 2వ తేదీన తీవ్రమైన తల నొప్పి వచ్చింది. దీంతో ఆయనను కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. తలలో బ్లడ్ క్లాట్ అయినట్లు వైద్యులు నిర్ధారించి రెండు రోజులపాటు వైద్యం అందించారు. కానీ ఫలితం లేకపోయింది. పెద్దయ్య శనివారం ఉదయం బ్రెయిన్ డెడ్‌తో కన్నుమూశారు. ఏపీ జీవన్‌ధాన్ సమన్వయకర్త డాక్టర్ రాంబాబు బృందం రైతు కుటుంబ సభ్యులకు అవయవదానంపై అవగాహన కల్పించడంతో, వారు పెద్దయ్య లివర్, రెండు కిడ్నీలను దానం చేశారు. ఒక కిడ్నీని కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌లో ఉన్న రోగికి, మరో కిడ్నీని నెల్లూరులోని అపోలో హాస్పిటల్‌కు, లివర్‌ను విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్‌లో ఉన్న రోగికి అమర్చేందుకు గ్రీన్ చానల్ ద్వారా తరలించారు.

97				0.49	యల్లంగారికోశమ్మ (పరుసురామయ్య)	51	19-3	25-2	19-1	
98				0.50	వేమురినరసయ్య (స్వామి శెట్టి)	51	19-3	25-2	19-1	
99				0.09	ఉప్పాలముసలయ్య (వెంకయ్య)	51	19-3	25-2	19-1	
100				0.31	గంగసగారిరామయ్య (యాదగిరి)	51	19-3	25-2	19-1	
101				0.45	గంగసగారిరామయ్య (యాదగిరి)	51	19-3	25-2	19-1	
102				0.31	చిన్నంగారిమంగమ్మ (తాతారావు)	51	19-3	25-2	19-1	
103				0.36	చిన్నంగారిమంగమ్మ (తాతారావు)	51	19-3	25-2	19-1	
104					వాయిలఓరుగల్లు (రామస్వామి)	19-2	20-1	25-2	19-1	
105					వాయిలఓరుగల్లు (రామస్వామి)	19-2	20-1	25-2	19-1	
106					వాయిలఓరుగల్లు (రామస్వామి)	19-2	20-1	25-2	19-1	
107					కొండూరుపోలమ్మ (సుబ్బయ్య)	19-2	20-1	25-2	19-1	
108	19/3	5.080	అసైన్మెంట్	4.98	తుల్లూరువెంకయ్య (కోటయ్య)	19-2	20-1	25-2	19-1	
109					తుల్లూరువెంకయ్య (కోటయ్య)	19-2	20-1	25-2	19-1	
110					ఉప్పాలముసలయ్య (సుబ్బయ్య)	19-2	20-1	25-2	19-1	
111					నాగసగారిశ్రీనివాసులు (కల్లయ్య)	19-2	20-1	25-2	19-1	
112					ప్రళయకావేరితోటయ్య (రాములు)	19-2	20-1	25-2	19-1	
113					అవులరామయ్య (తోటయ్య)	19-2	20-1	25-2	19-1	
114					బుట్టిమాలకొండయ్య (యాదయ్య)	19-1	21-1	20-1	17-3	
115					బుట్టిలచ్చయ్య (లే)	19-1	21-1	20-1	17-3	
116	20/2	3.060	అసైన్మెంట్	2.67	ప్రళయకావేరిపోతయ్య (పిచ్చయ్య)	19-1	21-1	20-1	17-3	
117					గోళ్ళనాగయ్య (రాఘయ్య)	19-1	21-1	20-1	17-3	
118					గోళ్ళనరసింహం (రాగయ్య)	19-1	21-1	20-1	17-3	
119					నేతగానిపెదవెంకయ్య (వెంకటనరసయ్య)	19-1	21-1	20-1	17-3	
120					ఘాటియాదయ్య (కొండయ్య)	19-1	21-1	20-1	17-3	
121					గోళ్ళరామయ్య (రాఘయ్య)	19-1	21-1	20-1	17-3	
122					గోళ్ళనారాయణ (రాగయ్య)	19-1	21-1	20-1	17-3	
123					నేతగానిచినవెంకయ్య (వెంకటనరసయ్య)	19-1	21-1	20-1	17-3	
124					బడ్డనాగయ్య (లే)	19-1	21-1	20-1	17-3	
125					పామంజిసుబ్బమ్మ (గోవిందు)	19-3	21-2	23-1	20-2	
126					ఘట్టిమాలకొండయ్య (యాదయ్య)	19-3	21-2	23-1	20-2	
127					ఘట్టిలదయ్య (మాలకొండయ్య)	19-3	21-2	23-1	20-2	
128					ఘట్టిలదయ్య (మాలకొండయ్య)	19-3	21-2	23-1	20-2	
129					పామంజిఆరాధనమ్మ (తిరుపాలు)	19-3	21-2	23-1	20-2	
130	20/1	7.130	అసైన్మెంట్	6.83	దవులూరుచలమయ్య (అంకయ్య)	19-3	21-2	23-1	20-2	
131					బుటేశయ్య (నరసయ్య)	19-3	21-2	23-1	20-2	
132					అవులనరసింహం (గోవిందు	19-3	21-2	23-1	20-2	
133					ఎడేటిరామయ్య (కొండయ్య	19-3	21-2	23-1	20-2	
134					ఎడేటిరామయ్య (కొండయ్య	19-3	21-2	23-1	20-2	
135					కేడూరుపోలమ్మ (రోమయ్య)	19-3	21-2	23-1	20-2	
136					ప్రళయకావేరిలక్ష్మమ్మ (తాతయ్య)	19-3	21-2	23-1	20-2	
137					ప్రళయకావేరినరసింహం (లే)	20-2	14-3	21-2	17-2	
138	21/1	3.810	అసైన్మెంట్	2.74	పరుసు పెద్ద వెంకటస్వామి (లే)	20-2	14-3	21-2	17-2	
139					వాయిలకామాక్షయ్య (పార్వతయ్య)	20-2	14-3	21-2	17-2	
140					ప్రళయకావేరిఅంకయ్య (తాతయ్య)	20-2	14-3	21-2	17-2	
141					ప్రళయకావేరిఅంకయ్య (తాతయ్య)	20-2	14-3	21-2	17-2	
142					ప్రళయకావేరిఅంకయ్య (తాతయ్య)	20-2	14-3	21-2	17-2	
143					సామంజిపార్వతీశం (వెంకటేశ్వర్లు)	20-2	14-3	21-2	17-2	
144					పిరుసుఅంకయ్య (రామస్వామి)	20-1	21-3	530	21-1	
145					పిరుసుఅంకయ్య (రామస్వామి)	20-1	21-3	530	21-1	
146					పిరుసుచిన్నరామయ్య (నాగయ్య)	20-1	21-3	530	21-1	
147					ఇతరులు	20-1	21-3	530	21-1	
148					పిరుసుఆదెమ్మ (ఆదెయ్య	20-1	21-3	530	21-1	
149	21/2	5.800	అసైన్మెంట్	5.54	దాసరికాంత కుమారి (శ్యాం కుమార్)	20-1	21-3	530	21-1	
150					గద్దెకోటయ్య (పిచ్చయ్య)	20-1	21-3	530	21-1	
151					ఓరుపల్లిరవి (లే)	20-1	21-3	530	21-1	
152					ఆలుర్తిమునుస్వామి	20-1	21-3	530	21-1	
153					పిరుసులజరు (నాగయ్య)	20-1	21-3	530	21-1	
154					పిరుసులచ్చయ్య (కోటయ్య	20-1	21-3	530	21-1	
155					పిరుసునాగయ్య (అబ్బ రామయ్య)	20-1	21-3	530	21-1	
156					వాదనాలపోతయ్య (శేషయ్య	20-1	21-3	530	21-1	
157					పరుసువెంకటస్వామి (రామయ్య)	20-1	21-3	530	21-1	
158	21/3	7.000	అసైన్మెంట్	7.00	వాదనాలసుబ్బారావు (శేషయ్య)	20-1	21-3	530	21-1	
159					పోల్లూరుపెదకొండయ్య (రామయ్య)	20-1	21-3	530	21-1	
160					పిరుసురామస్వామి (అబ్బ రామయ్య)	20-1	21-3	530	21-1	
161					పిరుసుగురవయ్య (హరి రామయ్య)	20-1	21-3	530	21-1	
162					పరుసుసుబ్బయ్య (రామస్వామి)	20-1	21-3	530	21-1	
163					పరుసుసుబ్బయ్య (రామస్వామి)	20-1	21-3	530	21-1	
164					పరుసుయనాది (సుబ్బయ్య	20-1	21-3	530	21-1	
165					ప్రళయకావేరిమునియ్య (పోతయ్య)	20-1	21-3	530	21-1	
166					ప్రళయకావేరిమునియ్య (పోతయ్య)	20-1	21-3	530	21-1	
167					వాదనాలవెంకటసుబ్బయ్య (పోలయ్య)	20-1	21-3	530	21-1	
168					వాదనాలసుబ్బయ్య (శేషయ్య)	20-1	21-3	530	21-1	
169					ప్రళయకావేరిఅంజయ్య (అంకయ్య)	530	తుమ్మలపెంట	527	21-3	
170					కాటంగారిఆదినారాయణ (బంగారుస్వామి)	530	తుమ్మలపెంట	527	21-3	
171					కాటంగారిజయరామయ్య (బంగారుస్వామి)	530	తుమ్మలపెంట	527	21-3	
172	22	9.450	అసైన్మెంట్	9.45	కాటంగారిరామారావు (బంగారుస్వామి)	530	తుమ్మలపెంట	527	21-3	
173					ప్రళయకావేరివెంకటేశ్వర్లు (చిన్న అంకయ్య)	530	తుమ్మలపెంట	527	21-3	
174					ప్రళయకావేరితిరుపాలు (సుబ్బయ్య)	530	తుమ్మలపెంట	527	21-3	
175					ప్రళయకావేరిశెట్టి (గోవిందు	530	తుమ్మలపెంట	527	21-3	
176					ప్రళయకావేరిఅగ్గిరామయ్య (జాలయ్య)	530	తుమ్మలపెంట	527	21-3	
177					ప్రళయకావేరివెంకటేశ్వర్లు (రాములు)	33	528	434-2	28	
178					వాయిలకుమారయ్య (పోలయ్య)	33	528	434-2	28	
179	34	4.810	అసైన్మెంట్	4.12	వాయిలకుమారయ్య (పోలయ్య)	33	528	434-2	28	
180					వాయిలకుమారయ్య (పోలయ్య)	33	528	434-2	28	
181					ఇతరులు	33	528	434-2	28	
182					యల్లంగారిమహేశ్వరరావు (పార్వతయ్య)	33	528	434-2	28	
183					యలంగరిపార్వతయ్య (శ్రీరాములు)	33	528	434-2	28	
184					యల్లంగారిరాములయ్య (గోవిందు)	33	528	434-2	28	
185					వాదనాలసుబ్బారావు (శేషయ్య)	33	528	434-2	28	
186					వాదనాలవెంకటసుబ్బయ్య (పోలయ్య)	33	528	434-2	28	
187					వాదనాలపోతయ్య (వెంకటయ్య)	33	528	434-2	28	
188					వాదనాలవెంకటసుబ్బయ్య (పోలియ్య)	33	528	434-2	28	
189					ప్రళయకావేరిచిన్నసోమయ్య (పార్వతీశం)	33	528	434-2	28	
190					ప్రళయకావేరితోటయ్య (రాములు)	33	528	434-2	28	
191					ప్రళయకావేరివెంకటేశ్వర్లు (రామయ్య)	33	528	434-2	28	
192					ప్రళయకావేరిశెట్టి (గోవిందు	33	528	434-2	28	
193				0.08	పుప్పాలశంకరయ్య (వెంకయ్య)	98-1	57-2	59	103	
194				0.11	పుప్పాలపోలయ్య (సుబ్బులు)	98-1	57-2	59	103	
195				0.06	నాగసగారిరామయ్య (పెను కొండయ్య)	98-1	57-2	59	103	
196				0.06	నాగసగారిరామయ్య (పెను కొండయ్య)	98-1	57-2	59	103	
197	58	1.570	అసైన్మెంట్	0.05	నాగసగారిరామయ్య (పెను కొండయ్య)	98-1	57-2	59	103	
198				0.04	నాగసగారిరామయ్య (పెను కొండయ్య)	98-1	57-2	59	103	
199				0.04	నాగసగారిరామయ్య (పెను కొండయ్య)	98-1	57-2	59	103	
200				0.04	నాగసగారిరామయ్య (పెను కొండయ్య)	98-1	57-2	59	103	
201				0.05	పుప్పాలనారాయణ (లే)	98-1	57-2	59	103	
202				0.07	పుప్పాలనారాయణ (లే)	98-1	57-2	59	103	
203				0.05	పుప్పాలనారాయణ (లే)	98-1	57-2	59	103	
204				0.46	పెక్కేలాలి (లే)	98-1	57-2	59	103	
205				0.38	వేమూరిసత్యవతి (లే)	98-1	57-2	59	103	
206				0.32	కుంజారామచంద్రారెడ్డి (కోటా రెడ్డి)	96	81	83	97	
207	82	1.770	ఇనాం	0.27	ముగలికోటమ్మ (రామయ్య	96	81	83	97	
208				0.12	కరేటిలక్ష్మమ్మ (అంకయ్య)	96	81	83	97	
209				1.06	కరేటినాగమ్మ (రామయ్య)	96	81	83	97	
210				0.17	ఇతరులు	124	96	90	92	
211				0.34	ఇతరులు	124	96	90	92	
212				0.17	అవులనరసింహం	124	96	90	92	
213				0.35	అవులయాదగిరి	124	96	90	92	
214	91	2.060	ఇనాం	0.26	నక్కాగోపి (లేట్ వెంకటసుబ్బయ్య)	124	96	90	92	
215				0.25	చీకుర్తిప్రసన్న (బాలయ్య)	124	96	90	92	
216				0.27	నక్కాగోపి (లేట్ వెంకటసుబ్బయ్య)	124	96	90	92	
217				0.25	చీకుర్తిప్రసన్న (బాలయ్య)	124	96	90	92	
218	95	2.070	ఇనాం	2.07	ఇతరులు	93	96	92	94	
219					గూనిపుల్లయ్య (పాపయ్య)	98-2	58	97	102	
220					బుట్టినరసయ్య (లే)	98-2	58	97	102	
221					బుట్టినరసయ్య (లే)	98-2	58	97	102	
222					బుట్టినరసయ్య (లే)	98-2	58	97	102	
223	98 / 1	4.750	అసైన్మెంట్	4.75	బుట్టినరసయ్య (లే)	98-2	58	97	102	
224					బుట్టినరసయ్య (లే)	98-2	58	97	102	
225					బుట్టినరసయ్య (లే)	98-2	58	97	102	
226					ఉప్పాలలక్ష్మమ్మ (లక్ష్మయ్య)	98-2	58	97	102	
227					బుట్టినరసయ్య (లే)	98-2	58	97	102	

(మిగతా 10వ పేజీలో)

పదవులిచ్చారు.. జీవో మరిచారు

- నామినేటెడ్ ఛైర్మన్ల తిప్పలు.. ఆరు నెలలక్రితం నియామకం
- ఇప్పటికీ జారీకాని జీతభత్యాల జీవో
- సొంత డబ్బుతో నెట్టుకొస్తున్న నేతలు
- జాప్యం ఎందుకో తెలియక ఆవేదన

(అమరావతి - ఆంధ్రజ్యోతి)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత ఆరు నెలల్లో పలు రాజకీయ నియామకాలు జరిపింది. మూడు పార్టీలకు చెందిన నేతలను పలు సంస్థలకు ఛైర్మన్లుగా నియమించింది. వీరి నియామకాలపై మొత్తం మూడు జాబితాలు వెలువడ్డాయి. ఎనభై మందికి పైగా నేతలు ఈ పదవులు పొందారు. ఇవే సంస్థల్లో డైరెక్టర్లుగా నియమితమైనవారు దీనికి అదనం. వారి సంఖ్య వందల్లో ఉంటుం ది. ఛైర్మన్లుగా నియమితులైనవారికి ప్రభుత్వం జీతభత్యాలు ఖరారు చేస్తుంది. వారికి ఆ సంస్థల నుంచి ఆ మేరకు ప్రతి నెలా జీతభత్యాలు అందుతాయి. ఈ నియామకాలకు సంబంధించి రెండు రకాల జీవోలు వెలువడతాయి. ఒక జీవో సంబంధిత సంస్థకు వారిని ఛైర్మన్‌గా నియమించినట్టు చెబుతూ వెలువడుతుంది. మరో జీవో వారి జీతభత్యాలపై ఉంటుంది. ఛైర్మన్ల నియామక జీవోలు మాత్రం రాజకీయ నిర్ణయం జరిగిన వెంటనే వెలువడ్డాయి. తర్వాతి జీవో మాత్రం రాలేదు. దీంతో సమస్య తలెత్తింది.

నియామక జీవోతో సరి..

నియామక జీవోలు వెలువడిన వెంటనే ఛైర్మన్లు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. క్రమం తప్పకుండా తమను నియమించిన సంస్థల కార్యాలయాలకు వెళ్లి, సమావేశాల్లో పాల్గొంటున్నారు. స్పోర్ట్స్ అథారిటీ, పర్యాటక అభివృద్ధి సంస్థ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వంటి వాటికి నియమితులైన వారు తమ సంస్థల కార్యకలాపాల పర్యవేక్షణకు రాష్ట్రమంతా తిరుగుతున్నారు. స్వచ్ఛాంధ్రకు నియమితులైన టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి పలు పొరుగు రాష్ట్రాలు కూడా వెళ్లి అక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో పరిశీలన జరిపారు. కానీ వీరెవరికీ ఇంతవరకూ అధికారికంగా జీతభత్యాల ఖరారు జరగకపోవడంతో ప్రస్తుతం జేబులో నుంచి సొంత డబ్బులు తీసి ఖర్చు చేసుకొంటూ తిరుగుతున్నారు. జీతభత్యాల గురించి అడిగితే బాగుంటుందో లేదోనన్న సంశయంతో వీరెవరూ ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు వెళ్లి అడగలేకపోతున్నారు. ఇదే సమయంలో ఇదే మాదిరిగా ప్రభుత్వ సంస్థల్లో నియమితులైన రిటైర్డ్ అధికారులు, ఇతరులకు మాత్రం జీతభత్యాలను ఖరారు చేయడం... జీవోలు ఇవ్వడం వెంటవెంటనే జరిగిపోయింది. రాజకీయ నేతల నామినేటెడ్ పదవులకు సంబంధించిన జీవోలు మాత్రం వెలువడటం లేదు. ఏ ఛైర్మన్‌కు ఎంతెంత జీతభత్యాలు ఇవ్వాలో ముఖ్యమంత్రి ఖరారు చేయాల్సి ఉందని, ఆయనకు సమయం దొరక్క జాప్యం అవుతోందని కొందరు అధికారులు అంటున్నారు. ఇవన్నీ సాధారణంగా ముందే ఖరారై ఉంటాయి. గత టీడీపీ ప్రభుత్వంలో ఎంత ఇచ్చారో ఇప్పుడూ అంతే ఇచ్చినా సరిపోతుందని, ఎందుకు పెండింగ్‌లో పెట్టారో అర్థం కావడం లేదని ఒక ఛైర్మన్ వాపోయారు. వైసీపీ ప్రభుత్వం తన చివరి దశలో కొత్త తరహా ఆదేశాలు ఇచ్చింది. ఛైర్మన్ జీతంలో నుంచి సగం తగ్గించి ఆ మొత్తాన్ని డైరెక్టర్లకు జీతంగా చెల్లించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంపై ఛైర్మన్లు అప్పట్లోనే గగ్గోలుపెట్టారు. డైరెక్టర్లకు ఇవ్వదల్చుకొంటే విడిగా ఇవ్వాలని, తమ జీతాల్లో కోత కోసి ఇవ్వడం ఏమిటని వారు వాపోయారు. అప్పట్లో వారి వాదనను ఆ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆ ఆదేశాలను కూడా సవరించాల్సి ఉందని, అది కూడా జాప్యానికి ఒక కారణమని కొందరి అభిప్రాయం. మొత్తానికి నామినేటెడ్ పదవులు పొందినవారు జీతంలేని ఛైర్మన్లుగా ప్రస్తుతానికి మిగిలిపోయారు.

ముందస్తు బెయిల్ ఇవ్వండి

- ఏసీబీ కేసులో హైకోర్టుకు సీఐడీ మాజీ చీఫ్ సంజయ్
- పిటిషన్‌పై రేపు విచారణ

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): నిధుల దుర్వినియోగం ఆరోపణలతో ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సీఐడీ మాజీ చీఫ్, ఐపీఎస్ అధికారి ఎన్. సంజయ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వ్యాజ్యంపై విచారణ ముగిసే వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. వైసీపీ హయాంలో సీఐడీ చీఫ్‌గా, అగ్నిమాపకశాఖ డీజీగా వ్యవహరించిన సంజయ్.. 150 ట్యాబ్‌ల సరఫరా, 'అగ్ని' ఎన్‌వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి ఒప్పందాన్ని సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు, అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంపై గిరిజనులు, దళితులకు అవగాహన సదస్సుల నిర్వహణ ఒప్పందాన్ని క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా అప్పగించారనే అభియోగాలు ఉన్నాయి. అంతేకాదు, మోసపూరితంగా బిల్లులు చెల్లించడం ద్వారా రూ 1.75 కోట్ల మేర నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని పేర్కొంటూ ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సంజయ్ హైకోర్టును ఆశ్రయించారు. నిబంధనలు ఉల్లంఘించి కాంట్రాక్ట్ కట్టబెట్టారన్న ఆరోపణల్లో వాస్తవం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాంట్రాక్ట్ అప్పగింత, బిల్లుల చెల్లింపు ఫైలును వివిధ దశల్లో పలువురు అధికారులు చూశారని తెలిపారు. విభాగాధిపతిగా తాను కేవలం పర్యవేక్షణ అథారిటీ మాత్రమేనని పేర్కొన్నారు. సీఐడీ చీఫ్‌గా వ్యవహరించిన సమయంలో అప్పటి విపక్ష నేతను అరెస్ట్ చేశానని, ఆ ప్రతీకారంతోనే ప్రస్తుతం తనపై కేసు పెట్టారని తెలిపారు. దర్యాప్తునకు సహకరిస్తానని, కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.

రేపటి నుంచి ఉచిత ఓపీ, ఈహెచ్‌ఎస్ సేవల బంద్

- నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.3 వేల కోట్ల బకాయిలు
- కనీసం రూ.1500 కోట్లు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- 25 తర్వాత సేవలు పూర్తిగా నిలిపివేస్తామని హెచ్చరిక
- ఆరోగ్య బీమాలో కో-పేమెంట్ విధానం అమలుకు డిమాండ్

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): నెట్‌వర్క్ ఆస్పత్రులకు భారీగా బకాయిలు పేరుకుపోవడంతో సోమవారం నుంచి ఎన్టీఆర్ వైద్య సేవ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఉద్యోగుల ఆరోగ్య పథకం సేవలు, ఉచిత ఓపీ సేవలు నిలిపివేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్(ఆశా) అధ్యక్షుడు కె.విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం విజయవాడలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం రూ.3 వేల కోట్ల బకాయిలు పెట్టిందని, పాత ప్రభుత్వంలో రూ.2,250 కోట్ల బకాయిలున్నాయని చెప్పారు. కొత్త ప్రభుత్వంలో రూ.1500 కోట్ల బిల్లులు విడుదల చేసినప్పటికీ ఇంకా, రూ.3 వేల కోట్లు బకాయిలున్నాయని తెలిపారు. ఆస్పత్రుల ఆర్థిక పరిస్థితి బాగోలేదని, ఉచిత వైద్య సేవలు అందించలేకపోతున్నామని చెప్పారు. బకాయిల వల్ల నెట్‌వర్క్ ఆస్పత్రులకు మందులు, వైద్య పరికరాలు, రసాయనాల సరఫరాను వ్యాపారులు నిలిపివేశారన్నారు. ఓవర్ డ్రాఫ్ట్ అవడంతో బ్యాంక్‌లు కూడా సహకరించడం లేదని చెప్పారు. దీంతో 6వ తేదీ నుంచి వైద్య సేవలు నిలిపివేస్తున్నామని ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చామన్నారు. బకాయిలు క్లియర్ చేస్తామని ట్రస్ట్ సీఈవో ఫోన్‌లో చెప్పారని, సోమవారం చర్చలకు రావాలన్నారని తెలిపారు. ప్రభుత్వంపై గౌరవంతో 6వ తేదీ నుంచి ఓపీ, ఈహెచ్‌ఎస్ సేవలు మాత్రమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు ప్రభుత్వం ఆరోగ్యబీమా విధానంలోకి వెళ్తే రాష్ట్రంలో ప్రైవేటు ఆస్పత్రుల మనుగడ కష్టమన్నారు. ఆరోగ్య బీమాలో కనీసం కో-పేమెంట్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఆరోగ్య బీమా ద్వారా వంద శాతం క్యాష్‌లెస్ అంటే ఆస్పత్రులు నడవడం కష్టమని చెప్పారు. అంతకు ముందు ఆస్పత్రుల యాజమాన్యాలు సమావేశమై ఆస్పత్రుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించాయి. ఈనెల 25వ తేదీ వరకూ ప్రభుత్వానికి సమయం ఇద్దామని, అప్పటికి కనీసం రూ.1500 కోట్ల బకాయిలు విడుదల చేయకపోతే సేవలు నిలిపివేయాలని మేజార్టీ సభ్యులు నిర్ణయించారు. దీనిపై ఆశా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. సోమవారం ప్రభుత్వ అధికారులతో మాట్లాడిన తర్వాత తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు.

228					పాటూరురామలింగం (ప్రై)	98-2	58	97	102
229					ఉప్పాలలక్ష్మమ్మ (లక్ష్మయ్య)	98-2	58	97	102
230					వాయిలరమణ (కట్టి)	100	98-1	99	101
231	98 / 2	1.560	అసైన్మెంట్	1.56	చవుటూరుఆలివేల మ్మ (ప్రై)	100	98-1	99	101
232					ఏటూరినరసింహం (ప్రై)	100	98-1	99	101
233	101	7.660	అసైన్మెంట్	7.66	ఇతరులు	118	114	100	115
234	108	5.980	అసైన్మెంట్	5.98	ఇతరులు	105	200	106	109
235	109 / 1	9.580	అసైన్మెంట్	9.58	ఇతరులు	111	109	108	110
236					ఇతరులు	109-1	51	108	109-3
237					పంతంగివెంకమ్మ (వెరందామయ్య)	109-1	51	108	109-3
238					ఇతరులు	109-1	51	108	109-3
239					ఇతరులు	109-1	51	108	109-3
240					పంతంగిమహాలక్ష్మ మ్మ (వెంకయ్య)	109-1	51	108	109-3
241					ఇతరులు	109-1	51	108	109-3
242					ఆవులవిజయమ్మ (రోటయ్య)	109-1	51	108	109-3
243					ఇతరులు	109-1	51	108	109-3
244	109 / 2	7.340	అసైన్మెంట్	7.34	ఇతరులు	109-1	51	108	109-3
245					ఇతరులు	109-1	51	108	109-3
246					ఇతరులు	109-1	51	108	109-3
247					ఇతరులు	109-1	51	108	109-3
248					ఇతరులు	109-1	51	108	109-3
249					ఇతరులు	109-1	51	108	109-3
250					ఇతరులు	109-1	51	108	109-3
251					ఇతరులు	109-1	51	108	109-3
252					పంతంగిమహాలక్ష్మ మ్మ (వెంకయ్య)	109-1	51	108	109-3
253					నాగన్నగారిఅగ్గెమ్మ (వెంకటేశ్వర్లు)	109-1	51	108	109-3
254	109/3	7.980	అసైన్మెంట్	7.98	ఇతరులు	109	873	109	110
255					ఆవులకృష్ణమ్మ (రాతయ్య)	109	873	109	110
256					ప్రళయకావేరిబుజ్జ మ్మ (జనార్దన్)	109	873	109	110
257					ప్రళయకావేరిబుజ్జ మ్మ (జనార్దన్)	109	873	109	110
258					వాయిలమంగమ్మ (ఓరగల్లు)	109	873	109	110
259					వాయిలమంగమ్మ (ఓరగల్లు)	109	873	109	110
260					ప్రళయకావేరిబుజ్జ మ్మ (జనార్దన్)	109	873	109	110
261					ప్రళయకావేరిబుజ్జ మ్మ (జనార్దన్)	109	873	109	110
262					ప్రళయకావేరిబుజ్జ మ్మ (జనార్దన్)	109	873	109	110
263					ఆవులపోలయ్య (సోమయ్య)	109	873	109	110
264					వాయిలమంగమ్మ (ఓరగల్లు)	109	873	109	110
265					ఇతరులు	110-2	51	109-3	202
266					ఇతరులు	110-2	51	109-3	202
267					ఇతరులు	110-2	51	109-3	202
268					ఇతరులు	110-2	51	109-3	202
269					నాగన్నగారినాగుర మ్మ (శ్రీనివాసులు)	110-2	51	109-3	202
270					ఇతరులు	110-2	51	109-3	202
271					నాగన్నగారిఅగ్గెమ్మ (వెంకటేశ్వర్లు)	110-2	51	109-3	202
272					ఇతరులు	110-2	51	109-3	202
273	110/1	11.860	అసైన్మెంట్	11.86	ఇతరులు	110-2	51	109-3	202
274					వాయిలలక్ష్మమ్మ (లక్ష్మయ్య)	110-2	51	109-3	202
275					ఇతరులు	110-2	51	109-3	202
276					ఇతరులు	110-2	51	109-3	202
277					ఇతరులు	110-2	51	109-3	202
278					ఇతరులు	110-2	51	109-3	202
279					ఇతరులు	110-2	51	109-3	202
280					ఇతరులు	110-2	51	109-3	202
281					ఇతరులు	110-2	51	109-3	202
282					ఇతరులు	110-2	51	109-3	202
283					ఇతరులు	110-2	51	109-3	202
284					ఇతరులు	110-2	51	109-3	202
285					యండేటిలక్ష్మి (మాల్యాద్రి)	110-2	51	109-3	202
286					ఇతరులు	110-2	51	109-3	202
287					యండేటిలక్ష్మి (మాల్యాద్రి)	110-2	51	109-3	202
288					ఇతరులు	110-2	51	109-3	202
289					ఇతరులు	110-2	51	109-3	202
290					యండేటిలక్ష్మి (మాల్యాద్రి)	110-2	51	109-3	202
291					యండేటిలక్ష్మి (మాల్యాద్రి)	110-2	51	109-3	202
292					యండేటిలక్ష్మి (మాల్యాద్రి)	110-2	51	109-3	202
293					యండేటిలక్ష్మి (మాల్యాద్రి)	110-2	51	109-3	202
294					పాముంటిపోలమ్మ (పోలయ్య)	110-2	51	109-3	202
295					యండేటిలక్ష్మి (మాల్యాద్రి)	110-2	51	109-3	202
296					ఇతరులు	110-2	51	109-3	202
297					ఇతరులు	110-2	51	109-3	202
298					వాయిలమంగమ్మ (చిన పోలయ్య)	110-2	51	109-3	202
299					యండేటిలక్ష్మి (మాల్యాద్రి)	110-2	51	109-3	202
300					యండేటిలక్ష్మి (మాల్యాద్రి)	110-2	51	109-3	202
301					యండేటిలక్ష్మి (మాల్యాద్రి)	110-2	51	109-3	202
302					ఇతరులు	110-2	51	109-3	202
303					ఇతరులు	110-2	51	109-3	202
304					ఇతరులు	110-2	51	109-3	202
305					ఇతరులు	110-2	51	109-3	202
306					వాయిలవిమలమ్మ (పోలయ్య)	110-2	51	109-3	202
307					ఏలూరుకృష్ణవేణమ్మ (నరసింహారావు)	111	110-1	109-1	202
308	110/2	8.440	అసైన్మెంట్	8.08	దేవూరుసుబ్బయ్య (కామయ్య)	111	110-1	109-1	202
309					తుళ్ళూరుపద్మమ్మ (రామయ్య)	111	110-1	109-1	202
310					ఇతరులు	111	110-1	109-1	202
311					ఇతరులు	111	110-1	109-1	202
312					ఇతరులు	111	110-1	109-1	202
313					ఇతరులు	111	110-1	109-1	202
314					ఇతరులు	111	110-1	109-1	202
315					ఇతరులు	111	110-1	109-1	202
316					ఇతరులు	111	110-1	109-1	202
317					ఇతరులు	111	110-1	109-1	202
318					ఇతరులు	111	110-1	109-1	202
319					ఇతరులు	111	110-1	109-1	202
320					ఇతరులు	111	110-1	109-1	202
321					ఇతరులు	111	110-1	109-1	202
322					ఇతరులు	111	110-1	109-1	202
323					ఇతరులు	111	110-1	109-1	202
324					ఇతరులు	111	110-1	109-1	202
325					ఇతరులు	111	110-1	109-1	202
326					ఇతరులు	111	110-1	109-1	202
327					ఇతరులు	111	110-1	109-1	202
328					ఇతరులు	111	110-1	109-1	202
329					ఆరేటిమంగమ్మ (రామయ్య)	112	109-1	105	202
330					ఇతరులు	112	109-1	105	202
331					ఇతరులు	112	109-1	105	202
332					ఇతరులు	112	109-1	105	202
333	111	9.1	అసైన్మెంట్	7.04	ఇతరులు	112	109-1	105	202
334					పంతంగితిరపతమ్మ (ఆదెయ్య)	112	109-1	105	202
335					పంతంగితిరపతమ్మ (ఆదెయ్య)	112	109-1	105	202
336					ఇతరులు	112	109-1	105	202
337					ఇతరులు	112	109-1	105	202
338					సితగానిసుప్రియ (హరి)	114	111	113-1	202
339	112	6.230	అసైన్మెంట్	6.23	అడపాలవెంకయ్య (రామయ్య)	114	111	113-1	202
340					చౌటూరిమాలకొండ మ్మ (దశరధరామయ్య)	114	111	113-1	202
341					చౌటూరిమాలకొండ మ్మ (దశరధరామయ్య)	114	111	113-1	202
342					అడపాలవెంకయ్య (రామయ్య)	114	111	113-1	202
343					సితగానిసుప్రియ (హరి)	114	111	113-1	202
344					పాటూరిసుభాషిణి (నారాయణ)	114	111	113-1	202
345					పాటూరిసుభాషిణి (నారాయణ)	114	111	113-1	202
346					పాటూరిరాతమ్మ (మాణిక్యరావు)	114	111	113-1	202
347					బుట్టిఈశ్వరమ్మ (రమణయ్య)	114	111	113-1	202
348					చౌటూరిబుజ్జమ్మ (వెంకట స్వామి)	114	111	113-1	202
349					అనుపల్లిసోమయ్య (పాపయ్య)	114	111	113-1	202
350					ఇతరులు				
351					పాటూరితిరపతమ్మ (వెంకయ్య)	113-2	105	104	112
352					ఇతరులు	113-2	105	104	112
353					ఇతరులు	113-2	105	104	112
354					చౌటూరుజస్సురమ్మ (వెంకయ్య)	113-2	105	104	112
355					ఇతరులు	113-2	105	104	112
356					ఇతరులు	113-2	105	104	112
357					ఇతరులు	113-2	105	104	112
358	113 / 1	9.100	అసైన్మెంట్	9.10	పరుసువెంకటేశ్వర్లు (యల్లయ్య)	113-2	105	104	112
359					పరుసువెంకటేశ్వర్లు (యల్లయ్య)	113-2	105	104	112
360					ఇతరులు	113-2	105	104	112
361					అరగలనారాయణ మ్మ (నారాయణ)	113-2	105	104	112
362					పరుసుఆదిలక్ష్మి (ఆదెయ్య)	113-2	105	104	112
363					ఇతరులు	113-2	105	104	112
364					ఇతరులు	113-2	105	104	112
365					ఇతరులు	113-2	105	104	112
366					ఇతరులు	113-2	105	104	112
367					దేవూరుకొండయ్య (పిచ్చయ్య)	113-2	105	104	112
368					అరగలచిన్న అంకయ్య (అంకయ్య)	114	113-1	104	112
369					అరగలమాధవి (రాఘవులు)	114	113-1	104	112
370					అరగలచిన్న అంకయ్య (అంకయ్య)	114	113-1	104	112
371					గేళ్ళనరసయ్య (రాగయ్య)	114	113-1	104	112
372					అరగలసరోజమ్మ (సుబ్బారావు)	114	113-1	104	112
373	113 / 2	6.660	అసైన్మెంట్	6.66	గేళ్ళనరసయ్య (రాగయ్య)	114	113-1	104	112
374					ఇతరులు	114	113-1	104	112
375					వల్లికాయలబుజ్జమ్మ (యానాదయ్య)	114	113-1	104	112
376					అరగలఅమరావతి (బాలయ్య)	114	113-1	104	112
377					అరగలఅమరావతి (బాలయ్య)	114	113-1	104	112
378					అరగలసరోజమ్మ (సుబ్బారావు)	114	113-1	104	112
379					అరగలశేషమ్మ (మోషయ్య)	114	113-1	104	112
380				0.77	చౌటూరిసీతమ్మ (లక్ష్మణ రావు)	115-2	951	101	116-1
381				0.38	అనుపల్లికామేశ్వర మ్మ (రామూర్తి)	115-2	951	101	116-1
382				0.84	చౌటూరిరాములమ్మ (రామాంజనేయులు)	115-2	951	101	116-1
383	115/1	7.650	అసైన్మెంట్	0.84	చౌటూరికాంతమ్మ (అంకయ్య)	115-2	951	101	116-1
384				0.77	అడపాలవెంకయ్య (రామయ్య)	115-2	951	101	116-1
385				0.77	అరగలసువర్ణమ్మ (కృష్ణయ్య)	115-2	951	101	116-1
386				0.82	అనుపల్లిరాజేష్ (రామూర్తి)	115-2	951	101	116-1
387				0.82	ఇతరులు	115-2	951	101	116-1

(మిగతా 11వ పేజీలో)



విజయవాడ పాయకాపురంలోని ప్రభుత్వ కాలేజీలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి వారితో కలిసి భోంచేస్తున్న మంత్రి లోకేశ్

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

- కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక పునరుద్ధరణ
- ప్రైవేటుకు దీటుగా సర్కారీ విద్యాసంస్థలు
- ర్యాంకులు కార్పొరేట్ కాలేజీలకే పరిమితం కాదు
- ఇకపై ప్రభుత్వ విద్యార్థులూ ర్యాంకులు సాధిస్తారు
- టీచర్లపై యాప్‌ల భారం తగ్గిస్తాం: లోకేశ్
- జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

ప్రభుత్వ విద్యావ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లిందని, విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి దానిపై ప్రజల్లో నమ్మకం పెంచుతామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శనివారం విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఆయన విద్యార్థులతో మాట్లాడారు. పాయకాపురం ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ, కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచుతామని, అందుకే మధ్యాహ్న భోజన పథకానికి రాజకీయ నాయకుల పేర్లు కాకుండా డొక్కా సీతమ్మ పేరు పెట్టామని తెలిపారు. ఉద్యోగాలు అడిగేవారిగా కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. ఆ దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చి 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. యాప్‌లు, పని ఒత్తిళ్లు లేకుండా టీచర్లను విద్యాబోధనకు మాత్రమే పరిమితం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ర్యాంకులు కార్పొరేట్ కళాశాలలకే పరిమితం కాదని ఇకపై ప్రభుత్వ కళాశాల విద్యార్థులు కూడా ర్యాంకులు సాధిస్తారని, అందుకోసం ప్రభుత్వం నుంచి అన్ని సౌకర్యాలు అందిస్తామని లోకేశ్ భరోసా ఇచ్చారు.

డ్రగ్స్ వద్దు బ్రో..

మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేకంగా ఈగల్ టాస్క్‌ఫోర్స్ ప్రారంభమైందని, 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని కూడా త్వరలో చేపట్టనున్నట్టు తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు లోకేశ్ సూచించారు. టీడీపీ ఒక్కసారి మాత్రమే గెలిచిన మంగళగిరి నియోజకవర్గాన్ని ఎంచుకుని ఒకసారి ఓటమి పాలైనా పట్టువదలకుండా అక్కడ రికార్డు స్థాయి మెజారిటీతో గెలిచి చూపించానని చెప్పారు. జీవితాన్ని ఓ పరీక్షగా భావించి శ్రమించి ఉన్నత విజయాలు అందుకోవాలే తప్ప ఒకసారి పరీక్ష తప్పినంత మాత్రాన ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదని విద్యార్థులకు హితవు పలికారు. కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బొండా ఉమ, యార్లగడ్డ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. కాగా, విశాఖపట్నం జిల్లాలోని వేర్వేరు కళాశాలల్లో భోజన పథకాన్ని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు.

ఇంటర్ విద్యార్థులకు సమతుల ఆహారం: సీఎస్



కర్నూలు బి.క్యాంపు ప్రభుత్వ కాలేజీలో విద్యార్థినులతో మాట్లాడుతున్న సీఎస్ విజయానంద్

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పకడ్బందీగా అమలు చేస్తామని, ఇంటర్ విద్యార్థులకు సమతుల ఆహారం అందిస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. కర్నూలు నగరంలోని బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1,48,149 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ప్రస్తుత విద్యా సంవత్సరంలో రూ.28కోట్లు, వచ్చే విద్యా సంవత్సరంలో రూ.86 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు వివరించారు. వారానికి 5 రోజులు గుడ్లు, మూడు రోజులు చిక్కీలతో కూడిన మెనూ తయారు చేసినట్టు సీఎస్ తెలిపారు.

హడావుడి విచారణ.. శిక్ష సరికాదు

- ఇది విచారణ ప్రక్రియను నీరుగార్చడమే.. స్పష్టం చేసిన హైకోర్టు
- మహిళపై యాసిడ్ దాడి కేసులో జీవిత ఖైదు విధించిన తీర్పు రద్దు
- కేసు విచారణ తొలి నుంచి చేపట్టాలని ఏలూరు కోర్టుకు ఆదేశం

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): క్రిమినల్ కేసుల్లో నిందితులు తమ వాదనలు వినిపించేందుకు వీలుగా తగిన సమయం ఇవ్వాల్సిందేనని హైకోర్టు తేల్చిచెప్పింది. ఓ మహిళపై యాసిడ్ దాడి కేసులో సాక్షుల విచారణను 2023, ఆగస్టు 16న ప్రారంభించి అదే ఏడాది సెప్టెంబరు 12న ముగించడాన్ని తీవ్రంగా ఆక్షేపించింది. అభియోగాల నమోదు సమయంలో నిందితుల తరఫున వాదనలు వినిపించేందుకు న్యాయవాది లేనప్పటికీ.. న్యాయ సహాయం(లీగల్ ఎయిడ్) ద్వారా న్యాయవాదిని నియమించేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని తెలిపింది. సముచిత సమయం ఇవ్వకుండా హడావుడిగా విచారణ జరిపి నిందితులకు శిక్ష ఖరారు చేయడం విచారణ ప్రక్రియను నీరుగార్చడమేనని పేర్కొంది. వాదనలు చెప్పుకొనేందుకు తమకు తగిన సమయం ఇవ్వకుండా ఏలూరు ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయాధికారి కేసు విచారణ పూర్తి చేసి, జీవిత ఖైదు విధించారన్న పిటిషనర్ల వాదనలను ధర్మాసనం సమర్థించింది. జీవిత ఖైదు విధిస్తూ ప్రత్యేక కోర్టు 2023, అక్టోబరు 11న ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. నిందితులకు సముచిత సమయం ఇచ్చి విచారణను తొలి నుంచీ చేపట్టాలని కోర్టును ఆదేశించింది. విచారణ ప్రక్రియను ఆరునెలల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసింది. నిందితుల బెయిల్ పిటిషన్లపై కూడా విచారణ జరపాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె. సురేశ్ రెడ్డి, జస్టిస్ కె. శ్రీనివాసరెడ్డితో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది. ఏలూరుకు చెందిన ఓ మహిళ.. 2023, జూన్ 13న జరిగిన యాసిడ్ దాడిలో చనిపోయారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు పూర్తిచేసి ఏలూరు ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ ప్రక్రియను పూర్తి చేసిన న్యాయాధికారి.. దోషులుగా తేలిన వారికి జీవిత ఖైదు విధించారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ దోషులు హైకోర్టును ఆశ్రయించారు. వీరి తరఫున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. సాక్షులను విచారించే సమయంలో నిందితులను కోర్టులో హాజరు పరచలేదని తెలిపారు. కనీసం ఆన్‌లైన్ ద్వారా కూడా అనుమతించలేదన్నారు.

విశాఖ ఉక్కుకు టాక్స్ హాలీడే ప్రకటించాలి: షర్మిల



అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వీలుగా, కార్మిక సంఘాలు కోరుతున్నట్లు మూడు సంవత్సరాలపాటు విశాఖ స్టీల్ ప్లాంట్‌కు టాక్స్ హాలీడేను ప్రకటించాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. శనివారం ఎక్స్‌లో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలకు విశాఖ ఉక్కును రక్షించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

388				0.77	అరగలశేషమ్మ (మోషయ్య)	115-2	951	101	116-1	
389				0.87	ఇతరులు	115-2	951	101	116-1	
390					దగ్గులనాగమణి (వెంకటరమణయ్య)	533	115-1	101	116-2	
391					మైలేరిభాగ్యలక్ష్మి (యాకోబు)	533	115-1	101	116-2	
392					మైలారురమ (శ్రీనివాసులు)	533	115-1	101	116-2	
393					చౌటూరినారాయణమ్మ (చిన అంకులు)	533	115-1	101	116-2	
394	115/2	7.120	అసైన్మెంట్	7.12	గోళ్ళకోటీశ్వరమ్మ (మల్లికార్జున)	533	115-1	101	116-2	
395					అడపాలకలుగోలమ్మ (పెంచలయ్య)	533	115-1	101	116-2	
396					వల్లికాలశేషమ్మ (తిరుపతి)	533	115-1	101	116-2	
397					పాటూరినాగమ్మ (ఏసురత్నం)	533	115-1	101	116-2	
398					బత్తినలక్ష్మమ్మ (రమణయ్య)	533	115-1	101	116-2	
399				0.79	బజ్జామంగమ్మ (మల్లికార్జున రావు)	116-2	114	115-1	201	
400				0.79	బజ్జఆదెమ్మ (ఆదయ్య)	116-2	114	115-1	201	
401				0.81	బుట్టిపొట్టెమ్మ (శేషయ్య)	116-2	114	115-1	201	
402	116/1	5.300	అసైన్మెంట్	0.80	గేదెసుబ్బమ్మ (పుల్లయ్య)	116-2	114	115-1	201	
403				0.79	పాటూరువెంకట రమణమ్మ (సుబ్బారావు)	116-2	114	115-1	201	
404				0.73	పాటూరివెంకమ్మ (వెంకయ్య)	116-2	114	115-1	201	
405				0.59	బుట్టిశ్యామల (బాల వెంకటేశ్వర్లు)	116-2	114	115-1	201	
406					బుట్టివెంకమ్మ (యాదయ్య)	117	116-1	115-2	201	
407	116/2	4.030	అసైన్మెంట్	4.03	బుట్టిరాగమ్మ (లక్ష్మయ్య)	117	116-1	115-2	201	
408					సేతగానివిమల (బ్రహ్మయ్య)	117	116-1	115-2	201	
409					చౌటూరిరాములమ్మ (రామాంజనేయులు)	117	116-1	115-2	201	
410					ఇతరులు	117	116-1	115-2	201	
411	117	3.730	అసైన్మెంట్	0.02	తాలూకాబోర్డుప్రెసిడెంటు (శ్రీ)	532	46-2	533	201	
412				3.71	ఇతరులు	532	46-2	533	201	
413					బుట్టినరసమ్మ (నరసయ్య)	199	100	119	533	
414					బుట్టియాదయ్య (వినకొండయ్య)	199	100	119	533	
415					బుట్టిశేషయ్య (నర్సయ్య)	199	100	119	533	
416					అనపల్లిపోతయ్య (సోమయ్య)	199	100	119	533	
417					బుట్టివెంకటసుబ్బమ్మ (నరసయ్య)	199	100	119	533	
418					పాటూరురాగయ్య (సుబ్బయ్య)	199	100	119	533	
419					పాటూరురాగయ్య (సుబ్బయ్య)	199	100	119	533	
420					మైనంపాటినాగేశ్వర రావు (కలగయ్య)	199	100	119	533	
421					బుట్టివెంకటసుబ్బమ్మ (నరసయ్య)	199	100	119	533	
422	118/2	4.530	అసైన్మెంట్	4.53	బుట్టియాదయ్య (విన కొండయ్య)	199	100	119	533	
423					పాటూరువెంకయ్య (రామయ్య)	199	100	119	533	
424					బుట్టిమాలకొండయ్య (అంకయ్య)	199	100	119	533	
425					అరగలచిన్న అంకయ్య (అంకయ్య)	199	100	119	533	
426					బుట్టిశేషయ్య (నర్సయ్య)	199	100	119	533	
427					బుట్టిలక్ష్మమ్మ (నరసయ్య)	199	100	119	533	
428					బుట్టినరసయ్య (శేషయ్య)	199	100	119	533	
429					పాటూరువెంకయ్య (రామయ్య)	199	100	119	533	
430					అనపల్లికామయ్య (శ్రీ)	199	100	119	533	
431					అడపాలనరసయ్య (అయ్యన్న)	199	100	119	533	
432					మైలారినరసయ్య (నరసయ్య)	199	100	119	533	
433					మైనంపాటినాగేశ్వర రావు (కలగయ్య)	199	100	119	533	
434					బుట్టిమాలకొండయ్య (యాదయ్య)	199	100	119	533	
435					మైలారినరసయ్య (నరసయ్య)	199	100	119	533	
436					అడపాలనరసయ్య (అయ్యన్న)	199	100	119	533	
437					అరగలచిన్న అంకయ్య (అంకయ్య)	199	100	119	533	
438					బుట్టిలక్ష్మమ్మ (నరసయ్య)	199	100	119	533	
439				0.64	చేవూరువెంకటేశ్వర్లు (రమణయ్య)	120	122	125	119	
440	121	2.490	ఇనాం	0.64	చేవూరువెంకటేశ్వర్లు (రమణయ్య)	120	122	125	119	
441				1.21	సన్నిబోయినయానాదయ్య (కొండయ్య)	120	122	125	119	
442				0.45	గొళ్ళమూడిరామచంద్రారావు (ఆదిరెడ్డి)	144	128	127	26	
443	126	1.780	ఇనాం	0.45	గొళ్ళమూడిరామచంద్రారావు (ఆదిరెడ్డి)	144	128	127	26	
444				0.88	గొళ్ళమూడిరామచంద్రారావు (ఆదిరెడ్డి)	144	128	127	26	
445				0.62	చీకార్తిబాలయ్య (యలమందయ్య)	135	138	182	137	
446	136	1.860	ఇనాం	0.62	చీకుర్తిబాలయ్య (రామకోటయ్య)	135	138	182	137	
447				0.62	చీకుర్తిపద్మావతి (కోటేశ్వర రావు)	135	138	182	137	
448	177-2	2.7	అసైన్మెంట్	0.47	మల్లిసుబ్బులు (సుబ్బయ్య)	217	182	100	176	
449				0.61	ఇతరులు					
450				0.35	బొమ్మిరెడ్డిరమణమ్మ (వెంకారెడ్డి)	189	194	192	190	
451	191	1.660	అసైన్మెంట్	0.30	కుండారురంధామి రెడ్డి	189	194	192	190	
					(రామచంద్రారెడ్డి)					
452				0.34	పొన్నాతిశంకరయ్య (వీరయ్య)	189	194	192	190	
453				0.35	కుండారామచంద్రా రెడ్డి (శ్రీ)	189	194	192	190	
454				0.32	పల్లిమాల్యాద్రి (పక్కాలయ్య)	189	194	192	190	
455				0.10	కుండాబాబుల్ రెడ్డి (లేట్ సుబ్బారెడ్డి)	195	194	193	191	
456				0.31	బొమ్మిరెడ్డిరమణమ్మ (వెంకారెడ్డి)	195	194	193	191	
457				0.10	కుండారమణారెడ్డి (కోటారెడ్డి)	195	194	193	191	
458				0.20	పల్లిమాల్యాద్రి (పక్కాలయ్య)	195	194	193	191	
459				0.35	పల్లిమాల్యాద్రి (పక్కాలయ్య)	195	194	193	191	
460	192	2.100	అసైన్మెంట్	0.29	పల్లిమాల్యాద్రి (పక్కాలయ్య)	195	194	193	191	
461				0.05	పల్లియల్లయ్య (పెద వెంకయ్య)	195	194	193	191	
462				0.06	చిట్టాలరమణమ్మ (రమణయ్య)	195	194	193	191	
463				0.07	పల్లిసుబ్బులు (సుబ్బయ్య)	195	194	193	191	
464				0.07	మల్లివెంకటమ్మ (వెంకయ్య)	195	194	193	191	
465				0.30	పొన్నాతిశంకరయ్య (వీరయ్య)	195	194	193	191	
466				0.20	కుండారామచంద్రా రెడ్డి (శ్రీ)	195	194	193	191	
467					గాదిరెడ్డిసుబ్బారావు (కావయ్య)	188	119	165	272	
468					ఇతరులు	188	119	165	272	
469					తిప్పవరపుశివరామి రెడ్డి (పుల్లారెడ్డి)	188	119	165	272	
470	194	2.260	అసైన్మెంట్	2.26	పల్లిచిన్ననరసింహం (కొండయ్య)	188	119	165	272	
471					పల్లివెంకటేశ్వర్లు (మల్లయ్య)	188	119	165	272	
472					కొరికాటిమల్లయ్య (ముసలయ్య)	188	119	165	272	
473					పల్లివీరయ్య (శేషయ్య)	188	119	165	272	
474					పల్లివీరయ్య (శేషయ్య)	188	119	165	272	
475					పల్లివీరయ్య (శేషయ్య)	188	119	165	272	
476					మల్లికల్లయ్య (శ్రీ)	188	119	165	272	
477					యండేటిమల్లయ్య (సుబ్బయ్య)	188	119	165	272	
478					కారికాటి..అంజమ్మ (బ్రహ్మయ్య)	188	119	165	272	
479					పల్లియల్లయ్య (పెద వెంకయ్య)	188	119	165	272	
480					పల్లినారయణ (లింగయ్య)	188	119	165	272	
481					ఇతరులు	188	119	165	272	
482					పల్లిశేషయ్య (చెంచయ్య)	188	119	165	272	
483					వాయిలలూచమ్మ (శెట్టి)	188	119	165	272	
484					పొన్నాతిమార్గయ్య (పాపయ్య)	188	119	165	272	
485					ముంగరశేషమ్మ (శేషయ్య)	188	119	165	272	
486					పల్లిపెద్ద నరసింహం (కొండయ్య)	220	243	193	194	
487					పొన్నాతిశంకరయ్య (వీరయ్య)	220	243	193	194	
488					కోవూరిఓంకారయ్య (రామయ్య)	220	243	193	194	
489					పల్లిరమణయ్య (కొండయ్య)	220	243	193	194	
490	195	1.750	అసైన్మెంట్	1.75	పల్లిదుర్గయ్య (సుబ్బయ్య)	220	243	193	194	
491					యాండేటిలక్ష్మయ్య (కొండయ్య)	220	243	193	194	
492					అట్లాఅర్చమ్మ (కొండమ్మ)	220	243	193	194	
493					గేపిరెడ్డివెంకమ్మ (శ్రీ)	220	243	193	194	
494					చల్లాఆదియ్య (కొండయ్య)	220	243	193	194	
495					పల్లివెంకటేశ్వర్లు (దుర్గయ్య)	220	243	193	194	
496					పల్లిముసలయ్య (వెంకయ్య)	220	243	193	194	
497					కొరికాటిమల్లయ్య (ముసలయ్య)	220	243	193	194	
498					పొన్నాతిశంకరయ్య (వీరయ్య)	220	243	193	194	
499					పొన్నాతివెంకటసుబ్బమ్మ (వెంకటయ్య)	220	243	193	194	
500					పల్లివెంగయ్య (కొండయ్య)	220	243	193	194	
501					పల్లిశేఖరయ్య (వీరయ్య)	220	243	193	194	
502					పల్లిచిన్ననరసింహం (కొండయ్య)	220	243	193	194	
503					పల్లివెంకటేశ్వర్లు (దుర్గయ్య)	220	243	193	194	
504					కొరికాటిమల్లయ్య (ముసలయ్య)	220	243	193	194	
505					యెండేటిమాలకొండయ్య (ముసలయ్య)	220	243	193	194	
506					యేలూరునరసింహం (సముద్రాలు)	220	243	193	194	
507					పల్లియల్లయ్య (వెంకయ్య)	220	243	193	194	
508					పొన్నాతిచిన్న వీరయ్య (ఆదిశేషయ్య)	220	243	193	194	
509					పొన్నాతిరాగయ్య (ఆదిశేషయ్య)	220	243	193	194	
510					కారికాటిచెంచమ్మ (సుబ్బయ్య)	220	243	193	194	
511					పల్లిలక్ష్మమ్మ (వెంకటస్వామి)	194	197	193	201	
512					పల్లిచిన్నయ్య (వీరయ్య)	194	197	193	201	
513					మల్లిఆంజనేయులు (కల్లయ్య)	194	197	193	201	
514	196	0.590	ఇనాం	0.59	మల్లివెంకట సుబ్బయ్య (రోశయ్య)	194	197	193	201	
515					మల్లిరోశయ్య (వెంకటరామయ్య)	194	197	193	201	
516					కారికాటిసుబ్బయ్య	194	197	193	201	

(మిగతా 12వ పేజీలో)



టీడీపీ ప్రధాన కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మంత్రి నారాయణ, ఏపీసీడ్స్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి

న్యాయం కోసం బాధితుల వినతులు

» టీడీపీ గ్రీవెన్స్‌లో అర్జీల స్వీకరణ

తమ సమస్యలను పరిష్కరించి, న్యాయం చేయాలని అనేక మంది బాధితులు టీడీపీ నేతలకు విజ్ఞాపనలు చేశారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారాయణ, ఏపీసీడ్స్ చైర్మన్ సుబ్బారెడ్డి ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. తన తల్లి ద్వారా సంక్రమించిన భూమిని వైసీపీ కార్యకర్తలు నకిలీ పత్రాలతో కబ్జా చేశారని, కబ్జాదారుల నుంచి భూమిని ఇప్పించాలని జీలుగుమిల్లి మండలం పీ రాజవరం గ్రామానికి చెందిన ఎల్ రామలక్ష్మి వేడుకున్నారు. తమకు పూర్వీకుల నుంచి వచ్చిన భూమికి మరోకరి పేరుతో ఆన్‌లైన్ చేసి, పాసుపుస్తకాలు ఇచ్చారని, వాటిని సరిజేయాలని అత్తిలి మండలం, పాలి గ్రామానికి చెందిన టీ రాజేశ్ కోరారు.

వాగ్దానాలపై ఇంత బరితెగింపా?

» చంద్రబాబుపై ఎక్స్ వేదికగా జగన్ మండిపాటు

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేస్తున్నారంటూ వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. 'చంద్రబాబూ... ప్రనజలకు ఇచ్చిన వాగ్దానాలపై ఇంతటి బరితెగింపా? మేనిఫెస్టోపై ఇంతటి తేలికతనమా? ప్రజలకు ఇచ్చిన మాటను అమలు చేయకుండా టేకిట్ గ్రాంటెడ్‌గా తీసుకుంటారా? లక్షల మంది తల్లులకు, పిల్లలకు, రైతులకు ఇంతటి ద్రోహం తలపెడతారా?' అంటూ నిలదీశారు. తల్లికి వందనం, రైతు భరోసా ఎక్కడని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే తల్లికి వందనం అని, ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ ఏడాదికి రూ.15,000 చొప్పున ఇస్తామన్నారని గుర్తు చేశారు. ఇప్పటిదాకా ఇస్తున్న అమ్మఒడి పథకాన్ని ఆపేశారని అసహనం వ్యక్తం చేశారు. ఈ ఏడాదికి తల్లికి వందనం ఇవ్వబోమని కేబినెట్లో ప్రకటించడం కంటే ద్రోహం ఏమైనా ఉంటుందా అని ప్రశ్నించారు. తన ప్రభుత్వ హయాంలో 44.48 లక్షల మంది తల్లులకు దాదాపు 84 లక్షల మంది పిల్లలకు రూ.26.067 కోట్లను అందించామన్నారు. రైతు భరోసా తీరు కూడా తల్లికి వందనం తరహాలోనే కొనసాగుతోందని జగన్ విమర్శించారు.

జగన్ విశ్రాంతి తీసుకో

» కూటమిపై నిందలు మోపేందుకు ఆతృత వద్దు: పయ్యావుల

విజయవాడ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): 'జగన్... కూటమి ప్రభుత్వంపై నిందలు మోపేందుకు ఆతృత పడవద్దు. కాస్త విశ్రాంతి తీసుకో' అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్ పోస్టులపై పయ్యావుల విరుచుకుపడ్డారు. ఎక్స్‌లో జగన్ చేసిన ప్రతి కామెంట్‌కు మంత్రి పయ్యావుల కేశవ్ కౌంటర్ ఇచ్చారు. 'అధికారంలో ఉండగా హామీలు గాలికి వదిలేసిన జగన్... ఇప్పుడు మా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. అధికారంలో ఉన్నపుడు మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు వంటివి వైసీపీ ప్రభుత్వం చేసిందా? అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కూడా కాలేదు. ప్రభుత్వాన్ని గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నాం. హామీల గురించి జగన్ మాట్లాడటం చూస్తే ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు. జగన్... నీ రాజకీయ అస్తిత్వం కోసం చౌకబారు విమర్శలు చేయవద్దు. డబ్బులు ఇచ్చేస్తే వారి బతుకులు బాగుపడతాయని అనుకోవద్దు. వారి అభ్యున్నతికి, అభివృద్ధికి ఏమి చేయాలో అవన్నీ చేస్తున్నాం. ప్రజలకేం చేయాలో మాకు స్పష్టత ఉంది. అంతే స్పష్టత ప్రజలకూ ఉంది. కన్నతల్లికి దండం పెట్టలేని జగన్... తల్లికి వందనం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది' అని కేశవ్ వ్యాఖ్యానించారు. రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని చేసిన పోస్టుపై పయ్యావుల స్పందిస్తూ సుదీర్ఘ వివరణలతో కౌంటర్ ఎటాక్ ఇచ్చారు. 'పోలవరం నిర్వాసితులకు 2014-19లోనే రూ.4,144 కోట్లను చెల్లించాం. కూటమి ప్రభుత్వం వచ్చిన ఐదు నెలల్లోనే పోలవరం కోసం చేసిన ఖర్చులో ఐదు శాతమైనా జగన్ పోలవరం నిర్మాణానికి చేశారా?. రాష్ట్రంలో రోడ్లను ఏనాడైనా వైసీపీ ప్రభుత్వం పట్టించుకుందా? గత ప్రభుత్వ హయాంలో బకాయిలు పెట్టిన వాటికి కూడా ఇప్పుడు చెల్లిస్తున్నాం. పార్టీలు చూడకుండా బిల్లులు చెల్లిస్తున్న ఘనత మాదే. అమరావతి నిర్మాణం కోసం రూ.40 వేల కోట్లకు పైగా వ్యయంతో నిర్మాణ పనులు మొదలవుతున్నాయి. అధికారంలో ఉన్నపుడు అమరావతిని జగన్ ఎంతగా విధ్వంసం చేశారో, అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలకు తెలుసు' అని పయ్యావుల స్పష్టం చేశారు.

విద్యార్థులకు 90 వేల కళ్లజోళ్లు: సత్యకుమార్

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): త్వరలో రాష్ట్రవ్యాప్తంగా 5 నుంచి 15 ఏళ్ల మధ్య వయసు గల పాఠశాల విద్యార్థులకు 90 వేల కళ్లద్దాల పంపిణీకి చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళగిరిలోని ఏపీఐఐసీలో ఎన్‌హెచ్ఎం పరిధిలో అమలవుతున్న పథకాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. 45 ఏళ్లు దాటిన గ్రామీణులందరికీ ఉచిత కంటి పరీక్షలు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. నేత్రదానం, జనాభా పెరుగుదలకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎన్‌హెచ్ఎం నిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో వైద్యసేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఆరోగ్యశాఖ కమిషనర్ వాకాటి కరుణ, డీహెచ్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

45 లక్షల మందికి ఉచిత వైద్యపరీక్షలు

» భవ్య హెల్త్ సర్వీసెస్‌కు ఎన్ఏబీఎల్ గుర్తింపు

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థకు దేశంలోనే అరుదైన గుర్తింపు దక్కింది. ఛత్తీస్‌గఢ్‌లో 45 లక్షల మందికి 41 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు నాణ్యమైన వైద్య పరికరాలతో కూడిన 94 మొబైల్ మెడికల్ యూనిట్లను అద్భుతంగా నిర్వహించినందుకు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ లాబోరేటరీ (ఎన్ఏబీఎల్) గుర్తింపు లభించింది. ఈ సంస్థ ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో నగరాలు, గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్తమ వైద్య సేవలు అందిస్తోంది.

'తెలుగు'లో చదివితే ఉద్యోగాలు రావన్నది అపోహే

» ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి4(ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులను పూర్తిగా తెలుగు మాధ్యమంలో బోధించేందుకు పెద్ద ఎత్తున కృషి జరగాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభిలషించారు. శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన పదకోశాలు తెలుగులో మరిన్ని రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆంగ్లం మోజులో పడి తెలుగును నిర్లక్ష్యం చేయడం భావ్యం కాదన్నారు. తెలుగు మీడియంలో చదివితే ఉద్యోగాలు రావన్న అపోహను వీడాలన్నారు. చైనా, జపాన్, దక్షిణ కొరియా తదితర దేశాల్లో ఆయా దేశాల మాతృ భాషల్లోనే విద్య, పరిపాలన సంబంధిత వ్యవహారాలను కొనసాగిస్తూనే అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల సందర్భంగా శనివారం హైటెక్స్‌లోని నోవొటెల్ హోటల్ వేదికగా సాగుతున్న రెండో రోజు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కిషన్‌రెడ్డి కీలకోపన్యాసం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు తెలుగు అధికార భాషగా కొనసాగించడంపై మరింత శ్రద్ధ పెట్టాలని కిషన్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులో కొనసాగేలా చొరవ చూపాలన్నారు. న్యాయస్థానాల్లో వాదోపవాదాలు, తీర్పులు సైతం మాతృభాషల్లో వెలువరించాలన్న సంకల్పానికి కేంద్రం పూర్తి మద్దతు ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా మోదీ ప్రభుత్వం మాతృభాషలకు పెద్ద పీట వేసిందని, భారతీయ భాషల్లో ఉన్నత విద్య పాఠ్య ప్రణాళికలను, పాఠ్యపుస్తకాలను రూపొందించేందుకు కృషి చేస్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు.

					(ముసలయ్య)					
517					యండేటికొండయ్య (ముసలయ్య)	194	197	193	201	
518					మందాడిసుబ్బమ్మ (రామమ్మ)	194	197	193	201	
519					బోగ్గానాగేశ్వరరావు (సుబ్బయ్య)	194	197	193	201	
520					యండేటిమల్లయ్య (సుబ్బయ్య)	194	197	193	201	
521					సల్వావెంకటేశ్వర్లు (లక్మయ్య)	193	200	118-2	198	
522					ఎండేటివెంకాయమ్మ (పుల్లయ్య)	193	200	118-2	198	
523					చింతబోయినకోట మ్మ	193	200	118-2	198	
524					సలగర్లమాలకొండ య్య (శ్రీ)	193	200	118-2	198	
525					అళ్లసుబ్బమ్మ (రామయ్య)	193	200	118-2	198	
526					సన్నిబోయినయానా దయ్య (కొండయ్య)	193	200	118-2	198	
527					పిల్లాటిసుబ్బారావు (వీరాస్వామి)	193	200	118-2	198	
528					సన్నిబోయినవెంక య్య (యానదయ్య)	193	200	118-2	198	
529	199	1.880	అస్సైన్మెంట్	1.71	అళ్లవెంచయ్య (కొండయ్య)	193	200	118-2	198	
530					సన్నిబోయినరమణ య్య (సుబ్బయ్య)	193	200	118-2	198	
531					మద్దిమధు (మాలకొండయ్య)	193	200	118-2	198	
532					మానంశ్రీరాములు (పోతయ్య)	193	200	118-2	198	
533					మానంసుబ్బరామ య్య (యలమందయ్య)	193	200	118-2	198	
534					మానంపోమయ్య (సుబ్బయ్య)	193	200	118-2	198	
535					మానంవెంకటసుబ్బ య్య (శ్రీ)	193	200	118-2	198	
536					సన్నిబోయినవెంకటే శ్వర్లు (సుబ్బా	193	200	118-2	198	
					రామయ్య)					
537					సన్నిబోయినపోల య్య (రాగయ్య)	193	200	118-2	198	
538					గ్యాలంరావమ్మ (సుబ్బ రామయ్య)	193	200	118-2	198	
539					మిరియంరమణయ్య (వెంకటస్వామి)	193	200	118-2	198	
540	203	2.340	అస్సైన్మెంట్	2.34	ఇతరులు	204	6	202	218	
541				0.39	ఏలూరుకృష్ణవేణమ్మ (నరసింహారావు)	206	204	202	218	
542				0.39	చౌటూరిరమణమ్మ (అక్కయ్య)	206	204	202	218	
543				0.39	చౌటూరినరసమ్మ (పిచ్చయ్య)	206	204	202	218	
544				0.39	ఏలూరుసంజీవమ్మ (కొన్నాడయ్య)	206	204	202	218	
545				0.39	ఏలూరుసంజీవమ్మ (కొన్నాడయ్య)	206	204	202	218	
546				0.39	ఏలూరుమునెమ్మ (ఈశ్వరయ్య)	206	204	202	218	
547				0.39	చవురిరావమ్మా (నరసింహా)	206	204	202	218	
548	205	10.580	అస్సైన్మెంట్	0.39	కొండూరుఅన్నపూర్ణ (రాజేష్)	206	204	202	218	
549				0.39	కొండూరుఅన్నపూర్ణ (రాజేష్)	206	204	202	218	
550				0.39	ఇతరులు	206	204	202	218	
551				0.39	యాటగిరిసంజీవమ్మ (కృష్ణయ్య)	206	204	202	218	
552				0.39	ఏలూరురాజమ్మ (రంగయ్య)	206	204	202	218	
553				0.39	యాటగిరిరమణమ్మ (రమణయ్య)	206	204	202	218	
554				0.44	ఇతరులు	206	204	202	218	
555				0.39	చౌటూరువీరలక్ష్మ మ్మ (పిచ్చయ్య)	206	204	202	218	
556				0.39	చౌటూరిచంద్రమ్మ (పెనుగొండయ్య)	206	204	202	218	
557				0.39	ఇతరులు	206	204	202	218	
558				0.39	ఇతరులు	206	204	202	218	
559				0.39	ఇతరులు	206	204	202	218	
560				0.39	ఇతరులు	206	204	202	218	
561				0.39	ఇతరులు	206	204	202	218	
562				0.39	బొల్లూరురాజేశ్వరి (పెంచయ్య)	206	204	202	218	
563				0.39	సంబూరురమణమ్మ (రాగయ్య)	206	204	202	218	
564				0.39	సంబూరురమణమ్మ (రాగయ్య)	206	204	202	218	
565				0.39	సంబూరురమణమ్మ (రాగయ్య)	206	204	202	218	
566				0.39	ఇతరులు	206	204	202	218	
567				0.39	చౌటూరిపోలమ్మ (కోటయ్య)	206	204	202	218	
568					పరుసుమంగమ్మ (యల్లయ్య)	218	206	201	865	
569					పరుసుసువార్తమ్మ (పోలయ్య)	218	206	201	865	
570					ఎండేటిఈశ్వరమ్మ (తిరుపతి)	218	206	201	865	
571					ఇతరులు	218	206	201	865	
572					ఇతరులు	218	206	201	865	
573					ఇతరులు	218	206	201	865	
574					చౌటూరిమాలకొండ మ్మ (దశరథరామయ్య)	218	206	201	865	
575	207	11.820	అస్సైన్మెంట్	11.82	కనుమూరుజయ మ్మ (చిన వెంకయ్య)	218	206	201	865	
576					పరుసువిమలమ్మ (యానాది)	218	206	201	865	
577					ఇతరులు	218	206	201	865	
578					దేవురునాగేశ్వరమ్మ (సుబ్బయ్య)	218	206	201	865	
579					పరుసురమణమ్మ (నల్లయ్య)	218	206	201	865	
580					పరుసుకోటే శ్వరమ్మ (వెంకయ్య)	218	206	201	865	
581					పరుసుకోటే శ్వరమ్మ (వెంకయ్య)	218	206	201	865	
582					పరుసుమరియమ్మ (అచ్చయ్య)	218	206	201	865	
583					బుజ్జిసులోచన (రామారావు)	218	206	201	865	
584					పరుసుసువార్తమ్మ (పోలయ్య)	218	206	201	865	
585	209	5.080	అస్సైన్మెంట్	5.08	ఇతరులు	212	155	201	218	
586					బలూరువెంచయ్య (రామయ్య)	223	221	225	కందు కూరు	
587	222	1.690	ఇనాం	1.69	ఇతరులు	223	221	225	కందు కూరు	
588					ఇతరులు	223	221	225	కందు కూరు	
589	224	3.180	అస్సైన్మెంట్	3.18	ఇతరులు	360	223	225	937	
590	226/1	4.020	ఇనాం	4.02	మ.మధవరావు	274	229	273	225	
591	226 / 2	4.040	ఇనాం	4.04	ఇతరులు	274	229	273	225	
592	254	0.900	అస్సైన్మెంట్	0.70	పర్రిశేషయ్య (పెంచయ్య)	255	334	269	464	
593				0.20	కోవూరి ఓంకారయ్య (రామయ్య)	255	334	269	464	
594				0.50	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
595				1.58	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
596				1.52	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
597				0.50	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
598				1.52	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
599	270	10.650	ఇనాం	0.50	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
600				1.00	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
601				0.24	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
602				0.50	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
603				0.24	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
604				1.19	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
605				0.01	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
606				0.50	సన్నిబోయినజాల య్య (కొండయ్య)	273	235	268	230-1	
607				0.50	గాతుకొట్టు వెంకటేశ్వర్లు (రామయ్య)	273	235	268	230-1	
608				0.35	మానంవెంకటేశ్వర్లు (కల్లయ్య)	273	235	268	230-1	
609					ఇతరులు	286	274	282	225	
610	284	2.04	అస్సైన్మెంట్	1.63	చింతనబోయినకోటే శ్వరరావు (రాములు)	286	274	282	225	
611					మానంపోమయ్య (సుబ్బయ్య)	286	274	282	225	
612					మానంపోమయ్య (సుబ్బయ్య)	286	274	282	225	
613	285 / 1	0.170	అస్సైన్మెంట్	0.17	గ్యాలంమీరయ్య (శ్రీ రాములు)	82	284	286	225	
614	286	1.230	అస్సైన్మెంట్	0.17	గాతుగట్టుపోలయ్య (చంద్రయ్య)	225	284	288	285	
615				1.06	ఇతరులు	225	284	288	285	
616	291 / 1	0.620	అస్సైన్మెంట్	0.62	పర్రిలక్ష్మయ్య (చిన్నయ్య	360	292	292	290	
617					కారికాటిచెంచమ్మ (సుబ్బయ్య)	360	297	336	292	
618					కారికాటివెంకయ్య (సుబ్బయ్య)	360	297	336	292	
619	293	2.550	అస్సైన్మెంట్	2.55	కారికాటిఓబయ్య (సుబ్బయ్య)	360	297	336	292	
620					కారికాటిచెంచయ్య (సుబ్బయ్య)	360	297	336	292	
621					ఇతరులు	360	297	336	292	
622					గ్యాలంమల్లికార్జున (సుబ్బ రామయ్య)	360	335	337	294	
623	336	4.640	ఇనాం	4.64	గ్యాలంమాలకొండ య్య (సుబ్బ రామయ్య)	360	335	337	294	
624					గ్యాలంరావమ్మ (సుబ్బ రామయ్య)	360	335	337	294	
625	359	2.790	అస్సైన్మెంట్	2.79	పర్రిచిన్ననరసింహా (కొండయ్య)	370	649	358	361	
626					పర్రి పక్కాళయ్య	370	649	358	361	
627					పర్రిరాగమ్మ (పక్కాళయ్య)	370	649	358	361	
628	394	0.980	అస్సైన్మెంట్	0.98	మద్దివెంకటసుబ్బ య్య (రోశయ్య)	కందుకూరు	381	395-1	393	
629					మద్దివెంకటసుబ్బ య్య (రోశయ్య)	కందుకూరు	381	395-1	393	
630	396	1.510	అస్సైన్మెంట్	1.51	ఇతరులు	429	397	462	395	
631				0.80	ఎండేటికల్పన (పరమేశ్వరరావు)	397	398	462	398	
632	398/1	4.940	అస్సైన్మెంట్	0.80	ఎండేటిలశివలమ్మ (మాలకొండయ్య)	397	398	462	398	
633				0.80	ఎండేటికల్పన (పరమేశ్వరరావు)	397	398	462	398	
634				2.54	ఇతరులు					
635				4.67	ఇతరులు	398	398	461	395	
636				0.28	ప్రళయకావేరిజాల మ్మ (పెద్ద వెంకటేశ్వర్లు)	398	398	461	395	
637				0.28	ప్రళయకావేరిజయ మ్మ (ఏడుకొం డలు)	398	398	461	395	
638				0.28	ప్రళయకావేరిజాల మ్మ (శ్రీనివాసులు)	398	398	461	395	
639				0.28	ప్రళయకావేరిబుజ్జ మ్మ జి (పోతయ్య)	398	398	461	395	
640				0.28	ప్రళయకావేరివెంక య్య (పోతయ్య)	398	398	461	395	
641	398/2	8.400	అస్సైన్మెంట్	0.09	అక్కింగారి రాములమ్మ (పోలయ్య)	398	398	461	395	
642				0.28	అక్కింగారి మారయ్య (జాలయ్య)	398	398	461	395	
643				0.28	ప్రళయకావేరిసరస్వ తి (జాలయ్య)	398	398	461	395	
644				0.28	ప్రళయకావేరిసీతా దేవి (నాగేంద్ర బాబు)	398	398	461	395	
645				0.28	ప్రళయకావేరితిరుపతి మ్మ (జయరామ్)	398	398	461	395	
646				0.28	ప్రళయకావేరిమంగ మ్మ (గోవిందు)	398	398	461	395	

(మిగతా 13వ పేజీలో)

హౌసింగ్ మండల ఇన్‌చార్జిలుగా ఔట్ సోర్సింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు

» అర్హతలున్నవారి సేవల వినియోగానికి ప్రభుత్వం అనుమతి

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): హౌసింగ్ ఏఈ పోస్టులు ఖాళీగా ఉన్న మండలాల్లో ఔట్ సోర్సింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా పని చేస్తున్నవారిని ఆయా మండలాలకు ఇన్‌చార్జిలుగా నియమించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 350 మండలాల్లో హౌసింగ్ ఏఈలు లేరు. దీనిని ఆసరాగా తీసుకొని ఆయా జిల్లాల హౌసింగ్ హెడ్‌లు కనీస అర్హతలు లేనివారిని, తమ కావలసిన వ్యక్తులను నిబంధనలకు విరుద్ధంగా మండల ఇన్‌చార్జిలుగా నియమిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో ఈ మండల ఇన్‌చార్జి పోస్టులకు రూ.లక్షల్లో లంచాలు వసూలు చేసినట్లు ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తునవారి విద్యార్హతలు, సీనియారిటీని పరిగణనలోకి తీసుకుంటూ ఏఈ పోస్టులు ఖాళీగా ఉన్న మండలాల్లో మండల ఇన్‌చార్జిలుగా నియమించి, వారి సేవలను వినియోగించుకునేందుకు అనుమతి కోరుతూ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ ఇటీవలే అనుమతులు జారీ చేసింది. సివిల్ ఇంజినీరింగ్‌లో బీటెక్, ఎంటెక్, డిప్లొమా విద్యార్హతలు ఉన్న ఔట్‌సోర్సింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్లను మాత్రమే మండల ఇన్‌చార్జిలుగా నియమించాలనే నిబంధనలు విధించింది. అయితే కొన్ని జిల్లాల్లో హౌసింగ్ హెడ్‌లు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కేవలం ఐటీఐ విద్యార్హత మాత్రమే ఉన్నవారిని కూడామండల ఇన్‌చార్జిలుగా నియమిస్తూ.. రూ.లక్షల్లో అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తుండటంతో హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రాజబాబు సీరియస్‌గా స్పందించారు. 'ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్హతలు ఉన్న ఔట్‌సోర్సింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్లను మాత్రమే ఏఈ పోస్టులు ఖాళీగా ఉన్నచోట్ల మండల ఇన్‌చార్జిలుగా నియమించాలి. నిబంధనలను ఉల్లంఘించి నియామకాలు చేసినట్లు తేలితే అందుకు సంబంధిత జిల్లాల హౌసింగ్ హెడ్‌లు బాధ్యత వహించాల్సి ఉంటుంది' అని హెచ్చరికలు జారీ చేస్తూ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ రాజబాబు తాజాగా సర్క్యులర్ జారీ చేశారు.

తెలుగులో జీవోలపై భాషా పండితుల హర్షం

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉత్తర్వులను ఇకపై తెలుగు భాషలోనూ జారీచేయాలని ప్రభు త్వం నిర్ణయం తీసుకోవడం పట్ల తెలుగు భాషా ఉపాధ్యాయుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. పాశ్చాత్య భాషల మోజులో తెలుగు భాష నిర్లక్ష్యానికి గురవుతోందని, ఈ క్రమంలో తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసే విధానం తీసుకురావడం వల్ల మాతృభాషకు ప్రాధా న్యం, ఆదరణ పెరుగుతుందని ఆ సంఘం అధ్యక్షుడు అంకాల్ కొండయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించాలి

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలని కాంట్రాక్టు లెక్చరర్ల జేఏసీ విజ్ఞప్తి చేసింది. శనివారం జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, చీఫ్ సెక్రటరీ విజయానంద్, మంత్రులకు ఆ సంఘం ప్రతినిధులు ఎకడికక్కడ వినతిపత్రాలు అందజేశారు.

పోలవరం ముంపుపై అధ్యయనం

» నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

» గోదావరి-బనకచర్ల అనుసంధానంపై..

» అభ్యంతరాలను ఏపీ సీఎస్ దృష్టికి తీసుకెళ్లాలి

» అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో తెలంగాణలో ఏర్పడే ముంపుపై ఐఐటీ హైదరాబాద్‌తో అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి నెల రోజుల్లో సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు. ఐఐటీ హైదరాబాద్‌తో సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని నిర్దేశించారు. శనివారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ (జనరల్) జి.అనిల్‌కుమార్‌తో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయించాలన్నారు. కాగా, పోలవరం ప్రాజెక్టులో 150 అడుగుల గరిష్ఠ నీటిమట్టం దాకా నీటిని నిల్వ చేస్తే తెలంగాణ భూభాగంలోని ముర్రేడు వాగు, కిన్నెరసాని నదులతో పడే ప్రభావంపై సర్వే చేసి, ముంపు ప్రాంతాలను గుర్తించడానికి ఆంధ్ర ముందుకొచ్చిందని అధికారులు సీఎంకు నివేదించారు. పోలవరం ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటి నిల్వ ఉంటే.. కిన్నెరసాని, ముర్రేడువాగు నదుల నీరు గోదావరిలోకి సాఫీగా ప్రవహించదని, దీంతో ఈ వరద పంట పొలాలను ముంచెత్తుతుందని పేర్కొన్నారు. దీనిపై సర్వే చేసి చర్యలు తీసుకోవాలని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు ఇచ్చిందని, ఆ ఆదేశాలకు అనుగుణంగా నాలుగుసార్లు కేంద్ర జలవనరుల సంఘం సాంకేతిక కమిటీ సమావేశమయిందని వివరించారు. పోలవరం బ్యాక్‌వాటర్‌తో 954 ఎకరాలు ముం పునకు గురవుతాయని, అంతేకాకుండా భద్రాచలం ఆలయంతోపాటు మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్‌పై ప్రభావం పడే అవకాశాలున్నాయని అధికారులు సీఎంకు గుర్తు చేశారు. 1986లో గోదావరికి 27 లక్షల క్యూసెక్కుల వరద వస్తే.. భద్రాచలం వద్ద 76.5 అడుగుల ఎత్తుతో నది ప్రవహించిందని, అదే 2022 ఆగస్టులో 24.50 లక్షల క్యూసెక్కుల వరద రాగా.. 71 అడుగుల ఎత్తుతో గోదావరి ప్రవహించిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 2022లో వచ్చిన వరదతో ఏకంగా 106 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, 16 వేల ఇళ్లు నీట మునిగాయని వివరించారు. 1986లో వచ్చిన వరద కన్నా 2022 ఆగస్టు వరద తక్కువే ఉన్నప్పటికీ ముంపు అధికంగా ఉందని గుర్తు చేశారు. దాంతో సమగ్ర అధ్యయనం కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సర్వే చేసి, ఒక అభిప్రాయానికి రావాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల అనుసంధానాన్ని కూడా అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. వరద జలాల ఆధారంగా ఈ ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించిందని, దీనికి ఇప్పటిదాకా ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. అనుమతుల కోసం ఇటీవలే కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించిందని చెప్పారు. దీంతో ఈ విషయంలో అభ్యంతరాలు ఏమున్నా ఏపీ సీఎస్ దృష్టికి తీసుకెళ్లాలని సీఎం అన్నారు. దీని వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటే.. వ్యతిరేకిస్తూ కేంద్ర జలశక్తి శాఖకు ఫిర్యాదు చేయాలన్నారు.

పల్నాడులో గ్రానైట్ అక్రమ రవాణా

» 14 లారీలు స్వాధీనం, జరిమానా.. గుట్టుగా సాగుతున్న చీకటి దందా

నరసరావుపేట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): వాణిజ్య పన్నుల శాఖకు చాలా నెలల తర్వాత స్వేచ్ఛ వచ్చింది. ఆ శాఖ అధికారులు ఎట్టకేలకు రోడ్లపైకి వచ్చి పల్నాడు జిల్లాలోని పలు చోట్ల తనిఖీలు నిర్వహించారు. శనివారం నరసరావుపేట, నకరికల్లు అడ్డరోడ్డు, పిడుగురాళ్ల ప్రాంతాల్లో అక్రమంగా గ్రానైట్ రవాణా చేస్తున్న 14 లారీలను స్వాధీనం చేసుకున్నారు. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సదరు శాఖ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. పట్టుబడిన ఒక్కొక్క లారీకి రూ.లక్ష జరిమానా విధించారు. పల్నాడు జిల్లా కేంద్రంగా గ్రానైట్ అక్రమ రవాణా గుట్టుగా సాగుతోంది. రాత్రి సమయాల్లో పెద్దయెత్తున గ్రానైట్ లారీలు రాష్ట్ర సరిహద్దులు దాటిపోతున్నాయి. అడ్డుకునేవారు ఉండరు.. వే బిల్లులు ఉండవు. ప్రభుత్వానికి రూపాయి కూడా పన్ను చెల్లించకుండా గ్రానైట్‌ను జిల్లా మీదుగా తరలిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి కోట్లల్లో గండి పడుతోంది. కొందరు అధికార పార్టీ నేతల కనుసన్నల్లో ఈ చీకటి వ్యాపారం జరుగుతుండడంతో.. అధికారులు చర్యలు తీసుకొనే సాహసం చేయలేని దుస్థితి.

ఇతర రాష్ట్రాలకు వయా పల్నాడు

చిలకలూరిపేట, నరసరావుపేట, ప్రకాశం జిల్లా సంతమాగులూరు, చీమకుర్తి, బల్లికురవ మండలాల పరిధిలో గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయి. పల్నాడు జిల్లా గుండా ప్రతిరోజూ పెద్దఎత్తున గ్రానైట్‌ను తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాలకు సరిహద్దులు దాటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ అక్రమ దందా సాగుతోంది. నరసరావుపేట, సంతమాగులూరు, చిలకలూరిపేట ప్రాంతాల్లోని ఫ్యాక్టరీల నుంచి గ్రానైట్ లారీలు పిడుగురాళ్ల, దాచేపల్లి మీదుగా తెలంగాణాలోకి ప్రవేశిస్తున్నాయి. అవసరమైన అన్ని ఏర్పాట్లను అక్రమార్కులు చేస్తున్నారు. గ్రానైట్ రవాణా చేయాలంటే వే బిల్లు తీసుకోవాల్సి ఉంటుంది. లారీకి రూ.లక్షకు పైగా పన్ను చెల్లించాలి. అక్రమార్కులు కోరిన విధంగా రూ.38 వేలు చెల్లిస్తే ఈ పన్ను చెల్లించకుండానే సరిహద్దులు దాటిస్తున్నారు.

647				0.28	ప్రళయకావేరిపోల మ్మ (రమణయ్య)	398	398	461	395	
648				0.28	ప్రళయకావేరిబాల మ్మ (అగ్గయ్య)	398	398	461	395	
649				0.28	గోవిందమ్మ (అగ్గేయ్య)	398	398	461	395	
650					అక్కెంగారి రాములమ్మ (పోలయ్య)	398	399	460	395	
651					ప్రళయకావేరిబుజ్జి మ్మ జ్జ (పాపయ్య)	398	399	460	395	
652					ప్రళయకావేరివరల క్ష్మి (శ్రీను	398	399	460	395	
653					ప్రళయకావేరిమంగ మ్మ (రమణయ్య)	398	399	460	395	
654					ప్రళయకావేరినాగల క్ష్మి (నీలా బాబు)	398	399	460	395	
655					ప్రళయకావేరిలక్ష్మి (హరికృష్ణ)	398	399	460	395	
656					కాటంగారిలక్ష్మమ్మ (నాగేశ్వర రావు)	398	399	460	395	
657					ప్రళయకావేరిసుజాత (పోలయ్య)	398	399	460	395	
658	398/3	8.490	అసైన్మెంట్	8.49	ప్రళయకావేరిబాల మ్మ (పెద్ద వెంకటేశ్వర్లు)	398	399	460	395	
659					అక్కెంగారి మారయ్య (జాలయ్య)	398	399	460	395	
660					వాయిలబుజ్జమ్మ జ్జ (పొన్నుస్వా మి)	398	399	460	395	
661					ప్రళయకావేరిసరస్వ తి (జాలయ్య)	398	399	460	395	
662					ప్రళయకావేరిసీతా దేవి (నాగేం ద్ర బాబు	398	399	460	395	
663					ప్రళయకావేరిఈశ్వర మ్మ (జయరామ్)	398	399	460	395	
664					ప్రళయకావేరిమంగ మ్మ (గోవిందు)	398	399	460	395	
665					ప్రళయకావేరిపోల మ్మ (రమణయ్య)	398	399	460	395	
666					ప్రళయకావేరిబాల మ్మ (శ్రీనివాసులు)	398	399	460	395	
667					ప్రళయకావేరిగోవింద మ్మ (అగ్గియ్య)	398	399	460	395	
668					ప్రళయకావేరిజయ మ్మ (ఏడుకొండలు)	398	399	460	395	
669					ప్రళయకావేరిబాల మ్మ (శ్రీనివాసులు)	398	399	460	395	
670					ప్రళయకావేరిబుజ్జి మ్మ (పోతయ్య)	398	399	460	395	
671					వాయిలవిజయమ్మ (సింహాద్రి)	398	399	460	395	
672					ప్రళయకావేరివెంక య్య (పోతయ్య)	398	399	460	395	
673					అక్కెంగారి రాములమ్మ (పోలయ్య)	398	399	460	395	
674					వాయిలబుజ్జమ్మ జ్జ (పొన్నుస్వా మి)	398	399	460	395	
675					వాయిలవిజయమ్మ (సింహాద్రి)	398	399	460	395	
676					ప్రళయకావేరిపాప మ్మ (పెద వీర రాఘవులు)	398	399	460	395	
677					ప్రళయకావేరిభవాని (శివకుమార్)	398	399	460	395	
678					వాయిలసుబ్బమ్మ (పాపయ్య)	398	399	460	395	
679					ప్రళయకావేరిబుజ్జి మ్మ (పాపయ్య)	398	399	460	395	
680					ప్రళయకావేరిపద్మ (వెంకటేశ్వర్లు)	398	399	460	395	
681					వాయిలమల్లీశ్వ రి రమ్మ (మాధవ్)	398	399	460	395	
682					ప్రళయకావేరిపాప మ్మ (పెద వీర రాఘవులు)	398	399	460	395	
683					ప్రళయకావేరిపద్మ (వెంకటేశ్వర్లు)	398	399	460	395	
684					ప్రళయకావేరినాగల క్ష్మి (నీలా బాబు)	398	399	460	395	
685					ప్రళయకావేరిమంగ మ్మ (రమణయ్య)	398	399	460	395	
686					ప్రళయకావేరివరల క్ష్మి (శ్రీను	398	399	460	395	
687					ప్రళయకావేరిసుజాత (పోలయ్య)	398	399	460	395	
688					కాటంగారిలక్ష్మమ్మ (నాగేశ్వర రావు)	398	399	460	395	
689					ప్రళయకావేరిలక్ష్మి (హరికృష్ణ)	398	399	460	395	
690					ప్రళయకావేరిభవాని (శివకుమార్)	398	399	460	395	
691					వాయిలసుబ్బమ్మ (పాపయ్య)	398	399	460	395	
692					వాయిలమల్లీశ్వ రి రమ్మ (మాధవ్)	398	399	460	395	
693					ప్రళయకావేరిబుజ్జి మ్మ జ్జ (పాపయ్య)	398	399	460	395	
694					ప్రళయకావేరిపద్మ (వెంకటేశ్వర్లు)					
695	399/1	6.550	అసైన్మెంట్	6.55	ఇతరులు	398	399	459	400	
696				1.02	యల్లసిరిచంద్రమోహా న్ (బాస్కరరావు)	399-1	403-1	458	401	
697	399/2	5.650	అసైన్మెంట్	1.01	యల్లసిరిచంద్రమోహా న్ (బాస్కరరావు)	399-1	403-1	458	401	
698				0.58	ఉపాకులమాధవి (దినసుబ్బారావు)	399-1	403-1	458	401	
699				3.04	ఇతరులు	399-1	403-1	458	401	
700				0.92	పత్తినిర్మల (మాలకొండయ్య)	400	402	399-2	395-2	
701				0.95	పత్తిరమణమ్మ (సుబ్బులు)	400	402	399-2	395-2	
702				1.05	పత్తిఉషా (వెంకటేశ్వర్లు)	400	402	399-2	395-2	
703	401	6.220	అసైన్మెంట్	1.04	పొన్నాటివేంకటేశ్వర మ్మ (వీరాస్వామి)	400	402	399-2	395-2	
704				1.11	కందుకూరునిర్మల (రామయ్య)	400	402	399-2	395-2	
705				1.11	పొన్నాటినాగశిరోమ ణి (శ్రీనివాసులు)	400	402	399-2	395-2	
706				0.04	ఇతరులు	400	402	399-2	395-2	
707	403 /	5.660	అసైన్మెంట్	5.66	ఇతరులు	399-2	403-2	457	402	
708	1				ఇతరులు	399-2	403-2	457	402	
709					మిరియంవాలకొండ య్య (పేరయ్య)	399-2	403-2	457	402	
710					ఇతరులు	399-2	403-2	457	402	
711					ఇతరులు	399-2	403-2	457	402	
712					ఇతరులు	399-2	403-2	457	402	
713					ఇతరులు	399-2	403-2	457	402	
714				1.00	పామంజిలక్ష్మయ్య (యానాది)	402	403-3	455	182	
715				1.00	సంటూరుసుబ్బయ్య (చెందయ్య)	402	403-3	455	182	
716	403/2	5.520	అసైన్మెంట్	1.00	ఉప్పాలవెంకయ్య (లే)	402	403-3	455	182	
717				1.06	కత్తివెంకట రామయ్య (లే)	402	403-3	455	182	
718				1.01	గంధళ్ళముత్యాలు (సుబ్బయ్య)	402	403-3	455	182	
719				0.45	తికవరపుశివరామిరె డ్డి (పుల్లారెడ్డి)	402	403-3	455	182	
720				0.60	తికవరపుశివరామిరె డ్డి (పుల్లారెడ్డి)	403-2	406	453	182	
721				1.04	వాయిలఓరుగల్లు (రామస్వామి)	403-2	406	453	182	
722				1.00	యల్లంగారిపరుశురా ముడు (లే)	403-2	406	453	182	
723	403/3	6.800	అసైన్మెంట్	1.00	ప్రళయకావేరిచిన్నగో విందు (రోశయ్య)	403-2	406	453	182	
724				1.00	వాయిలపోలయ్య (రామ స్వామి)	403-2	406	453	182	
725				1.02	యల్లంగారిమహేశ్వర రావు (పార్వతయ్య)	403-2	406	453	182	
726				1.14	చల్లాచిన్నకొండయ్య (పెద కొండయ్య)	403-2	406	453	182	
727					శీలంబాలయ్య (రామయ్య)	403-3	406	452	182	
728					యందేటికొండయ్య (మునలయ్య)	403-3	406	452	182	
729	404	5.980	అసైన్మెంట్	5.98	యెందేటిమాలకొండ య్య (మునలయ్య)	403-3	406	452	182	
730					యెందేటినారాయణ (లే)	403-3	406	452	182	
731					యెందేటిశంకరయ్య (లే)	403-3	406	452	182	
732					యెందేటిలింగయ్య (రామస్వామి)	403-3	406	452	182	
733				0.94	బసంగారిఆదెమ్మ	405	427	408	182	
734				0.95	బసంగారిపోలమ్మ	405	427	408	182	
735	406	4.590	అసైన్మెంట్	0.90	బసంగారిగోవిందమ్మ (బాలరాజు)	405	427	408	182	
736				0.90	బసంగారిరమణమ్మ (లే)	405	427	408	182	
737				0.90	బసంగారిరోశమ్మ (రోశయ్య)	405	427	408	182	
738	409	0.610	అసైన్మెంట్	0.61	వాయిలలక్ష్మమ్మ (మునెయ్య)	460	412	415	408	
739	413	1.080	అసైన్మెంట్	0.54	చల్లాచిన్నకొండయ్య (పెద కొండయ్య)	412	414	415	412	
740				0.54	చల్లామస్తాన్ (చిన కొండయ్య)	412	414	415	412	
741					గోళ్ళమూడికిష్టారెడ్డి (సుబ్బారెడ్డి)	473	414	474	409	
742					గోళ్ళమూడికిష్టారెడ్డి (సుబ్బారెడ్డి)	473	414	474	409	
743	415	6.190	అసైన్మెంట్	6.19	ఇతరులు	473	414	474	409	
744					వాయిలలక్ష్మమ్మ (మునెయ్య)	473	414	474	409	
745					యల్లంగారిరాజారా వు (అంకయ్య)	473	414	474	409	
746				0.15	ఇతరులు	474	480	481	416	
747	417	5.420	అసైన్మెంట్	1.00	యేటూరుప్రసాద్ (లేట్ నరసింహం)	474	480	481	416	
748				1.19	సన్నీటోయినవెంకటే శ్వర్లు	474	480	481	416	
749				3.08	ఇతరులు	474	480	481	416	
750	419	0.690	అసైన్మెంట్	0.69	వాయిలసుమ (మస్తాన్)	43	479	418	420	
751				0.80	యెయ్యాలమీరా సాహెబ్ (కాశింసాహెబ్)	416	479	419	421	
752	420	3.220	అసైన్మెంట్	1.00	యల్లంటిరామణమ్మ (రామ్మూర్తి)	416	479	419	421	
753				1.06	వాయిలసుమ (మస్తాన్)	416	479	419	421	
754				0.36	ఇతరులు	416	479	419	421	
755				0.33	వాయిలముత్యాల మ్మ (ఏసురత్నం)	452	408	473	457	
756				0.33	వాయిలమంగమ్మ (వెంకటేశ్వర్లు)	452	408	473	457	
757				0.32	అవులకనకమ్మ (తిరుపతి	452	408	473	457	
758				0.34	నాగన్నగారిజయ మ్మ (రూబేను)	452	408	473	457	
759				0.35	కాటంగారినరసమ్మ (రాతయ్య)	452	408	473	457	
760				0.34	అవులసుబ్బలక్ష్మి (సోమయ్య)	452	408	473	457	
761				0.33	కాటంగారిబాలమ్మ (మల్లికార్జున)	452	408	473	457	
762				0.33	కాటంగారికౌసల్య (పోలయ్య	452	408	473	457	
763				0.13	కాటంగారికౌసల్య (పోలయ్య)	452	408	473	457	
764				0.11	వాయిలశ్రుపావతి (రాములు)	452	408	473	457	
765	450	6.000	అసైన్మెంట్	0.32	అవులఉమ (హరి)	452	408	473	457	
766				0.24	వాయిలశ్రుపావతి (రాములు)	452	408	473	457	
767				0.33	కాటంగారిపద్మ (పొట్టియ్య	452	408	473	457	
768				0.24	అవులశ్యా మలాదేవి (జనార్దన్	452	408	473	457	
769				0.34	అవులఅంజమ్మ (నంద కుమార్)	452	408	473	457	
770				0.09	అవులశ్యా మలాదేవి (జనార్దన్	452	408	473	457	
771				0.34	అవులరాములమ్మ (రాతయ్య)	452	408	473	457	
772				0.12	అవులజయమ్మ (నరసింహం)	452	408	473	457	
773				0.34	అవులరాజేశ్వరి (నందకుమార్)	452	408	473	457	
774				0.21	అవులజయమ్మ (నరసింహం)	452	408	473	457	
775				0.34	నాగన్నగారిమరియ మ్మ (ప్రభుదాసు)	452	408	473	457	
776				0.18	కాటంగారికౌసల్య	452	408	473	457	

(మిగతా 14వ పేజీలో)



పరిగికి పావురాలను తీసుకొచ్చిన వాహనం, బాక్సుల్లో పావురాలు

పరిగిలో పావురాల రేసు



- ఏపీ నుంచి బాక్సుల్లో కపోతాలను తెచ్చి గాల్లోకి వదులుతుండగా పట్టివేత
- 16 బాక్సుల్లో 300కుపైగా పావురాలు
- బాక్సులు, పావురాల కాళ్లకు కోడ్లు
- 500 కి.మీ.కు రేసు.. లక్షల్లో పందాలు!
- పోలీసుల అదుపులో ముగ్గురు వ్యక్తులు

పరిగి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఇప్పటి వరకు కోడి పందాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, గ్యాంబ్లింగ్, కారు, బైక్ రేసులు, వీడియో గేములు చూశాం. భారీగా డబ్బు చేతులు మారుతుంటుందనీ తెలుసు. తాజాగా వికారాబాద్ జిల్లా పరిగిలో కొందరు వ్యక్తులు పావురాల రేసు నిర్వహిస్తుండడం వెలుగుచూసింది. పరిగి పట్టణ శివారులోని లక్ష్మీ నగర్‌లో శనివారం ఉదయం వాహనంలో పావురాలను తీసుకొచ్చి బయటకు వదులుతుండగా స్థానికులకు అనుమానం వచ్చి ఆరా తీయడంతో అసలు విషయం బయటపడింది. వివరాలిలా ఉన్నాయి... ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లా గోరంట్ల ప్రాంతానికి మునావర్, బాబు జానీ కలిసి ఓ వాహనంలో 16 బాక్సుల్లో పావురాలను పరిగికి తీసుకొచ్చారు. ఒక్కో బాక్సులో 20 వరకు... మొత్తం 300కుపైగా పావురాలు ఉన్నాయి. స్థానికులు వారిని ప్రశ్నించగా పావురాలకు శిక్షణ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. తర్వాత పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు చేరుకుని వాహనాన్ని, పావురాల బాక్సులను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. బాక్సులకు, పావురాల కాళ్లకు కోడింగ్ ఉంది. దీంతో రేసింగ్ కోసమే తెచ్చినట్లు తెలుస్తోంది. నిందితులు రకరకాలుగా సమాధానాలు చెప్పినా చివరకు పావురాలను రేసింగ్ కోసమే తెచ్చామని ఒప్పుకున్నట్లు తెలిసింది. పరిగిలో వదిలిన పావురాలు వారు నిర్ణయించిన సమయంలో ఎంచుకున్న కేంద్రానికి చేరుకుంటే అవి ఎవరివో ఆ వ్యక్తి గెలిచినట్లు అని చెబుతున్నారు. దీనిపై లక్షల రూపాయల్లో పందాలు కాస్తున్నారని తెలిసింది. ఇంతకు ముందు కూడా పరిగి ప్రాంతంలో రహస్యంగా అనేకసార్లు పావురాలను వదినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ రకం పావురం గంటకు 97 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుందట. విశ్రాంతి పోను రోజుకు 985 కి.మీ నుంచి 1,128 కి.మీ వరకు ప్రయాణిస్తాయని చెబుతున్నారు. మరికొన్ని రకాల పావురాలు రోజుకు రెండు వేల కి.మీ దూరం కూడా ప్రయాణిస్తాయని చెబుతున్నారు. పరిగికి తీసుకొచ్చిన పావురాలతో 500 కి.మీ. దూరం రేసింగ్ పెట్టుకున్నట్లు సమాచారం. ఈ కేసు విషయంలో వివరణ కోరగా పోలీసులు స్పందించలేదు.

తిండి ఒక్కటే కాదు గురూ!

- ఆహారం కంటే ఇతరత్రాపైనే ఖర్చెక్కువ
- భారతీయ కుటుంబాల్లో ట్రెండ్: ఎస్బీఐ

న్యూఢిల్లీ, జనవరి 4: భారతీయ కుటుంబ వ్యయ విధానాల్లో గణనీయ మార్పు వచ్చిందని, ఆహారం కంటే ఆహారేతర వస్తువులు, అవసరాలపై ఎక్కువగా దృష్టి పెడుతున్నారని ఎస్బీఐ నివేదిక వెల్లడించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పప్పులు, తృణధాన్యాల వినియోగం 5 శాతానికి పైగా తగ్గిందని పేర్కొంది. ఆహారం కంటే ఆహారేతర వస్తువులపై అధిక వ్యయం అనేది ఆర్థిక వృద్ధి, ప్రభుత్వ విధానాలు, జీవనశైలి వంటి అంశాల వల్ల ప్రాధాన్యతా మార్పులను ప్రతిబింబిస్తోందని తెలిపింది. గ్రామీణ, పట్టణ ప్రాంతం అనే తేడా లేకుండా ఆహారంపై చేస్తున్న ఖర్చులో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోందని ఎస్బీఐ నివేదిక పేర్కొంది. 'గ్రామీణ ప్రాంతాల్లో ఆహారంపై ఖర్చు 2011-12లో 52.9 శాతం ఉండగా.. అది 2023-24కు 47.04కు తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో 42.62 నుంచి 39.68 శాతానికి పడిపోయింది' అని వివరించింది. కుటుంబాల బడ్జెట్‌లలో ఆహారేతర వస్తువులు అధిక ప్రాధాన్యత దక్కించుకుంటున్నాయని, గ్రామాల్లో వీటి భాగం 47.1 నుంచి 52.96 శాతానికి, పట్టణాల్లో 57.38 నుంచి 60.32 శాతానికి ఎగబాకిందని తెలిపింది. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెరిగిందని, ఆసక్తికరంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ కారణంగా కుటుంబ వ్యయాల్లో పన్నులు, సుంకాల వాటా తగ్గిందని, అంతకు ముందు పన్ను విధానంతో పోలిస్తే తగ్గిన జీఎస్టీ రేట్ల వలన దుస్తులు, ఫుట్‌వేర్‌పై ఖర్చు తగ్గిందని పేర్కొంది. ఆహారం నుంచి ఆహారేతర వ్యయానికి మార్పు చెందడం మారుతున్న భారత సామాజిక-ఆర్థిక చిత్రాన్ని చూపుతోందని ఎస్బీఐ నివేదిక అభిప్రాయపడింది.

ట్రంప్‌కు 10న శిక్ష ప్రకటన

- హష్ మనీ కేసు.. కారాగారం ఉండబోదన్న జడ్జి
- కోర్టు శిక్ష విధించిన తొలి అధ్యక్షుడిగా చరిత్ర పుటల్లోకి?

న్యూయార్క్, జనవరి 4: అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు హష్ మనీ కేసులో ఈనెల 10న శిక్ష వెల్లడిస్తానని న్యూయార్క్ కోర్టు జడ్జి జువాన్ ఎం.మెర్చన్ ప్రకటించారు. శృంగార తార స్టార్మీ డానియల్‌తో ట్రంప్ గతంలో జరిపిన రాసలీలలను బయటపెట్టకుండా ఉండేందుకు 2016లో అధ్యక్ష ఎన్నికలకు కొన్ని వారాల ముందు ఆమెకు 1.30 లక్షల డాలర్ల ముడుపులు(హష్ మనీ) ముట్టజెప్పారనేది అభియోగం. ఎన్నికల ప్రచారానికి అందిన విరాళాల సొమ్ము నుంచి ఆ ముడుపులు చెల్లించారన్నది ఆరోపణ. శుక్రవారం ఈ కేసు విచారణ సందర్భంగా జడ్జి తీర్పుపై తాజా నిర్ణయాన్ని వెల్లడించారు. అయితే, ట్రంప్‌కు కారాగార శిక్ష ఉండబోదని తెలిపారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడానికి సరిగ్గా పది రోజుల ముందు ఈ తీర్పు వెలువడనుంది. దీంతో కోర్టులో శిక్ష పడిన తొలి అధ్యక్షుడిగా ట్రంప్ చరిత్రలో నిలిచిపోనున్నారు. అమెరికా అధ్యక్షుడు కాబోతున్నందున తనపై కేసును కొట్టివేయాలని ట్రంప్ చేసిన అభ్యర్థనను జడ్జి తిరస్కరించారు. శిక్షకు చట్టపరమైన అడ్డంకులు ఏమీ లేవని, ఈనెల 20న అమరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయడానికి ముందు ట్రంప్‌కు శిక్ష విధించడం తన బాధ్యత అని జడ్జి స్పష్టం చేశారు. ఈ కేసుకు సంబంధించి 34 అంశాలలో రికార్డులు తారుమారు చేసినట్టు కూడా ట్రంప్‌పై అభియోగాలు నమోదయ్యాయి. గతేడాది మేలో ట్రంప్‌ను కోర్టు ఈ కేసులో దోషిగా తేల్చింది. గతేడాది నవంబరు 5న ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత కేసు విచారణను జడ్జి మెర్చన్ నిలిపివేసి, తీర్పును నిరవధికంగా వాయిదా వేశారు.



పాడేరులో కమ్మేసిన పొగమంచు

ఏజెన్సీ గజగజ

- అరకులోయలో 4.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత

పాడేరు, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతాల్లో చలి గజగజ వణికిస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. శనివారం అరకులోయలో 4.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే జి.మాడుగులలో 4.5, డుంబ్రిగుడలో 5.7, జీకే వీధిలో 5.8, పాడేరులో 5.9, హుకుంపేటలో 6, పెదబయలులో 7, చింతపల్లిలో 7.2, అనంతగిరిలో 7.9, ముంచంగిపుట్టులో 9.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం తొమ్మిది గంటల వరకూ దట్టంగా మంచు కురుస్తోంది. సాయంత్రం నాలుగు గంటల నుంచే చలి మొదలవుతోంది.

					(పోలయ్య					
777				0.34	ప్రళయకావేరిరాములమ్మ (తిరుపతి)	452	408	450	404	
778				0.34	నాగన్నగారిజానకమ్మ (పోలయ్య)	452	408	450	404	
779				0.18	అవులజనకమ్మ (రేశయ్య)	452	408	450	404	
780				0.34	అవులగోవిందమ్మ (పెంచలయ్య)	452	408	450	404	
781				0.15	అవులజనకమ్మ (రేశయ్య)	452	408	450	404	
782				0.07	వాయిలపోలమ్మ (రామక్రిష్ణ)	452	408	450	404	
783				0.34	వాయిలవరమ్మ (జాలయ్య	452	408	450	404	
784				0.26	వాయిలపోలమ్మ (రామక్రిష్ణ)ష్ణ	452	408	450	404	
785	451	4.720	అసైన్మెంట్	0.34	వాయిలవరమ్మ (జాలయ్య)	452	408	450	404	
786				0.33	అవులలంకమ్మ (రామయ్య)	452	408	450	404	
787				0.34	అవులసుజాత (ఈశ్వరయ్య)	452	408	450	404	
788				0.34	అవులరాజమ్మ (పెంచలయ్య)	452	408	450	404	
789				0.34	అవులపద్మ (బాబు)	452	408	450	404	
790				0.34	అవులఅన్నమ్మ (పిచ్చు)	452	408	450	404	
791				0.27	ప్రళయకావేరిమంగమ్మ (రాంబాబు)	452	408	450	404	
792				0.34	అవులరమణమ్మ (రాజయ్య)	452	408	450	404	
793				0.06	ప్రళయకావేరిమంగమ్మ (రాంబాబు)	452	408	450	404	
794					ఇతరులు	453	450	472	404	
795					పొన్నతిరాదయ్య (సుబ్బయ్య)	453	450	472	404	
796	452	10.200	అసైన్మెంట్	10.20	అవులపోలమ్మ (తాతయ్య)	453	450	472	404	
797					అవులసుగుణ (వెంకటేశ్వర్లు)	453	450	472	404	
798					అవులలలిత (శివ)	453	450	472	404	
799					అవులపావని (విజయకుమార్)	453	450	472	404	
800					వాయిలగోవిందమ్మ (యాదగిరి)	453	450	472	404	
801					అవులపోలమ్మ (తాతయ్య)	453	450	472	404	
802				0.34	ప్రళయకావేరిమంగమ్మ (నరసింహం)	456	452	454	403	
803				0.34	ప్రళయకావేరిపద్మ (యాదగిరి)	456	452	454	403	
804				0.34	ప్రళయకావేరితిరుపతమ్మ (తారారావు)	456	452	454	403	
805				0.34	బసంగారిలక్ష్మమ్మ(జాలయ్య	456	452	454	403	
806				0.34	బసంగారిమంగమ్మ (తిరుపతి)	456	452	454	403	
807				0.34	అవులవిమల (నరసింహారావు)	456	452	454	403	
808	453	7.420	అసైన్మెంట్	0.34	అక్కంగారిబుజ్జమ్మ (గోపాల్)	456	452	454	403	
809				0.34	వాయిలభుపాపతి (రాములు)	456	452	454	403	
810				0.34	వాయిలభుపాపతి (రాములు)	456	452	454	403	
811				0.34	ప్రళయకావేరిఈశ్వరమ్మ (నరసింహా)	456	452	454	403	
812				0.34	వాయిలలక్ష్మమ్మ (కోటేశ్వరరావు)	456	452	454	403	
813				0.34	ప్రళయకావేరికుమారి (బాలకృష్ణ)	456	452	454	403	
814				0.34	ప్రళయకావేరిరాములమ్మ (జయరాం)	456	452	454	403	
815				3.00	ఇతరులు	456	452	454	403	
816					ఇతరులు	455	452	471	453	
817	454	6.350	అసైన్మెంట్	6.35	ఇతరులు	455	452	471	453	
818					ఇతరులు	455	452	471	453	
819					బసంగారిమంగమ్మ (తిరుపతి)	455	452	471	453	
820					వాయిలవసంత (యేసుబాబు)	455	452	471	453	
821					వాయిలఎలిజబెత్ (జగ్గరయ్య)	455	452	471	453	
822					వాయిలరావమ్మ (పోలయ్య)	455	452	471	453	
823					అవులఆర్తి (నవీన్)	455	452	471	453	
824					వాయిలరావమ్మ (పోలయ్య)	455	452	471	453	
825					వాయిలదనలక్ష్మి (వినయాదగిరి)	455	452	471	453	
826					వాయిలజాలమ్మ (యేసురత్నం)	455	452	471	453	
827					వాయిలధనలక్ష్మి (వినయాదగిరి)	455	452	471	453	
828					అవులపోలమ్మ (యానాది)	455	452	471	453	
829					అవులపోలమ్మ (యానాది)	455	452	471	453	
830					బసంగారిలక్ష్మి (పోలయ్య)	455	452	471	453	
831					అవులబుజ్జమ్మ (ఆదినారాయణ)	455	452	471	453	
832					అవులబుజ్జమ్మ (ఆదినారాయణ)	455	452	471	453	
833					బసంగారిమంగమ్మ (కనకయ్య)	455	452	471	453	
834					అవులమంగమ్మ (తిరుపతి)	455	452	471	453	
835					వాయిలవెంకమ్మ (శ్రీను)	455	452	471	453	
836					వాయిలఎలిజబెత్ (జగ్గరయ్య)	455	452	471	453	
837				1.04	ఇతరులు	456	454	470	403	
838				0.92	ఇతరులు	456	454	470	403	
839				0.92	ఇతరులు	456	454	470	403	
840				0.90	ఇతరులు	456	454	470	403	
841	455	10.170	అసైన్మెంట్	0.91	ఇతరులు	456	454	470	403	
842				0.91	ఇతరులు	456	454	470	403	
843				0.91	ఇతరులు	456	454	470	403	
844				0.91	పర్వతిచిన్న నరసింహం (కొండయ్య)	456	454	470	403	
845				0.91	ఇతరులు	456	454	470	403	
846				0.92	ఇతరులు	456	454	470	403	
847				0.92	ఇతరులు	456	454	470	403	
848				0.40	ఆలాతిరుపాలు (శ్రీ)	458	455	456	403-1	
849				0.54	ఆలాతిరుపాలు (శ్రీ)	458	455	456	403-1	
850				0.96	ఇతరులు	458	455	456	403-1	
851				0.96	ఇతరులు	458	455	456	403-1	
852				0.33	పర్తిరమణయ్య (కొండయ్య)	458	455	456	403-1	
853				0.71	పర్తిరమణయ్య (కొండయ్య)	458	455	456	403-1	
854				0.96	పొన్నతిఆదినారాయణ	458	455	456	403-1	
855	457	9.780	అసైన్మెంట్	0.96	బొల్లానాగేశ్వర రావు	458	455	456	403-1	
856				0.31	బొల్లావెంకట్రావు (రామస్వామి)	458	455	456	403-1	
857				0.65	బొల్లావెంకట్రావు (రామస్వామి)	458	455	456	403-1	
858				0.94	పర్తిపుష్పావతి (నారాయణ)	458	455	456	403-1	
859				0.94	కొవ్వూరుఓంకారయ్య (శ్రీ)	458	455	456	403-1	
860				0.91	ఇతరులు					
861				0.96	పొన్నాతిముగ్గయ్య (పాపయ్య)	467	457	468	399-2	
862				0.96	వేమూరిసత్యవతి (వైశ్యాం)	467	457	468	399-2	
863				0.99	పొన్నాతిఆంజనేయులు (పాపయ్య)	467	457	468	399-2	
864	458	6.930	అసైన్మెంట్	0.99	చేబ్రభద్రయ్య (సుబ్బయ్య)	467	457	468	399-2	
865				0.99	అల్లరామలక్ష్మమ్మ (కొండయ్య)	467	457	468	399-2	
866				0.96	పర్తిదుర్గయ్య (వెంగయ్య)	467	457	468	399-2	
867				1.08	ఇతరులు					
868					పర్వతరెడ్డినాగసుశీలమ్మ (Err)	460	467	466	399-1	
869	459	7.360	అసైన్మెంట్	7.36	పర్వతరెడ్డివెం శ్రీనివాసులురె (శ్రీ)	460	467	466	399-1	
870					పర్వతరెడ్డివెంకట కృష్ణారెడ్డి (శ్రీ)	460	467	466	399-1	
871					ప్రళయకావేరిగోవిందమ్మ (అగ్గయ్య)	460	467	466	399-1	
872					ప్రళయకావేరిజయమ్మ (ఏడుకొండలు)	460	467	466	399-1	
873					ప్రళయకావేరిజాలమ్మ (శ్రీనివాసులు)	460	467	466	399-1	
874					ప్రళయకావేరిబుజ్జమ్మ (పోతయ్య)	460	467	466	399-1	
875					ప్రళయకావేరివెంకయ్య (పోతయ్య)	460	467	466	399-1	
876					అక్కంగారిరాములమ్మ(పోలయ్య)	460	467	466	399-1	
877					వాయిలబుజ్జమ్మ (పొన్నుస్వామి)	460	467	466	399-1	
878					నాగన్నగారిదామిని (శివాజీ)	460	467	466	399-1	
879					ప్రళయకావేరిజాలమ్మ (పెద్ద వెంకటేశ్వర్లు)	460	467	466	399-1	
880					అక్కంగారి మారయ్య (జాలయ్య)	460	467	466	399-1	
881					ప్రళయకావేరిసరస్వతి (జాలయ్య)	460	467	466	399-1	
882					ప్రళయకావేరిసీతాదేవి (నాగేంద్ర బాబు)	460	467	466	399-1	
883					ప్రళయకావేరిఈశ్వరమ్మ (జయరామ్)	460	467	466	399-1	
884					ప్రళయకావేరిమంగమ్మ (గోవిందు)	460	467	466	399-1	
885					ప్రళయకావేరిపోలమ్మ (రమణయ్య)	460	467	466	399-1	
886					ప్రళయకావేరిజాలమ్మ (అగ్గయ్య)	460	467	466	399-1	
887				1.32	పొన్నతిశ్రీలక్ష్మి (దళపతిరావు)	462	460	464	398	
888	461	3.980	అసైన్మెంట్	2.66	పర్వతరెడ్డినాగ సుశీలమ్మ (వెంకటరమణారెడ్డి)	462	460	464	398	
889				0.66	పర్వతరెడ్డినాగ సుశీలమ్మ (వెంకటరమణారెడ్డి)	474	461	463	399	
890	462	7.340	అసైన్మెంట్	3.34	పర్వతరెడ్డిశ్రీనివాసులు రెడ్డి (వెంకటరమణారెడ్డి)	474	461	463	399	
891				3.34	పర్వతరెడ్డివెంకటకృష్ణారెడ్డి (వెంకటరమణారెడ్డి)	474	461	463	399	
892				0.18	ప్రళయకావేరిపాపమ్మ (పెద వీర రాఘవులు)	461	459	465	398-3	
893				0.18	వాయిలవిజయమ్మ (సింహాద్రి)	461	459	465	398-3	
894				0.18	ప్రళయకావేరిమంగమ్మ (రమణయ్య)	461	459	465	398-3	
895				0.18	ప్రళయకావేరినాగలక్ష్మి (నీలా బాబు)	461	459	465	398-3	
896				0.19	ప్రళయకావేరిలక్ష్మి (హరికృష్ణ)	461	459	465	398-3	
897				0.18	కాటంగారిలక్ష్మమ్మ (నాగేశ్వర రావు)	461	459	465	398-3	
898	460	3.780	అసైన్మెంట్	0.20	ప్రళయకావేరిసుజాత (పోలయ్య)	461	459	465	398-3	
899				0.36	ప్రళయకావేరిభవాని (శివకుమార్)	461	459	465	398-3	
900				0.18	వాయిలసుబ్బమ్మ (పాపయ్య)	461	459	465	398-3	
901				0.18	వాయిలమల్లీశ్వరమ్మ (మాధవ్)	461	459	465	398-3	
902				0.18	ప్రళయకావేరిపద్మ (వెంకటేశ్వర్లు)	461	459	465	398-3	
903				0.18	ప్రళయకావేరిపద్మ (వెంకటేశ్వర్లు)	461	459	465	398-3	
904				0.18	ప్రళయకావేరిబుజ్జమ్మ (పాపయ్య)	461	459	465	398-3	

(మిగతా 15వ పేజీలో)

116 ఏళ్ల బామ్మ మృతి

» ప్రపంచంలో అత్యంత వృద్ధురాలిగా గుర్తింపు



ఈ ఫొటోలో కనిపిస్తున్న బామ్మ పేరు టొమికో ఇటూకా. జపాన్‌కు చెందిన ఈమె ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా పేరుగాంచారు. 116 ఏళ్ల వయసున్న ఈమె డిసెంబరు 29న కన్నుమూసినట్టు శనివారం ప్రకటించారు. 1908 మే 23న ఈమె.. అషియా సిటీకి సమీపంలోని ఒసాకాలో జన్మించారు. గత ఏడాది ఆగస్టులో 117 ఏళ్ల స్పెయిన్ దేశస్థురాలు బ్రన్యాస్ మొరేరా మృతి చెందడంతో ఇటూకాను ప్రపంచంలోనే అత్యంత వృద్ధ మహిళగా గుర్తించారు. ఇదిలా ఉండగా.. సెప్టెంబరు నాటికి జపాన్‌లో వందేళ్ల అంతకన్నా ఎక్కువ వయసున్న వారి సంఖ్య 95వేలకు పైగా ఉన్నట్టు తెలుస్తోంది. వీరిలో 88 శాతం మంది మహిళలేనట.

కుటుంబ సభ్యుల పీఆర్ దరఖాస్తులకు బ్రేక్

» కెనడాలో ట్రూడో ప్రభుత్వ కీలక నిర్ణయం

టొరంటో, జనవరి 4: కెనడాలోని జస్టిన్ ట్రూడో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫ్యామిలీ క్లాస్ స్ట్రీమ్ కింద తల్లిదండ్రులు, అవ్వాతాతల కోసం కొత్తగా శాశ్వత నివాస (పీఆర్) దరఖాస్తుల స్వీకరణను నిలిపివేసింది. ఇమిగ్రేషన్, శరణార్థులు, పౌరసత్వ శాఖ మంత్రి మార్క్ మిల్లర్ తదుపరి మార్గదర్శకాలు జారీ చేసే వరకూ ఈ నిబంధన నిరవధికంగా అమలులో ఉంటుందని తెలిపింది. శుక్రవారం కెనడా గెజిట్‌లో ప్రచురించిన నోటిఫికేషన్ ప్రకారం.. తాజా ఆదేశాలు 2025 జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయి. ప్రస్తుతానికి 2024లో వచ్చిన దరఖాస్తులను మాత్రమే ఇమిగ్రేషన్ అండ్ సిటిజన్‌షిప్ విభాగం ప్రాసెస్ చేయనుంది. వీటి సంఖ్యను కూడా 15వేలకు పరిమితం చేసింది. తల్లిదండ్రులను, వృద్ధులైన అవ్వా తాతలను శాశ్వతంగా కెనడాకు తీసుకురావాలని భావించే భారత సంతతికి చెందిన కుటుంబాలకు ట్రూడో ప్రభుత్వ నిర్ణయం ఇబ్బందికరంగా పరిణమించనుంది.

లోయలో పడిన ఆర్మీ వాహనం

» కశ్మీర్‌లో నలుగురు సైనికుల మృతి, ముగ్గురికి గాయాలు

జమ్మూ, జనవరి 4: జమ్మూకశ్మీర్‌లో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పహారా కాసేందుకు వెళుతున్న ఓ ఆర్మీ వాహనం బందిపొరాలోని సదర్ కూట్ పాయన్ వద్ద అదుపు తప్పి లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు సైనికులు మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. ఘటనా స్థలిలోనే ఇద్దరు జవాన్లు మృతి చెందగా.. క్షతగాత్రులను బందిపొరా జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యుల సూచన మేరకు శ్రీనగర్‌కు తరలించారు. శ్రీనగర్‌లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన ముగ్గురు సైనికుల పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వారు వెల్లడించారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఇండిగో విమానం అత్యవసర ల్యాండింగ్

శంషాబాద్ రూరల్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ముంబై నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఇండిగో విమానాన్ని సాంకేతిక లోపం కారణంగా శంషాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు ముంబై ఎయిర్‌పోర్టు నుంచి 144 మంది ప్రయాణికులతో టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఇండిగో విమానం ఇంజన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో, పైలట్లు శంషాబాద్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే వారు ఇతర విమానాలకు ల్యాండింగ్, టేకాఫ్‌ను నిలిపివేసి ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు అనుమతిచ్చారు. ఈ విమానం రాత్రి 8 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంజనీర్లు, సమస్యను పరిష్కరించడంతో శుక్రవారం రాత్రి 10.47 గంటలకు విమానం విశాఖపట్నం వెళ్లింది.

చలికోటుపై క్యూఆర్ కోడ్..స్కాన్ చేస్తే రైల్ టికెట్

» మహాకుంభమేళా కోసం రైల్వే శాఖ వినూత్న ఆలోచన

ప్రయాగ్‌రాజ్, జనవరి 4: మహాకుంభమేళాను మహోన్నతంగా నిర్వహించడానికి భారతీయ రైల్వే కూడా తన వంతు కృషి చేస్తోంది. లక్షలాదిగా తరలి వచ్చే భక్తులు రైళ్ల టికెట్ల కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే అవసరం లేకుండా క్యూర్ కోడ్ ద్వారా వాటిని పొందేలా ఉత్తర మధ్య రైల్వే ఏర్పాట్లు చేసింది. దీని కోసం తొలిసారి తన సిబ్బందికి క్యూర్ కోడ్ ముద్రించిన జాకెట్స్ (చలికోట్లు) అందించింది. ఇవి ధరించిన సిబ్బంది స్టేషన్ ప్రాంగణంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో ఉండి ప్రయాణికులకు సహకరిస్తారు. వారి ధరించిన జాకెట్ వెనుక ఉండే క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయడం ద్వారా రైల్వేకు చెందిన యూటీఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దానితో రెండో తరగతి రైలు టికెట్లను సులువుగా కొనుగోలు చేయవచ్చు.

ఢిల్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితా విడుదల

న్యూఢిల్లీ, జనవరి 4: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఢిల్లీలో బీజేపీ 29 మంది అభ్యర్థులతో తొలి జాబితా ప్రకటించింది. న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీపడుతున్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్‌పై మాజీ ఎంపీ పర్వేశ్ వర్మను బరిలోకి దించింది. ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నుంచి షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్ పోటీపడుతున్నారు. దీంతో ఇక్కడ త్రిముఖ పోరు నెలకొంది. ఢిల్లీ సీఎం అతీశీపై కల్కాజీలో మాజీ ఎంపీ రమేశ్ బిధూరీని బీజేపీ పోటీకి నిలిపింది. బీజేపీ విడుదల చేసిన 29 మంది జాబితాలో 8 మంది కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల నుంచి వచ్చిన సీనియర్ నేతలు ఉన్నారు. బీజేపీలో చేరిన ఆప్ మంత్రులు కైలాశ్ గెహ్లోత్, రాజ్‌కుమార్ ఆనంద్‌లకు టికెట్లు లభించాయి. ఆప్ ఇప్పటికే మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా కాంగ్రెస్ 48 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఇదిలా ఉండగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ పోటీ చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు.

తల్లిదండ్రులను సరిగ్గా చూడకుంటే..

గిఫ్ట్‌డీడ్ ఆస్తుల రద్దు: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జనవరి 4: గిఫ్ట్‌డీడ్ కింద ఆస్తులను రాసిచ్చాక.. తల్లిదండ్రుల సంరక్షణను విస్మరించి, వారి బాగోగులు చూడని బిడ్డల నుంచి ఆ ఆస్తులను తిరిగి పొందే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తల్లిదండ్రులు, వృద్ధుల నిర్వహణ(పోషణ), సంక్షేమ చట్టం ఆ అధికారాన్ని ఇస్తుందని జస్టిస్ సి.టి.రవికుమార్, జస్టిస్ సంజయ్ కరోల్‌ల ధర్మాసనం తేల్చిచెప్పింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. మధ్యప్రదేశ్‌లోని చిత్తార్‌పూర్‌కు చెందిన వృద్ధ దంపతులు.. తమ కొడుక్కి కొంత ఆస్తిని గిఫ్ట్‌డీడ్ రూపంలో బదిలీ చేశారు. వారి బాగుగోలు చూసుకోని ఆ కొడుకు, మిగతా ఆస్తిని కూడా రాసివ్వాలంటూ దాడులు మొదలు పెట్టాడు. దీంతో ఆ వృద్ధ మహిళ తొలుత సబ్-డివిజనల్ మెజిస్ట్రేట్‌ను ఆశ్రయించి, న్యాయం పొందారు. మెజిస్ట్రేట్ ఆ గిఫ్ట్‌డీడ్‌ను రద్దు చేసి, ఆస్తిపై వృద్ధ దంపతుల హక్కులను పునరుద్ధరించారు. కొడుకు హైకోర్టులో అప్పీల్‌కు వెళ్లగా.. సింగిల్ బెంచ్ వద్ద వృద్ధ దంపతులకు న్యాయం జరిగినా.. డివిజన్ బెంచ్ మాత్రం గిఫ్ట్‌డీడ్ రద్దు సాధ్యం కాదని తేల్చిచెప్పింది. దీంతో బాధిత మహిళ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 23 ప్రకారం.. వృద్ధుల బాగోగులను పట్టించుకోని పిల్లలకు ఇచ్చిన గిఫ్ట్‌డీడ్ దానంతట అదే(డీమ్డ్ టు బి) రద్దవుతుందని స్పష్టం చేసింది. గిఫ్ట్‌డీడ్ ద్వారా ఆ వృద్ధ దంపతులు తమ కుమారుడికి ఇచ్చిన ఆస్తిని, తిరిగి వారి పేరిట పునరుద్ధరించింది. వచ్చే నెలాఖరులోగా ఆస్తి బదలాయింపు జరగాలని ఆదేశాలు జారీ చేసింది.

ఉబర్‌కు రూ. 54 వేల జరిమానా

న్యూఢిల్లీ, జనవరి 4: ఉబర్ ఇండియాకు వినియోగదారుల కోర్టు షాకిచ్చింది. సేవల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు వినియోగదారుడికి రూ. 54వేలు చెల్లించాలని ఆదేశించింది. దక్షిణ ఢిల్లీకి చెందిన ఓ డాక్టర్ 2021 నవంబరు 29న ఇండోర్ వెళ్లడానికి విమాన టికెట్ బుక్ చేసుకున్నాడు. ఉదయం 3.15 గంటలకు ఇందిరా గాంధీ ఎయిర్‌పోర్టుకు బయలుదేరడానికి ఉబర్ క్యాబ్‌ను బుక్ చేశాడు. ఎంతకీ క్యాబ్ రాకపోవడంతో డ్రైవర్‌కు ఫోన్‌చేశాడు. కానీ సదరు డ్రైవర్ స్పందించలేదు. దీంతో ఉబర్ కస్టమర్ కేర్‌కు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదు. మరో ట్యాక్సీ మాట్లాడుకొని ఎయిర్‌పోర్టుకు వెళ్లాడు. అప్పటికే తాను ఎక్కాల్సిన విమానం వెళ్లిపోయింది. దీంతో ఆ డాక్టర్.. వినియోగదారుల ఫోరంలో ఉబర్ ఇండియాపై దావా వేశాడు. కోర్టు ఉబర్‌కు రూ.54 వేల ఫైన్ విధించింది. ఇంకో విమాన టికెట్‌కు అయిన ఖర్చు రూ. 24 వేలు, మానసిక క్షోభకు రూ.30 వేలు చెల్లించాలని ఆదేశించింది.

(14వ పేజీ తరువాయి)

905				0.18	ప్రళయకావేరివరలక్ష్మి (శ్రీను	461	459	465	398-3
906				1.05	ఇతరులు	461	459	465	398-3
907					వేమూరిపద్మావతి (సుబ్బారావు లేట్)	బంగాళాఖాతం	464	494	462
908					మారంరెడ్డివెంకటలక్ష్మిప్లారెడ్డి (రామలింగారెడ్డి)	బంగాళాఖాతం	464	494	462
909	463	7.200	అసైన్మెంట్	7.20	వాయిలపుల్లయ్య (శ్రీ)	బంగాళాఖాతం	464	494	462
910					తిక్కవరపువేణుగోపాల్ రెడ్డి (లేట్ నరసారెడ్డి)	బంగాళాఖాతం	464	494	462
911				0.73	వేమూరిపద్మావతి (సుబ్బారావు లేట్)	463	465	493	467
912	464	5.700	అసైన్మెంట్	2.50	కొండూరిజలమ్మ (బాబురావు)	463	465	493	467
913				2.47	కొండూరిభవాని (శ్రీనివాసరావు)	463	465	493	467
914	470	6.050	అసైన్మెంట్	6.05	ఇతరులు	469	471	486	455
915				1.00	ఎండేటివెంకయ్య (శ్రీ)	470	472	485	454
916				0.34	ప్రళయకావేరినరసమ్మ (ఏడుకొండలు)	470	472	485	454
917				0.34	ఆవులబుజ్జమ్మ (రామక్రిష్ణ)	470	472	485	454
918				0.34	ఆవులమంగమ్మ (సోమయ్య)	470	472	485	454
919	471	7.470	అసైన్మెంట్	0.34	ఆవులరమణమ్మ (బాబు)	470	472	485	454
920				0.34	వాయిలపోలమ్మ (ఈశ్వరయ్య)	470	472	485	454
921				0.34	వాయిలతిరుపతమ్మ (శ్రీను	470	472	485	454
922				0.34	కాటంగారివెంకటమ్మ (బాబు)	470	472	485	454
923				0.34	కాటంగారిజయలక్ష్మి (శ్రీను	470	472	485	454
924				0.34	కాటంగారిరమాదేవి (రాజాబాబు)	470	472	485	454
925				0.34	వాయిలలక్ష్మమ్మ (కోటేశ్వరరావు)	470	472	485	454
926				0.34	ఆవులసుజాత (ఏడుకొండలు)	470	472	485	454
927				0.34	కొమరినరసమ్మ (ప్రసాద్)	470	472	485	454
928				0.34	ఆవులలక్ష్మి (గోవిందు)	470	472	485	454
929				0.34	ఆవులపోలమ్మ (కోటయ్య)	470	472	485	454
930				0.34	ఆవులమమత (అభిమన్యు)	470	472	485	454
931				0.34	ఆవులరమణమ్మ (రమేష్)	470	472	485	454
932				0.34	ఆవులకళ్యాణి (రాములు)	470	472	485	454
933				0.34	ఆవులకాంతమ్మ (పెంచలయ్య)	470	472	485	454
934				0.34	ఆవులజయమ్మ (ప్రసాద్)	470	472	485	454
935				0.01	ఇతరులు	470	472	485	454
936					గొరుగట్టుపోలయ్య (చంద్రయ్య)	422	476	479	431
937					పొన్నాతిఆంజనేయులు (పాపయ్య)	422	476	479	431
938					ఇసనకపూరికృష్ణ (వెంకయ్య	422	476	479	431
939					కతిరెడ్డి శేషాద్రిరెడ్డి (శ్రీ)	422	476	479	431
940	475	9.31	అసైన్మెంట్	5.64	మైలారిలంకమ్మ (కోటయ్య)	422	476	479	431
941					ఇతరులు	422	476	479	431
942					యేలూరునరసింహం (సముద్రాలు)	422	476	479	431
943					ఆవులరవణమ్మ (బాబు)	422	476	479	431
944					ఆవులరవణమ్మ (బాబు)	422	476	479	431
945					గొరుగట్టురమణమ్మ (శ్రీ)	422	476	479	431
946	476	8.660	అసైన్మెంట్	1.00	వాయిలకామాక్షయ్య (శ్రీ)	475	440	477	435
947				0.27	వాయిలచినసోమయ్య (ఓరుగల్లు)	475	440	477	435
948				0.25	వాయిలపోలయ్య (ఓరుగల్లు)	475	440	477	435
949				0.25	వాయిలఓరుగల్లు (రామస్వామి)	475	440	477	435
950				0.25	ప్రళయకావేరిరాయుడు (నారయ్య)	475	440	477	435
951				0.25	ప్రళయకారిగోవిందు (పోలయ్య)	475	440	477	435
952				0.25	సామంజిపార్వతీశం (వెంకటేశ్వర్లు)	475	440	477	435
953				0.25	సామంజరామయ్య (సోమయ్య)	475	440	477	435
954				0.24	సాగనగారివెంకటేశ్వర్లు (పెద కొండయ్య)	475	440	477	435
955				0.24	వాయిలమస్తాన్ (పెదపోలయ్య)	475	440	477	435
956				0.24	వాయిలమునెయ్య (రామయ్య)	475	440	477	435
957				0.20	ప్రళయకావేరితాతయ్య (పెద గోవిందు)	475	440	477	435
958				0.24	ఆవులమల్లయ్య (నరసింహం)	475	440	477	435
959				0.26	యల్లంగారిరామయ్య (శ్రీ)	475	440	477	435
960				0.24	వాయిలముత్యాలు (రామయ్య)	475	440	477	435
961				0.24	ప్రళయకావేరిముసలయ్య (అంకయ్య)	475	440	477	435
962				0.20	ప్రళయకావేరిగోవిందు (పోలయ్య)	475	440	477	435
963				0.20	ప్రళయకావేరియాదగిరి (అంకయ్య)	475	440	477	435
964				0.25	కొండూరుగోవిందు (సోమయ్య)	475	440	477	435
965				0.25	ఆవులరామయ్య (పోలయ్య)	475	440	477	435
966				0.25	ప్రళయకావేరివెంకటేశ్వర్లు (రామయ్య)	475	440	477	435
967				0.22	ప్రళయకావేరిఅంకయ్య (తాతయ్య)	475	440	477	435
968				0.20	ప్రళయకావేరిగోవిందరాజు (పోలయ్య)	475	440	477	435
969				0.22	ఆవులజయమ్మ (--)	475	440	477	435
970				0.22	ఆవులసోమయ్య (పోలయ్య)	475	440	477	435
971				0.25	ఆవులపోలయ్య (పెద్ద నరసింహం)	475	440	477	435
972				0.25	వాయిలవెంకటేశ్వర్లు (చినసోమయ్య)	475	440	477	435
973				0.25	ప్రళయకావేరిముత్యాలు (తాతయ్య)	475	440	477	435
974				0.20	కాటంగారిచినగోవిందు (పోలయ్య)	475	440	477	435
975				0.20	కాటంగారిచినగోవిందు (Err)	475	440	477	435
976				0.20	బసంగారిచినజాలయ్య (శ్రీ)	475	440	477	435
977				0.20	ప్రళయకావేరిసోమయ్య (శ్రీ)	475	440	477	435
978				0.20	ప్రళయకావేరిసన్యాసయ్య (పోతయ్య)	475	440	477	435
979				0.22	ప్రళయకావేరిముత్యాలు (తాతయ్య)	475	440	477	435
980				0.01	ఇతరులు	475	440	477	435
981				0.30	ప్రళయకావేరిసోమయ్య (గోవిందు)	478	440	517	476
982				0.20	వాయిలగోవిందరెడ్డి (ముసలయ్య)	478	440	517	476
983				0.20	వాయిలనరసింహా (పోలయ్య)	478	440	517	476
984				0.20	వాయలలక్ష్మయ్య (శ్రీ)	478	440	517	476
985	477	11.170	అసైన్మెంట్	0.25	వాయిలరమణమ్మ (గోవిందు)	478	440	517	476
986				0.25	వాయిలరెండవ తిరుపాలు (శ్రీ)	478	440	517	476
987				0.25	వాయిలపోలయ్య (శ్రీ)	478	440	517	476
988				0.25	వాయిలవెంకటేశ్వర్లు (సోమయ్య)	478	440	517	476
989				0.25	వాయిలశెట్టి (శ్రీ)	478	440	517	476
990				0.25	వాయిలసోమయ్య (ఓరుగల్లు)	478	440	517	476
991				0.25	వాయిలపోలయ్య (సోమయ్య)	478	440	517	476
992				0.40	వాయిలతిరుపాలు (శ్రీ)	478	440	517	476
993				0.25	వాయిలసోమయ్య (శ్రీ)	478	440	517	476
994				0.25	ఆవులపోట్లయ్య (శ్రీ)	478	440	517	476
995				0.25	వాయిలపెదబుజ్జయ్య (శ్రీ)	478	440	517	476
996				0.25	బసంగారి నరసింహా (శ్రీ)	478	440	517	476
997				0.25	ప్రళయకావేరిసోమయ్య (శ్రీ)	478	440	517	476
998				0.25	వాయిలవెంకటేశ్వర్లు (చినసోమయ్య)	478	440	517	476
999				0.25	వాయిలతాతయ్య (కుమారయ్య)	478	440	517	476
1000				0.25	వాయిలరెండవ పోలయ్య (శ్రీ)	478	440	517	476
1001				0.25	వాయిలమస్తాను (పోలయ్య)	478	440	517	476
1002				0.25	వాయిలరెండవ పోలయ్య (శ్రీ)	478	440	517	476
1003				1.00	నాగసగారిశ్రీనివాసులు (కల్లయ్య)	478	440	517	476
1004				0.25	నాగసగారిశ్రీనివాసులు (కల్లయ్య)	478	440	517	476
1005				0.24	ప్రళయకావేరిబుల్లెయ్య (అంజయ్య)	478	440	517	476
1006				0.24	కాటంగారితిరుపాలు (తాతయ్య)	478	440	517	476
1007				0.24	కాటంగారితాతయ్య (నరసింహం)	478	440	517	476
1008				0.24	ప్రళయకావేరిపోలమ్మ (రామలింగయ్య)	478	440	517	476
1009				0.24	వాయిలశేషయ్య (శ్రీ)	478	440	517	476
1010				0.22	నాగసగారిగోవిందమ్మ (శ్రీ)	478	440	517	476
1011				0.17	వాయిలరామస్వామి (ఓరుగల్లు)	478	440	517	476
1012				0.25	వాయిలపోలయ్య (రామయ్య)	478	440	517	476
1013				0.22	నాగసగారిలక్ష్మమ్మ (కల్లయ్య)	478	440	517	476
1014				0.26	వాయిలచినసోమయ్య (ఓరుగల్లు)	478	440	517	476
1015				0.25	ఆవులనరసింహం (నరసింహం)	478	440	517	476
1016				0.20	వాయిలచినసోమయ్య (ఓరుగల్లు)	478	440	517	476
1017				0.20	వాయిలనరసింహా (పోలయ్య)	478	440	517	476
1018				0.15	ప్రళయకావేరివెంకటేశ్వర్లు (శ్రీ)	478	440	517	476
1019				0.20	వాయిలలక్ష్మయ్య (అంకయ్య)	478	440	517	476
1020				1.05	ఇతరులు	478	440	517	476
1021				1.00	వాయిలరామస్వామి (ఓరుగల్లు)	479	477	513	475
1022				0.20	వాయిలయాదగిరి (శ్రీ)	479	477	513	475
1023				0.20	ప్రళయకావేరిపోలయ్య (శ్రీ)	479	477	513	475
1024				0.20	వాయిలఆదిరెడ్డి (శ్రీ)	479	477	513	475
1025				0.20	ప్రళయకావేరిరాయుడు (శ్రీ)	479	477	513	475

(మిగతా 16వ పేజీలో)

'అణు' శక్తిమంతుడు ఇక లేరు!

- ప్రఖ్యాత అణు శాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం కన్నుమూత
- అనారోగ్యంతో ముంబైలో తుదిశ్వాస
- రెండు పోఖ్రాన్ అణు పరీక్షల్లోనూ కీలకం
- సూపర్ కంప్యూటర్లు, నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్‌కు సైద్ధాంతిక తోడ్పాటు
- మోదీ, చంద్రబాబు, ఖర్గే నివాళులు



చిదంబరం చేపట్టిన పదవులు

1990-93 : బాబా ఆటమిక్ రిసెర్చ్ సెంటర్ (బార్క్) డైరెక్టర్
1993-2000 : అణుశక్తి కమిషన్ చైర్మన్, కేంద్ర వైజ్ఞానిక శాఖ కార్యదర్శి, బోర్డు ఆఫ్ గవర్నర్స్ ఆఫ్ ద ఇంటర్నేషనల్ ఆటమిక్ ఎనర్జీ ఏజెన్సీ చైర్మన్
2001-08 : కేంద్ర ప్రభుత్వానికి శాస్త్రీయ ముఖ్య సలహాదారు.

న్యూఢిల్లీ, జనవరి 4 : భారత అణు కార్యక్రమ రూపశిల్పి రాజగోపాల చిదంబరం (88) మరణించారు. ముంబైలోని జస్‌లోక్ ఆస్పత్రిలో అనారోగ్యంతో ఆయన శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిని భారత్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ (బీఏఈ) సంస్థ ధ్రువీకరించింది. భారత్ జరిపిన రెండు అణు పరీక్షల్లోనూ అణుశాస్త్రవేత్తగా ఆయన పాలుపంచుకోవడం విశేషం. రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ హయాంలో 1974లో ఒకటి, మరో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయా సారథ్యంలో 1998లో మరొకటి జరపడం అప్పట్లో సంచలనం రేపింది. దేశంలో అణ్వాయుధ కార్యక్రమాన్ని అభివృద్ధి చేయడంలోనూ చిదంబరం పాత్ర ఉంది. కేంద్ర ప్రభుత్వానికి శాస్త్రీయ ముఖ్య సలహాదారుగాను, పలు సంస్థలకు సారథిగాను 17 ఏళ్లు చిదంబరం సేవలు అందించారు.

వైజ్ఞానిక శిఖరం..

తమిళనాడులో 1936లో రాజగోపాల చిదంబరం జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం మీరట్‌లోని సనాతన ధర్మ హైస్కూలులో పూర్తిచేశారు. చెన్నైలోని మైలాపూర్‌లోని పీఎస్ విద్యాలయంలో ఎనిమిది నుంచి ఇంటరు వరకు చదివారు. అనంతరం ప్రెసిడెన్సీ కాలేజీలో బీఎస్సీ పూర్తిచేశారు. బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో చేరి పీహెచ్‌డీ చేశారు. బాబా ఆటమిక్ రిసెర్చ్ సెంటరులో (బార్క్) 1963లో చేరి.. 1990 నాటికి ఆ సంస్థ డైరెక్టరుగా ఎదిగారు. అతిభార లోహాల భౌతికశాస్త్రం (హై ప్రెజర్ ఫిజిక్స్), పరమాణు, స్ఫటికాకార శాస్త్రం (క్రిస్టలోగ్రఫీ), మెటీరియల్ సైన్స్‌లో కొత్త కోణాలు ఆయన ఆవిష్కరించారు. వైజ్ఞానిక సముదాయానికి చెందినవారి అవగాహనను ఆయన పరిశోధనలు విస్తృతం చేశారు. భారత్‌లో మోడ్రన్ మెటీరియల్ సైన్స్‌కు ఆయన ఆద్యుడు. ఇంధనాలు, ఆరోగ్య సంరక్షణ; వ్యూహాత్మక రంగంలో స్వీయసమృద్ధి వంటి అంశాల్లో తిరుగులేని ఆవిష్కరణలు ఆయన అందించారు. ఆయనను ప్రపంచ స్థాయి భౌతిక శాస్త్రవేత్తగా పరిగణించేవారు. దేశీయ పద్ధతుల్లో సూపర్ కంప్యూటర్లను అభివృద్ధి చేయడంలోనూ, నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్ ఏర్పాటులోను సైద్ధాంతిక సహకారం అందించారు. జాతీయాభివృద్ధికి వైజ్ఞానిక, సాంకేతిక జ్ఞానాన్ని జోడించాలని గట్టిగా కోరుకున్నవారిలో ఆయన ముఖ్యుడు. ఆయనను 1975లో పద్మశ్రీ, 1999లో పద్మవిభూషణ్ పురస్కారాలు వరించాయి. పలు విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో ఆయనను సత్కరించాయి.

ప్రముఖుల నివాళులు

భారత అణు కార్యక్రమ నిర్మాణంలో ప్రధాన భూమిక చిదంబరం పోషించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ వైజ్ఞానిక, వ్యూహాత్మక సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఆయన అత్యుత్తమ భాగస్వామ్యం అందించారని కొనియాడారు. దేశం నిర్వహించిన రెండు అణు పరీక్షల్లో ఆయన పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అలాంటి శాస్త్రవేత్తను కోల్పోవడం విచారకరమని 'ఎక్స్'లో పేర్కొన్నారు. అణుశక్తి కమిషన్ సారథిగా పలు వ్యూహాత్మక అస్త్రాలను మనకు ఆయన అందించారని కేంద్రం వైజ్ఞానిక, సాంకేతిక మంత్రిత్వ శాఖ మంత్రి జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. అద్భుతమైన వైజ్ఞానిక మేధస్సును దేశం కోల్పోయిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అన్నారు. వైజ్ఞానిక, సాంకేతిక క్షేత్రాల్లో చిదంబరం విశిష్ట వ్యక్తి అని, ఆయన చొరవతోనే వ్యూహాత్మక రంగంలో భారత్ స్వయంశక్తిని సంతరించుకున్నదని అణుశక్తి విభాగం కార్యదర్శి అజిత్‌కుమార్ మొహంతీ కొనియాడారు. అసంఖ్యాక శాస్త్రవేత్తలు, ఇంజనీర్లను నడిపించిన నిబద్ధ మార్గదర్శి, స్ఫూర్తిదాయక నాయకుడు, వైతాళికుడి రూపంలో చిదంబరం సదా గుర్తుండిపోతారని అణుశక్తి కమిషన్ ఒక ప్రకటనలో పేర్కొంది.

కాఫీ, టీలతో క్యాన్సర్‌కు చెక్!

- అమెరికా అధ్యయన కర్తల వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 4: 'హే.. చాయ్ గుటుక్కున తాగరాభాయ్!'- అంటూ విరామ సమయాల్లోనే కాదు.. తరచుగా అవకాశం ఉన్న ప్రతిసారీ టీతోపాటు కాఫీలు కూడా తాగడం మంచిదని చెబుతున్నారు పరిశోధకులు. ఇలా తరచుగా కాఫీలు, టీలు తాగేవారిలో తల, మెడ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుముఖం పడతాయని అంటున్నారు. అంతేకాదు, నోరు, గొంతు, స్వరపేటిక క్యాన్సర్‌లను సైతం టీ, కాఫీలు అరికట్టే అవకాశం ఉందని వెల్లడిస్తున్నారు. ఈ అధ్యయనానికి సంబంధించిన పలు విషయాలను అమెరికన్ క్యాన్సర్ సొసైటీ 'క్యాన్సర్' అనే జర్నల్‌లో ప్రచురించింది. మొత్తంగా 14 అధ్యయనాల నుంచి సేకరించిన సమాచారాన్ని దీనిలో పొందుపరిచింది. 'ఇంటర్నేషనల్ హెడ్ అండ్ నెక్ క్యాన్సర్ ఎపిడెమాలజీ కన్సార్టియం' ఈ అధ్యయనాలను నిర్వహించింది. మొత్తం 9,500 మంది తల, మెడ క్యాన్సర్ రోగులను పరీక్షించడంతోపాటు క్యాన్సర్ నుంచి బయటపడిన 15,700 మందిని సైతం అధ్యయనం చేసింది. నిత్యం కాఫీ, టీలు తీసుకుంటున్న వారిలో మెడ, తల క్యాన్సర్ లక్షణాలు తగ్గుముఖం పట్టినట్టు అధ్యయనకర్తలు పేర్కొన్నారు.

అధ్యయనం వివరాలు ఇవీ..

- అసలు కాఫీ తాగని వారితో పోల్చుకుంటే.. రోజుకు నాలుగు కప్పుల కాఫీ తీసుకునేవారిలో 17% క్యాన్సర్ కారకాలు తగ్గుముఖం పడతాయి.
- రోజూ ఎక్కువ మొత్తంలో కాఫీ తీసుకునే వారిలో నోటి క్యాన్సర్ లక్షణాలు 30 శాతం తక్కువగా ఉంటే గొంతు క్యాన్సర్ కారకాలు 22 శాతం తక్కువగా ఉన్నాయి.
- నిత్యం 3-4 కప్పుల కాఫీ తాగేవారికి గొంతు కింది భాగంలో వచ్చే 'హైపోఫారింజీల్' క్యాన్సర్ లక్షణాలు 41 శాతం తక్కువగా ఉంటాయి. రోజుకు ఒక్క కప్పయినా టీ తాగేవారిలో 9% తల, మెడ క్యాన్సర్ కారకాలు తక్కువగా ఉంటాయి. అయితే.. అదే పనిగా టీ తాగినా ఇబ్బందులు తప్పవని అధ్యయనం వెల్లడించింది. ఎక్కువ మోతాదులో టీ తాగేవారిలో 'హైపోఫారింజీల్' క్యాన్సర్ లక్షణాలు 38% ఎక్కువగా ఉంటాయని హెచ్చరించింది.

వాడే ఇంధనం ఆధారంగా వాహనాలకు స్టిక్కర్లు



న్యూఢిల్లీ, జనవరి 4: కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా దేశ రాజధానికి ఆవల ఉన్న ప్రాంతాల్లోని వాహనాలకు కూడా రంగుల స్టిక్కర్లు అతికించే విషయాన్ని పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. వాహనంలో ఉపయోగించే ఇంధనం ఆధారంగా రాజధాని ప్రాంతంలోని వాహనాలకు రంగుల స్టిక్కర్లను అతికించాలని గతంలో ఆదేశించింది. దాని ప్రకారం పెట్రోలు/సీఎన్‌జీతో నడిచే వాహనాలపై లైట్ బ్లూ కలర్ స్టిక్కర్‌ను, డీజిల్‌తో నడిచే వాహనాలకు ఆరెంజ్ స్టిక్కర్‌ను అతికించాల్సి ఉంటుంది. వాయు నాణ్యత 'పూర్ క్వాలిటీ' అని నివేదిక వచ్చిన రోజుల్లో కాలుష్యాన్ని బాగా వెదజల్లే వాహనాలు ఢిల్లీలోకి రాకుండా అడ్డుకునేందుకు ఈ స్టిక్కర్లు ఉపయోగపడతాయి. రాజధానికి చుట్టుపక్కల ఉన్న రాష్ట్రాల్లో దీన్ని అమలు చేయాలంటూ వచ్చిన ఫిర్యాదులపై శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. రంగుల స్టిక్కర్లను ఇతర రాష్ట్రాలకు కూడా వర్తింపజేసే విషయాన్ని పరిశీలిస్తామని పేర్కొంది.

(15వ పేజీ తరువాయి)

1026				0.20	ప్రళయకావేరియాదగిరి (ఫ్రీ)	479	477	513	475	
1027				0.20	నాగసగారియాదగిరి (రామయ్య)	479	477	513	475	
1028	478	10.080	అసైన్మెంట్	0.20	నాగసగారిరామయ్య (పెను కొండయ్య)	479	477	513	475	
1029				0.20	ప్రళయకావేరిగోవిందయ్య (తోటయ్య)	479	477	513	475	
1030				1.00	వాయిలసోమయ్య (ఓరుగల్లు)	479	477	513	475	
1031				0.20	ప్రళయకావేరితోటయ్య (రాములు)	479	477	513	475	
1032				0.20	వాయిలగోవిందయ్య (ముసలయ్య)	479	477	513	475	
1033				0.20	నాగసగారిచిన పోలయ్య (ఫ్రీ)	479	477	513	475	
1034				0.20	కోడురులామయ్య (పోతయ్య)	479	477	513	475	
1035				0.20	నాగసగారిచినపోమ్మ (లక్ష్మయ్య)	479	477	513	475	
1036				0.20	నాగసగారిసోమయ్య (ఫ్రీ)	479	477	513	475	
1037				0.20	వాయిలరమణమ్మ (గోవిందు)	479	477	513	475	
1038				0.20	నాగసగారిముత్యాలు (ఫ్రీ)	479	477	513	475	
1039				0.20	నాగసగారిపోలయ్య (రామయ్య)	479	477	513	475	
1040				0.20	వాయిలరామయ్య (ఫ్రీ)	479	477	513	475	
1041				0.20	అవులనరసింహం (చిన నరసింహం)	479	477	513	475	
1042				0.20	ప్రళయకావేరిఅగ్గయ్య (పోలయ్య)	479	477	513	475	
1043				0.27	నాగసగారిపోలయ్య (రామయ్య)	479	477	513	475	
1044				0.23	వాయిలలక్ష్మమ్మ (సోమయ్య)	479	477	513	475	
1045				0.25	వాయిలచిన బుజ్జయ్య (ఫ్రీ)	479	477	513	475	
1046				0.22	కొండూరుయానాది (చిన వెంకయ్య)	479	477	513	475	
1047				0.22	గాతుగట్లపోలయ్య (ఫ్రీ)	479	477	513	475	
1048				0.20	సక్కాలక్ష్మయ్య (కోటయ్య)	479	477	513	475	
1049				0.20	వాయిలరామయ్య (కుమారయ్య)	479	477	513	475	
1050				0.37	వాయిలరామయ్య (ఫ్రీ)	479	477	513	475	
1051				0.37	ప్రళయకావేరినరసింహం (తాతయ్య)	479	477	513	475	
1052				0.20	అవులపోలయ్య (పెద్ద నరసింహం)	479	477	513	475	
1053				0.20	ప్రళయకావేరిసుబ్బయ్య (పార్వతయ్య)	479	477	513	475	
1054				0.20	వాయిలసోమయ్య (ఫ్రీ)	479	477	513	475	
1055				0.20	అవులబొట్లయ్య (ఫ్రీ)	479	477	513	475	
1056				0.20	అవులచినపోలయ్య (సోమయ్య)	479	477	513	475	
1057				0.20	వాయిలశెట్టి (నరసింహం)	479	477	513	475	
1058				0.20	వాయిలసోమయ్య	479	477	513	475	
1059				0.35	ఇతరులు	479	477	513	475	
1060				1.00	కొండూరునరసింహం (వెంకటేశ్వర్లు)	421	428	480	422	
1061				1.00	అట్లసుబ్బయ్య (ఫ్రీ)	421	428	480	422	
1062				1.00	అట్లవెంకయ్య (ఫ్రీ)	421	428	480	422	
1063	479	6.500	అసైన్మెంట్	1.00	అవులయాదగిరి (ఫ్రీ)	421	428	480	422	
1064				1.40	నాగన్నగారిదామిని (శివాజి)	421	428	480	422	
1065				1.10	ఇతరులు	421	428	480	422	
1066				1.00	ఇతరులు	417	478	441	479	
1067				1.00	ఇతరులు	417	478	441	479	
1068	480	6.180	అసైన్మెంట్	1.00	ఇతరులు	417	478	441	479	
1069				1.00	ఇతరులు	417	478	441	479	
1070				2.18	ఇతరులు	417	478	441	479	
1071					జపూడిమాల్యాద్రి (నారాయణ)	490	488	501	488	
1072					వాయిలపెదపోలయ్య (పోలయ్య)	490	488	501	488	
1073					నాగన్నగారివరలక్ష్మి (ప్రసాద్)	490	488	501	488	
1074	489	5.900	అసైన్మెంట్	5.90	ఇతరులు	490	488	501	488	
1075					ఇతరులు	490	488	501	488	
1076					నాగన్నగారిసంజీవ రావు (వెంకటేశ్వర్లు)	490	488	501	488	
1077					వాయిలపెదపోలయ్య (పోలయ్య)	490	488	501	488	
1078				2.34	బొమ్మిరెడ్డిరమణమ్మ (వెంకారెడ్డి)	499	489	500	467	
1079	490	6.010	అసైన్మెంట్	2.66	నాగన్నగారిభాగ్యలక్ష్మి (రమణయ్య)	499	489	500	467	
1080				0.64	నాగన్నగారిసంజీవ రావు (వెంకటేశ్వర్లు)	499	489	500	467	
1081				0.37	ఇతరులు	499	489	500	467	
1082	491	6.850	అసైన్మెంట్	1.70	మద్దిలింజయ్య (రోశయ్య)	492	490	499	466	
1083				0.67	మద్దిరవి (వెంకయ్య)	492	490	499	466	
1084				4.48	వాయిలబుజ్జమ్మ (యాదగిరి)	492	490	499	466	
1085					సామాంజలింకయ్య (యానాది)	493	491	497	465	
1086					ప్రళయకావేరిలక్షమయ్య(సోమయ్య)	493	491	497	465	
1087	492	9.4	అసైన్మెంట్	6.26	పాముంజీవిద్మా (బాబు)	493	491	497	465	
1088					మద్దిసంపూర్ణమ్మ (అంజయ్య)	493	491	497	465	
1089					కాటంగారి మంగమ్మ (తిరుపతి)	493	491	497	465	
1090	509	6.15	అసైన్మెంట్	2.68	మద్దిశేషమ్మ (పోలమ్మ)	506	510	1555	508	
1091	517	5.65	అసైన్మెంట్	1.13	ప్రళయకావేరిముత్తయ్య (ఫ్రీ)	516	518	1250	444	
1092					ప్రళయకావేరిముత్తయ్య (ఫ్రీ)	516	518	1250	444	
1093					ప్రళయకావేరిఅరుణమ్మ (తాతయ్య)	519	521	780	440	
1094	520	4.030	అసైన్మెంట్	4.03	ఇతరులు	519	521	780	440	
1095					ఇతరులు	519	521	780	440	
1096					ఇతరులు					
1097				0.32	యల్లంగారికాంతమ్మ (మహేశ్వరరావు)	499	489	500	467	
1098				0.31	ఇతరులు	499	489	500	467	
1099				0.31	ఉప్పాలవరలక్ష్మమ్మ (మనోహర్)	499	489	500	467	
1100				0.31	ఉప్పాలవరలక్ష్మమ్మ (మనోహర్)	499	489	500	467	
1101	522	6.210	అసైన్మెంట్	0.31	ఇతరులు	499	489	500	467	
1102				0.30	వాయిలమంగమ్మ (వెంకటేశ్వర్లు)	499	489	500	467	
1103				0.31	వాయిలనరసమ్మ (పోలయ్య)	499	489	500	467	
1104				0.30	వాయిలమంగమ్మ (ఒరగల్లు)	499	489	500	467	
1105				0.30	వాయిలగోవిందు (చిన సోమయ్య)	499	489	500	467	
1106				0.30	వాయిలగోవిందు (చిన సోమయ్య)	499	489	500	467	
1107				0.30	ప్రళయకావేరిమంగమ్మ (పోలయ్య)	499	489	500	467	
1108				0.32	యల్లంగారికాంతమ్మ (మహేశ్వరరావు)	499	489	500	467	
1109				0.30	వాయిలపోలమ్మ (రాములు)	499	489	500	467	
1110				0.30	వాయిలపోలమ్మ (రాములు)	499	489	500	467	
1111				0.30	వాయిలతిరుపతమ్మ (దాసు)	499	489	500	467	
1112				0.27	ఇతరులు	499	489	500	467	
1113				0.27	యల్లంగారికాంతమ్మ (మహేశ్వరరావు)	499	489	500	467	
1114				0.27	పంతంగియశోద (లక్ష్మి నారాయణ)	499	489	500	467	
1115				0.27	ఇతరులు	499	489	500	467	
1116				0.27	ఉప్పాలవరలక్ష్మమ్మ (మనోహర్)	499	489	500	467	
1117				0.27	పంతంగియశోద (లక్ష్మి నారాయణ)	499	489	500	467	
1118				0.30	కొండూరుకనకమ్మ (చిన్న పోలయ్య)	499	489	500	467	
1119				0.31	ప్రళయకావేరిఅరుణమ్మ (పోతయ్య)	499	489	500	467	
1120				0.31	అవులపోలమ్మ (ప్రభుదాసు)	499	489	500	467	
1121				0.30	ప్రళయకావేరిమంగమ్మ (సోమయ్య)	499	489	500	467	
1122	523	5.040	అసైన్మెంట్	0.30	ప్రళయకావేరిఅరుణమ్మ (పోతయ్య)	499	489	500	467	
1123				0.19	ప్రళయకావేరిలక్ష్మి (భాస్కర్)	499	489	500	467	
1124				0.19	పాముంజీమంగమ్మ (వెంకటేశ్వర్లు)	499	489	500	467	
1125				0.14	ప్రళయకావేరినరసమ్మ (నరసింహ)	499	489	500	467	
1126				0.30	కొండూరుకనకమ్మ (చిన్న పోలయ్య)	499	489	500	467	
1127				0.31	కొండూరుకనకమ్మ (చిన్న పోలయ్య)	499	489	500	467	
1128				0.26	కొండూరుసుశీలమ్మ (గోవిందు)	499	489	500	467	
1129				0.31	ప్రళయకావేరితిరుపతమ్మ (యర్రయ్య)	499	489	500	467	
1130				0.31	ప్రళయకావేరిజ్యోతి కుమారి (హరిప్రసాద్)	499	489	500	467	
1131				0.31	పాటూరివీరమ్మ (చిరంజీవి)	499	489	500	467	
1132				0.31	చిన్నింగారిమల్లీశ్వరి (శ్రీను)	499	489	500	467	
1133				0.31	ప్రళయకావేరిభూదేవమ్మ (బలయ్య)	499	489	500	467	
1134				0.58	ఇతరులు	499	489	500	467	
1135				0.21	కుర్రుమంగమ్మ (నరసింహం)	499	489	500	467	
1136				0.30	యల్లంగారిహైమావతి (పెల్లులు)	499	489	500	467	
1137				0.31	అవులబుజ్జమ్మ (సోమయ్య)	499	489	500	467	
1138				0.31	అవులబుజ్జమ్మ (సోమయ్య)	499	489	500	467	
1139				0.30	అవులనరసింహం (సోమయ్య)	499	489	500	467	
1140				0.31	సాముంజిరామయ్య (చిన్న సోమయ్య)	499	489	500	467	
1141	524	5.740	అసైన్మెంట్	0.31	సాముంజిరామయ్య (చిన్న సోమయ్య)	499	489	500	467	
1142				0.99	ఇతరులు	499	489	500	467	
1143				0.35	నాగన్నగారిఅగ్గిమ్మ (వెంకటేశ్వర్లు)	499	489	500	467	
1144				0.40	ప్రళయకావేరిమంగమ్మ (బాబు)	499	489	500	467	
1145				0.31	ప్రళయకావేరిఅరుణమ్మ (బాబు)	499	489	500	467	
1146				0.04	ప్రళయకావేరిఅరుణమ్మ (బాబు)	499	489	500	467	
1147				0.15	కాటంగారిలక్ష్మమ్మ (తాతయ్య)	499	489	500	467	
1148				0.31	కాటంగారిలక్ష్మమ్మ (తాతయ్య)	499	489	500	467	
1149				0.22	కుర్రపోలమ్మ (పోలయ్య)	499	489	500	467	
1150				0.30	కొండూరుసుశీలమ్మ (గోవిందు)	499	489	500	467	

(మిగతా 17వ పేజీలో)



భారత్‌లో మత విద్వేష మంటలు

- ప్రపంచంలోనే అత్యంత తీవ్రం.. 198 దేశాల్లో భారత్‌కు తొలిస్థానం
- తర్వాతి స్థానాల్లో నైజీరియా, సిరియా, పాకిస్థాన్
- వెల్లడించిన ప్యూ రీసెర్చ్ సెంటర్

న్యూఢిల్లీ, జనవరి 4: సామాజిక జీవనంలో మతవిద్వేషం బుసలు కొడుతున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని ప్యూ రీసెర్చ్ సెంటర్ తాజా నివేదిక వెల్లడించింది. 2022 సంవత్సరంలో మొత్తం 198 దేశాల్లో పరిస్థితులను అధ్యయనం చేసిన ప్యూ సంస్థ తాజాగా ఆ వివరాలతో ఒక నివేదికను విడుదల చేసింది. 'సామాజిక వర్గాల మధ్య శత్రుత్వ భావన' (ఎస్‌హెచ్‌ఐ) ఇండెక్స్‌లో గరిష్ఠంగా 10 పాయింట్లకుగాను భారత్ 9.3 పాయింట్లతో తొలి స్థానంలో ఉందని ఈ నివేదిక తెలిపింది. తర్వాత స్థానాల్లో వరుసగా నైజీరియా (8.7), సిరియా (8.1), పాకిస్థాన్ (7.9), ఇరాక్ (7.8), ఈజిప్టు (7.4), ఆఫ్గనిస్థాన్ (7.3) నిలిచాయి. 7.2 పాయింట్లకన్నా ఎక్కువ ఉన్న దేశాలను సామాజిక అశాంతి అత్యధిక స్థాయిలో నెలకొన్న దేశాలుగా ప్యూ సంస్థ వర్గీకరిస్తుంది. మతం కారణంగా ఒక వర్గం ప్రజల్ని వేధింపులకు గురి చేయటం, మూకదాడులు జరపటం, ఉగ్రవాదం, మిలిటెంట్ చర్యలు, మతమార్పిళ్లపై ఉద్రిక్తతలు, మతపరమైన సంకేతాలు, వేషధారణపై ఆంక్షలు వంటి అంశాల ప్రాతిపదికన ఎస్‌హెచ్‌ఐ ఇండెక్స్‌లో దేశాలకు స్కోరు కేటాయిస్తారు. ఒక నిర్దిష్ట మతంపై లేదా కొన్ని మతాలపై ప్రభుత్వం నిర్బంధం విధించే అంశం ఆధారంగా ప్యూ సంస్థ జీఆర్ఐ అనే మరో ఇండెక్స్‌ను రూపొందించింది. ఈ ఇండెక్స్‌లో భారత్ పరిస్థితి కొంత మెరుగ్గానే ఉన్నట్లు తెలిపింది. జీఆర్ఐ ఇండెక్స్‌లో 10 పాయింట్లకుగాను భారత్‌కు 6.4 స్కోరు చేసింది. 6.6 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లు ఉన్న దేశాలను అత్యధిక ప్రమాదంలో ఉన్న దేశాలుగా ప్యూ వర్గీకరిస్తుంది. వీటిలో 8.4 పాయింట్లతో ఈజిప్టు తొలిస్థానంలో నిలవగా.. తదుపరి స్థానాల్లో ఆఫ్గనిస్థాన్ (8.2), ఇరాన్ (8.2), సిరియా (7.9), ఇండొనేషియా (7.9) ఉన్నాయి. ఎస్‌హెచ్‌ఐ, జీఆర్ఐ ఇండెక్స్‌లు రెండింటినీ పరిగణనలోకి తీసుకుంటే.. 25 దేశాల్లో పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని తెలిపింది. వాటిలో భారత్, నైజీరియా, సిరియా, పాకిస్థాన్, ఇరాక్ తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయి. 62% దేశాల్లో జీఆర్ఐ, ఎస్‌హెచ్‌ఐ స్కోరు తక్కువగా లేదా సాధారణ స్థాయిల్లో ఉంది. వీటిలో కెనడా, దక్షిణ కొరియా తదితర దేశాలున్నాయి. 16% దేశాల్లో జీఆర్ఐ చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ ఎస్‌హెచ్‌ఐ తక్కువగా ఉంది. అంటే, ప్రభుత్వ ఆంక్షల తీవ్రత అధికం కానీ, ప్రజల మధ్య మతపరమైన ఉద్రిక్తతలు లేవు. ఈ దేశాల్లో చైనా, క్యూబా ఉన్నాయి. 10% దేశాల్లో జీఆర్ఐ తక్కువగా ఉన్నప్పటికీ.. ఎస్‌హెచ్‌ఐ ఎక్కువగా నమోదైంది. అంటే, ప్రభుత్వ ఆంక్షలు లేకపోయినా మైనారిటీల మీద విద్వేషం ఎక్కువగా ఉన్నాయి. ఇటువంటి దేశాల్లో బ్రెజిల్, ఫిలిప్పీన్స్ మొదలైనవి ఉన్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ఆందోళనకర పరిస్థితి

2021తో పోల్చితే జీహెచ్ఐ అత్యధికం నుంచి అధికం ఉన్న దేశాల సంఖ్య 55 నుంచి 59కి పెరిగింది. కాగా, 2007లో ప్యూ తన సర్వే నివేదికలను విడుదల చేయటం ప్రారంభించినప్పుడు.. ప్రపంచంలో 40 దేశాలు మాత్రమే మతపరమైన వివక్ష, ఉద్రిక్తతలు అత్యధికంగా ఉన్న జాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వాటి సంఖ్య 45కి పెరిగింది. కాగా, మతపరమైన సమూహాలపై ప్రభుత్వ పరంగా ఆంక్షలు ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయాయని, 198 దేశాలకుగాను 186 దేశాల్లో ఈ పరిస్థితి ఉందని ప్యూ నివేదిక వెల్లడించింది. అమెరికాకు చెందిన ప్యూ రీసెర్చ్ సెంటర్ వివిధ దేశాల్లో పరిస్థితులను సామాజిక అంశాలవారీగా విశ్లేషించి నివేదికలు విడుదల చేస్తుంది.



గతఏడాది రికార్డుస్థాయిలో 109 మందికి రేడియోఫ్రీక్వెన్సీ క్యాథటర్ అబ్లేషన్ చికిత్స చేయడంతో కేక్ కట్ చేస్తున్న నిమ్స్ వైద్యులు

గుండె దడకు చెక్

- నిమ్స్‌లో రేడియోఫ్రీక్వెన్సీ క్యాథటర్ అబ్లేషన్
- 2024లో రికార్డుస్థాయిలో 109 మందికి చికిత్స
- రోగుల్లో 50 ఏళ్లలోపు వారే ఎక్కువ మంది
- గుండె దడకు ఎక్కువకాలం మందులు వాడినా ముప్పే
- కార్డియాలజిస్టు డాక్టర్ సాయి సతీష్ వెల్లడి

హైదరాబాద్ సిటీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): గుండె దడ.. ఇది పన్నెండేళ్ల పిల్లల నుంచి వృద్ధుల వరకు ఏ వయస్సు వారైనా ఎదుర్కొనే సమస్య! నిమిషానికి 60 నుంచి 70 సార్లు కొట్టుకోవాల్సిన గుండె 150 నుంచి 200 సార్లు కొట్టుకుంటుంది. కొన్నిసార్లు ప్రాణాపాయ స్థితి ఏర్పడవచ్చు. ఇలాంటి రోగులకు వెంటనే 'రేడియోఫ్రీక్వెన్సీ క్యాథటర్ అబ్లేషన్' చికిత్స అవసరం. ఇది గుండె దడకు శాశ్వత పరిష్కారం అందిస్తుందని నిమ్స్ వైద్యులు తెలిపారు. నిమ్స్‌లో గత ఏడాది రికార్డు స్థాయిలో 109 మందికి ఈ చికిత్స అందించామని కార్డియాలజిస్టు డాక్టర్ ఓరుగంటి సాయి సతీష్ తెలిపారు. శనివారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇతర హృద్రోగ వైద్య నిపుణులతో కలిసి మాట్లాడారు. గత ఇరవై ఏళ్లలో 1,100 నుంచి 1,200 మందికిపైగా బాధితులకు చికిత్స అందించి ఆరోగ్యవంతులను చేశామని తెలిపారు. వీరిలో 12 ఏళ్ల నుంచి 80 ఏళ్ల వారి వరకు ఉన్నారని, 50 ఏళ్లలోపు వారే ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. గుండె దడకు చికిత్స తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. 'సాధారణంగా గుండె నిమిషానికి 60 నుంచి 70 సార్లు కొట్టుకుంటుంది. కానీ ఇది అకస్మాత్తుగా 150 వరకు, ఒక్కోసారి 200 కూడా మించిపోతుంది. గుండెలో రెండు రకాల సర్క్యూట్లు ఉంటాయి. కొందరిలో సింగిల్ పాత్‌వే ఉండగా, మరి కొందరిలో అదనపు పాత్‌వే ఉంటుంది. రెండు పాత్‌వేల నుంచి వేగంగా విద్యుత్ సరఫరా అయినప్పుడు గుండె స్పందనలు పెరుగుతాయి. కొందరికి పుట్టుకతోనే ఈ సమస్య ఉంటుంది. దీన్ని 'వోల్ఫ్‌పార్కిన్‌సన్ వైట్ సిండ్రోమ్'గా వ్యవహరిస్తారని తెలిపారు. దీని వల్ల ఛాతీలో నొప్పి, ఆయాసం, కళ్లు తిరగడం వంటి ఇబ్బందులు ఏర్పడతాయని చెప్పారు.

చికిత్స ఇలా... గుండె దడకు నిమ్స్‌లో అధునాతన వైద్య పరికరాల సాయంతో చికిత్సను అందిస్తామని డాక్టర్ సాయి సతీష్ తెలిపారు. 'ఈ చికిత్స కోసం మూడు రోజుల పాటు ఆస్పత్రిలో ఉండాల్సి వస్తుంది. గుండె దడతో ముప్పు ఉన్న బాధితులకు 3డీ మ్యాపింగ్‌తో, కాస్త తక్కువ దడ ఉన్న వారికి 2డీ మ్యాపింగ్‌తో చికిత్స అందిస్తాం. ఎలక్ట్రిక్ సర్క్యూట్ ద్వారా గుండె దడ పెరుగుతుంది. ఇది ఎక్కడి నుంచి ఎలా వస్తోంది, కారణాలను నిర్ధారిస్తాం. దాని వల్ల ఎంత ముప్పు ఉందో అంచనా వేసి చికిత్స అందిస్తాం. గుండె దడ ఉన్న వారు ఎక్కువ కాలం మందులు వాడినా ముప్పు పొంచి ఉంటుంది. వారికి రేడియోఫ్రీక్వెన్సీ క్యాథటర్ అబ్లేషన్ ఒక్కటే మార్గం. ఈ విధానంలో అదనపు విద్యుత్ తరంగాలను నిరోధించి సాధారణ స్థితికి తీసుకొస్తాం. ఈ చికిత్స తర్వాత రోగి ఎలాంటి మందులు వాడాల్సిన అవసరం ఉండద'ని వివరించారు. తెలంగాణ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఆర్బీసీ, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్, సీజీహెచ్‌సీ హెల్త్ కార్డులు ఉన్న వారికి ఉచితంగా రేడియోఫ్రీక్వెన్సీ క్యాథటర్ అబ్లేషన్ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హేమంత్, సీనియర్ రెసిడెంట్ వైద్యులు సూరజ్, అమర్నాథ్, త్యాగు, సమాద్, పురుషోత్తం, అజయ్ కశ్యప్ పాల్గొన్నారు.

(16వ పేజీ తరువాయి)

1151				0.31	యల్లంగారిపోలమ్మ (చిన నాగూరు)	499	489	500	467	
1152				0.31	యల్లంగారిపోలమ్మ (చిన నాగూరు)	499	489	500	467	
1153				0.31	ప్రళయకావేరిపోల మ్మ (గోవిందు)	499	489	500	467	
1154				0.36	యల్లంగారిలక్ష్మమ్మ (ఏడుకొండలు)	499	489	500	467	
1155				0.36	యల్లంగారిలక్ష్మమ్మ (ఏడుకొండలు)	499	489	500	467	
1156				0.35	కాటంగారిగోవిందమ్మ (సంజీవ రావు)	499	489	500	467	
1157				0.32	వాయిలముత్యాల మ్మ (పార్వతయ్య)	499	489	500	467	
1158				0.36	వాయిలముత్యాల మ్మ (పార్వతయ్య)	499	489	500	467	
1159				0.36	ప్రళయకావేరిమస్తాన మ్మ (శ్రీను)	499	489	500	467	
1160	525	6.840	అసైన్మెంట్	0.35	ప్రళయకావేరిమస్తాన మ్మ (శ్రీను)	499	489	500	467	
1161				0.30	పామంజిపొట్టియ్య (బుజ్జయ్య)	499	489	500	467	
1162				0.15	ఇతరులు	499	489	500	467	
1163				0.20	ఇతరులు	499	489	500	467	
1164				0.33	ఆవులకృష్ణమ్మ (రాతయ్య)	499	489	500	467	
1165				0.35	పామంజిపొట్టియ్య (బుజ్జయ్య)	499	489	500	467	
1166				0.27	ప్రళయకావేరిమస్తాన మ్మ (శ్రీను)	499	489	500	467	
1167				0.34	ఆవులపద్మ (గోవిందు)	499	489	500	467	
1168				0.31	ప్రళయకావేరిలక్ష్మ మ్మ (వెంకటేశ్వర్లు)	499	489	500	467	
1169				0.35	ప్రళయకావేరిపద్మ (వెంకయ్య)	499	489	500	467	
1170				0.36	ప్రళయకావేరిలక్ష్మ మ్మ (వెంకటేశ్వర్లు)	499	489	500	467	
1171				0.38	ప్రళయకావేరివెంకటే శ్వర్లు (సోమయ్య)	499	489	500	467	
1172				0.37	కాటంగారిపాపమ్మ (నాగరాజు)	499	489	500	467	
1173				0.36	కాటంగారిపాపమ్మ (నాగరాజు)	499	489	500	467	
1174				0.17	ప్రళయకావేరిలక్ష్మి (బాస్కర్)	499	489	500	467	
1175				0.32	ఇతరులు	499	489	500	467	
1176				0.32	ఇతరులు	499	489	500	467	
1177				0.32	కాటంగారిమంగమ్మ (తిరుపతి)	499	489	500	467	
1178				0.32	కాటంగారిగోవిందమ్మ (సుబ్బారావు)	499	489	500	467	
1179				0.32	ప్రళయకావేరిలక్ష్మి గిరిజ (నరసింహం)	499	489	500	467	
1180				0.32	ప్రళయకావేరితిరుప తమ్మ (వెంకటేశ్వర్లు)	499	489	500	467	
1181				0.32	ప్రళయకావేరితిరుప తమ్మ (వెంకటేశ్వర్లు)	499	489	500	467	
1182	526	6.430	అసైన్మెంట్	0.33	ప్రళయకావేరినరస మ్మ (నరసింహ)	499	489	500	467	
1183				0.35	ప్రళయకావేరిరాహేల మ్మ (రాతయ్య)	499	489	500	467	
1184				0.33	ప్రళయకావేరిమేరి (తిమోతి)	499	489	500	467	
1185				0.20	పామంజిమంగమ్మ (వెంకటేశ్వర్లు)	499	489	500	467	
1186				0.33	ప్రళయకావేరిరమణ మ్మ (వెంకటేశ్వర్లు)	499	489	500	467	
1187				0.33	ప్రళయకావేరిపోల మ్మ (రాతయ్య)	499	489	500	467	
1188				0.22	ప్రళయకావేరిపద్మ (వెంకయ్య)	499	489	500	467	
1189				0.32	ప్రళయకావేరిగోవింద మ్మ (జ్ఞానయ్య)	499	489	500	467	
1190				0.32	ఇతరులు	499	489	500	467	
1191				0.32	ప్రళయకావేరిగోవింద మ్మ (జ్ఞానయ్య)	499	489	500	467	
1192				0.32	కాటంగారిలక్ష్మమ్మ (రాతయ్య)	499	489	500	467	
1193				0.32	ఇతరులు	499	489	500	467	
1194				0.01	ఇతరులు	499	489	500	467	
1195				0.91	వాయిలవెంకటేశ్వర్లు (చినసోమయ్య)	528	తుమ్మలపెంట	434	22	
1196				0.67	ప్రళయకావేరిచిన్న వెంకటేశ్వర్లు (శ్రీ)	528	తుమ్మలపెంట	434	22	
1197				0.78	వాయిలవెంకటేశ్వర్లు (చినసోమయ్య)	528	తుమ్మలపెంట	434	22	
1198				0.55	ప్రళయకావేరివెంకటే శ్వర్లు (రామయ్య)	528	తుమ్మలపెంట	434	22	
1199				0.56	సామంజరామయ్య (సోమయ్య)	528	తుమ్మలపెంట	434	22	
1200	527	6.350	అసైన్మెంట్	0.56	వాయివరామయ్య (శ్రీ)	528	తుమ్మలపెంట	434	22	
1201				0.51	వాయిలలక్ష్మమ్మ (సోమయ్య)	528	తుమ్మలపెంట	434	22	
1202				0.58	పామంజిసోమయ్య (శ్రీ)	528	తుమ్మలపెంట	434	22	
1203				0.58	వాయిలసుబ్బయ్య (శ్రీ)	528	తుమ్మలపెంట	434	22	
1204				0.59	ప్రళయకావేరిరామ య్య (శ్రీ)	528	తుమ్మలపెంట	434	22	
1205				0.06	ఇతరులు	528	తుమ్మలపెంట	434	22	
1206					కాటంగారిరామయ్య (పెద సుబ్బయ్య)	528	తుమ్మలపెంట	434	22	
1207					ప్రళయకావేరిపార్వత మ్మ (శ్రీ)	528	తుమ్మలపెంట	434	22	
1208	528	5.580	అసైన్మెంట్	5.58	ప్రళయకావేరిసుబ్బ య్య (పార్వతయ్య)	528	తుమ్మలపెంట	434	22	
1209					వాయిలజయమ్మ (శ్రీ)	528	తుమ్మలపెంట	434	22	
1210					కుర్జుగోవిందమ్మ (శ్రీ)	528	తుమ్మలపెంట	434	22	
1211					గంగన్నగారిగోవింద మ్మ (యాదగిరి)	528	తుమ్మలపెంట	434	22	

వైసీపీ మాదిరి హీరోలను రప్పించం!

(మొదటి పేజీ తరువాయి)

నిరోధించేందుకు కూడా ఇది దోహద పడుతుందన్నారు. గత ప్రభుత్వంలో తన సినిమా 'భీమ్లా నాయక్'కు టికెట్లు పెంచకపోగా తగ్గించేశారని తెలిపారు. సినిమా హీరోలు వచ్చి నమస్కారాలు పెట్టాలని తాము కోరుకోబోమని, గతంలో ఎప్పుడూ ఏ ముఖ్య మంత్రి కూడా ఇలా చేయాలనుకోలేదన్నారు. కానీ, గత ప్రభుత్వం(వైసీపీ) మాత్రం తాను అభిమానించే చిరంజీవితోపాటు ప్రభాస్, మహేశ్‌బాబు వంటి హీరోలను రప్పించుకుందని అన్నారు. తాము మాత్రం అలా కోరుకోలేదని చెప్పారు. "ఎక్కువమంది హీరోలు కూటమికి సపోర్టు చేయలేదు. అయినా మేం సినిమా పరిశ్రమకు రాజకీయ రంగు పులమం. మేం నిర్మాతలతో మాట్లాడతాం. వారిని గుర్తిస్తాం. టికెట్ ధరల పెంపు కోసం హీరోలు రావక్కర్లేదు. మేం అల్పస్థాయి వ్యక్తులం కాదు" అని పరోక్షంగా వైసీపీ హయాంలో అప్పటి సీఎం జగన్ చిత్ర పరిశ్రమకు చెందిన హీరోలతో వ్యవహరించిన తీరును డిప్యూటీ సీఎం తప్పుబట్టారు. తమకు సినిమా పరిశ్రమ మీద గౌరవం ఉందన్నారు. చంద్రబాబు నాలుగోసారి సీఎంగా ఉన్నారని, ఆయన ఇప్పటి వరకు చిత్ర పరిశ్రమకు దోహదపడ్డారు తప్ప ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. చిత్ర పరిశ్రమకు రాజకీయ రంగు పులమడం కూడా తమకు ఇష్టం లేదన్నారు. టికెట్ల పెంపు అంశంపై ప్రతిసారీ తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరి జాతీయ రహదారి పక్కన శనివారం నటుడు రామ్‌చరణ్ నటించిన 'గేమ్ చేంజర్' చిత్రం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హాజరయ్యారు. అదేవిధంగా గ్లోబల్ స్టార్, సినీ హీరో రామ్‌చరణ్, ప్రముఖ దర్శకుడు శంకర్, సంగీత దర్శకుడు తమన్, నటులు ఎస్‌జే సూర్య, శ్రీకాంత్ తదితర చిత్ర తారాగణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడారు.



రాజమహేంద్రవరం సమీప వేమగిరిలో జరిగిన గేమ్‌చేంజర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, చిత్రంలో రామ్‌చరణ్, నవీన్‌చంద్ర, శ్రీకాంత్, అంజలి, ఎస్‌జె సూర్య, డైరెక్టర్ శంకర్, నిర్మాత దిల్‌రాజు తదితరులు

రాజకీయాలు చేయొద్దు

"సినిమాలు తీసేవాళ్లే మాత్రమే చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడాలి. సినిమాలు తీయని వాళ్లు మాట్లాడొద్దు. సినిమాలు తీయకుండా రాజకీయాలు చేసేవాళ్లు మాకు నచ్చరు. ఈ మాట నేను ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం తరఫున చెబుతున్నా. ఎన్టీఆర్ పాటించిన ఔన్నత్యాన్ని మేం పాటిస్తున్నాం" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సినిమాలను సామాజిక బాధ్యతతో తీయాలని సూచించారు. సినిమాలు తీసి, దాని సాధకబాధకాలు తెలిసిన వారితోనే తాము మాట్లాడతామని స్పష్టం చేశారు. సినిమా టికెట్ల ధరల పెంపు వ్యవహారంపై హీరోలు కాకుండా నిర్మాతలు ముందుకు రావాలని సూచించారు. దర్శకుడు శంకర్ సామాజిక బాధ్యతతో సినిమాలు తీస్తారని పవన్ కల్యాణ్ కొనియాడారు. "ఆయన తీసిన సినిమా 'జంటిల్‌మెన్'కు నేను కూడా బ్లాక్‌లో టికెట్ కొనుక్కొని వెళ్లా. అదో సరదా. ఇలానే చాలామంది అభిమానులు తమకు ఇష్టమైన హీరో సినిమాలకు వెళ్తారు. వారి డబ్బులు 'బ్లాక్'లోకి వెళ్లకుండా నిర్మాతలకు, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం రూపంలో వస్తేనే మంచిది" అని వ్యాఖ్యానించారు.

ఈ సంస్కృతి సరికాదు

చిత్ర పరిశ్రమ అంతా గతంలో ఒకేలా ఉండేదని, 1990ల నుంచి టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ సంస్కృతి వచ్చిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. "ఈ వుడ్ కల్చర్ వద్దు. అంతా భారతీయ సినిమాగా ఉండాలి. మన జాతి ప్రాముఖ్యతను సినిమాల ద్వారా విశ్వానికి చూపించాలి. నేనైనా, రామ్‌చరణ్ అయినా చిరంజీవి ఇచ్చిన ఊతంతోనే నిలబడగలిగాం. తండ్రి మెగాస్టార్ అయితే కొడుకు గ్లోబల్‌స్టార్ అయ్యాడు. 'గేమ్ చేంజర్' సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని వ్యాఖ్యానించారు. 'మెగా' కుటుంబంలో ఎవరికీ అహంకారం లేదని, ఎవరి పట్లా వివక్ష చూపదని అన్నారు. "వేరే హీరోలను ద్వేషించే కుటుంబం కాదు మాది. ఒక హీరో సినిమా పోవాలని కూడా కోరుకోం. అందరూ బాగుండాలనే ఆలోచనను మా నాన్న నేర్పారు. సర్వేజనా సుఖినోభవంతు అని చెప్పారు" అన్నారు. "మహానుభావుడు ఎన్టీఆర్ నుంచి ఎన్నో నేర్చుకోవాలి. కోట శ్రీనివాస్ వంటి నటులు ఎన్ని విమర్శలు చేసినా, షూటింగ్‌లో కలిసినప్పుడు మాత్రం.. 'ఏం బ్రదర్ ఎలా ఉన్నారని ఎన్టీఆర్ కుశల ప్రశ్నలు వేసేవారు. కృష్ణ కాంగ్రెస్ పార్టీలో ఉన్నా, ఇద్దరూ కలుసుకున్నప్పుడు ఆప్యాయంగా మాట్లాడుకునేవారు. అలా చిత్ర పరిశ్రమ ఔనత్యాన్ని పెంచాలి" అని పవన్ హితవు పలికారు.

"అడగ్గానే టికెట్ల ధరలు ఎందుకు పెంచారని, ఎందుకు పెంచాలని కొందరు అడుగుతుంటారు. సినిమాకు 'డిమాండ్-సప్లయ్' సూత్రం వర్తిస్తుంది. సినిమా విడుదలైన మొదటి రోజే చూడాలనుకోవడం డిమాండ్. ఇవాళ తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది. దానికి తగ్గట్లు సినిమాలు ఉండాలి. సినిమాలు అలా తీయాలంటే డబ్బు కావాలి. అందుకే టికెట్ల ధరలు పెంచాలని కోరతారు"

\- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఉపాధి చూపండి

రాష్ట్రంలో ఉన్న ప్రకృతి అందాలను, మంచి ప్రాంతాల(లొకేషన్లు)ను సినిమాల్లో చూపించాలని పవన్ కల్యాణ్ సూచించారు. "గోదావరి జిల్లాలు, రాయలసీమ వంటి ప్రాంతాల్లో స్టంట్ స్కూళ్లు పెట్టాలి. స్టూడియోలు పెట్టాలి. స్క్రీన్‌ప్లే ఎలా రాయాలో నేర్పాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు, డైరెక్టర్లు ఎలా కావాలో నేర్పాలి. డిజైనింగ్, ఫిల్మ్‌మేకింగ్ స్కూళ్లు పెట్టాలి. ఈ ప్రాంత యువతకు ఉపాధి కల్పించాలి" అని సూచించారు. రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నం చేయాలని నిర్మాత దిల్ రాజును కోరారు.

గేమ్ చేంజర్, డాకు మహారాజ్ టికెట్ల ధర పెంపు

» రోజుకు ఐదు షోలకు ప్రభుత్వం అనుమతి

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): రామ్‌చరణ్ హీరోగా తెరకెక్కిన 'గేమ్ చేంజర్', నందమూరి బాలకృష్ణ నటించిన 'డాకు మహారాజ్' సినిమాల టికెట్ల ధర పెంపునకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ చిత్రాలకు బెనిఫిట్ షోతో పాటు 2 వారాల పా టు రోజుకు ఐదు షోల ప్రదర్శనకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు హోంశాఖ శనివారం ఉత్తర్వు లు జారీచేసింది. దర్శకుడు ఎస్. శంకర్ తెరకెక్కించిన 'గేమ్ చేంజర్' ఈ నెల 10న విడుదల కానుం ది. అర్ధరాత్రి ఒంటి గంటకు ప్రదర్శించే బెనిఫిట్ షో టికెట్‌కు రూ.600 వసూలు చేసుకునేందుకు.. 11-23వ తేదీ వరకు అదనపు షో(రోజుకు ఐదు షో లు) ప్రదర్శనకు సమ్మతి తెలిపింది. మొదటి 2 వారాల పాటు మల్టీప్లెక్స్‌లో టికెట్‌పై అదనంగా రూ.175, సింగిల్ స్క్రీన్ థియేటర్లో రూ.135 వరకు ధర పెంచుకునేందుకు ప్రభుత్వం అంగీకరించింది.

సంక్రాంతి పోటీలో బాలయ్య..

బాలకృష్ణ నటించిన 'డాకు మహారాజ్' సినిమా ఈనెల 12న రానుంది. 12న ఉదయం 4 గంటలకు బెనిఫిట్ షో టికెట్‌కు రూ.500 వసూలు చేసేందు కు ప్రభుత్వం అనుమతిచ్చింది. 2వారాల పాటు మల్టీప్లెక్స్‌లో టికెట్‌పై అదనంగా రూ.135, సింగిల్ స్క్రీన్‌లో రూ.110 పెంచేందుకు సమ్మతి తెలిపింది.

హైదరాబాద్‌లో మంత్రిగారి మంత్రాంగం!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ పెద్దలు, రాజకీయవర్గాల్లో చర్చలు జరిగాయి. ఆ తర్వాత ఇవే చర్చలు చంద్రబాబుకు చే రాయి. కానీ, అప్పటికే ఆయనకు పదవి ఇచ్చేయడంతో చంద్రబాబు ఏమీచేయలే ని పరిస్థితి. ఫిర్యాదులున్నాయి...పనితీరులో మంచి ఫలితాలతో ముందడుగు వేయాలని బాబు సూచన చేసినట్లు తెలిసింది. అధినే త సూచనను ఆ చెవితో విని, ఈ చెవితో వదిలేసినట్లుంది ఆ 'డార్లింగ్ మంత్రి'. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. వారంలో రెండు రోజులు నియోజకవర్గం.. రెండు రోజులు అమరావతి, మరో మూడు రోజులు హైదరాబాద్‌లో మకాం... ఇదీ సదరు మంత్రి షెడ్యూల్. శుక్ర వారం నుంచే ఆ మంత్రి హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ స్టార్ హోటల్‌లో దిగిపోతారు. మంత్రికి ఆల్ ఇన్‌వన్‌గా ఒకరున్నారు. ఆయన షాడో మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఫైళ్లమీద సంతకాలు పెట్టరుకానీ, మిగిలిన వ్యవహారాలన్నీ ఆయనే చక్కదిద్దుతారు. శుక్రవారం వచ్చిందంటే చాలు మంత్రి, ఆయన ఆల్ ఇన్‌వన్, మరో ఇద్దరు కలిసి హైదరాబాద్‌లో తేలతారు. ఓ ప్రముఖ స్టార్‌హోటల్‌లో బస చేస్తారు. నాలుగు రూమ్‌లు బుక్ చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆ మంత్రితో పనులున్నవారు, కీలక వ్యవహారాలు చక్కబెట్టుకోవాల్సినవారు ఆ హోటల్‌లో బారులు తీరతారు. ఇప్పుడిప్పుడు తెలంగాణలోని భూ వ్యవహారాల్లోనూ వేలు పెడుతున్నట్టు చెబుతున్నారు. ఏమైనా.. ఇదంతా ఆ మూడు రోజులు పెద్ద జాతరలా సాగుతుంది. ఒక రూమ్‌లో పంచాయతీలు, పరిష్కారాలు, సెటిల్‌మెంట్లు. ఇవన్నీ మంత్రి ఆల్ ఇన్‌వన్ చూస్తుంటారు. మరో రూమ్‌లో మంత్రి దర్జాగా విలాసాన్ని ప్రదర్శిస్తుంటారు. శనివారం మధ్యాహ్నం వరకే విజిటర్స్, సెటిల్‌మెంట్ కోసం వచ్చినవారిని అనుమతిస్తుంటారు. సాయంత్రం నుంచి ఆదివారం అర్ధరాత్రి వరకు గానాబజానా.. కళా ప్రదర్శనలతో హోరెత్తిస్తుంటారు.

తొలినుంచీ కళా పోషకుడే..

నిజానికి మంత్రి కాకముందే, ఓ సాధారణ ఎమ్మెల్యేగా ఉన్నసమయంలో ఇదే జోరుండేది. మంత్రి అయ్యాక బుక్‌చేసే గదుల సంఖ్య పెరిగింది. ఆయన కోసం వచ్చే సందర్శకులు అదనం. హైదరాబాద్‌లో ఆ మంత్రికి రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపార సంబంధాలున్నాయి. అదే సమయంలో ఏపీలోనూ పలు వ్యాపారా ఉలున్నాయి. ఆయన హైదరాబాద్‌లో కాలుపెట్టారంటే బ్యాచ్‌కు పండగే. ఇది రానురాను ఓ పెద్ద అంశంగా మారిపోయింది. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఈయనపై దృష్టి పెట్టేంతగా వెళ్లింది. అంతకుముందు ఆయన హోటల్‌లో దిగితే ఏం చేస్తారో తెలుసు. కానీ ఏపీలో మంత్రి అయ్యాక, హైదరాబాద్ కేంద్రంగా ఏం చేస్తున్నారో తెలుసుకునేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించారు. గత ఆరు నెలలుగా ఆ మంత్రి, ఆయన ఆల్ ఇన్‌వన్ ఎక్కడా తగ్గకుండా వీకెండ్ జోరుతో పాటు హైదరాబాద్ కేంద్రంగా వ్యవహారాలు అనేకం చక్కబెడుతున్న సమాచారం అక్కడి ప్రభుత్వ పెద్దలకు పక్కా ఆధారాలతో సహా చేరింది. దీంతో మరో అడుగు ముందుకేసి పూర్తిస్థాయి నిఘాపెట్టారు. అప్పుడే విస్మయం గొలిపే అంశాలు వారి దృష్టికి వెళ్లాయి. ఇక లాభం లేదనుకొని ఇటీవల సీఎం చంద్రబాబుకు తెలంగాణ ప్రభుత్వం ఓ లిఖితపూర్వక సమాచారం అందించింది. దాంతోపాటు మౌఖిక సూచనలతో ఒక కాల్ వచ్చినట్లు తెలిసింది. ఆ మంత్రి సాధారణ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏం చేశారు? మంత్రి అయ్యాక ఏం చేస్తున్నారనేది ఆ నోట్‌లో సవివరంగా పేర్కొన్నట్లు తెలిసింది. "మీ మంత్రిని జర చూసుకోండి. ఆయన ఇక్కడ చేస్తున్న పనులేవీ బాగోలేవు. తెలంగాణ భూముల వ్యవహారాల్లో వేలు పెడుతున్నారు. సెటిల్‌మెంట్లకు కౌంటర్ తెరిచారు. మీరు కంట్రోల్‌లో పెట్టుకోండి. అ పనులేవో అక్కడే (ఏపీలో) చేసుకోమనండి" అని సూటిగా, స్పష్టంగా చంద్రబాబుకు సూచన చేసినట్లు తెలిసింది. ఆ తర్వాత ఆ మంత్రి లీలలు, పనితీరుపై చంద్రబాబు పూర్తి నివేదిక తెప్పించుకున్నారని తెలిసింది. ఈ సందర్భంగా ఆ మంత్రి పేషీలో ఆల్‌ఇన్‌వన్ చేస్తున్న పనులు వెలుగుచూశాయి. మంత్రికి సన్నిహితుడు, వ్యాపార భాగస్వామిగా ఉన్న వ్యక్తే ఆ శాఖకు ఆల్ ఇన్‌వన్‌గా వ్యవహరిస్తున్నారని బయటకొచ్చింది. మంత్రికి వచ్చే కీలకమైన ఫైళ్లు, మంత్రి కోర్టు పరిధిలోని అంశాల్లో ఆయన వేలుపెట్టడం, ఇంకా ఏ నిర్ణయాలు తీసుకోవాల్నో దిశానిర్దేశం చేస్తున్నారని గుర్తించారు.

విజయవాడలోనూ అదే జోరు..

విజయవాడ గురునానక్ కాలనీలో మంత్రికి ప్రైవేటు నివాసం ఉంది. దానికి కూతవేటు దూరంలో ఓ స్టార్ హోటల్ ఉంది. అక్కడ మంత్రి పరివారం చేసే కార్యక్రమాలు వేరే లెవల్ అని ప్రభుత్వం గుర్తించింది. అటు తెలంగాణ ప్రభుత్వం, ఇటు ఏపీ ప్రభుత్వ సొంత నివేదికలు ఆ డార్లింగ్ మంత్రిని పక్కాగా బుక్‌చేశాయి. మరి ప్రభుత్వాధినేత చంద్రబాబు ఎలా స్పందించనున్నారన్నది సహచర మంత్రులు, అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది.

హెచ్-1బీతో ఇరు దేశాలకూ ప్రయోజనం

» విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్

న్యూఢిల్లీ, జనవరి 4: హెచ్-1బీ వీసాలపై సాగుతున్న చర్చల నేపథ్యంలో విదేశాంగ శాఖ స్పందించింది. భారత్-అమెరికా సంబంధాల్లో వృత్తి నిపుణుల తరలింపు ఒక కీలక అంశమని తెలిపింది. వీరు అందించే సాంకేతిక నైపుణ్యంతో ఇరు దేశాల ఆర్థిక సంబంధాలకు పరస్పర ప్రయోజనం చేకూరుతుందని ఆ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక భాగస్వామ్యం బలంగా ఉందని, ఇది నిరంతరం వృద్ధి చెందుతోందని, ఇందులో వృత్తి నిపుణుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. అమెరికా-భారత్ ఆర్థిక సంబంధాలను మరింత మరింత బలోపేతం చేసుకోవాలని ఆశిస్తున్నామని జైస్వాల్ వెల్లడించారు.

1212	529	5.400	అసైన్మెంట్	5.25	ఇతరులు	27	22	528	530	
1213					ప్రళయకావేరిగోవింద మ్మ (పెద్దవీరరాఘవులు)	27	22	528	530	
1214					ప్రళయకావేరిగోవిందు (పోలయ్య)	27	22	528	530	
1215					ప్రళయకావేరిపోత య్య (శ్రీ)	27	22	528	530	
1216					ప్రళయకావేరిగోవింద (రాతయ్య)	27	22	528	530	
1217					ప్రళయకావేరిరాత య్య (వీర రాఘవులు)	27	22	528	530	
1218					ఇతరులు	23-1	22-1	529	21-2	
1219					ప్రళయకావేరిగోవిందు (పోలయ్య)	23-1	22-1	529	21-2	
1220	530	4.790	అసైన్మెంట్	4.66	ప్రళయకావేరిగోవిందు (పోలయ్య)	23-1	22-1	529	21-2	
1221					ప్రళయకావేరిరాము య్య (శ్రీ)	23-1	22-1	529	21-2	
1223					వాయిలరమణ (శెట్టి)	23-1	22-1	529	21-2	
	TOTAL	649.41		625.29						

సం/- ఓ.ఆనంద్

కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్,

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు.



చర్లలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న జర్నలిస్టులు

అట్టుడికిన బీజాపూర్..

» టీవీ రిపోర్టర్ ముకేశ్ హత్యకు నిరసనగా జర్నలిస్టు సంఘాల బంద్

» ముగ్గురి అరెస్టు.. పరారీలో మరొకరు


చర్ల, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో టీవీ రిపోర్టర్ ముకేశ్ చంద్రాకర్ హత్యకు నిరసనగా జర్నలిస్టు సంఘాలు శనివారం ఆ జిల్లా బంద్ నిర్వహించాయి. హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని రోడ్లపై బైఠాయించి నిరసన తెలిపాయి. చిరు వ్యాపారులు కూడా బంద్ పాటించి మద్దతు తెలిపారు. ఇటు ముకేశ్ చంద్రాకర్ అంతిమయాత్రలో భారీగా ఆదివాసీలు పాల్గొన్నారు. ఈ కేసులో రితేశ్ చంద్రాకర్, దినేశ్ చంద్రాకర్, మహేంద్ర అనే ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. మరో నిందితుడు సురేశ్ చంద్రాకర్ పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. ముకేశ్ చంద్రాకర్‌ను ఇంటికి పిలిచి రాడ్‌లతో కొట్టి హత్య చేసి, సెప్టిక్‌ట్యాంక్‌లో పడేశారని వివరించారు. రోడ్డు నిర్మాణ పనులపై వార్తలు కవర్ చేసిన విషయంలో గొడవ జరిగినట్లు అనుమానిస్తున్నామన్నారు. రూ.56 కోట్ల ఓ రోడ్డు పనిని, రూ.120 కోట్లుకు రీటెండర్ చేసిన వ్యవహారంలో ఈ హత్య జరిగిందని జర్నలిస్టు సంఘాలు ఆరోపిస్తున్నాయి. కాగా, జర్నలిస్టు ముకేశ్ హత్యను నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో జర్నలిస్టు సంఘాల నాయకులు శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.



పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు


సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తూర్పు నౌకాదళం ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్. చిత్రంలో సీఎం సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్, హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఉన్నారు


విన్యాసాల్లో పాల్గొన్న యుద్ధ ట్యాంకు



మేటి నగరంగా విశాఖి

ఆకట్టుకున్న తూర్పు నౌకాదళ విన్యాసాలు

- ముఖ్యమంత్రి చంద్రబాబు.. నేవీ విన్యాసాలకు మనవడితో సహా హాజరైన బాబు
- హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ కూడా..

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): దేశానికి ముంబై ఎలా ఆర్థిక రాజధానిగా ఉందో.. ఏపీకి విశాఖపట్నం అలా ఆర్థిక రాజధానిగా, మేటి నగరంగా మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖను మారిటైమ్ గేట్‌వేగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. నాలెడ్జ్ హబ్‌గా పేరు తీసుకువస్తామన్నారు. శనివారం విశాఖ సాగరతీరంలో నిర్వహించిన నేవీ విన్యాసాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు, భార్య భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ ఆఖరి వరకూ ఉండి తిలకించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ విశాఖపట్నం ఎప్పుడూ వస్తుంటానని, కానీ నేవీ ప్రదర్శన వీక్షించడం ఇదే మొదటిసారన్నారు. పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో ఆ దేశానికి చెందిన సబ్‌మెరైన్ ఘాజీ విశాఖపట్నం నగరాన్ని నాశనం చేయడానికి వస్తున్నప్పుడు.. దాన్ని ఇక్కడికి సమీపంలో తూర్పు నౌకాదళమే మట్టుబెట్టిందని గుర్తు చేశారు. హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు తాను పది రోజులు ఇక్కడే ఉండి అన్నీ సరిచేశానని, ఆ సమయంలో నేవీ అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఈ నెల 8న ప్రధాని విశాఖలో రైల్వే జోన్ కార్యాలయానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. త్వరలో విశాఖకు మెట్రో రైలు కూడా వస్తుందన్నారు. గోదావరి జలాలను పోలవరం ఎడమ కాలువ ద్వారా ఈ ఏడాదే అనకాపల్లి జిల్లాకు తీసుకువస్తామని, వచ్చే ఏడాది విశాఖపట్నం తెస్తామని ప్రకటించారు. తూర్పు నౌకాదళం చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్ మాట్లాడుతూ, విశాఖ ప్రజలు నేవీ అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నారని, వారి కోసమే ఈ విన్యాసాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నేవీకి ఎంతో సహకరిస్తోందని చెప్పారు.


నౌకా దళాల సిబ్బంది విన్యాసాలు


విన్యాసాల్లో పాల్గొన్న యుద్ధ విమానాలు

అద్భుతం.. అబ్బురం

విశాఖ సాగర తీరాన తూర్పు నౌకాదళం ప్రదర్శించిన సాహస విన్యాసాలు అబ్బురపరిచాయి. ఆద్యంతం అద్భుతంగా సాగిన ప్రదర్శనలు చూపరుల కళ్లు తిప్పుకోనివ్వకుండా చేశాయి. మెరైన్ కమెండోలు ఆకాశం నుంచి ఎనిమిది వేల అడుగుల ఎత్తు నుంచి పారాచ్యూట్ సాయంతో దిగడం, తీరంలో యుద్ధట్యాంకులు మోహరించడం తదితర విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వాస్తవానికి నేవీ డే సందర్భంగా డిసెంబరు 4న ఈ విన్యాసాల ప్రదర్శన పూరీ తీరంలో రాష్ట్రపతి ఎదుట నిర్వహించారు. విశాఖ ప్రజల కోసం ప్రత్యేకంగా మరోసారి శనివారం సాయంత్రం ఇక్కడి ఆర్కే బీచ్‌లో ప్రదర్శించారు. విన్యాసాల్లో భాగంగా మెరైన్ కమెండోలు ఆకాశం నుంచి ఎనిమిది వేల అడుగుల ఎత్తు నుంచి పారాచ్యూట్ సాయంతో వేదిక దగ్గర దిగి సీఎం చంద్రబాబునాయుడుకు జ్ఞాపికను బహూకరించడం విశేషంగా ఆకట్టుకుంది. అలాగే, యుద్ధనౌక ఐఎన్ఎస్ పై నుంచి ప్రదర్శించిన లేజర్ షో, డ్రోన్లతో ప్రదర్శించిన వివిధ చారిత్రక చిహ్నాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హైందవ శంఖారావం నేడే

గన్నవరంలో భారీ సభ.. 5 లక్షల మంది వస్తారని అంచనా


గన్నవరం వద్ద హైందవ శంఖారావం బహిరంగ సభా వేదిక

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ) 'హైందవ శంఖారావం' పేరుతో ఆదివారం విజయవాడ సమీపంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించడమే అజెండాగా గన్నవరం మండలం కేసరపల్లి వద్ద మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఈ సభ జరగనుంది. ఈ సభలో దేశభక్తి, దైవభక్తి, సేవాభావం ఉన్న ప్రముఖులు హిందూ సమాజం ఆకాంక్షలపై మాట్లాడతారని వీహెచ్‌పీ రాష్ట్రశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సాధువులు, మఠాధిపతులు సహా 4 లక్షల మంది పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. వీహెచ్‌పీ జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్, ముఖ్యులు మిలింద్ పరాండే, కోటేశ్వర శర్మ, రామ జన్మభూమి తీర్థ క్షేత్ర కోశాధికారి గోవింద దేవ్ గిరి మహరాజ్ హాజరవుతున్నారని వెల్లడించారు. పొరుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది నుంచి హిందువులు హాజరు కానున్నట్టు చెప్పారు. సభకు 3,300 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తొమ్మిది రైళ్లతో పాటు రెండు వేల బస్సులు, భారీగా కార్లు ఇతర వాహనాలు వస్తున్నందున బందోబస్తుతో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టినట్లు ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. విజయవాడ నుంచి గన్నవరం విమానాశ్రయానికి వెళ్లే వారందరూ రామవరప్పాడు ఫ్లై ఓవర్, ఆంధ్రజ్యోతి సెంటర్, ముస్తాబాద్, సూరంపల్లి అండర్ పాస్, బీబీ గూడెం, చైతన్య స్కూల్ జంక్షన్ ద్వారా వెళ్లాలని సూచించారు. పాల్గొనే భక్తులు, కార్యకర్తలు, ప్రముఖులకు ఇబ్బంది లేకుండా సహకరించాలని కోరారు. కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

మరింత వేగంగా పాస్‌పోర్టులు


శివహర్ష

- 2025-26లో 4 లక్షలు జారీ లక్ష్యం
- గతేడాది 3.23 లక్షల పాస్‌పోర్టు సేవలు
- 13 సేవా కేంద్రాల్లో రోజూ 1,800 అపాయింట్‌మెంట్స్
- విజయవాడ పాస్‌పోర్టు సేవాకేంద్రం విస్తరణ పూర్తి
- రీజనల్ పాస్‌పోర్టు అధికారి శివహర్ష

విజయవాడ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): మరింత వేగంగా, ఎక్కువ సంఖ్యలో పాస్‌పోర్టులను జారీకి సామర్థ్యాన్ని పెంపొందించుకుంటున్నట్టు విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయ అధికారి శివహర్ష చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో 4 లక్షల పాస్‌పోర్టులను జారీ చేయాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. శనివారం విజయవాడలోని పాస్‌పోర్టు సేవా కేంద్రంలో విలేకరుల సమావేశంలో శివహర్ష మాట్లాడారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 3,23,553 పాస్‌పోర్టు సంబంధిత సేవలను అందించినట్లు చెప్పారు. విజయవాడ, తిరుపతిలలో రెండు పాస్‌పోర్టు సేవాకేంద్రాలు(పీఎస్‌కే), 13 పోస్టాఫీసు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు (పీఓపీఎస్‌కే)ల ద్వారా రోజుకు 1,800 అపాయింట్‌మెంట్స్ ఇస్తున్నామని తెలిపారు. విజయవాడ పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని విస్తరించటం పూర్తయిందని, 500 నుంచి 1,000 అపాయింట్‌మెంట్స్ నిర్వహించే స్థాయికి తీసుకువచ్చామన్నారు. ప్రతి బుధవారం స్పెషల్ డ్రైవ్ ద్వారా విజయవాడ పాస్‌పోర్టు సేవా కేంద్రం పరిధిలోనే అదనంగా 250 అపాయింట్‌మెంట్స్ అదనంగా ఇస్తున్నామని తెలిపారు. విజయవాడలో ప్రత్యేక పాస్‌పోర్టు కార్యాలయ విస్తరణ పూర్తయిందని, త్వరలో ప్రారంభిస్తామన్నారు. విజయవాడలోనే పాస్‌పోర్టుల ముద్రణ చేస్తున్నట్టు చెప్పారు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, **Editor : N.Rahul Kumar,** RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder :** K.L.N. Prasad.